

గ్రంథకర్త
శ్రీ॥ శ్రీ॥ చల్లా లక్ష్మీనరసింహశాస్త్రిగారు

పరాశరస్మృతిః

అతిథిలక్షణము, దంతధావనవిధి, వస్త్రధారణము, కామ్యస్నానము, క్రియాంగస్నానము, దేవపూజావిషయము, అభివాదనప్రకరణము తర్పణవిధానము, యమతర్పణము శివపూజాక్రమము గురుపూజావిధానము, తాంబూల ప్రదానము, శయన విధానము, పుంసవనము; నిష్క్రమణము అన్నప్రాశనము, అగ్నిపరిచర్యాప్రకరణము, భిక్షాచర్యాప్రకరణము, దేశాంతరలక్షణము. యుగాదులు మన్వాదులు, ఉపవేదప్రకరణము, ఏకవింశతినరకములు, కుండగోళక విషయము, విప్రవాక్యమహిమ, ద్రోణాఢకపరిమాణము, గ్రామానుమతివిషయము, దండలక్షణము; నవనవశేషములు వేదవిక్రయలక్షణము; అశిక్రచలక్షణము; అతురస్నానవిధి; విప్రవాక్యస్యమహిమా. అకరణే ప్రత్యవాయః 314 పేజీలుగల గొప్ప ధర్మశాస్త్రగ్రంథము.

వెల 40.00

ఓం పరబ్రహ్మణే నమః

ధర్మప్రవృత్తిః



శ్రీ లక్ష్మీనరసింహా ప్రెస్
• చల్లా వారి ప్రెస్ •
బచ్చుపేట - మచిలీపట్నం-521001

ఓం పరబ్రహ్మణేనమః

ధర్మశాస్త్ర, జ్యోతిశ్శాస్త్ర, ప్రవీణులగు

శ్రీ నారాయణభట్టుచే రచియింపబడిన

ధర్మప్రవృత్తిః

[ధర్మశాస్త్ర నిబంధన గ్రంథరత్నం]

గ్రంథకర్త

శ్రీ॥ చల్లా లక్ష్మీనరసింహశాస్త్రి గారిచే

ప్రచురించబడి



శ్రీ లక్ష్మీనరసింహా ప్రెస్

* చల్లా వారి ప్రెస్ *

బచ్చుపేట - మచిలీపట్నం - 521 001

ముద్రించి ప్రకటింపబడియె

ప్రతులు 600

 1997 వెల 90-00



గ్రంథకర్త

కీ॥ శే॥ చల్లా లక్ష్మీనరసింహశాస్త్రి గారు

పరాశరస్మృతిః

అతిథిలక్షణము, దంతధావనవిధి, వస్త్రధారణము, కామ్య స్నానము, క్రియాంగస్నానము, దేవపూజావిషయము, అభివాదన ప్రకరణము, తర్పణవిధానము, యమతర్పణము, శివపూజాక్రమము, గురుపూజావిధానము, తాంబూల ప్రదానము, శయన విధానము, పుంసవనము; నిష్క్రమణము, అన్నప్రాశనము, అగ్నిపరిచర్యాప్రకరణము, భిక్షాచర్యాప్రకరణము, దేశాంతరలక్షణము. యుగాదులు మన్వాదులు, ఉపవేశనప్రకరణము, ఏకవింశతినరకములు, కుండగోళక విషయము, విప్రవాక్యమహిమ, ద్రోణాఢకపరిమాణము, రాజానుమతివిషయము, దండలక్షణము; నానావిశేషములు వేదవిక్రయలక్షణము; అశౌచలక్షణము; ఆతురస్నానవిధి; విప్రవాక్యస్య మహిమా. అకరణే ప్రత్యవాయః 314 పేజీలుగల గొప్ప ధర్మ శాస్త్రగ్రంథము.

వెల 40-00

ఓం పరబ్రహ్మణే నమః

ధర్మప్రవృత్తిః



శ్రీ లక్ష్మీ నరసింహా ప్రెస్
* చల్లా వారి ప్రెస్ *
బచ్చుపేట - మచిలీపట్నం-521 001

ఓం పరబ్రహ్మణేనమః

ధర్మశాస్త్ర, జ్యోతిశ్శాస్త్ర, ప్రవీణులగు

శ్రీ నారాయణభట్టుచే రచియింపబడిన

ధర్మప్రవృత్తిః

[ధర్మశాస్త్ర నిబంధన గ్రంథరత్నం]

గ్రంథకర్త

శ్రీ॥ చల్లా లక్ష్మీనరసింహశాస్త్రిగారిచే

ప్రచురించబడి



శ్రీ లక్ష్మీనరసింహా ప్రెస్

* చల్లావారి ప్రెస్ *

బచ్చుపేట - మచిలీపట్నం - 521 001

ముద్రించి ప్రకటింపబడియె

ప్రతులు 600

 1997 వెల ౯౦-౦౦

దునను టనుగూర్చి పైని జెప్పఁబడినది. అవి తీర్చుకొనుటకును సహాయాపేక్షగలదు అందు ముఖ్యసహాయము పుత్త్రుఁడు సేయుధర్మముల వలన దనకు నరకనిస్తరణంబును స్వర్గాదిలోకప్రాప్తియుంగలదనుట బహుప్రమాణసిద్ధము. 'ఆత్మా వై పుత్రనామాసి' అను శ్రుతి, తానే పుత్త్రుఁడను పేర నుండునను నర్థముఁ దెలుపును. తాను పుత్త్రునితో భిన్నుఁడు గుట యనుపన్నముగాన తాను జేసికొనుధర్మంబులు తన కెట్లు మేలుసేయునో యట్లు పుత్త్రుండు సేయు ధర్మంబును దనకు మేలుసేయునని ఫలితార్థము. "జ్ఞాత్వా కర్మాణి కుర్వీత" అని దెలిసికొని కర్మాచరణముఁ జేయఁదగును పైన చెప్పినప్రకారము వర్ణాశ్రమాచారములకుఁ దగినవిధముగా కర్మలను దెలియజేయు ధర్మములలో నీధర్మప్రవృత్తి ముఖ్యమైన గ్రంథము.

మఱియు ఈధర్మప్రవృత్తి సశ్లోకసవ్యాఖ్యా తెలుగుతాత్పర్యముతో యిదివఱకు ముద్రించనందున బహుజనులు తెలియపరుస్తూ వచ్చినందున యిది దురవగాహంబని నిలిపితిని. పిమ్మట ఆంధ్రదేశీయులు బహుమంది గ్రంథములు బంపుమని తెలియపర్చినందున బ్ర॥ ఇంగువ వేంకటకృష్ణశాస్త్రిగారితో మనవిచేయగా వారునునాకు సహాయులై యున్నందున బహుశ్రమకోర్చి ఈగ్రంథము పూర్తిగా ముద్రింపఁగలిగితిమి. ముద్రణస్ఖాలిత్యదోషములు గనుగొన్న మహాశయులు వానినిసవరించి నాకుఁబంపినచో తదుపరికూర్పునందు చేర్చబడును. గనుక బుధోత్తములను బ్రార్థించెదను.

బందరు }
బచ్చుపేట } ముద్రిణము ఇట్లు
చల్లా మాధవశాస్త్రి

శ్లో॥ చల్లావంశపయోరాశి రాకాహిమమరీచినా ।
నాగలింగస్యపుత్రేణ లక్ష్మీనృసింహశాస్త్రిణా ।
త్రిస్కంధశాస్త్రవిదుషా మచిలీపురవాసినా ।
ధర్మశాస్త్రవిదా ధర్మ ప్రవృత్తే రాంధ్రవాఙ్మయీ ॥
టీకేయంరచితేదానీమాంధ్రలోకోపకారిణీ ।
ముద్రితాచ లక్ష్మీనృసింహ ముద్రాలయే కలౌ ॥
శాలివాహశకేకాలే నేత్రర్తుగజభూమితే । [౧౮౬౨]
విక్రమాషాఢమాసేచ పూర్ణిమాభృగువాసరే ॥
సంపూర్తిం యుగమత్స్యేయం జీయాదాచంద్రతారకమ్ ॥

పీఠిక

ధర్మము అనఁగ యజమానుని మనస్సహితాత్మ యందుసంస్కారరూపముగా ధరింపఁబడుగుణమనుట, దానికి సాధనముశ్రుతిస్మృతులచేత విధింపఁబడినక్రియకూడ ధర్మమనఁబడును అట్టిధర్మము సంధ్యావందనము మొదలుకొని అశ్వమేధ పర్యంతము నిత్య, నైమిత్తిక కామ్యములనెడు త్రివిధకర్మలుగ వేదముచేతనేవిధింపఁబడియుండఁగ వేరే ధర్మశాస్త్రములనిపించు కొనఁబడెడి యష్టాదశస్మృతి సంహితలు;ఉపస్మృతులు మొదలైన వెందుకుఁబుట్టినవనిన, సర్వజగత్ప్రభువైన ఈశ్వరునిచే నిశ్వాసరూపముగ సృజింపఁబడిన వేదములోనున్నప్రకారము నామరూపాత్మకమైన ప్రపంచమును తదాజ్ఞాబద్ధుఁడగు చతుర్ముఖుఁడు నిర్మించెను అట్టిప్రపంచములో వేదరూపమైన శాస్త్రమునకధికారులుగ నేర్పఱచి నిర్మింపఁబడిన బ్రాహ్మణాది వర్ణభేదములుగల మనుష్యులకహితములైన నరకక్లేశాది దుఃఖకరములగు బ్రహ్మహత్యాద్యధర్మములవలన నివృత్తిపూర్వకముగ హితము లైనస్వర్గారోగ్యాదిసుఖకరములగు జ్యోతిష్టోమాది ధర్మములయందుఁబ్రవృత్తిని విధివాక్యరూపముగ బోధించినపిమ్మట నా జ్యోతిష్టోమాది క్రియలయందు నవాంతరముగ తటస్థించెడు చిల్లర క్రియలనఁగ సత్కర్మస్నాన స్థానాంతరములయందు కచ్ఛపోసకూడదు-జుట్టుముడి వీడరాదు. పరిశుద్ధిగనుండవలసినది. కర్మకు నాద్యంతము యందప్పుడప్పుడు ప్రసక్తించినప్పుడాచమించవలసినది, ఇటువంటి కొద్దికొద్ది క్రియాకలాప మతిగంభీరములగు నావేదవాక్యములవల్లను స్పష్టముగ తేలని హేతువుచేతను క్రియాకలాపమానుపూర్వకగానడిపించుటకై అవశిష్టములైన ధర్మసూక్ష్మముల నా పరమేశ్వరుఁడు తాను మును పు బ్రహ్మహృదయములోనుండి వినిపించిన శ్రుతుల తాత్పర్యములకు విరోధములు రాకుండఁగతనకు విధేయులగు ప్రధానులవంటి స్వాయంభువమనువు మొదలుగాగలపదునెనమండ్రుఋషులహృదయములోనుండి స్మరింపఁజేసినగ్రంథములుస్మృతులనియును ధర్మసంహితలనియును వాటినను సరించి కొందఱుమునులు స్మరించినవి ఉపస్మృతులనియును వాడఁబడుచున్నవి.౧౮మూలస్మృతులు అనఁగా ౧ స్వాయంభువమనుస్మృతి, ౨ బృహస్పతిమనుస్మృతి

౩ వసిష్ఠస్మృతి, ౪ కశ్యపస్మృతి, ౫ భారద్వాజస్మృతి; ౬ గౌతమస్మృతి; ౭ యాజ్ఞవల్క్యస్మృతి ౮ భృగుస్మృతి, ౯ నారదస్మృతి; ౧౦ కపిలస్మృతి, ౧౧ పరాశరస్మృతి; ౧౨ వ్యాసస్మృతి, ౧౩ కాత్యాయనస్మృతి; ౧౪ ఆపస్తంబస్మృతి; ౧౫ ఆశ్వలాయనస్మృతి, ౧౬ కణ్వస్మృతి, ౧౭ అత్రిస్మృతి, ౧౮ హారీతస్మృతి, ఇట్టిస్మృతులను ఉపస్మృతులను అనుసరించి పురాణములందు జరిగిన దేవతాసంవాద ఋషిసంవాదాది వాక్యములను ఈస్మృతులకు మూలభూతములైన ప్రతివాక్యములను బాగుగ పరిశీలించి కమలాకరుఁడు మొదలగువారు నిర్ణయసింధువు; ధర్మప్రవృత్తి, స్మృత్యర్థసారము, హేమాద్రి, స్మృతిరత్నమహోదధి: స్మృతిచంద్రిక, షడశీతి మొదలగు ననేక స్వతంత్రగ్రంథములను రచించియున్నారు.

మఱియు నీప్రపంచంబున నుత్తమంబగు మానవజన్మమునొంది ధర్మార్థకామమోక్షములనియెడు పురుషార్థచతుష్టయమును సాధింపకున్న నంతకంటె నధమజన్మ మెద్దికలదు? చతుర్థపురుషార్థమన్నిటికన్న నుత్తమంబయ్యు: త్రివర్గసంపదలేక యద్దానినిఁ బడయఁ జాలడు. పురుషార్థములలో మొదటిదగు ధర్మము అన్నింటికి ప్రధానము అట్టిధర్మము ఆశ్రమధర్మము; వర్ణధర్మము: జాతిధర్మము, కులధర్మమని యనేకవిధంబులు శాస్త్రములయందు వివరింపఁబడినది. ప్రతిమానవునకును ధర్మము ప్రధానము. ధర్మము విడనాడినచో మానవునకును పశువునకును గల భేదమేమి? శ్లో॥ ధర్మోరక్షతిరక్షితః ధర్మమును రక్షించుకొనినవానిని ఆధర్మమే కాపాడును. శ్లో॥ ఏకఏవసుహృద్ధర్మో గచ్ఛంతమనుగచ్ఛతి॥ ధర్మమను మిత్రుఁడొకఁడే పరలోకమునకుఁబోవువాని వెంటనంటివచ్చును. స్వధర్మానుష్ఠానముగావింపవలయునన్న నేదోనొకయాశ్రమముండితీరవలయును. బ్రహ్మచర్య, గృహస్థ, వానప్రస్థ, సన్న్యాసములను నాలుగాశ్రమములలో గృహస్థాశ్రమంబుత్తమంబనియు తక్కిన మూడాశ్రమంబులవారికిని గృహస్థుడుపచరించుచుండవలసినదనియు మనుస్మృతియందుఁ జెప్పఁబడినది.

సకల ప్రాణివర్గము వాయువునాశ్రయించి జీవించునట్లు సకలాశ్రమములవారును గృహస్థులనాశ్రయించి జీవించుచున్నారు

ప్రతిదినము నన్నదానము చేతను. జ్ఞానదానముచేతను బ్రహ్మచర్య వానప్రస్థ, సన్న్యాసాశ్రమములలో నుండువారిని భరించుచు నుపచరించుచుండుటచేత నల్లయాశ్రమములలో గృహస్థాశ్రమము శ్రేష్ఠమనఁబడుచున్నది. ఇహపరలోక సౌఖ్యములనుగోరువారిచేత గృహస్థాశ్రమము స్వీకరింపఁబడవలెననియు జితేంద్రియులగు వారికి గృహస్థాశ్రమ మాధారమనియు జెప్పఁబడుచున్నది. మఱియు: గృహస్థు పంచమహాయజ్ఞము లొనరించుటచే ఋషులు, పితరులు, దేవతలు, భూతములు, అతిథులు సంతుష్టులై యాశీర్వదించి మేలొనరించుదురు గృహస్థాశ్రమమందుండువారు స్వాధ్యాయములచేత ఋషులను, హోమములచేత దేవతలను; శ్రాద్ధములచేతఁ బితరులను; అన్నముచే నతిథులను బలికర్మచేత భూతములను సంతృప్తిఁ జేయుచుండవలయుననియును, మనుజుఁడు జన్మించినతోడనే త్రివిధఋణములను గలిగి పుట్టుచున్నాడు. ఆమూఁడు ఋణములనెడి బంధమునుఁ బోగొట్టుకొనక మోక్షమును బొందఁజాలఁడని పరాశరస్మృతి యందుఁ జెప్పఁబడుచున్నది మూఁడు ఋణములనుఁ బోగొట్టుకొనుటకు గృహస్థాశ్రమము దప్ప వేఱుమార్గము లేదు. త్రివర్గసంపదను సేవించినవానికే చతుర్థపురుషార్థమగు మోక్షము లభించును లేనివానికి బహుళతర క్లేశములు గలుగును.

నియమపూర్వకముగా వేదాధ్యయనముచేసి బ్రహ్మచర్యముచే ఋషులను, గృహస్థాశ్రమము స్వీకరించి పుత్రులను బడసి పితరులను శక్తికొలది యజ్ఞములఁ జేసి దేవతలను సంతృప్తిపఱచి వారిఋణములను దీర్చి పిమ్మట మనస్సును ఆత్మానుసంధానమందుఁ బ్రవేశింపజేయవలెనుగాని దేవర్షిపితృఋణములను దీర్చక మోక్షమునాశ్రయించెనేని యధఃపతితుండగుచున్నాడని శ్రుతిస్మృతులయందు జెప్పఁబడుచున్నది. ప్రతిపురుషుఁడును పూర్వజన్మంబులయందు నీజన్మంబునందుఁ బాపంబులు సేయుచుండుటచే పాపంబులు బహుళంబులైయుండును. అవి తీర్చుకొనుటకుఁ దానొక్కండే చేసికొను సుకృతంబులు చాలవు. కాబట్టి యందుకుఁ దగిన సహాయసంపదలను గూర్చుకొనుట యావశ్యకము. ఇంతియేగాక తాను దేవర్షిపితృఋణగ్రస్తుఁడై యుం

హ్యము దినద్వయనుందట్టు సంభవించినను లేకున్నను బరదినమే ప్రయోగము తమతమసూత్రమున దెలియవలెను

సంకష్టహరణవ్రతము

కృష్ణచతుర్థు లన్నిటను యావజ్జీవముగాగానియిరువడియొకవర్ష ములుగాని యొకసంవత్సరముగాని సంకష్టచతుర్థివ్రతము జేయవలెను ఆశక్తుడైనచో బ్రతివర్షశ్రావణచతుర్థి జేయనలెను. అపుడుచంద్రో దయ వ్యాప్తితిథిగిగానలెను, ఉద్యాపనముతోవ్రతానుష్టానప్రయో గము కౌస్తుభమున దెలియవలెను.

జన్మాష్టమీవ్రత నిర్ణయము

అపుష్టమి రెండువిధములు శుద్ధయు విద్ధయునని పగలుగాని రాత్రిగాని సప్తమీయోగములేక యెపుడెంతయుండునో యపుడం తయుంశుద్ధయనఁబడును అట్లు సప్తమీయోగముగల్గి యెపుడెంత సంభవించునో యపుడంతయే విద్ధయగును అదియు రెండువిధములు

కర్మభేదములలో నగ్నికినామములు

"అగ్నిస్తు మరుతోనామ గర్భాధానేవిధీయతే, పవమానః పుంసవనే సీమంతే మంగలాభిధః, ప్రబలో జాతసంస్కారేపార్థివో నామకర్మణి, అన్నప్రాశే శుచిఃప్రోక్తః సభ్యస్స్యాచ్చౌలకర్మణి, వ్రతాదేశే సముద్భవః గోదానాదౌ సూర్యః; వివాహేయోజకః, ఆవసథ్యేద్విజ నామా. ప్రాయశ్చిత్తేవిటః, పాకయజ్ఞేషు పావకః, పిత్ర్యేకవ్యవాహనః దైవే హవ్యవాహనః, శాంతికే వరదః; పౌష్టికే బలవర్ధనః; మృతదాహేక్రవ్యాదః'' అని యిట్లు గర్మవిశేషమందు నామభేద మగ్నికి దెలిసి గృహ్యకర్మఁ జేయవలెను మోదుగకఱ్ఱచే జువ్వాపాత్రయు చంద్రకఱ్ఱచే స్రుక్కుస్రువమును జేయునది. అవి దొరకనిచో యథాసంభవముగ యజ్ఞార్హవృక్షముచే జేయునది. అదియు లభించనియెడల మోదుగు మధ్యపర్ణములచే నైనను జువ్వి పత్రములచే నైనను జేయవలెను.

రక్షాబంధనము

ఈ పూర్ణిమయందే భద్రలేకుండినచో నుదయాముమొదలారు గడియలకు నెక్కుడుగా వ్యాపించున పుడపరాహ్ణమందైనను ప్రదోషమందైనను జేయునది. మూడుముహూర్తములకు దక్కువైనచో బూర్వదినమందు భద్రలేనిచో బ్రదోషాములందు జేయవలెను, ఇది గ్రహణసంక్రాంతి దినమందును జేయవచ్చును. దీనికిమంత్రము శ్లో॥ "యేన బద్ధోబలి రాజా దానవేంద్రో మహాబలః: తేనత్వామభి బధ్నామి రక్షమాచలమాచల' అనగా మహాబలుండైన రాక్షసేంద్రుడు బలిచక్రవర్తిని గట్టెనివానిచే నిన్నుగట్టుచున్నాను ఓరక్షాబంధనమా! నీవు చలింపకుమని యర్థము ఈపూర్ణిమయందే హయగ్రీవోత్పత్తి

పూర్ణిమనిర్ణయము

శ్రావణపూర్ణిమ కులధర్మాదులకు త్రిముహూర్తములు సాయాహ్నవ్యాప్తిగల్గినచో బూర్వవిద్ధనే గ్రహించవలయునుఅంతకు తక్కువయైనచో పరదినమే గ్రహించునది ఈశ్రావణపూర్ణిమయందే ఋగ్వేదులకుశ్రావణకర్మయు సర్పబలియు రాత్రి విధింపఁబడినది. తైత్తిరీయులకు సర్పబలిమాత్రమే కాత్యాయనులకు సామగులకు రెండును విధింపఁబడినవి.

శ్రవణాకర్మసర్పబలి

ఆశ్వయుజ పూర్ణిమాప్రత్యవరోహణము మొదలగు పాకసంస్థలును వాటికాలములో జేయనియెడల ప్రాజాపత్యకృచ్ఛ్రము ప్రాయశ్చిత్తము చేసుకొనుటయేగాని కాలాంతరములేదుశ్రవణాకర్మ మొదలగు సంస్థలు పత్నిరజస్వలయైనను జేయవచ్చును ప్రథమారంభము నిషిద్ధము ఇక్కడ పూర్ణిమ యస్తమయముమొదలుకొని ప్రవర్తించుకర్మకాల మంతయు వ్యాపించినచో పూర్వదినమే గ్రా

లను గ్రహించి యిందు కూర్చినాను. కాఁబట్టి యీగ్రంథము కర్మయందాసక్తిగల విద్వాంసులకు సమ్మతమగుగాక. మఱియు, నీగ్రంథమందు ప్రధమకర్తవ్యమగు శౌచవిధి మొదలగు క్రియలను క్రమముగా వ్రాయుదును, తిథినిర్ణయములనుగూడ వ్రాయుదును. ఆశ్వలాయనసూత్రములనుచూచి వ్రాసినానని చెప్పుటవల్ల గ్రంథకర్త ఆశ్వలాయన శాఖీయుఁడని తెలియుచున్నది, ఏదేశమందు కృష్ణమృగము అనఁగా నల్లని యిఱ్ఱి సంచరించునో ఆదేశమందు బ్రాహ్మణులు వసించవలెను. అనఁగా అది పవిత్రమైన దేశమని భావము. "పంచపంచఉషఃకాలః సప్తపంచారుణోదయః । అష్టపంచభవేత్ప్రాతః శేషస్సూర్యోదయోమతః" అనురీతిని అయిదు ఘటికలు ప్రొద్దుండఁగాలేచి ఆత్మకు మేలగుమార్గమును విచారించుకొని నారాయణ స్మరణచేసి ప్రభాతకాలమందు చేయతగిన స్తోత్రములను పఠించవలయునని యోగీశ్వరుఁడు వచించెను.

అథ మౌనవిధిః

శ్లో॥ సప్రాఁ ఖ్యాతే మైథునేచైవ ప్రస్రావేద స్తధావనే । స్నానే భోజనకాలేచ షూనంషట్సువిధీయతే ॥

తా॥ ప్రాతఃకాలమందు అనఁగా సూర్యోదయమునకు పూర్వము అనుష్ఠానకాలమందును, మైధునము చేయునపుడును. మలమూత్రములను విడచునపుడును, స్నానకాలమందును: భోజనము చేయునపుడును ఈయాఱుకర్మల కాలములందు మాట్లాడకూడదు. ఇందులో భోజనమందు ప్రాణాహుతిపర్యంతము అందఱుమౌనమును చేయవలెను. తరువాతజీవత్పితృకుఁడును,జీవజ్యేష్ఠభాతృకుఁడును మౌనము చేయఁగూడదుఅని వచనాంతరమున్నది. ఈగ్రంథమందుఁగూడా ముందువ్రాయబడియున్నది. కాఁబట్టితండ్రియు జ్యేష్ఠభ్రాతయులేని బ్రాహ్మణుడే భోజనమందు మౌనమును చేయవలయునుగాని పిత్రాదులున్నవాఁడు మౌనమును చేయఁగూడదు- ఈగ్రంధమందీలాటి పరస్పర విరోధములు మధ్యమధ్యనున్నవి. కొన్ని స్థలములందు విషయభేదములులేకుండా వచనములున్నవి. కొన్నిస్థలములందు అప్రస్తుతములుగా వచనములున్నవి- అనఁగా యొకప్రకరణమందు మఱియొకప్రకరణోక్తయుక్తవచనములున్నవి. కర్మలకు పౌర్వాపౌర్యక్రమము సరిగామండక యున్నది. నిబంధనకారులు అంగీకరించని వచనములు కొన్నిగలవు. వాటినన్నిటిని సరిగా ఆద్యంతమువఱకు చూచుకొని కర్మల నాచరింపవలయును. అంతరిదేశమందు యీధర్మప్రవృత్తినిచూచి ధర్మశాస్త్రమునుచెప్పువాడుక బాగుగాకలదు. ఈగ్రంథముత్తరదేశమందున్నట్లుగానరాదు- మొత్తముమీద యీగ్రంథమునే ప్రమాణముగా నెంచుట పాడుచున్నారు- గాని ఇందు గ్రంధకర్తకు యెప్పుడు యేవచనము దొరికితే అప్పుడావచనమును అక్రమముగాలో వ్రాసినట్లు తోఁచుచున్నదిగాని పూర్వాపరసందర్భము నాలోచించి వ్రాసినట్లు గానరాదు. కాని నిర్ణయగ్రంథమందు గానరాని వెన్నియో వచనములు యిందుగలవుగాన యీ గ్రంధము గ్రంథరాజమనంద

విషయసూచిక

ఓమ్ పరబ్రహ్మణే నమః

శ్రీ నారాయణార్యకృత

ధర్మప్రవృత్తిః

(ధర్మశాస్త్రము)

...ఆచారప్రకరణమ్

శ్లో॥ నారాయణం నమస్కృత్య కమలాంచ సరస్వతీం। గణనాథంగురూంశ్చాపి, ధర్మసంరక్షణాయవై ॥ ధర్మప్రవృత్తిఃక్రియతే శ్లోకైర్నారాయణేనహి। విదుషాంకర్మనిష్ఠానాం సమ్మతాధర్మవర్త్మని ॥ ఆలోక్యధర్మశాస్త్రాణి మన్వాదిరచితానివై।ఆశ్వలాయనసూత్రంచ వృత్తింనారాయణీంతథా॥ సారమేనసముద్ధృత్య స్మృతీనాం వచనాన్యపి। సిద్ధాంతానిసమూలాని సమాదాయార్థచైవహి ॥ వచనాని సతాంచైవ సమ్మతానిమనీషిణాం। గ్రంథేస్మిన్ కథితానిలిఖ్యంతే ధర్మప్రవృత్తిసంజ్ఞకే॥శౌచాదికాఃప్రవక్ష్యామి క్రియాశ్చానుక్రమేణతు। తిథీనామపి సర్వాసాం నిర్ణయానప్యసంశయాన్ ॥ యోగీశ్వరః ॥ యస్మిన్ దేశేమృగఃకృష్ణస్తస్మిన్ ధర్మాన్నిబోధత। ధర్మసంరక్షణార్థాయతస్మిన్దేశేవసేద్ద్విజః॥ ఉషఃకాలేసముత్థాయ చింతయేదాత్మనోహితం। స్మృత్వానారాయణందేవం స్తోత్రాణ్యపిచసంజపేత్ ॥

తా॥ నారాయణభట్టుఅను పండితవర్యుఁడు ధర్మప్రవృత్తియను ధర్మశాస్త్రగ్రంథమును రచించువాఁడై గ్రంథమునకునిర్విఘ్నముగా పరిపూర్తికొఱకు ఇష్టదేవతా నమస్కారరూపమగు మంగళమును చేయుచున్నాడు.

సకలచరాచరకర్తయు త్రికర్తయునగు నారాయణ మూర్తికి నమస్కారము చేసి; తచ్ఛక్తిస్వరూపిణియగు లక్ష్మికిమ్రొక్కి; గ్రంథరచనాసామర్థ్యమునిచ్చునసరస్వతికి నతులొనర్చి; విఘ్నములను నివారించు గణేశునుతించి;వందనపూర్వకముగా గురువులనాజ్ఞనువడసి: ధర్మసంరక్షణముకొఱకు కలియుగమందు అల్పమతులైన కర్మకులకు సులభముగా తెలియుటకొఱకు నారాయణనామకుండనైన నేను ధర్మప్రవృత్తియను గ్రంథమును చేయుచున్నాను. నేను మనుస్మృతి మొదలగు ధర్మశాస్త్రములను చక్కగాపరిశీలించి:ఆశ్వలాయనసూత్రములను:నారాయణరచిత వృత్తిరూపమగువ్యాఖ్యనుచూచి;స్మృతులలోని సారమును గ్రహించి,సప్రమాణవచనము

సితాష్టమీ; ప్రాతస్తు విధివత్స్నాత్వా వాజపేయఫలం లభేత్। అని అనఁగా చైత్రశుక్లాష్టమి బుధవారముతోను పునర్వసునక్షత్రముతోను గూడినపుడు యథావిధిగా ప్రాతస్స్నానముఁ జేసెనేని వాజపేయయాగముఁ జేసినఫలము లభించునని యర్థము.

చాతుర్మాస్యారంభము

చాతుర్మాస్యవ్రతప్రథమారంభము గురుశుక్రాస్తాదులందును నాశౌచాదికమందును గూడదు ద్వితీయాద్యారంభమపుడును జేయవచ్చును చాతుర్మాస్య వ్రతము శైవాదిమతస్థులును జేయవలెను వ్రతగ్రహణప్రకార మెట్లనిన జాజిపుష్పములు మొదలగు వాటిచే భగవంతునికి పూజచేసి... శ్లో॥ "సుప్తే జగన్నాథ జగత్సుప్తం భవేదిదం। విబుద్ధే చ విబుద్ధ్యేత ప్రసన్నో మే భవాచ్యుత' చతురో వార్షికాన్ మాసాన్ దేవస్యోత్థాపనావధి శ్రావణే వర్జయేచ్ఛాకం దధిభాద్రపదే తథా, దుగ్ధమాశ్వయుజే మాసి కార్తికే ద్విదలం త్యజేత్। ఇమం కరిష్యే నియమం నిర్విఘ్నం కురు మేఽచ్యుత; ఇదం వ్రతం మయాదేవ గృహీతం పురతస్తవ, నిర్విఘ్నం సిద్ధిమాయాతు ప్రసాదాత్తే రమాపతే: గృహీతేఽస్మిన్ వ్రతేదేవ పంచత్వం యదిమే భవేత్: తదా భవతు సంపూర్ణం ప్రసాదాత్తే జనార్ధన" అనిప్రార్థించి యనఁగా ఓజగన్నాథుఁడ నీవునిద్రించిన జగమునిద్రించును. నీవు మేల్కొనిన జగము దెలివినొందును. నాయందు ప్రసన్నుడవు గమ్ము వార్షికమాసములు నాల్గింటియందు భగవంతుని ప్రబోధము పర్యంతము శ్రావణమందు శాకము భాద్రపదమందు పెరుగును ఆశ్వీజమందు పాలును కార్తికమందు ద్విదళధాన్యమనగా పెసలు మొదలగుగింజలు రెండు భాగములుగా బుట్టుధాన్యము విడువవలయు నను నీవ్రతము నీయెదుటనా చేప్రారంభింపబడినది. దీని నిర్విఘ్నముగా ననుగ్రహింపుము ఒకవేళ వ్రతమధ్యమందు మరణమునొందితినేని నది సంపూర్ణ మగు నటులను గ్రహింపుమని ప్రార్థించి దేవునికి శంఖముచే నర్ఘ్యమీయ్యవలెను.



సముద్రస్నానవిధి

సముద్రమందు పూర్ణిమయు అమావాస్య మొదలగు పర్వములందే స్నానము చేయవలయును. శుక్రవారమందును మంగళవారమందును స్నానము జేయఁగూడదు. ॥శ్లో॥ అశ్వత్థసాగరౌ సేవ్యౌ న స్ప్రష్టవ్యౌ కదాచన. అశ్వత్థం మందవారేచ సముద్రం పర్వణిస్పృశేత్: న కాల నియమస్సేతౌ సముద్రస్నానకర్మణి. అని అనగా నశ్వత్థవృక్షమును సముద్రమును సర్వదా సేవింపవలెనుగాని స్పృశింపఁగూడదు. శనివారమయినచో నశ్వత్థమును బర్వమయినచో సముద్రమును స్పృశింపవచ్చును. సేతువునందయినచో నెప్పుడును నిషేధములేదని సముద్రస్నానవిధి గ్రంథాంతరముచే దెలియవలెను

పంచమియందు నాగపూజ

చైత్రశుక్లపంచమియం దనంతాది నాగపూజఁ జేసి క్షీరము ఘృతమును నివేదన జేయునది. ఈపంచమియందే లక్ష్మీపూజనము మఱియు నాతిథియందే యుచ్చైశ్శ్రవాదులఁ బూజించుట మొదలగు వ్రతము విధింపఁబడినది, ఈవ్రతము లన్నిటియందుఁ బంచమి సామాన్యనిర్ణయముచొప్పున గ్రహింపునది. ఇట్లు ముందును విశేషముఁ జెప్పనిచోటుల సామాన్యనిర్ణయమునే గ్రహింపునది. షష్ఠియందు స్కందునికి దమనసమర్పణము నవమియందు దేవికిని బూర్ణిమయందు సర్వదేవతలకును దమనారోపణమని మఱియొకస్థలమునఁ దెలియునది. చైత్రశుక్లాష్టమియందు భవానీదేవియుత్సవము అపుడు బుధవారముతోఁగూడిన యష్టమి గ్రహించునది, అట్టి యష్టమి పునర్వసూనక్షత్రముతోఁ గూడినపు డశోకవృక్షముమొగ్గల నెనిమిది భక్షింపవలెను. ॥శ్లో॥ త్వా మశోక నరాభీష్ట మధుమాససముద్భవ, పిబామి శోకసంతప్తో మామశోకం సదా కురు; అని అనఁగా వసంతమందుఁబుట్టి సమస్తజనులకుఁ బ్రియమైన ఓయశోకమా! నేను శోకతప్తుఁడను. నిన్ను నియమముతో భక్షించుచున్నానునన్ను శోకరహితునిఁ జేయుమని యర్థము; ఈతిథియందే యోగవిశేషమున్నచోఁ జేయుకృత్యము ॥శ్లో॥ పునర్వసు బుధోపేతా చైత్రేమాసి

స్నానకాలేతు సర్వదా॥ మంత్రః॥ అగ్నా అగ్న ఇహావసే దధిగాసం సరీమతుః। అయంయజ్ఞో జేనయః। అయామ్మి మేధః । అగ్నే భవనుష ఋత్వః అత్రియామనిదాః । అగ్నేరతపాణః । అగ్నిందూతంపురో దధే । అగ్నే బోధస్వ। అద్యామురీయతద్విష్ణోః యత్కించేదమ్॥” స్వరతో వర్ణతశ్చైవ జపేదేతాంబుచ స్తతః। త్రిరాప్లుత్య ద్విరాచమ్య గాయత్ర్యా స్నానమాచరేత్॥ శౌనకః॥ హస్తాభ్యాంజలమాదాయ సకృదేవాభిమంత్రితం మస్తకేచ ముఖే బాహ్వో హృదయే పృష్ఠ దేశకే। అభిషించేత్స్వమాత్మానం గాయత్ర్యా వారుణీముద్రియా ఏకాన్యత్వా జపేద్ [illegible] ప్లావించబుచంతతః॥ స్మృత్యుక్తవిధినా స్నాత్వా [illegible] రాచమ్యతతః పర। ప్రాణాయామత్రయంకృత్వా సంకల్ప్య విధి తర్పయేత్॥ అక్షతో దకపూర్ణైన దేవతీర్థేన తత్రతు। బ్రహ్మాదితర్పణంకుర్యాత్ [illegible] పవీత్యథ। ఉదఙ్ముఖో నివీతీతు యజ్ఞమన్మ త్రితోద్వకైః । కృష్ణద్వైపాయనాదీంశ్చ తర్పయేదృషి తీర్థతః। దక్షిణాభిముఖో భూత్వా ప్రాచీనావీత్యతః పరం। తర్పయే త్పితృతీర్థేన తిలైః సోమసితాన్వథ॥ యన్మయా దూషితం తోయం శారీరమలసంయుతం। తత్పాపస్య విశుద్ధ్యర్థం యక్ష్మాణం తర్పయా మ్యహమ్॥ అసంస్కారాశ్చ యేకేచి జ్జలాశాః పితరో మమ। తేషా [illegible] తేసలిలం మయా॥ హస్తాభ్యాంచ క్షిపే త్తోయం తత్తిరేసలిలాద్బహిః। ఉత్తీర్య పీడయేద్వస్త్రం మంత్రతో దక్షిణేతతః॥ యేకేచాస్మత్కులేజాతా అపుత్రాగోత్రిణోమృతాః। తేగృహ్ణంతు మయాదత్తం వస్త్రనిష్పీడనోదకం। దర్భాన్విసృజ్య తత్తీరే హ్యుపవీతీద్విరాచమేత్। అక్లిన్నవస్త్రంసంప్రోక్ష్య శుచీవ ఇతిమంత్రతః॥ పరిధాయ సువస్త్రంతు యునంనస్త్రాణిమంత్రతః॥ స్నాత్వా దేహంసమ్మృజ్యేత శిరోంగాన్యథవా ద్విజః॥ యోగీశ్వరః న తస్మాత్కాయం సమ్మృజ్యేత హ్యాంబరేణకరేణవా॥ శ్వాన దేహేని సామ్యంచ పునస్స్నానేన శుధ్యతి॥ తిస్రః కోట్యోర్ధకోటీచ । యా॥ [illegible] నిరూనుపే। వసంతిసర్వతీర్థాని తస్మాన్న పరిమార్జయేత్। పిబంతిశిరసో దేవాః పిబంతిపితరో ముఖాత్। మధ్యాచ్చ యక్షగంధర్వా అధస్తాత్సర్వజంతవః॥ సురాపానసమంతోయం పృష్ఠతః కేశబిందవః।

యున్నది. నాశక్తికొలంది యందు సమన్వయమును వ్రాయుదును- ఇంకా వ్యత్యా సములున్నయెడల పండితులు గ్రహించి సవరింతురని కోరుచున్నాను.

అథ మలమూత్రోత్సర్జనవిధిః

శ్లో॥ దశహస్తం పరిత్యజ్య మూత్రంకుర్యాజ్జలాశయే। శత హస్తంపురీషేతు నదీతీరేచతుర్గుణమ్॥ యాజ్ఞవల్క్యః॥ దివాసంధ్యా సుకర్ణస్థ బ్రహ్మసూత్ర ఉదఙ్ముఖః। కుర్యాన్మూత్రపురీషేచ రాత్రౌచే ద్దక్షిణాముఖః। వాక్యం బ్రహ్మచారివిషయ ఇతికేచిత్, ఏకవస్త్ర విషయ ఇత్యన్యే॥ వసిష్ఠః॥ కృత్వా యజ్ఞోపవీతంతు పృష్ఠతః కంఠ లంబితం। విణ్మూత్రేతు గృహీ కుర్యా ద్యద్వాకర్ణే సమాహితమ్॥ యమః॥ ప్రత్యఙ్ముఖస్తుపూర్వాహ్ణే పరాహ్ణే ప్రాఙ్ముఖస్తథా। ఉద ఙ్ముఖస్తుమధ్యాహ్నే నిశాయాం దక్షిణాముఖః॥ పాయణీయే॥ గృహీ త్వా జలపాత్రంతు విణ్మూత్రంకురుతేయది। తజ్జలం మూత్రసదృశం నీత్వాచాంద్రాయణంచరేత్। మూత్రే శుద్ధిర్దశైకత్ర పురీషేవామ కర్ణకే। ధారమేద్బ్రహ్మసూత్రంతు మైథునే హ్యుపవీతవత్॥ అంత ర్ధాయతృణైర్భూమిం శిరఃప్రావృత్యవాససా। వాచంనియమ్యయా త్నేన ష్ఠీవనోచ్ఛ్వాసవర్జితః। కృత్వాసమాపాదపృష్ఠౌ మలమూత్రే సముత్సృజేత్। అన్యథా కురుతేయస్తు మలంప్రాశ్నాతి సద్విజః॥ ఫాలకృష్టే ఖలేచి [illegible] నల్మీకేగిరిమస్తకే। దేవాలయేనదీతీరే దర్భే పుష్పేచ శాద్వలే। సచ్ఛాయాయాసువృక్షేషు మార్గే గోష్ఠాంబుభస్మసు। అగ్నౌచగచ్ఛంస్తిష్ఠంచ విణ్మూత్రంచనోత్సృజేత్॥ వాయ్వగ్ని గుర్వర్కసోమాంశ్చ సంధ్యాంబుస్త్రీద్విజన్మనః। పశ్యన్నభిముఖశ్చ వా నిష్ఠాంమూత్రంచనోత్సృజేత్॥ మనుః॥ అరణ్యేసుదకేరాత్రౌ చోరవ్యాఘ్రాకులేపథి। కృత్వామూత్ర పురీషేచ ద్రవ్యహస్తో నదుష్యతి॥ కాష్ఠాదినాప్యపానస్థమమేధ్యంనిరసృజేతచ। కంకమూల ఫలాంగారై ర్నామేధంనిరసృజేతవై॥ మూత్రంకృత్వా వినాశౌచనం కచ్ఛంబధ్వా ద్విజాధమః। కచ్ఛాన్వితో మూత్రయుక్తస్సమూఢో నరకంవ్రజేత్॥ ఇతిమూత్రపురీషోత్సర్జనవిధిః॥

తా॥ తటాకాదులకు పదిమూరల దూరమును విడిచి మూత్రమును విడువవల యును. నూఱుమూరలు విడిచి పురీషమును విడువవలయును- నదీతీరమందైతే పెన

చెప్పినవాటికి నాలుగురెట్లు దూరమును విడువవలయును; మూత్ర పురీషములను విడుచునప్పుడు యజ్ఞోపవీతమును చెవుకుతగిలించి పగటికాలమందును సంధ్యాకాలములు రెంటియందును యుత్తరాభిముఖుఁడై యుండవలెను- రాత్రియందు దక్షిణముఖుఁడై యుండవలయును. ఇట్లు యాజ్ఞవల్క్యముని చెప్పెను- ఇది బ్రహ్మచారివిషయమని కొందరు, ఉత్తరీయములేక యేకవస్త్రముతో నున్నపుడ నిమతికొందరున్నూ చెప్పుచున్నారు- యజ్ఞోపవీతమును నివీతిగాచేసి వీపుమీదికివేసి గృహస్థు మలమూత్రములను విడువవలయును- లేక కర్ణమందుంచియు చేయవచ్చునని వసిష్ఠుఁడు వచించెను. పూర్వాహ్ణకాలమందు పశ్చిమముఖముగాను: మధ్యాహ్నకాలమందుత్తరముఖముగాను, అపరాహ్ణకాలమందు తూర్పుముఖముగాను కూర్చుని మూత్రపురీషములను వదలవలయునని యముఁడు చెప్పియున్నాడు మలమూత్రములను విడుచుసమయమందు జలపాత్రనుభూమియందుంచవలయునుగాని హస్తముతో పట్టుకొనరాదు. అట్లుచేసినయెడల ఆజలము మూత్రసమానమగును. ఆజలముతో శుద్ధిచేసినయెడల చాంద్రాయణమును చేయవలయును. మూత్రమును వదలునపుడు యజ్ఞోపవీతమును దక్షిణకర్ణమందును: పురీషమునువదలునపుడువామకర్ణమందును యుంచవలయును. మైథునమందుపవీతిగా నుంచవలయునని సాయణీయస్మృతియందున్నది. మైథునమందు నివీతిగా వీపుమీద నుంచుకొనుమని గ్రంథాంతరమందున్నది. ముందుగా భూమిమీద తృణములను పరచి, శిరస్సునకు వస్త్రముచుట్టి, మౌనమువహించి, నిష్ఠీవనమును; శ్వాసను రానివ్వక రెండుపాదములుసమానముగానుంచి మలమూత్రములను విడువవలెను. అట్లుగాక భిన్నముగా చేసినయెడల నరకమందు మలభోజియగును. దున్నినభూమియందును, కళ్ళములందును, స్మశానమందును, పుట్టయందును: కొండమీదను: దేవాలయములందును: నదీతీరములందును. కుశస్థలములందును: పుష్పవనములందును, పచ్చిగడ్డిస్థలములందును: జనులుపయోగించుకొను నీడలుగల వృక్షములనీడలందును, మార్గములందును, పశువులుండుచోట్లను: జలమందును: భస్మమందును, అగ్నియందును:నడుచుచునుః శయనించియు మలమూత్రములను విడువరాదు-మఱియు వాయువునకు, గోవులకు, అగ్నికిః రవికిః చంద్రునకు: సంధ్యాకాలదిక్కులకు జలాశయమునకు: స్త్రీలకు: బ్రాహ్మణులకు అభిముఖముగా కూర్చుని: మలమూత్రములను వదలరాదు.మరియు ద్రవ్యమును హస్తాదికమందు ధరించి వదలరాదు. కాని అరణ్యమందు జలాభావస్థలమందును: రాత్రియందుని: దొంగలు పులులు మొదలగుభయంకరజంతువున్నప్పుడును: ద్రవ్యమును ధరించియు మలమూత్రములను విడువవచ్చును. దోషములేదని మనువు చెప్పెను. పురీషమును వదలినతరువాత గుదమందుండు అమేధ్యమును కాష్ఠముల

మున్ను స్నానముః జేయవలయునని భావము. వాజసనేయి శాఖవారికిగాక మిగిలిన శాఖలవారికందరికిన్ని సముద్రగాములగు నదులందుప్రవాహాభిముఖముగస్నానము విహితము వాజసనేయి శాఖవారికి ప్రవాహమందునూ సూర్యాభిముఖముగానేస్నానం విహితమని తెలియుచున్నది.

అధ గోమయస్నానవిధిః

శ్లో॥ ఆచమ్య గోమయం వామే హస్తే ధృత్వా విభజ్య చ ॥ త్రిధాత్రిణైవ ప్రోక్ష యేద్భూర్భువస్స్వరోం॥ సర్వదిక్షు క్షిపేత్ కించి ద్గోమయం ప్రణవేన తు ॥ మానస్తోక ఇమం మంత్రముక్త్వా తదభిమంత్రయేత్ । గంధద్వారామనేనాంగం మస్తకాద్యనులేపయేత్ ॥ ఉదుత్తమంముముగ్ధి హిరణ్యశృంగమిత్యథ । ప్రసమాత్ర జంబృహత్సూక్తమవతే హేళ ఇత్యృచా॥ యాః ప్రవత ఇత్యేకాం క్షాళ మధ్యే ప్రక్రమాత్ । సుమిత్రా న ఆప ఇత్యేన ముపోయ్యామ్యేక్షిపేద్బహిః । నమోనారాయణాయేతి చతురశ్రం ప్రకల్పయేత్ । తీర్థం పుష్కరసంజ్ఞం తత్ర సన్నిహితో హరిః ॥*ఇదం విష్ణురనేనైవ మంత్రేణాదిత్యమీక్షయేత్ । సవ్యాహృతికాం గాయత్రీం జప్త్వా స్నానం సమాచరేత్ ॥ ద్విరాచమ్య జలేనైవ ధృత్వా చైవోర్ధ్వపుండ్రకం । అంతశ్చరసి భూతేష్వర్ఘ్యం సముద్రాదూర్మిరిత్యృచా॥ ఆపో అస్మాంశ్చ గాయత్ర్యా శిరసా హ్యభిషేచయేత్ ॥ తతస్స్నాత్వా ద్విరాచమ్య హ్యాంబయో యంతి నైజపేత్ ॥ ఆపోహిష్ఠేమమ్మేగంగే సత్వన్నో అగ్న ఇత్యృచా । వ్యాహృతీభిశ్చ మంత్రాంతే కుశైర్మార్జనమాచరేత్॥ ఆపోహిష్ఠాదిభిర్మంత్రైర్జలమాలోడ్య వై తతః । ఋతంచేత్యాదిభిర్మంత్రై రఘమర్షణకం జపేత్ ॥ * హగంసశ్శుచిషదిత్యేకాం పూతం పవిత్రేణేతి చ ॥ వ్యాహృతీకాం గాయత్రీం త్రిర్జప్త్వా థ నిమజ్జయేత్॥ అథాచమ్య తతో విద్వాన్నామభిః కేశవాదిభిః ॥ ద్వాదశభిర్నిమజ్యాథ ఋతం చేతి చ వై జపేత్ । హగంసశ్శుచిష దిత్యేతాం త్రిర్జపన్మార్జనం చ కుర్యాత్॥ త్వన్నో అగ్నే తతశ్చైవ సత్వన్నో అగ్న ఇత్యథ। తరత్స ఇతి సూక్తం చ జపన్ స్నానం సమాచరేత్॥ అకారాదిహకారాంతా ఋచస్సర్వాస్తు తాః పఠేత్ । "విప్రశ్చానుక్రమేణైవ

* పా॥ హగంస ఇత్యృధనైః పూతం పవిత్రేణేత్యృథా జపేత్ ॥

వ్యర్థము. ప్రతిదినము ప్రాతస్స్నానమునదులందుగాని దేవఖాతములందుగాని చేయవలెను. దేవఖాతములనఁగా దేవతలచే త్రవ్వబడినవి. నద్యాదులు లేనప్పుడుతటాకమందుగాని, కూపమందుగాని స్నానము చేయవలెను, జలమందు మునిగి జుట్టుముడివేసి ఆచమనముచేసి సంకల్పముచేసి తిరిగిస్నానముచేయవలెను. ఏడుదినములందు వరుసగా ప్రాతస్స్నానము చేయనివాఁడు (బ్రాహ్మణుడు) శూద్రుఁడగును-కాబట్టి బ్రాహ్మణుఁడు ప్రతిరవివారమందును స్నానము ప్రాతఃకాలమందు చేయవలెను. అనఁగా ప్రతిదినము చేయలేనిబ్రాహ్మణుఁడు ప్రతి రవివారమందైనను ప్రాతస్స్నానము చేయవలయునని భావము. శరీరము తొమ్మిది రంధ్రముల నుండి రాత్రింబగళ్ళు మలమును స్రవించుచుండునుగనుక ప్రాతస్స్నానముచేత పరిశుద్ధమగును. నదికి స్వయముగా వెళ్ళుటకు శక్తిలేనప్పుడు కుమారులవలనగాని శిష్యులవలనగాని నదీజలమును తెప్పించుకొని యింటియందు స్నానము చేయవలయును- శూద్రునిచేత జలముతెప్పించుకొని స్నానముచేయకూడదు, ఒకహస్తముతో స్నానముచేయఁగూడదు. బ్రాహ్మణులవలనతేబడిన జలముతోనే బ్రాహ్మణుడు స్నానమాచరించవలయును. జలమందాచమనముచేయునప్పుడు మోకాళ్ళు మునుగునంతవరకు దిగి ఆచమనముచేయవలెను. అంతకు తక్కువజలమందైతే కూర్చొని ఆచమనముచేయవలయును- ముందుగా స్నానముఁజేసి శిఖను ముడివేసి రెండుమారు లాచమనముఁజేసి తిరిగి స్నానముఁజేయవలయును, సంకల్పమునుజేసి మంత్రములతో స్నానముఁజేయవలెను. రెండుచేతులందును దర్భలనుధరించి, శిఖను ముడిబెట్టి ప్రాణాయామమునుజేసి సంకల్పమును చేయవలయునని యముఁడుచెప్పెను-ముందుగా నాభిదఘ్నజలమందునిల్చి శిఖను విప్పి చెవులను ముక్కునుమూసి ముమ్మారు మునుఁగవలయునని విష్ణువు వచించెను. నాభిమాత్ర జలమందుండి 7,12,5,3 మాఱులలో నొకప్రకారము మునిగి స్నానముఁజేయవలెను. తరువాతశరీరమునుతోముకొని ఆచమనమునుజేసి తిరిగి స్నానముఁజేసి ఆపోహిష్ఠామయోభువః అనుమంత్రములతో మార్జనమునుజేసికొని పొటనవ్రేలియందు యజ్ఞోపవీతమునుధరించి ముమ్మాఱు ప్రదక్షిణముగాచేసి యాఃపవిత్రే, ఇదంమెగంగే, అనుమంత్రములను జపించవలయునని విశ్వామిత్రుఁడుసుడివెను స్నానము పంచాంగములు గలది. 1 సంకల్పము, 2సూక్తపఠనం. 3 మార్జనము, 4 అఘమర్షణము, 5 దేవర్షిపితృతర్పణము ప్రవాహములందు ప్రవాహాభిముఖముగానుండి స్నానము, మార్జనము, అఘమర్షణమునుజేయవలెను. తటాకాదులందు సూర్యాభిముఖముగానుండి చేయవలయును, రాత్రియందు తూర్పుముఖముగాని, యుత్తరముఖముగాఁగానుండి జేయవలయును. అనఁగా నిలువనీటియందు సూర్యాభిముఖముగనున్నా ప్రవాహమందు ప్రవాభిముఖముగా

చేతను: గడ్డిచేతను కందమూలములచేతను: ఫలాదులచేతను: బొగ్గులచేతను గాని తుడువరాదు. మూత్రమువిడిచి శౌచమును చేసుకొనక గోచిని ధరించినయెడల నరకమును బొందును. మరియు గోచిని విప్పక లింగమును ప్రక్కకుదీసి మూత్రమును విడుచువాడున్నా నరకమును బొందును, ఇందుకు ప్రమాణము శ్లో॥ కటస్పృష్టసితివస్త్రే పురీషంకురుతేనరః। మూత్రంవామైథునంవాపి సమూఢో నరకం వ్రజేత్ ॥ ఇట్లు మూత్రపురీషోత్సర్జన విధానము ముగిసెను.

అథశౌచవిధిః

శ్లో॥ తీర్థేశౌచంనకుర్వీత కుర్వీతోద్ధృతవారిణా। రత్నిమాత్ర జలంత్యక్త్వా కుర్యాచ్ఛౌచమనుద్ధృతే॥స్మృత్యర్థసారే ॥ శౌచంతు ద్వివిధంప్రోక్తం బాహ్యమాభ్యంతరంతథా। మృజ్జలాభ్యాంస్మృతం బాహ్యం భావశుద్ధిస్తథాంతరమ్ ॥ గృహీతశిశ్నశ్చోత్థాయ మృద్భిరభ్యుద్ధృతైర్జలైః। గంధలేపక్షయకరం శౌచంకుర్యాదతంద్రితః ॥ స్మృతౌ॥ మృచ్ఛ్వేతవర్ణావిప్రస్యరక్తాక్షత్రస్యమృత్తికా। వైశ్యస్య పీతవర్ణాతు శూద్రాణాంకృష్ణమృత్తికా॥ స్మృత్యర్థసారే। అంతర్జలే దేవగృహే వల్మీకేమూషకస్థలే। కృతశౌచావశిష్టాచ నగ్రాహ్యాః పంచమృత్తికాః॥ మలమూత్రసమీపేయావృక్షమూలస్థితాచయా వాపీకూపతటాకేషు నగ్రాహ్యాః పంచమృత్తికాః॥ మార్గేఖిలశ్మశానస్థాః పాంసులామలినాస్త్యజేత్। కీటాంగారాస్థిసహితా నాహరేచ్ఛర్కరాన్వితాః॥ అంతర్జలగతాం గ్రాహ్యా దూరతోమణిబంధనాత్। ఆరణ్యకేష్వసంస్పృశ్యా గ్రామ్యేష్వాహరణం విదుః॥స్మృతౌ॥ ఆహరేన్మృత్తికాంవిప్రః కూలాద్వాపీతటాకయోః। శుద్ధదేశేసుసంవీక్ష్య శర్కరాశ్మవివర్జితామ్॥ అభావేమృదఉక్తాయాం యస్మిన్దేశేతుయాభవేత్। తయాశౌచంప్రకుర్వీత ద్విజోమృత్తికయాపిచ ॥ అర్ధప్రసృతిమాత్రాతు ప్రథమామృత్తికాస్మృతా। ద్వితీయాచతృతీయాచ తదర్ధాపరికీర్తితా॥ ద్విపర్వపూరమాత్రావామృత్తికాఃపరిమాణికాః ॥ గుదశౌచే ఆర్ద్రామలక మాత్రావా మూత్రశౌచేతు మృత్తికా॥ ముఖశుద్ధికారిణి శౌచే లేపగంధ క్షయో యావత్ తావద్వ్యయం స్మృతం ॥ వసిష్ఠః॥ పంచాపానేదశైకస్మిన్నుభయోస్సప్తమృత్తికాః। ఏతచ్ఛౌచంగృహస్థస్య ద్విగుణం బ్రహ్మచారిణః॥ వానప్రస్థస్యత్రిగుణం

యతీనాంచతుర్గుణమ్ ॥ ♦ యద్దివావిహితంశౌచం తదర్ధనిశికీర్తితం । తదర్ధమాతురేప్రోక్తం ఆతురస్యార్ధమధ్వని ॥ స్త్రీశూద్రదేరశక్తానాం బాలానాం నోపవీతినామ్ ॥ గంధలేపక్షయకరం శౌచం ప్రోక్తం మహర్షిభిః । శౌచంయత్నాత్సదా కార్యం శౌచమూలో ద్విజస్స్మృతః ॥ శౌచాచారవిహీనస్య సమస్తా నిష్ఫలాఃక్రియాః ॥ మూత్రేత్తు ద్విగుణంశుక్లైమైథునేత్రిగుణంస్మృతమ్ ॥ పద్భ్యాంతు శోధయేత్తీరం నాన్యథా శుచితామియాత్ । పాదపృష్ఠేపాదతలె తిస్రస్తిస్రశ్చ మృత్తికాః ॥ ఏకైకయా మృదాపాదౌ హస్తౌ ప్రక్షాళయేత్తతః । వామంప్రక్షాళయేదాదౌ శూద్రాదిర్వాకథంచన । శౌచాద్యృతెవామపాదె పశ్చాద్దక్షిణమేవచ । మూత్రింవాథమలం విప్ర స్నాత్వాతువిసృజేద్యది ॥ ఆజంఘంమూత్రికేపాదౌ ఆజాను క్షాళయేన్మలే। యతిస్తువిసృజేత్స్నాత్వా మూత్రింవాథమలంయది॥ ఆజంఘుంక్షాళయేన్మూత్రేత్ర్ ద్విరాచమ్యైకకేర్మలే॥ ఇతిస్మృత్తికా శౌచ విధిః ॥

తా॥ మలమూత్రములను వదలినతరువాత తటాకాదులందు శౌచమునుచేసి కొనరాదు. తటాకాదులనుండిపాత్రితో జలమునుగ్రహించి శౌచము నాచరించ వలయును. పాత్రములేనియెడల పిడిమూరదూరము జలమునకుడిచేతితో గ్రహించి యెడమచేతితో నుంచుకొని యెడమచేతితోప్రక్షాళనము చేసుకొనవలయును.ఇచ్చట శౌచము గుదప్రక్షాళనరూపమా లేక తరువాత చేయు హస్తప్రక్షాళనరూపమాఅను సందేహము గలుగుచున్నది. ప్రస్తుత ప్రకరణమునుబట్టి విచారించగా గుదప్రక్షాళనరూపమేయగునని తోచుచున్నది.ఈశౌచము బాహ్యమనియు;అభ్యంతరమనియు రెండువిధములు. ఇందులో బాహ్యము మృత్తికచేతను: జలముచేతను గలుగును. అంతరము మనస్సుయొక్క-శుద్ధివల్లగలుగును.మలమునువిడిచినతరువాతశిశ్నమును వామహస్తముతో పట్టుకొని లేచి తటాకాదులనుండి గ్రహించిన అనగా పాత్రితో

♦ పక్షాంతరం॥ ఆత్రేయః ॥ త్రిర్లింగేమడపానేచ సవ్యహస్తే దశకతః।ఉభయోస్సప్తదాతవ్యాః పునరేకాగుదేతథా ॥ కరాగ్రే కరపృష్ఠేచ ఊర్ధ్వోరేకైకమేవవా॥భారద్వాజః ॥ ద్వేలింగేద్వేద శాపానే మృత్తికాశౌచసిద్ధయే । భారద్వాజమతేనోక్తం శేషం సర్వం సమానతః ॥

స్నానమాచరేత్ ॥విష్ణుః॥ జలేనిమజ్జ్యలబధ్నీయా చ్ఛిఖామాచమ్య వైద్విజః। పునరాచమ్యసంకల్ప్య పద్యాంస్నానం సమాచరేత్ ॥ నప్తాహంప్రాతరస్నాయీ ద్విజశ్శూద్రత్వమాప్నుయాత్ ॥ తస్మాత్స్నానంప్రకర్తవ్యం రవిజాలేసదైవహి । మనుః॥ అత్యంతమలినః కాయో నవచ్ఛిద్రసమన్వితః॥స్రవత్యేవదివారాత్రౌప్రాతస్నానం విశోధనమ్॥ నదీంగంతుమశక్తశ్చేద్గృహేవా స్నానమాచరేత్ । స్వయ మైచాథ శిష్యైర్వా పుత్రైర్వాహృతవారిణా॥ పరాశరః ॥ నస్నాయా చ్ఛూద్రహస్తేన నైకహస్తేనవాతథా ॥ ఉద్ధృతాభిరపి స్నాయా దాహృతాభిర్ద్విజాతిభిః ॥ స్మృత్యర్థసారే॥ జానుమాత్ర జలేతిష్ఠ న్నాచామన్నినదుష్యతి।ఉపవిష్టస్సమాచామేజ్జానుమాత్రాదధోజలే॥ ద్విరాచమ్యనిమజ్జ్యాథ పునరేవద్విరాచమేత్ । మంత్రైశైవశిఖాంబధ్వా ప్రాణానాయమ్యవైతతః ॥ యమః ॥ కరాభ్యాం ధారయేద్దర్భా న్శిఖాబంధంవిధాయచ। ప్రాణాయామత్రయంకుర్యాత్సంకల్పంచసముచ్చరేత్ ॥ విష్ణుః॥ నాభిమాత్రజలేస్థిత్వా కృత్వా కేశాగ్రజిఖాంద్విజః । నిరుద్ధకర్ణనాసస్తుత్రివారం మజ్జనంచరేత్ ॥ విశ్వామిత్రః॥ నాభిమాత్రజలేతిష్ఠ సప్తద్వాదశపంచచ॥ త్రివారం వాపిచాప్లుత్య స్నానమేవంవిధీయతే ॥ స్నాత్వాథదేహంప్రక్షాళ్య పునస్స్నాత్వాద్విరాచమేత్ । ఆపోహిష్ఠాదినవభిర్వారుణైర్మార్జయేదథ ॥ సాంగుష్ఠయజ్ఞసూత్రేణ త్రిః ప్రదక్షిణమాచరేత్ । యాః ప్రవతిఇతిజపేదిమమ్మేగంగఇత్యృచమ్॥ స్మృతౌ॥ సంకల్పంసూక్త పఠనం మార్జనంచాఘమర్షణం । దేవాదితర్పణంచైవ పంచాంగం స్నానమాచరేత్ ॥ వసిష్ఠః ॥ స్రోతసోభిముఖంస్నాయా న్మార్జనం చాఘమర్షణం అన్యత్రతారకాముఖోరాత్రౌ ప్రాఙ్ముఖోగ్నిముఖోపివా స్రోతసోభిముఖోమజ్జే ద్యత్రాపఃప్రవహంతిచ। స్థావరేషుచసర్వేషు వాప్యాదిత్యాభిముఖస్తథా॥ యాయాస్సముద్రగానద్య స్తాసుస్నానస్తు సమ్ముఖం సర్వేషాంశాఖినామేవం వినావాజసనేయినః । ప్రయోగ పారిజాతసరణ్యామ్ ॥

తా॥ విష్ణువు చెప్పుచున్నాడు. నదీస్నానము ముఖ్యము. తటాకస్నానము మత్యమము. దిగుడుబావిస్నానము సామాన్యము, పాత్రిలోని జలముతోస్నానము

లావుండవలయును. పూర్వార్ధమందుకూర్చగాచేయవలెను. ఇకను దంతధావనమందు నిషిద్ధవృక్షములు చెప్పఁబడుచున్నవి. జెముఁడు. తాళము, హింతాళము: మొగలి. మహాపటము. ఖర్జూరము, నారికేళము ఈసప్తవృక్షములు నిషిద్ధములు, వీటితో దంతధావనమాచరించువాఁడు చండాలుఁడై జనించును. ఇందుకు ప్రాయశ్చిత్తము గంగాస్నానము, పాడ్యమి, షష్ఠి: నవమి, ద్వాదశి, పూర్ణిమ, అమావాస్య, కృష్ణాష్టమి, కృష్ణచతుర్దశి, సంక్రాంతిదివసము; ఈతిథులందు దంతధావనముచేయగూడదు దంతధావనమందును, అభ్యంగస్నానమందును, సింధుస్నానమందును, మైథునమందును, జననమందును. మరణమందును: తాత్కాలికతిథిని గ్రహించవలెను. అనఁగా ఆయా కర్మకాలములకు యేతిథివచ్చునో ఆతిథినే గ్రహించవలయునుఅనిభావము. మఱియు ఆదివారమందును; వ్యతీపాతయోగమందును: సూర్యసంక్రాంతులందును, జన్మవారమందును, నందాదులందును, పర్వములందును, దంతకాష్ఠమునుగ్రహించరాదు. అనగా దంతములకు కాష్ఠమును కూర్చగూడదు. నిషిద్ధకాలములందు ఆకులతోగాని గడ్డితోగాని దంతధావన మాచరించవలయును. ఏకాదశినాడున్ను, అమావాస్యనాడున్ను ఆకులుగూడ పనికిరావు. అదరైకాదశులందున్ను నేరేడు, జువ్వి మామిడి; ఆకులతో దంతధావన మాచరించవలయునని క్రొందరు చెప్పిరి. ఏకాదశినాడు ఆకులతోగాని గడ్డితోగాని దంతధావనముచేసి స్నానముచేసి దేవపూజచేసి వ్రతమును సంకల్పించవలెను. సూర్యోదయానంతరముదంతధావనమునుచేయువాడు సూర్యహత్యాదోషమును బొందును. వానివంశము నశించును. రోగికిఈనిషేధము లేదు. అనఁగా రోగి సూర్యోదయానంతరమున్ను దంతధావనము చేయవచ్చును. ఆదివారములందును; వ్యతీపాతలందును, సంక్రాంతులందును, 1.6, 11, 2, 7, 12, తిథులందును, పంచపర్వములందును యేకాదశీ శ్రీరామనవమీమొదలగువ్రతపర్వములందును దంతధావనముగాని, అభ్యంగముగాని, క్షౌరముగాని, మైథునముగాని చేయువాడు చండాలుఁడై పుట్టును. దంతధావనము బొగ్గులతోగాని, యిసుకతోగాని భస్మముతోగాని, వ్రేళ్ళగోళ్ళతోగాని:రాళ్ళతోగాని, మన్నుతోగాని చేయఁగూడదు, దంతకాష్ఠములు దొరకనిసమయమందును: నిషిద్ధతిథులందును: జలముతో పన్నెండు మాఱులు గండూష మాచరించవలెను. అట్లు చేసినయెడల ముఖశుద్ధిగలుగును.

అథ స్నానవిధిః

విష్ణుః ॥శ్లో॥ ఉత్తమంతునదీస్నానంతటాకేమధ్యమంస్మృతం। వాపీస్నానమనుసామాన్యం భాండస్నానంప్రథాభవేత్ ॥ నదీషు దేవఖాతేషు ప్రాతస్నాయాద్దినేదినే । తదభావే తటాకేవా కూపేవా

గ్రహించిన జలముతోను మృత్తికతోను దుర్గంధమున్ను. అమేధ్యసంబంధమున్ను లేకుండునట్లుగా శౌచమును చేసుకొనవలయును. మృత్తికబ్రాహ్మణులకు తెల్లనిదియు, క్షత్రియులకు రక్తవర్ణముగలదియు; వైశ్యులకు పచ్చనిదియు, శూద్రులకు నల్లనిదియు ప్రశస్తము. జలమధ్యను, దేవాలయమందును: పుట్టలందును, యెలుకలుండు స్థలమందును మఱియొకరు శౌచముచేయఁగా మిగిలినదియు మృత్తికను గ్రహించరాదు. మలమూత్రములకు సమీపమందును, వృక్షమూలమందును, బావులందును, తటాకములందును మృత్తికను గ్రహించగూడదు, మార్గమందును, కళ్ళమందును, శ్మశానమందును మృత్తికను గ్రహించగూడదు. దున్ను పనికిరాదు. మలినమృత్తికగూడదు. పురుగులు, బొగ్గులు, ఎముకలుగల మృత్తిక పనికిరాదు. రాళ్ళుగల మృత్తిక పనికిరాదు. అరణ్యమందైతే జలమందుమణికట్టులోపలమృత్తికను గ్రహించవచ్చును. గ్రామములందు యథోక్తప్రకారముగానే మృత్తికను గ్రహించవలయును, వాపీతటాకాదులయొక్క తీరములనుండి రాళ్ళు మొదలగునవిలేని మృత్తికను గ్రహించవలయును. అని స్మృతి చెప్పుచున్నది. చెప్పఁబడిన మృత్తికలేనప్పుడు యేదేశమందేమృత్తిక లభించునో అదేశమందామృత్తికతోనే శౌచమును చేసుకొనవలయును. ముందుగా అరచేరెడు మృత్తికతోను, తరువాత దానిలోసగము, తరువాత దానిలో సగమును గ్రహించవలయును, రెండుపర్వములకు వచ్చినంతగాని, రుద్రాక్షప్రమాణమృత్తికముగాని గ్రహించవచ్చును. మూత్రమందు పచ్చిపుసిరికాయ ప్రమాణమైన మృత్తికను గ్రహించవలెను. మనువుఒకటి శిశ్నమునకు మూఁడుగుదమునకు లేక రెంటికిని రెండు రెండు మృత్తికపుండలు అని చెప్పెను. వసిష్ఠుఁడు అయిదు శిశ్నమునకున్ను, పది గుదమునకున్ను- లేక రెండిటికిన్ని యేడుయేడు మృత్తికలున్ను శౌచమునకు విధించఁబడుచున్నవి. ఈ శౌచమానము గృహస్థునకు, బ్రహ్మచారికి ద్విగుణము, వానప్రస్థునకు త్రిగుణము సన్యాసులకు నాలుగురెట్లుఅనిచెప్పెను, ఆత్రేయుండు యింకొకప్రకారముగాచెప్పెను శిశ్నమునకు మూఁడు గుదమునకుఆరు, యెడమచేతికి పది, కుడిచేతికి ఆరు, లేక రెంటికి యేడుయేడు; తిరిగి గుదమునకు యొకటిన్ని, కరాగ్రమునకు కరపృష్ఠభాగమునకు రెండుతొడలకున్ను వకటి వకటిగాని అనిచెప్పెను. భారద్వాజుఁడు రెండు శిశ్నమునకు, పన్నెండు గుదమునకు అనిచెప్పెను, ఈశౌచమునర్వముపగటియందు చేయవలెను. రాత్రియందు అందులో సగము చేయవలెను, రోగి రాత్రిలో సగము, చేయవలెను- మార్గమందు రోగికి చెప్పినదానిలో సగము చేయవలెను- స్త్రీలు శూద్రులు, అనుపనీతబాలురున్ను, గంధమున్ను, అమేధ్యలేపమున్ను లేకుండునటులుగా శౌచమును చేసికొనవలయునుగాని సంఖ్యానియమముతో చేయనవసరము

లేదు. బ్రాహ్మణుడు తప్పక శౌచమును యెల్లప్పుడు చేయుచుంటవలెను. శౌచమే బ్రాహ్మణత్వమునకు మూలమైయున్నది. శౌచము ఆచారములేనివానికి సమస్తకర్మలు ఫలమునివ్వజాలవు. మూత్రమందుకంటె వీర్యస్ఖలనమందు ద్విగుణముగానున్ను- మైథునమందు త్రిగుణముగానున్ను- పాదములను శుద్ధిచేసుకొనవలయును అట్లుగాదేని శుద్ధిగలుగదు- పాదముల పైభాగములందును: క్రిందిభాగములందును మూఁడుమూఁడుమృత్తికలున్నులేక ఒక్కొకమృత్తికచేతపాదములున్నుహస్తములున్ను ముందుగా యెడమకాలు కడుగవలయును- ఇదిశౌచమందు చేయఁతగిన విధి. ఇతరకార్యములందు ముందుగా కుడికాలున్ను తరువాత యెడమకాలున్ను కడుగవలయును- బ్రాహ్మణుడు స్నానముచేసినతరువాత అనఁగా స్నానముచేసి శుద్ధుడైనతరువాత యెప్పుడైనా మూత్రమును విడిచినప్పుడు పిక్కలవరకు కాళ్ళు కడిగి ఆచమనము చేయవలెను. మలమును విడిచినయడల మోకాళ్ళవరకు కాళ్ళు కడిగి ఆచమనము చేయవలెను. సన్యాసి స్నానానంతరముమూత్రమును విడిచిన యడల పిక్కలవరకుకడిగి ద్విరాచమనమునుచేయవలెను. అనగారెండుమార్లు ఆచమనమును చేయవలెను. మలమునువిడిచినయడల కటివరకుస్నానముజేసిరెండుమారులు ఆచమనమును చేయవలెను,

అథ గండూషవిధిః

శ్లో॥ చతురష్ట ద్విషడ్వ్యష్ట గండూషైః శుద్ధ్యతేక్రమాత్ । మూత్రే పురీషే భుక్త్యంతే రేతఃప్రస్రవణేపిచ। పురతస్సర్వదేవాశ్చ దక్షిణేపితరస్తథా । ఋషయఃపృష్ఠతస్సర్వే వామే గండూషముత్సృజేత్। ప్రాఙ్ముఖోదఙ్ముఖోవాపి ద్విరాచమ్య తతఃపరమ్॥ ఉక్తకాష్ఠేన కుర్వీత వాగ్యతో దంతధావనమ్॥ స్మృతౌ॥ ముఖేపర్యుషితేయస్మాద్భవేదశుచిభాఙ్నరః॥ తతఃకుర్యాత్ప్రయత్నేన శుద్ధ్యర్థం దంతధావనం। ఖదిరశ్చకరంజశ్చ కదంబశ్చవటస్తథా॥ తింత్రిణీవేణువృక్షాశ్చ ఆమ్రనింబౌ తథైవచ। అపామార్గశ్చబిల్వశ్చ హ్యర్కశ్చోదుంబరస్తథా । ఏతే ప్రశస్తాః కథితా దంతధావనకర్మణి॥ సమిద్ధక్షీరవృక్షస్య ప్రమాణం ద్వాదశాంగుళమ్॥ కనిష్ఠికాగ్రవత్స్థూలం పూర్వార్థకృతకూర్చకమ్॥ అథనిషిద్ధవృక్షాః॥ స్మృతిసారసముచ్చయే॥ గువాకతాళహింతాళ కేతకశ్చమహావటః॥ ఖర్జూరనారికేళాశ్చ సప్తైతే తృణరాజకాః । తృణరాజసముత్పన్నైః యఃకుర్యాద్దంతధావనం ॥

నరశ్చండాలయోనిస్స్యాత్ యావద్గంగాంనపశ్యతి॥ అథవర్జ్యతిథయః॥ తిథిసారసముచ్చయే ॥ అశ్వ్యాంగోచోదధిస్నానే మైథునేదంతధావనే॥ జాతేచ నిధనేచైవ తిథిస్తాత్కాలికీస్మృతా । ప్రతిపత్పర్వషష్ఠీషు నవమీద్వాదశీషుచ॥ దంతానాం కాష్ఠసంయోగం ప్రియతేనవివర్జయేత్ ॥ స్మృతౌ॥ అర్కవారేవ్యతీపాతే సంక్రాంత్యాజన్మవాసరే వర్జయేద్దంతకాష్ఠంతునందాదిషుచపర్వసు॥ తృణైఃపర్ణైస్సదాకుర్యాద్దమాంచైకాదశీంవినా । తయోరపిచకర్తవ్యం జంబూప్లక్షామ్రపల్లవైః ॥ స్మృతౌ ॥ ఏకాదశ్యాంతృణైఃపర్ణైః కర్తవ్యందంతధావనం। స్నాత్వాదేవార్చనంకృత్వా నిత్యసంకల్పమాచరేత్॥ ఉదితేచ సహస్రాంశౌ యఃకుర్యాద్దంతధావనం। సవిత్రాభక్షితస్తేన పితృవంశస్యఘాతకః ॥ ఏతత్ అనాపదిసమర్థవిషయమ్ ॥ స్మృత్యంతరే రవావాపాతేచ సంక్రాంతౌ సంబాధదారిసుపర్వసు ॥ నరశ్చండాలయోనిస్స్యాత్ తైలేశ్మ...తుకేశగే । అంగారవాలుకాభిశ్చ భస్మాంగుళినఖైరపి। ఇష్టకాలోష్టపాషాణైర్నకుర్యాద్దంతధావనమ్॥ అభావే దంతకాష్ఠానాం నిషిద్ధాయాంతిథౌతథా । అపాంద్వాదశగండూషైర్ముఖశుద్ధిర్భవిష్యతి ॥ ఇతి దంతధావనవిధిః ॥

తా॥ గండూషమనఁగా శౌచము చేసుకొన్నతరువాత జలమును పుక్కిలించి విడుచుట. మూత్రమును విడిచినతరువాత నాలుగున్ను.మలమును విడిచినతరువాత యెనిమిదిన్ని: భోజనానంతరము పన్నెండున్ను: రేతస్సులు విడిచినతరువాతపదారున్ను: గండూషములను చేయవలెను. తనకు ముందరదేవతలున్ను: దక్షిణభాగమందు పితరులున్ను; పశ్చిమభాగమందుఋషులున్ను ఉందురుగానగండూషమును యెడమభాగమందు వదలవలయును. తరువాత అనఁగా ఉషఃకాలమందులేచి ఆత్మచింతనము చేసికొని బహిర్దేశమునకు వెళ్ళివచ్చిపూర్వోక్తప్రకారముగాశౌచనమును చేసుకొని తూర్పుగగాని ఉత్తరముగాగాని రెండుమారులు పురాణాచమనముచేసి ముందు చెప్పబోవువాటిలో నొకకాష్ఠముతో దంతధావనమును చేసుకొనవలయును. ముఖము చొంగమొదలగువాటితో అశుచిగానున్నంతవరకుమనుష్యుడుఅశుచియగును గనుక ముఖశుద్ధికొరకు దంతధావనమునుచేయవలెను. దంతధావనమందు చండ్ర, కరంజము: పులిగోరు: మర్రి: చింత: వెదురు. మామిడి: నిమ్మ- వుత్తరేణి మారేడు జిల్లేడు; మేడి ఈచెట్లు ప్రశస్తములు. పాలుగారుచెట్లు అన్నియు ప్రశస్తములు. దంతకాష్ఠము పన్నెండంగుళములపొడుగుండవలెను.చిటికెనవ్రేలిచివరభాగమంత

వాడుగాని. సమస్తపాపములను చేసినవాడుగాని. గోపీచందనముతో యూర్ధ్వపుండ్రముధరించినయడల పవిత్రుఁడగును. ఇదిదశాంగుళప్రమాణము త్తమోత్తమము తొమ్మిదిఅంగుళములు మధ్యమము, అష్టాంగుళము అధమము. స్మృత్యంతరమందు సప్తాంగుళము, షడంగుళము, పంచాంగుళముమధ్యమము; చతురంగుళము, త్ర్యంగుళము, ద్వ్యంగుళముఅధమముఅని చెప్పఁబడియున్నది. ఊర్ధ్వపుండ్రము మృత్తికతో చేయవలెను. తిర్యక్పుండ్రమును భస్మముతో చేయవలెను. గంధముతో రెండును చేయవచ్చును. ఇందుకు భిన్నమాచరించినయడల నరకమునొందును మధ్యమూఁడువ్రేళ్ళతోను యూర్ధ్వపుండ్రమునుధరించవలెను. కనుబొమలు మొదలుకొని ధరించవలయును.

అథ భాగవతానామంగుళినియమః

శ్లో॥ అంగుష్ఠః పుష్టిదః ప్రోక్తో యశస్యా మధ్యమా భవేత్ । అనామికాశ్రియందద్యాన్ముక్తిందద్యాత్ప్రదేశినీ॥ దర్భపాణిర్న కుర్వీత భార్యామన్యాదిపద్రీపనత్ । శ్రీ... కంచరేత్॥ స్నాత్వా పుండ్ర... హోమం కృత్వా తు భస్మనా । అభ్యంగోత్సవకాలేతు కస్తూరీచందనాదినా జపోహోమస్తథా దానం స్వాధ్యాయః పితృతర్పణం । వ్యర్థం భవతి తత్సర్వ మూర్ధ్వపుండ్రం వినాకృతమ్॥ లలాటే తిలకం ధృత్వా కుర్యాచ్ఛైవాశ్చవైష్ణవాః ॥ తర్పణంచాపివైశ్రాద్ధ మన్యథా నిష్ఫలం భవేత్॥ భాగవతవిషయమేతత్ ॥

తా॥ భాగవతులకు అంగుళీనియమమును చెప్పుచున్నాడు. బొటనవ్రేలుపుష్టికరము. మధ్యమము కీర్తికరము, అనామిక లక్ష్మీప్రదము, తర్జని మోక్షప్రదము, దర్భలనుధరించియుండి పుండ్రమునుబెట్టకూడదు. లక్ష్మీకాముకుఁడుగాని, పుష్టికాముకుఁడుగాని ఇచ్ఛానుకూలముగ తిలకమునుబెట్టవచ్చును. స్నానముతరువాతజలముతో నూర్ధ్వపుండ్రమున్నూ, హోమానంతరము భస్మముతో తిర్యక్పుండ్రమునున్నూ ధరించవలయును- అభ్యంగమందును,ఉత్సవాదులందునుకస్తూరితో గానిగంధముతో గాని ధరించవలెను. ఊర్ధ్వపుండ్రములేకుండాచేసిన జపముగాని, హోమముగాని, దానముగాని, స్వాధ్యాయముగాని, తర్పణముగాని వ్యర్థమగును. శైవులు అనఁగాశివభక్తులు. వైష్ణవులు అనఁగా విష్ణుభక్తులు, వీరిరువురును లలాటమందు తిలకమును ధరించియే తర్పణశ్రాద్ధాదుల నాచరింపవలయును. అట్లుకాదేని నిష్ఫలమగును.

దక్షిణేజాహ్నవీతోయం వామేతు రుధిరం భవేత్ ॥ వసిష్ఠః॥ స్నానం కృత్వార్ధ్రవస్త్రేణ పతంతః కేశబిందవః। తత్స్నానఫలం విద్యాత్పునస్స్నానేన శుధ్యతి ॥

(అధికపాఠః॥ శ్లో॥ జలేజలస్థోనాచామే జ్జలాంతేనబహిశ్శుచిః జలస్థోస్థలస్థోపి పృథగాచమనం స్మృతమ్ ॥ నిక్షిప్య దక్షిణంపాదజలే వామపదం బహిః । ఉపవీతీ ద్విరాచమే ద్విధిరేవ సనాతనః । స్నాత్వాచమ్య బహిర్గత్వా పూర్వోదఙ్ముఖ ఆవిశేత్ । లంబమానకరస్స్నాత్వా నామంత్రయశతం జపేత్ ॥ స్నాత్వాదూరాత్త్రిషెత్వా (త్వాచీనాపీతవార్ద్విజః । యావత్స్రవతి దేహాంబు తూష్ణీం భూతాదితృప్తయే॥)

తా॥ ఆచమనముఁజేసి గోమయమునుయెడమచేతిలోనుంచి మూఁడుభాగములుగజేసి భూర్భువస్సువరోంఅని అభిమంత్రించి ప్రణవముతోఅన్నిదిక్కులందును కొంచెము గోమయమును చిమ్మవలయును మానస్తోకమంత్రమును పఠించుచు దానినభిమంత్రించవలయును గంధద్వారా మంత్రముచేత గోమయమునుశిరము మొదలు పాదపర్యంతము పూయవలయును పిమ్మట జలమధ్యనుండి ఉదుత్తమం,ముముగ్ధి హిరణ్యశృంగం, ప్రసప్రమాజం బృహస్పక్తం, అవతేహేళనం,యాఃప్రవతేఃఇతి మంత్రములను జపించవలయును సుమిత్రానఆపఃఅనుమంత్రముతోపశ్చిమదిక్కునకు జలమునుచిమ్మవలయును నమోనారాయణమంత్రముతో చతురస్రమునురచించవలయును దానికి పుష్కరనామము అందు హరియుండును ఇదంవిష్ణుః మంత్రముతో సూర్యుని చూడవలయును సప్తవ్యాహృతులతోగూడిన గాయత్రిని పఠించి స్నానముఁ జేయవలయును రెండుమాఱులాచరించి జలముతో ఊర్ధ్వపుండ్రమును ధరించవలయున్ను అంతశ్చరతి మొదలు సముద్రాదూర్మి కివరకును ఆపో అస్మాంశ్చ మంత్రముతోను గాయత్రితోను శిరోమంత్రముతోను అభిషేకముఁజేయవలయును తరువాతస్నానంఁ జేసిరెండుమారులాచమనముఁజేసిఅంబయోనిమంత్రమునుజపించవలయును ఆపోహిష్ఠామయోభువః ఇమంమెగంగెనత్వంనోఅగ్నే వ్యాహృతభిశ్చ కుశలతో మార్జనముఁ జేసుకొనవలయును తరువాత ఆపోహిష్ఠామ మంత్రముతో జలమును ఆలోడనము చేయవలెను ఋతంచసత్యంమంత్రముతోఅఘమర్షణమును జపించవలయును హంసః। పూతంపవిత్రేణ అనుమంత్రములనుజపించవలయును సవ్యాహృతిగ గాయత్రిని మూమ్మారుపఠించి స్నానముఁజేయవలెను ఆచమించికేశవాది ద్వాదశనామములతో స్నానముఁ జేయుసితంచమంత్రమునుజపించవలయును

హంసమంత్రమును ముమ్మారుజపించి శిరస్సునందు చల్లుకొనవలయును. త్వంనో అగ్నేసత్వన్నో అగ్నే తరత్సమంత్రములనుజపించుచు స్నానముఁచేయవలయును. అకారము మొదలు హకారమువరకుగల వర్ణములను పఠించవలయును. తరువాత అగ్నావగ్నిశ్చరతి ప్రవిష్టః। అయంయజ్ఞోదేవయాః। అయంమియేధః। ఆగ్నేభవసుషమిత్తాః అతియామ నిదాః। ఆగ్నేరక్షాణః। అగ్నిందూతంపురోదధే। అగ్నేబోధస్వ। అద్యామురీయ తద్విష్ణోః యతిక్రంచేదం అను మంత్రములనుజపించవలయును. తరువాత ముమ్మారుమునిగి రెండుమారులాచమనములనుజేసి గాయత్రిని పఠించి స్నానముఁజేయవలయును. శౌనకుఁడు చెప్పుచున్నాడు. రెండుహస్తములతోను జలముతీసికొని గాయత్రితో అభిమంత్రించి యోనిముద్రచేత శిరస్సునందును ముఖమందును- బాహువులందును, హృదయమందును, పృష్ఠభాగమందును: అభిషేకము చేసుకొనవలయును. తదనంతరము విష్ణుసూక్తమును ఒకమారు పఠించవలెను. ఇట్లు స్మృత్యుక్తప్రకారముగ స్నానముఁజేసి ఆచమనముఁజేసి ప్రాణాయామముఁ జేసి సంకల్పముఁజేసి తర్పణముచేయవలెను. తర్పణము దేవతలకు దేవతీర్థముతో అక్షతలతో చేయవలెను. ఉపవీతిగానుండి తూర్పుగాతిరిగి చేయవలెను. తరువాత యుత్తరముఖుఁడై నివీతిగానుండి యవలతో గూడినజలముతో ఋషితీర్థముతో ఋషి తర్పణము చేయవలెను, తరువాత దక్షిణముఖుఁడై ప్రాచీనావీతిగానుండి తిలలతో పితృతీర్థముతో పితృతర్పణము చేయవలెను. తీరమందు యన్మయామంత్రముతో యక్ష్మతర్పణముఁజేసి ప్రాచీనావీతిగానుండు అసంస్కారాశ్చ మంత్రముతో జలమును విడిచి; నివీతిగానుండి యేకేచాస్మత్కులేమంత్రముతో వస్త్రనిష్పీడనమును చేయవలెను తరువాత స్నానదర్భలనువిడచే యుపవీతియై ఆచమనముఁజేసి తటమందున్న పొడి బట్టను శుచీనమంత్రముతో సంప్రోక్షించి యువవస్త్రాణిమంత్రముతో ధరించవలెను స్నానముఁజేసి శిరస్సునుగాని అంగములనుగాని తుడుచుకొనగూడదు. స్నానముఁ జేసి వస్త్రముతోగాని హస్తముతోగాని తుడుచుకొనినయడల ఆదేహముకుక్కదేహముతో సమానమగును. తిరిగిస్నానముచేయవలెను. మూఁడుకోట్లయాబదితీర్థములు బ్రాహ్మణుని లోమములందున్నవిగనుక వాటిని తుడువఁగూడదు. దేవతలు శిరోజలమును; పితరులు ముఖజలమును; యక్షగంధర్వులుమధ్యజలమును, సర్వజంతువులు అధోజలమును పానముచేయుదురుగనుక తుడువరాదు. కేశములనుండిజారిన బిందువులు పృష్ఠభాగముగావచ్చినయడల సురాసమానములగును. యెడమప్రక్కకుజారిని బిందువులు రక్తసమానములగును. కుడిప్రక్కగాజారినబిందువులు గంగా సమానము అగునుఅని యోగీశ్వరుఁడు చెప్పెను. స్నానముచేసివస్త్రమునుధరించినతరువాతకేశములనుండి బిందువుపడినయడల ఆస్నానము నిష్ఫలముగనుక తిరిగి స్నానముచేయ

క్రిందికి పురిబెట్టి, దానినితిరిగిమీదికిపురిబెట్టవలయును. దానికి యొకముడివేయవలయును. ఈ యజ్ఞోపవీతము ఉచ్ఛిష్టము ఛిన్నతోరణము విక్రీతము, విధవాస్త్రీ కృతము, భోజనానంతరకృతము. అనధ్యాయకృతము, త్రుటితము, క్రిందిజారినదియు నిందితముగనుక ధరించ యోగ్యముగాదు. తైత్తిరీయులు మైత్రశాఖీయులు. కఠశాఖీయులు. కాణ్వశాఖీయులు. చరకులు, వాజసనేయిశాఖీయులును ప్రతిదినముజందెములను మెడనుండితీసి ప్రక్షాళనముచేసిధరించవచ్చును. బహ్వృచులు: సామవేదులు, యాజుషులు కంఠమునుండితీసినయడల తిరిగియుపనయనమునుచేసికొనవలయును. అభ్యంగస్నానమందును సింధుస్నానమందును మాతాపితరుల శ్రాద్ధదినములందును మెడనుండిదీసిప్రక్షాళనముచేసి తిరిగిధరించవలయును.

అథ తిలకధారణమ్

శ్లో॥ లలాటేతిలకంకుర్యాత్ మృదావాపిచభస్మనా। తదభావేతు తోయేనచందనేనాపివైద్విజః॥ స్మృతిసారసముచ్ఛయే॥ ఊర్ధ్వపుండ్రం ద్విజాతీనా మగ్నిహోత్రసమోవిధిః। శ్రాద్ధకాలేతుసంప్రాప్తే కర్తాభోక్తాచతంత్యజేత్॥ ఊర్ధ్వపుండ్రంమృదస్నాయ్యం లలాటేయస్యదృశ్యతే। సచండాలోపిశుద్ధాత్మా పూజ్యఏవనసంశయః॥ బ్రహ్మఘ్నోవాథగోఘ్నోవా హైతుకస్సర్వపాపకృత్। గోపీచందనసంయోగాన్ముక్తోభవతితత్క్షణాత్॥ దశాంగుళప్రమాణంతు ఉత్తమోత్తమముచ్యతే। నవాంగుళంమధ్యమంస్యాత్ దష్టాంగుళమథాధమమ్॥ స్మృత్యంతరే॥ సప్తషట్పంచభిఃపుండ్రం మధ్యమంత్రివిధంస్మృతం। చతుస్త్రిద్వ్యంగుళంపుండ్రం కనిష్ఠంత్రివిధంస్మృతమ్॥ ఊర్ధ్వపుండ్రంమృదాకుర్యాత్ త్రిర్యక్పుండ్రంతుభస్మనా। చందనేనోభయంకుర్యాదన్యథానరకంవ్రజేత్॥ మధ్యాంగుళిత్రయేణైవ ధారయేదూర్ధ్వపుండ్రకం। భ్రివాచారభ్యయత్నేన బ్రాహ్మణస్సర్వకర్మసు॥

తా॥ బ్రాహ్మణాదులు లలాటమందు మృత్తికతోగాని: భస్మముతోగాని, గంధముతోగాని జలముతోగాని; తిలకమును ధరించవలయును, బ్రాహ్మణాదులకుయూర్ధ్వపుండ్రధారణము అగ్నిహోత్రమువలె తప్పక చేయఁతగినది. కానిశ్రాద్ధదినమందు మాత్రము కర్తయు భోక్తయునూ ధరించఁగూడదు. మృత్తికతో నూర్ధ్వపుండ్రమును లలాటమందుధరించిన చండాలుడును పూజ్యుఁడగును. బ్రహ్మహంతగాని: గోహంతగాని. హేతువాదరతుడుగాని అనఁగా వేదములు ప్రమాణములుగావని యుక్తితో వాదించు

స్నానం గాశ్చైవ యేచాన్యేయజుషస్థితాః కంఠాదుత్తీర్య సూత్రింతు పునస్సంస్కారమర్హతి॥ అథన్యంగోదధిస్నానే మాతాపిత్రోర్మృతేహని। కంఠాదుత్తీర్య సూత్రింతు కుర్యాద్వైశ్వాళసంధ్యోజః॥

తా॥ యజ్ఞోపవీతమును బ్రహ్మచారికి యొక్కటినియు, గృహస్థునకున్నూ వానప్రస్థునకున్నూ రెండు నియు, సన్యాశికియొక్కటనియు: భృగువుచెప్పెను. గృహస్థుడు శ్రౌతకర్మలందును. స్మార్తకర్మలందును రెండుయజ్ఞోపవీతములను ధరించవలెను ఉత్తరీయములేనపుడు వయోగవడునుగనుక మూడవదానినియు త్తరీయార్థముగాధరించవలెనని మనువుచెప్పెను యజ్ఞోపవీతము భుజముమొదలు నాభివరకుండవలయును అంతకన్నవగానున్నయడల రోగప్రదము. అధికముకమున్నయడల ధర్మహాని గలుగును. ఆయువునుగోరినవాడుచాలాయజ్ఞోపవీతములున్నూ, పుత్రులనుగోరువాడు అయిదుయజ్ఞోపవీతములున్నూ, ధనమునుగోరువాడున్నూ అయిదుయజ్ఞోపవీతములున్నూ ధరించవలయును- గృహస్థుడువదిగాని యెనిమిదిగాని ధరించవచ్చును. వనప్రస్థుడు నాలుగుధరించవచ్చును. యతి బ్రహ్మచారులు యొక్కొకటిధరించవచ్చును అని పరాశరమునివలెకెను గృహస్థుడు ఒకట్టయజ్ఞోపవీతమునుధరించిజపహోమాదికర్మల నాచరించగూడదు, శ్రాద్ధముపెట్టరాదు. ఆచరించిన నిష్ఫలమగును. యజ్ఞోపవీతముక్రిందపడినను, తునిగినను, స్నానముచేసి సంకల్పముచేసి నూతనమును ధరించవలెను. గృహస్థుడు ప్రతియజ్ఞోపవీతమునకువేరువేరుగాసంకల్పమునుచెప్పకుని మంత్రముతోవేరువేరుగాధరించవలయును. అట్లుగాక యొక్కసంకల్పముతోనే యొక్కమారుగానే అన్నిటినిధరించినయడల అందులో యెప్పుడైననుయొకటితునిగిపోయినయెడల అన్నిటినితీసివేసి నూతనములను ధరించవలసివచ్చును యజ్ఞోపవీతముగాని, అజినముగాని, [చర్మ] మౌంజిగాని, దండముగాని మలినమైనపుడును. తునిగినపుడును నూతనమునుధరించి పాతదానిని జలమందుంచవలయును, సమస్త కర్మలందును యజ్ఞోపవీతమువలెనె వస్త్రముగూడా ధరించవలయును. శ్రాద్ధములందు యజ్ఞోపవీతముతో సహా కట్టవలయును. యజ్ఞోపవీతము బ్రాహ్మణులకు ప్రత్తితోను. క్షత్రియునకు శణసూత్రముతోను, వైశ్యునకుఅవికసూత్రముతోను చేయవలయును. శణమనగా జనుపనారయనియర్థము. అవికమనగా గొర్రెబొచ్చు యజ్ఞోపవీతమునుముందుగా కదురుమొదలగుపుడకలతో మీదికిపురివేయవలెను, తరువాతదానిని మూడుపేటలుగా తొంబదియారుబెత్తలుతోడవలెను. తరువాత దానిని క్రిందికిపురివేయవలెను. తిరిగిదానిని మూడుపేటలుగాచేసి మీదికిపురిపెట్టవలెనులేక తొంబదియారుబెత్తలుగల దానినిముందుగామీదికిపురిబెట్టిదానినిమూడుమడతలుగాచేసి

వలెను. అని వసిష్ఠుడుచెప్పెను, ఇచ్చట పైనబిందువులనుతుడుచుకొనతాదన్నువచనమును వ్రాసినాడు- క్రింద తుడుచుకొనకున్న దోషమును వ్రాసినాడు. పరస్పరవిరుదముగామున్నది. సమన్వయముగా వృత్తి వ్రాయలేదు. గనుక స్నానముకాగానే కొంచెముకాలము బిందువులనుకారనిచ్చి తరువాతతుడుచుకొని వస్త్రమును ధరించవలయునని సమన్వయముచేయవలయును లేకున్న విరోధము పరిహారముగాదు. అధికపాఠము జలమందుండియు ఆచమించరాదు స్థలమందుండియు జలమందుచేయతగిన ఆచమనముచేయరాదు కాబట్టి మడికాలు జలమందుంచి యెడమకాలు బయటనుంచి యుపవీతిగా ఆచమనముజేయవలెను. స్నానముజేసి ఆచమనముజేసితరువాత ఒకపచ్చి తూర్పుగగాని యుత్తరముగగానియుండి చేతులు వ్రేలాడవేసుకొని నామత్రయమును మూడుమారులు జపించవలెను. స్నానానంతరము శరీరమందుండు బిందువులుఅన్నియు జారువరకు ప్రాచీనావీతిగా జలపానభూతములతృప్తికొరకు నిలవబడియుండవలెను. నామత్రయమనగా అచ్యుతానంత గోవిందనామములు.

అథ వస్త్రవిధిః

కృష్ణః॥ శ్లో॥ అప్రహతం నవం శ్వేతం సదశం ధౌతమంబరం। శుష్కంచ ధారయేద్విద్వాన్ సర్వకర్మసు పావనం॥ శంఖలిఖితస్మృతి ప్రమాణేన గ్రాహ్యంవస్త్రంచ ధారయేత్। మటక్రాన్నిసిరతో ఉగ్రాహ్యం వస్త్రంతత్తుసధారయేత్। అగ్రాహ్యమితిచ్ఛేదః॥ వసిష్ఠః॥ అపవిత్రపటోనగ్నో నగ్నశ్చార్ధపటస్మృతః। నగ్నశ్చామలినోద్వాసీ॥ నగ్నః కౌపీనవానపి॥ కాషాయవసనోనగ్నో నగ్నశ్చానుత్తరీయవాన్ అంతఃకచ్ఛో బహిఃకచ్ఛో ముక్తకచ్ఛస్తథైవచ॥ సాక్షాన్నగ్నస్సవిజ్ఞేయో దశనగ్నాః ప్రకీర్తితాః॥ ద్వ్యంగుళంచతురంగుళం వా ఉత్తరీయం పట్టనిర్మితమ్॥ కాషాయంకృష్ణవస్త్రంచ మలినం కేశదూషితం। ఛిన్నాగ్రంచోపవస్త్రంచ కుచ్ఛితంధర్మతో విదుః॥ హారీతః॥ నగ్నః కాషాయవాసాస్స్యా న్నగ్నః కౌపీనకేవలః। నగ్నస్సంధితవస్త్రశ్చ నగ్నోనిర్దశవస్త్రకః॥ యాజ్ఞ్యవల్క్యః॥ దగ్ధంజీర్ణంచమలినం మూషకోపహతంతథా। ఖాదితం గోమహిషాద్యైస్తత్త్యాజ్యం సర్వదాద్విజైః॥ నీలీరక్తంతుయద్వస్త్రం దూరతః పరివర్జయేత్। స్త్రీణాంక్రీడార్థసంయోగే శయనీయేనదుష్యతి॥ పాలనాద్విక్రియాచ్చైవ తద్వృత్తె రుపజీవనాత్ అపపతత్యాత్ర శూద్రత్వం చ త్రిభిః కృచ్ఛ్రైర్విశుధ్యతి॥ నీలీరక్తంయదా

వస్త్రం విప్రస్స్వంగేషు ధారయేత్ । తంతుసంతతిసంఖ్యాభ్యాస్య సేద్యమపురే ధ్రువమ్॥ కంబళే పట్టసూత్రే చ నీలీదోషో న విద్యతే। స్త్రియా వస్త్రం సదా త్యాజ్య మన్యవస్త్రం వివర్జయేత్ ॥ అధౌతం కారుధౌతం చ పూర్వేద్యుర్ధౌత మేవ చ। త్రయమేతదసంబంధం సర్వకర్మసు వర్జయేత్ ఈషద్ధౌతం స్త్రియా ధౌతం శూద్రధౌతం తథైవ చ। అధౌతం తచ్చ విజ్ఞేయం శుష్కం దక్షిణపల్లవైః ॥ అప్సునో పీడయేద్వస్త్రం సర్వదా ద్విజసత్తమః। ఖట్వాయాం శుష్కముపరి తద్వస్త్రం చ న ధారయేత్ ॥ ధౌతం చతుర్గుణం కృత్వా భూమౌ వస్త్రం నిపీడయేత్ ॥ వామకోష్ఠే తు నిక్షిప్య ద్విరాచమ్య విశుధ్యతి॥ ప్రాగగ్రముదగగ్రం వా ధౌతవస్త్రం ప్రసారయేత్ । ప్రత్యగ్దక్షిణయోః కృత్వా పునః స్నానం విధీయతే॥ ఏకవస్త్రో న భుంజీయాన్న కుర్యాద్దేవతార్చనం న కుర్యాత్పితృకర్మాణి దాన హోమ జపాదికమ్ । చంద్రికాయాం ॥ స్నానం దానం జపం హోమం స్వాధ్యాయం పితృకర్మ చ। నైకవస్త్రో ద్విజః కుర్యాచ్ఛ్రాద్ధభోజనసత్క్రియాః॥ వసిష్ఠః ఖండవస్త్రావృతశ్చైవ వస్త్రార్ధప్రావృతస్తథా । వచనం తస్య న గ్రాహ్యం శ్వానోచ్ఛిష్టం హవిర్యథా ॥ అష్టహస్తం నవం శ్వేతం సదశం నాన్యధారితం అహతం తద్ద్విజానీయాత్సర్వకర్మసు పావనమ్॥ దక్షిణోత్తరయోః కట్యోః కచ్ఛం బధ్నాతి యో ద్విజః। నాభౌ చ వామకుక్షౌ చ పృష్ఠే చైవ యథాక్రమమ్ ॥ సద్యః ప్రక్షాళితం వస్త్రమభావే శుష్కవాససః । వాతేనోత్తపనం కృత్వా సప్తధా తచ్చ ధారయేత్ ॥

తా॥ ఇట్లు స్నానవిధిని చెప్పిన తరువాత వస్త్రవిధిని చెప్పుచున్నాడు. బ్రాహ్మణుఁడు సంధ్యావందనాదికర్మలందు యెనిమిదిమూరలు పొడుగు కలదియు, తెల్లనిదియు అంచులు కమ్ములు గలదియు. ఉతికి యెండ వేసినదియు అగు వస్త్రమును ధరించవలయును శ్రుతిస్మృతులందు చెప్పఁబడిన వస్త్రమునే గ్రహించవలయును గాని నిందితవస్త్రమును ధరించగూడదు. నగ్నుఁడై యే కర్మను జేయగూడదు. నగ్నుఁడనఁగా వస్త్రవిహీనుఁడు ఈ నగ్నత్వము కేవలము వస్త్రము లేకయే గాక యింకా కొన్ని విధములుగా నుండును. ఆవన్నియు నిందితములే. 1 అపవిత్రమైన వస్త్రము ధరించినవాడు నగ్నుడు, 2 తడిబట్టను ధరించినవాడు నగ్నుడు, 3 మలినవస్త్రధారి నగ్నుడు, 4 గోచిని ధరించినవాడు అనగా వస్త్రమును ధరించక గోచిని మాత్రమే ధరించినవాడు నగ్నుడు, 5 కాషా

యున్నవాడున్ను జేయఁగూడదని భావమును మనువచనమును గ్రహించుట యుక్తమని తోచుచున్నది- విద్వాంసులూహింతురుగాక-

అథ యజ్ఞోపవీతవిధిః

భృగుః ॥శ్లో॥ ఉపవీతం వటోరేకం ద్వే తథేతరయోస్స్మృతే । ఏకమేవ యతీనాం స్యాదితి ధర్మో వ్యవస్థితః॥ మనుః ॥ యజ్ఞోపవీతే ద్వే ధార్యే శ్రౌతే స్మార్తే చ కర్మణి। తృతీయముత్తరీయార్థం వస్త్రాభావే తదిష్యతే॥ పరాశరః॥ స్కంధాదినాభిపర్యంతం బ్రహ్మసూత్రం పవిత్రకం। న్యూనే రోగప్రవృత్తిస్స్యాదధికే ధర్మనాశనమ్॥ ఆయుష్కామస్సదా కుర్యాద్బహుయజ్ఞోపవీతకం। పంచవా పుత్రకామస్స్యాద్ధర్మకామస్తథైవ చ॥ దశాష్టౌ వా గృహస్థస్య చత్వారి వనవాసినః । ఏకైకముపవీతం స్యాద్యతేశ్చ బ్రహ్మచారిణః॥ యజ్ఞోపవీతేనైకేన జపహోమాదికం కృతం॥ తత్సర్వం విలయం యాతి నిత్యానాం నోపతిష్ఠతే॥ పతితం త్రుటితం వాపి బ్రహ్మసూత్రం యదా భవేత్। నూతనం ధారయేద్విప్రః స్నాత్వా సంకల్పపూర్వకమ్॥ యజ్ఞోపవీతమేకైకం ప్రతిమంత్రేణ ధారయేత్ । ఆచమ్య ప్రతిసంకల్ప్య ధారయేన్మనురబ్రవీత్ ॥ ఏకమంత్రైకసంకల్పం ధృత్వా యజ్ఞోపవీతకం। ఏకస్మిన్ త్రుటితే సర్వం త్రుటితం నాత్ర సంశయః ॥ యజ్ఞోపవీతమజినం మౌంజీదండం చ ధారయేత్ । నష్టే భ్రష్టే నవం ధృత్వా నష్టం చైవ జలే క్షిపేత్॥ న చోపవీతవద్ధార్యం వాసస్సకలకర్మసు। సహ యజ్ఞోపవీతేన బధ్నీయాచ్ఛాత్రకర్మణి॥ మనుః॥ కార్పాసముపవీతం స్యాద్విప్రస్యోర్ధ్వవృతం త్రివృత్ ॥ శణసూత్రమయం రాజ్ఞో వైశ్యస్యావికసూత్రికమ్॥ స్కాందే॥ ఉపవీతం క్రమేణ స్యాత్ కార్పాసం శాణమావికం । త్రివృదూర్ధ్వవృతం తచ్చ వేదాయుర్వృద్ధయే॥ ఉచ్ఛిష్టం తోలితం భిన్నం విక్రీతం విధవాకృతం। భుక్త్వా త్యక్త్వా నధ్యాయే సప్తతంతూన్న ధారయేత్॥ విధవారచితం సూత్రమనధ్యాయకృతం చ యత్ । విచ్ఛిన్నం వాప్యధో యాతం భుక్త్వా నిర్మితముత్సృజేత్ ॥ స్మృతిసంగ్రహే॥ ఊర్ధ్వం వృత్తమధోవృత్తం పునరూర్ధ్వవృతం తథా। ఏతద్యజ్ఞోపవీతం స్యాత్ త్రిసైర్గ్రంథిరిష్యతే॥ తైత్తిరీయాః కఠాః కాణ్వాశ్చరకా వాజసనేయకాః। కంఠాదు త్రిర్వృసూత్రంతు కుర్యుశ్చ త్వక్షాళనం ద్విజాః। అయం నిత్యవిధిః। బహ్వృచా

వాక్యం। ప్రథమతిథౌ ఉపనయనకాలే సాయంసంధ్యాముపక్రమేత్ వృద్ధః॥
తథా చ శౌనకః॥ ఉపనీతౌ కృత్వా యాం తు సాయంసంధ్యాముపక్రమేదితి॥
తథా చ కారికాయామ్॥ అహశ్శేషం తతస్థిత్వా సాయంసంధ్యాముపా
స్య చేత్॥ గౌతమః॥ సంధ్యాత్రయం చ కర్తవ్యం యావన్మౌంజీన బధ్యతే।
సంధ్యాత్రయం తు కర్తవ్యం సాయమాదితతః పరమ్॥ వ్యాసః॥ సావి
త్రీం తు గురోర్లబ్ధ్వా సాయంసంధ్యాముపక్రమేత్॥ కాలయోరగ్ని
పూజాం చ కాలయోర్భైక్షమాచరేత్॥ మౌంజీబంధదినే త్విష్టా సావి
త్రీమభ్యస్య గురోః॥ సూర్యే వృద్ధశిఖరం యాతే సాయంసంధ్యాసమాచ
రేత్॥ కారికా॥ కేచిన్మాధ్యాహ్నికీం పూర్వాం కేచిత్సాయంతనీతి చ।
ఆచారతోఽవ్యవస్థా॥

తా॥ ఆసనములు వెదురుతో చేయబడినది దరిద్రప్రదము. పాషాణము రోగ ప్రదము, కేవలభూమి దుఃఖప్రదము. కొయ్యతో చేయబడినది దారిద్ర్యప్రదము, గడ్డి ఆసనము కీర్తినాశనము, ఆకులు ఆసనము చిత్తచాపల్యప్రదము. కృష్ణాజినము జ్ఞాన ప్రదము, వ్యాఘ్రచర్మము మోక్షప్రదము: అభిచారికకర్మలందు అనేకాళతుప్రసం హారకర్మలందు నీలము శ్రేష్టము. రోగనివృత్తికర్మలందు కంబళము శ్రేష్టము, తెల్లనివస్త్రము కీర్తిప్రదము. చిత్రకంబళము సమస్తశుభములకు మంచిది. పుత్ర వంతుఁడైన గృహస్థునకు భిన్నమైన యాసనమున్ను, యోగవట్టమున్ను, మృగ చర్మమున్ను, కృష్ణాజినమున్ను నింద్యములు ఆధారశక్త్యైనమః అను మొదలు ఆసనమస్కారములు చేసి కుశాసనము పరచి ఆకుశాసనమందు కూర్చుని ప్రాణా యామత్రయమును చేసి శ్రీరుద్రప్రోక్తమైన విధానముగా ఋష్యాదిన్యాసమును చేయ వలెను లేక షడంగన్యాసమునయినా చేయవలయును. హృదయకమలమందుగాని, సూర్యమండలమధ్యమునగాని గాయత్రీదేవి నిధ్యానించి పంచపూజలుగావించి తరువాత జపము చేయవలయును ప్రాతఃకాలమందు గాయత్రీజపము నుంచుని చేయవలెను మధ్యాహ్నమందు నుంచునిగాని, కూర్చునిగాని చేయవచ్చును సాయంకాలమందు కూర్చునియే చేయవలయును ప్రాతఃకాలమందు సూర్యదర్శనము వరకున్ను. సాయంకాలమందు నక్షత్రములు అన్నియు కనబడువరకున్ను జపము చేయవల యును మధ్యాహ్నమందు తూర్పుముఖముగా కూర్చుని యథాశక్తిగా జపించవలయును వ్యాసుఁడు ప్రాతఃకాలమందును మధ్యాహ్నమందును నుంచునియు సాయంకాలమందు కూర్చునియు జపమాచరించవలయును సాయమందు చేతులు మీఁదికి పెట్టి జపించ వలయునని చెప్పెను సాయమందు అర్ధాస్తమానము మొదలు వాయవ్యముఖ్యముగా

అథ స్మార్తతిలకవిధి విశేషః

శ్లో॥ స్వాధ్యాయజపహోమాది హ్యూర్ధ్వపుండ్రం వినాకృతం।
నిష్ఫలంతద్భవేత్సర్వం నాత్రికార్యా విచారణా॥ స్వాధ్యాయజపహో
మాదిసంధ్యాదానాదికం చ యత్। ఊర్ధ్వపుండ్రం వినాకుర్యాచ్చేత్స
ర్వం నిష్ఫలం భవేత్॥ ఊర్ధ్వపుండ్రం త్రిపుండ్రం వా బ్రాహ్మణైః కర్మ
కర్తృభిః॥ వర్జ్యం స్యాత్తిలకం ఘాలే శ్రాద్ధే చైవ తు తర్పణే॥ అభ్యంగే
సూతకే చైవ వివాహే పుత్రజన్మని। మాంగల్యేషు చ సర్వేషు సధార్యం
గోపిచందనమ్॥ ఊర్ధ్వం పుండ్రం త్రిపుండ్రం వా చందాకారం తథాపివా
శ్రాద్ధకర్తా న కుర్వీత యావచ్ఛ్రాద్ధవిసర్జనమ్॥ ఊర్ధ్వపుండ్రం సదా
కుర్యాచ్ఛ్రౌతే స్మార్తే చ కర్మణి। కర్తా వా పృథవా భోక్తా న కుర్యా
చ్ఛ్రాద్ధకర్మణి॥ శాకల్యః॥ ధృత్వా యస్తర్పణం శ్రాద్ధం మృదం వా భ
స్మచందనం। వ్యర్థం స్యాత్తు కురుతే మోహాత్స గచ్ఛేదధోగతిమ్॥ నైవ
తిర్యక్ మృదా కుర్యాదూర్ధ్వపుండ్రం చ భస్మనా॥ చందనేనోభయం కు
ర్యాదిత్యేతన్మనురబ్రవీత్॥ త్రిపుండ్రం సురవిప్రాణాం వర్తులం నృప
వైశ్యయోః॥ అర్ధచంద్రం తు శూద్రాణాం మన్యేషామూర్ధ్వపుండ్రకమ్

తా॥ స్వాధ్యాయము జపము హోమము మొదలగుకర్మలు ఊర్ధ్వపుండ్రము లేకుండా చేసినయడల నిష్ఫలమగును. ఇందుకు సందేహము లేదు కాని తర్పణమం దును, శ్రాద్ధమందును యూర్ధ్వపుండ్రముగాని, తిర్యక్పుండ్రముగాని ధరించగూడదు అభ్యంగస్నానమందు సూతకమందు వివాహమందు పుత్రజన్మయందు శుభకర్మలందు గోపీచందనమును ధరించగూడదు. ఊర్ధ్వపుండ్రముగాని, తిర్యక్పుండ్రముగాని చంద్రాకారరేఖనుగాని, శ్రాద్ధకర్త, శ్రాద్ధసమాప్తివరకు ధరించగూడదు. ఊర్ధ్వపుం డ్రమును శ్రౌతస్మార్తకర్మలందు ధరించవలెను కాని శ్రాద్ధమందు కర్తయు భోక్త యును ధరించగూడదు. మృత్తికగాని, గంధమునుగాని, భస్మమునుగాని ధరించి శ్రాద్ధ ముగాని తర్పణముగాని చేసినయడల వ్యర్థమగును కర్తకు అధోగతి కూడాగల్గును మృత్తికను తిర్యక్పుండ్రమును భస్మమును యూర్ధ్వపుండ్రముమ చేయఁగూడదు. చందనముతో రెండునూ చేయవచ్చును. దేవతలకును బ్రాహ్మణులకును త్రిపుండ్ర మున్ను క్షత్రియులకున్ను వైశ్యులకున్ను వర్తులమున్ను శూద్రులకు అర్ధచంద్ర రేఖయున్ను ఇతరులకు ఊర్ధ్వపుండ్రమున్ను విహితములు. త్రిపుండ్రమనఁగా అడ్డముగానైన రేఖలు.

అథ భస్మధారణమ్

శ్లో॥ బ్రాహ్మణానాం స్వపాకాంచ భస్మమిశ్రంచ చందనం । నేత్రయుగ్మ ప్రమాణంతు త్రిపుండ్రం ధారయేద్ద్విజః ॥ రత్నావళ్యాం ॥ మధ్యమానామికాంగుష్ఠై ర్లలాటేచ త్రిపుండ్రకం । తత్త్రిపుండ్రం భవేచ్ఛ స్తమ్మహాపాతకనాశనమ్॥ స్మృతినారే॥ అశుచిర్వాప్యనాచారో మనసా పాపమాచరన్ । శుచిరేవభ వేన్నిత్యం త్రిపుండ్రస్యచ ధారణాత్ । నారదః॥ త్రిపుండ్రం పరమం పుణ్యం బ్రహ్మవిష్ణుశివాత్మకం । యేభూతారాక్షసాః ప్రేతాయేచాన్యే క్షుద్రజంతవః త్రిపుండ్రధారిణం దృష్ట్వా పలాయంతే న సంశయః । తస్మాత్సర్వ ప్రయత్నేన త్రిపుండ్రం ధారయేత్సుధీః॥ విష్ణుః॥ యస్యవంక్త్రాద్విజోభుంక్తే శివభక్తస్త్రిపుండ్రధృత్ । సంతాంపంక్తిం పునాత్యేవ సకలాం చతురాననః । భక్తిర్వస్య భవేదస్మిన్మృదివాప్యథ భస్మని । తదేవధారయేద్విద్వానితి వైమునయో విదుః॥ నపాదుకాస్థో నాదర్శే నజలేత్వవలోకయన్ । నప్రావృతశిరాః కుర్యాత్తిలకం ధర్మసాధనమ్ ॥ అథదర్పణదర్శనమ్॥ ఆదర్శదర్శనం దర్శేద్వాదశ్యాంరవిసంక్రమె । సప్తజన్మభవేదంధః నరకం ప్రతిపద్యతే । ఉదకే ప్రతిబింబంస్వం నచపశ్యేత్కదాచన । చత్వారితస్య నశ్యంతి బలం తేజోయశస్సుఖమ్ ॥

తా॥ బ్రాహ్మణులకున్ను క్షత్రియులకున్ను భస్మముతో మిశ్రితమైనచందనము నేత్రములచివరవరకు ధరించతగినది. అంగుష్ఠానామికా మధ్యమాంగుళులతో లలాటమందు భస్మమునుధరించవలెను. అట్టిభస్మధారణవల్ల మహాపాతకములునశించును. అశుచిగాని అనాచారుఁడుగాని పాపముతో గూడినమనస్సుగలవాడుగాని భస్మధారణముచేసినవాడు పవిత్రుఁలగును. త్రిపుండ్రమందు మూఁడురేఖలు బ్రహ్మ, విష్ణు: శివస్వరూపములు, భూతప్రేతపిశాచములు త్రిపుండ్రధారినిచూచిపరుగిడును కాఁబట్టి బ్రాహ్మణుఁడుయెల్లపుడు త్రిపుండ్రమునుధరించవలయును, భోజనముచేయునపుడుపంక్తియందొకఁడుఅయినను బ్రాహ్మణుఁడుత్రిపుండ్రమునుధరించినవాడున్నయెడల అపంక్తియంతయు పవిత్రమగును. మృత్తికనుగాని భస్మమునుగాని యెవ్వనికేదియిష్టమగునో వాడు దానిని ధరించవలెను, పాదుకలుధరించియు, అద్దమందుగాని, జలమందుగాని తననీడఁచూచుచును, తలకువస్త్రమునుచుట్టుకొనియు తిలకమునుధరించగూడదు. తిలకమనఁగానిచట భస్మాదులు అనిభావము. ద్వాదశియందును అమావాస్యయందును, సంక్రాంతియందును అద్దమునందు చూడగూడదు. చూచినయెడల ఏడుజన్మలవరకు అంధుడగును. నరకమునొందును. జలమందు ప్రతిబింబమును ఎప్పు

గనుక యీవిధి వారికేయని అర్థము కాలాతిక్రమణమగునో మూఁడుకాలములందున ప్రాయశ్చిత్తముకొఱకు గాయత్రీమంత్ర శిరస్సుతోగూడా నొకఅర్ఘ్యమును అధికముగానివ్వవలెను. అర్ఘ్యమునిచ్చునపుడు తర్జన్యంగుష్ఠములను కలపరాదు. అట్లు కలిపినయడల రాక్షసీముద్రయనఁబడును. ఆరాక్షసీముద్రతో నిచ్చిన జలము రుధిరమగును, సూర్యునిబాధించు మందేహాసురులను నశింపఁజేయుటకొఱకు రెండుసంధ్యలందు నర్ఘ్యములనివ్వవలెను. వారిని చంపిన హత్యనివారణకొఱకు జలపాణితో అసావాదిత్యమంత్రముతో ప్రదక్షిణముజేసి ఆచమనముచేయవలయును.

అథాసనాని

శ్లో॥ వంశాసనేతుదారిద్ర్యం పాషాణే వ్యాధిసంభవః । ధరణ్యాం దుఃఖసంభూతి ర్దౌర్భాగ్యం దారుకాసనె॥ తృణాసనే యశోహానిః పల్లవే చిత్తవిభ్రమః। కృష్ణాజినేసిద్ధి ర్మోక్షశ్రీర్వ్యాఘ్రచర్మణి ॥ అభిచారే చనీలంస్యాత్కంబళం వ్యాధికర్మసు శ్వేతవస్త్రియశోవృద్ధిస్సర్వార్థిచిత్రకంబళే॥ సాయణీయే॥ భిన్నాసనం యోగపట్టం తద్వైవమృగచర్మచ । కృష్ణాజినంచయత్నేన వర్జయేత్పుత్రవాన్సదా॥ ఆధారాదిసముత్కార్యైత్కశాగ్రైరాసనంతతః । ప్రాణాయామత్రయంకుర్యాదుపవిశ్యకుశాసనె ॥ బుద్ధ్యాదిలక్షణంజ్ఞాత్వా రుద్రపోక్తే సమాగతః । న్యాసంకుర్యాద్విధానోక్తం షడంగం వాథశక్తితః॥ శౌనకః॥ గాయత్రీంసంస్మరేద్ధీమాన్ హృదివాసూర్యమండలె । కల్పోక్తలక్షణైర్న్యస్తాత్వాఽభ్యర్చ్యతతో జపేత్ । ప్రాతస్తిష్ఠన్ జపేద్దేవీం మధ్యాహ్నేతూపవిశ్యవా । ఉపవిశ్యైవసాయాహ్నె జపకర్మసమాచరేత్ ॥ కాష్ణాజనిః ॥ పూర్వాంసంధ్యాం జపేత్తిష్ఠన్ సావిత్రిమార్కదర్శనాత్ । పశ్చిమాంతుసమాసీనస్సమ్యగృక్షదర్శనాత్॥ తథామధ్యమసంధ్యాయామాసీనః ప్రాఙ్ముఖో జపేత్॥ వ్యాసః॥ ప్రాతర్మధ్యాహ్నయో స్తిష్ఠన్ గాయత్రీజపమాచరేత్ ॥ ఊర్ధ్వజుశ్చైవ సాయాహ్నె ధ్యానాలోకనతత్పరః ॥ కారికాయామ్॥ అర్ధాస్తమితఆదిత్యే పశ్చిమస్యాంయదుత్తరః॥ భాగ స్తన్ముఖ ఆసీనస్సావిత్రీం వాగ్యతో జపేత్॥ ఆతారకోదయాదేవం ప్రాతఃకర్మతదిష్యతె। అర్ధాస్తమితనక్షత్రమంతరిక్షంయదాతతః॥ ఆరభ్యప్రాఙ్ముఖస్తిష్ఠన్ జపేదాసూర్యదర్శనాత్॥ సంధ్యోత్పత్తికాలః॥ సంధ్యాయాయాస్సాయముత్పత్తిర్విజ్ఞేయా విబుధైస్సదా॥

ఆపఃపునంతుమంత్రముతోను,జలప్రాశనమునుజేయవలెనుఆపోహిష్టాదిమంత్రములతోను, ప్రణవముతోను, గాయత్రితోను మార్జనము చేసికొని "ద్రుపదాదివముంచతు" అనుమంత్రముతో జలమును వామనాసాపుటమునకుచూపియెడమప్రక్కను ఆజలమునుంచవలెను ఆజలమును చూడగూడదు మార్జనదర్భలను మార్జనముచేయఁగానే విడువవలెను తిరిగి దర్భలను ధరించవలయును ప్రతిమార్జనమునకు వేఱు వేఱుదర్భలను ధరించవలయును

అథార్ఘ్యదానమ్

శ్లో॥ పాణిభ్యాంజలమాదాయ గాయత్ర్యాచాభిమంత్రితం ।
రవేరభిముఖస్తిష్ఠ న్త్రిరూర్ధ్వంసంధ్యయోః క్షిపేత్॥ ద్వౌపాదౌతు సమౌకృత్వా పూరయేదుదకాంజలిం । గోశృంగమాత్రముద్ధృత్య జలమధ్యేజలంక్షిపేత్॥తథాచాపస్తంబః॥ ఈషన్నమ్రః ప్రభాతేతు మధ్యాహ్నే ఋజుసంస్థితః । ఉపవిశ్యతు సాయాహ్నే జలేత్వర్ఘ్యం నని క్షిపేత్ । నిక్షిపేద్యదిమూఢాత్మా రౌరవంనరకంవ్రజేత్ । అయమాపస్తంబవిషయః॥ కాలాతిక్రమణేచైవ త్రిసంధ్యమపిసర్వదా ।
చతురర్ఘ్యంప్రదాతవ్యం గాయత్ర్యాశిరసాసహ । చతుర్థార్ఘ్యంతు గాయత్రీ శిరోవ్యాహృతిసంపుటాత్ । కాలాతిక్రమదోషార్థం త్రిసంధ్యాసువిధీయతే॥తర్జన్యంగుష్ఠసంయోగే రాక్షసీముద్రికాభవేత్ ఏతానదాక్షితయాచార్ఘ్యం తత్తోయంరుధిరంభవేత్॥అసావాదిత్య మంత్రేణ సోదకేనైవపాణినా । ప్రదక్షిణమనువ్రజ్య త్వాచామేత్సంధ్యయోర్ద్వయోః ॥ మందేహానాంవినాశాయ నిక్షిపేత్తుజలాంజలిం । ప్రాయశ్చిత్తార్థమాచమ్య ముచ్యతేదైత్యహత్యయా ॥

తా॥ రెండుసంధ్యలందును సూర్యాభిముఖముగానుండి రెండు హస్తములతో జలమునుగ్రహించి గాయత్రితోఅభిమంత్రించి ముమ్మారువిడువవలెను రెండుపాదములు సమానములుగానుంచి గోశృంగప్రమాణముగా చేతులుపైకెత్తి జలమధ్యను జలమునుంచవలెను ప్రాతఃకాలమందు కొంచెముగావొంగియు, మధ్యాహ్నమందు నిలుచుండియు, సాయంకాలమందుకూర్చుండియుఅర్ఘ్యమునువిడువవలెను ఇందులో సాయంకాలమందు జలమందు విడువగూడదు విడిచినయడల నరకంబునొందును ఈకూర్చుండి సాయంకాలమందు అర్ఘ్యమిచ్చుట ఆపస్తంబసూత్రమువారికి గాని తదితరులకుగాదు ఈసూత్రమును (వచనమును) ఆపస్తంబుఁడు చెప్పియున్నాఁడు

డును చూడగూడదు. అట్లుచూచినయడల బలము తేజము కీర్తి సుఖములనునాలుగు నశించును.

అథ సంధ్యాకాలః

శ్లో॥ అహోరాత్రస్యయస్సంధి స్సూర్యనక్షత్రవర్జితః। సాతు సంధ్యాసమాఖ్యాతా మునిభిస్తత్వదర్శిభిః॥ఉదయాత్ప్రాక్తనం సంధ్యాఘటికాత్రయముచ్యతే।సాయంసంధ్యాత్రిఘటికా అస్తాదుపరిభాస్వతః॥ ఉత్తమాతారకోపేతా మధ్యమాలుప్తతారకా।అధమాసూర్యసంయుక్తాప్రాతస్సంధ్యాత్రిధాస్మృతా॥ఉత్తమాసూర్యసంయుక్తా మధ్యమాలుప్తభాస్కరా।అధమాఋక్షసంయుక్తాసాయంసంధ్యాత్రిధామతా ॥ సంధ్యోత్తమాతృతీయాంశేపంచమాంశేదినస్యతు । మాధ్యాహ్నికీతదూర్ధ్వంవాపూర్వంవాస్యాద్విపర్యయః।సంధ్యాకాలేతు సంప్రాప్తే యోనసంధ్యాముపాసతే।జీవమానోభవేచ్ఛూద్రోమృతశ్శ్వాభిజాయతే॥ కాలేతు వందితాసంధ్యా స్వర్గమోక్షప్రదాయినీ। అకాలేవందితాసంధ్యాసాచవంధ్యావధూరివ ॥

తా॥ రాత్రియొక్కయు, పగటియొక్కయు, సంధికాలము అనఁగా నక్షత్రములు సూర్యుడులేనికాలము సంధ్యాకాలము. ఉదయాన సూర్యోదయమునకుముందు మూఁడుఘటికలు ప్రాతస్సంధ్యాకాలము. అస్తమానముతరువాత మూఁడుఘటికలు సాయంసంధ్యాకాలము, ప్రాతస్సంధ్య, నక్షత్రసహితకాలమందుత్తమము-నక్షత్రరహితకాలమందు మధ్యమము, నక్షత్రములులేకసూర్యసహితకాలమందుఅధమము సాయంసంధ్య, సూర్యసహితకాలమందుత్తమము, నక్షత్రములురానికాలమందు మధ్యమము. నక్షత్రసహితకాలమందు అధమము. మాధ్యాహ్నికసంధ్యావందనము దివమందెపుడైననుచేయవచ్చును కానిదివాతృతీయభాగమందుత్తమము. పంచభాగమందునుయుత్తమము, ఇచ్చటయెన్నిభాగములలోతృతీయభాగమోపంచమభాగమో చెప్పఁబడలేదు. ఎనిమిదిభాగములుచేసిన మూఁడవభాగముమొదలుఅయిదవభాగము వరకు మాధ్యాహ్నికసంధ్యాకాలముగాభావించవచ్చునని తోచుచున్నది. నాల్గవభాగమందు మాధ్యాహ్నికకృత్యముచేయుమనియు,ఆయిదవభాగమందు భోజనముచేయుమనియు పరాశరమాధవీయాదులందు చెప్పఁబడియున్నది- సంధ్యాకాలములందు సంధ్యావందనముచేయనివాడు శూద్రసమానుఁడగును-మృతినొందినతరువాతకుక్కగాజన్మించును. సంధ్యాకాలమందుచేయఁబడిన సంధ్యావందనము స్వర్గమునుమోక్షమునుయిచ్చును, ఆకాలమందుఁచేయఁబడనిసంధ్యావందనము వంధ్యాసంభోగమువలె

నిష్ఫలమగును. అనఁగా "రతిపుత్రఫలాస్త్రియః" అనురీతిని సంభోగము కేవలము రాతికొరకేగాను సంతానముకొరకున్నూ అయియున్నది. గొడ్రాలితో సంభోగమందు సంతానముగలుగదు గనుక నిష్ఫలమని చెప్పబడినదని భావము.

అథ సంధ్యాకాలాతిక్రమే ప్రాయశ్చిత్తమ్.

వసిష్ఠః ॥శ్లో॥ సంధ్యాకాలేత్వతిక్రాంతే స్నాత్వాచమ్యయథావిధి। జపేదష్టశతం దేవీం తతస్సంధ్యాంసమాచరేత్ ॥జమదగ్నిః॥ ఏకాహంసమతిక్రమ్య ప్రమాదాదకృతంయది। అహోరాత్రోషితో భూత్వాగాయత్ర్యాశ్చాయుతంజపేత్ ॥ రాష్ట్రక్షోభంగేనృపక్షోభేరోగార్తే సూతకేపిచ।సంధ్యావందనవిచ్ఛిత్తిర్నదోషాయకదాచన॥ స్మృత్యంతరే॥ దేవాగ్నిద్విజనిధ్యానాం కార్యేష్వసావపిసంస్థితే ॥ సంధ్యాహానౌనదోషోస్తియతస్సత్కర్మసాధనమ్ ॥

తా॥ సంధ్యావందనము ముఖ్యకాలమందుగాని, అథమ మధ్యమకాలములందుగాని చేయనియెడల యెనిమిదివందల గాయత్రీజపమాచరించి పిమ్మట సంధ్యావందనమాచరించవలయును, ఒకయహోరాత్రముప్రమాదమువల్ల సంధ్యావందనము చేయని యెడల మఱునాడుపవసించి పదివేలు గాయత్రీజప మాచరించవలయును. దేశోపద్రవమందును, రాజబాధయందును, రోగమందును, సూతకమందును, సంధ్యావందనలోపమువల్లదోషములేదు- దేవకార్యమందును, అగ్నికార్యమందును, బ్రాహ్మణకార్యమందును. వధ్యునియొక్క వధనుతప్పించుకార్యమందును, పాఠాంతరమందు విద్యాకార్యమందును, సంధ్యావందనలోపము దోషకరముగాదు. ఆకర్మలు సత్కర్మ లగుటవల్ల సత్కర్మల నాచరించుచున్నందున దోషములేదు.

అథ సంధ్యావందనవిధిః

కాత్యాయనః ॥శ్లో॥ అన్యచ్చాహరహఃకృత్యం సంధ్యోపాసనముచ్యతే। గ్రామాద్బహిరపాంతీర ఉపవిశ్యావసద్ద్విజః ॥ ఆచమ్య మార్జనాద్యన్యత్స్మృత్యుక్తంచకరోత్యథ స్వశాఖావిధినాచైవసంధ్యాకర్మ సమాచరేత్ । శౌచాచారేతథాపానే ఽస్పృశ్యస్పృష్టౌచకర్మణి॥పౌరాణాచమనంకుర్యా స్నానమభిఃకేశవాదిభిః। సంధ్యాయాం కర్మకాలేచస్మృత్యాచమనంభవేత్ ॥ బహ్వాయజ్ఞేతుసైకుర్యాచ్ఛ్రౌతేరాచమనంద్విజః॥ గోకర్ణాకృతిహస్తేన మాషమగ్నంజలంపిబేత్ । తస్మాన్న్యూనమధికంవాపి సురాపానసమంభవేత్॥ అంగుష్ఠాగ్రేణసమా-

కుర్యాదాపోహిష్ఠాకుశోదకైః॥ పాదేపాదేక్షిపేన్మూర్ధ్ని ప్రతిప్రణవసంయుతం । ఆత్మానంపరిణపేనైవ పరిషిచ్య జలైస్సహ ॥ కుర్యాత్ప్రసృతైఃపాదైః ర్మార్జనంతు కుశోదకైః । యస్యక్షయాయేతిజలం నకుశంప్రక్షిపేదధః॥ స్పృష్ట్వాహస్తేనవామేన తటంనద్యాదికేపుచ। పాణినా దక్షిణేనైవ మార్జయేత్సకుశేనతు ॥ పాత్రస్థితోదకైర్వైవ వామహస్తోదకేనవా॥ గృహేతుమార్జనంకుర్యాన్నాన్యథేత్యృషివిన్మనుః॥కుర్యాచ్చత్వారిపాత్రాణిసంధ్యాకాలేగృహేద్విజః॥మార్జనేప్రాశనేచార్ఘ్యేతథైవాచమనేసదా॥సూర్యశ్చేత్యనువాకేన ప్రాతః కాలేపిబేదపః ॥ అగ్నిశ్చేత్యనువాకేన సాయంకాలేపిబేదపః ॥ ఆపఃపునంతుమధ్యాహ్నే మంత్రేణాచమనమాచరేత్ । విసృజ్యదర్భాన్నాచమ్య కుశపాణిశ్చమార్జయేత్ । ప్రణవేనచవ్యాహృత్యా గాయత్ర్యాచైవమార్జయేత్ ।ఆపోహిష్ఠేతినవభిర్‌ఋగ్భిర్మార్జనమాచరేత్ ॥ ఋతంచైకామ్యచంవాపి ద్రుపదాంవాజపేదృచం । స్మృత్యంతరే॥ పునేత్వాపఃసాపాత్మానమపాహరేత్॥ తజ్జలంనాసలోక్యాథవామభాగేక్షితౌక్షిపేత్ ।ఆచమ్యదర్భాన్విసృజేద్ధృత్వాదర్భానతఃపరమ్॥

తా॥ సంధ్యాముపాసిష్యే. సంధ్యావందనమునుచేయుదునుఅనిసంకల్పముచేసి ఆపోహిష్ఠాదిమంత్రమును మూడుగావిభజించి లేక మూమారుచ్చరించి కుశోదకములతో మార్జనము చేసికొనవలెను. నవపాదములకున్నూ ఓంకారమును పూర్వమందుంచి శిరస్సున జలము చల్లుకొనవలయును. ఆప్రణవజలముతోనే తనకుపరిషేచనముచేసికొనవలయును. దర్భోదకములతో మార్జనముచేసికొని "యస్యక్షయాయ" మంత్రముతో సకుశజలమును భూమియందుంచవలెను. నద్యాదులందుయెడమచేతితో తటమునుతాకుచు కుడిచేతితో మార్జనముచేసికొనవలెను. గృహమందయితే పాత్రలోని జలముతోగాని, వామహస్తగతజలముతోగాని మార్జనముచేయవలెను. గృహమందు సంధ్యావందనముచేయుపక్షములో మార్జనమునకున్నూ, ప్రాశనమునకున్నూ, అర్ఘ్యమునకున్నూ. ఆచమనమునకున్నూ నాలుగుపాత్రలు యేర్పరచవలెనుశౌనకకారికయందు మార్జనమందును తర్పణమందును, శ్రాద్ధమందును. వారిధారణము జేయుగూడదు. చేసినయెడల రౌరవమను నరకమునొందును. అనిచెప్పఁబడియున్నది వారిధారణమనఁగా పైనచెప్పిన వామహస్త జలధారణమనితోచుచున్నది మాంత్రికులకు అదివిహితముగాని స్మార్తులకు విహితముగాదు ప్రాతఃకాలమందు సూర్యశ్చ మంత్రముతోనుసాయంకాలమందుఅగ్నిశ్చమంత్రము తోను, మధ్యాహ్నకాలమం

22, ఓమాపోజ్యోతీరసః 23, అమృతంబ్రహ్మభోర్భువస్సువరోం 24. ఇతికేశవాది చతుర్వింశతి నామములనువలెనే వీటికి వినియోగమును తెలిసికొనవలయును.

అథ ప్రాణాయామలక్షణమ్

స్మృత్యర్థసారే॥ శ్లో॥ దక్షిణే రేచనం కుర్యాద్వామేనాపూరయేదరం। కుంభకేన జపం కుర్యాత్ప్రాణాయామస్స ఉచ్యతే॥ పంచాంగుళిభిర్నాసాగ్రపీడనం ప్రణవాభిధా। ముద్రేయం సర్వపాపఘ్నీ వానప్రస్థగృహస్థయోః॥ కనిష్ఠానామికాంగుష్ఠైర్నాసాగ్రస్య చ పీడనం। ఓంకారముద్రా సా ప్రోక్తా యతేశ్చ బ్రహ్మచారిణః॥ యాజ్ఞవల్క్యః॥ గాయత్రీం శిరసా సార్థం జపేద్వ్యాహృతిపూర్వికాం। త్రిః పఠేదాయత ప్రాణః ప్రాణాయామస్స ఉచ్యతే॥ ... ప్రణవసంయుక్తాం గాయత్రీం శిరసా సహ। త్రిః పఠేదాయత ప్రాణః ప్రాణాయామస్స ఉచ్యతే॥ సంధ్యాదావనుష్ఠానే ... ప్రాణాయామైక ఉచ్యతే। ఆదావంతే చ గాయత్ర్యాః ప్రాణాయామాస్త్రయస్త్రయః॥

తా॥ కుడిముక్కునుండి రేచనము: యెడమముక్కునుండి పూరకము చేసి కుంభకము చేత జపము చేయుట ప్రాణాయామమనఁబడును. అయిదువ్రేళ్ళతోను ముక్కును బిగపట్టుట ప్రణవముద్రయనఁబడును. ఇది గృహస్థునకున్నూ వానప్రస్థునకున్నూ చెప్పఁబడినది బొటనవ్రేలు, అనామికవ్రేలు; కనిష్ఠికవ్రేలు అను మూడువ్రేళ్ళతోను ముక్కును పట్టుకొనుట ఓంకారముద్రయనఁబడును. ఇది బ్రహ్మచారికిన్ని, యతికిన్ని చెప్పఁబడినది ఇట్లు ముక్కును బిగపట్టి వ్యాహృతిపూర్వకముగా గాయత్రీమంత్రమును శిరోమంత్రముతోసహా ముమ్మారుచ్చరించుట ప్రాణాయామమనఁబడును ఓంకారము పదిమారులుచ్చరించి గాయత్రీమంత్రమును శిరోమంత్రముతోసహా ముమ్మారుచ్చరించుట ప్రాణాయామమని పక్షాంతరము సంధ్యావందనమునకు అదియందున్నూ, అర్ఘ్యదానాదియందున్నూ యొక్కొక్క ప్రాణాయామము చేయవలెను గాయత్రీజపము నాదియందు, అంతమందున్నూ. మూడేసి ప్రాణాయామములు చేయవలయును.

అథ మార్జనమ్

శౌనక కారికాయాం ॥శ్లో॥ మార్జనే తత్ప్రణేశాద్రే ... ద్వారి ధారణం। ... మూర్ధాత్మా ... ప్రేత్ ॥ ... సిచ్య ... సంకల్ప్య మార్జయేత్। తిసృభిర్మార్జనం

కుంచ్య మధ్యమా మధ్యపర్వణి। గోకర్ణం తద్ధి విజ్ఞేయం సర్వేషాం చ మనీషిభిః॥ ... స్మృతి ... గృహీత్వా చాంబు వీక్షితం॥ ... కస్మైన ... పిబేద్బ్రహ్మతీర్థతః॥ శీతలం నిర్మలం చాంబు ... నే స్నానే దైవే పిత్ర్యే చ కర్మణి ...

తా॥ ప్రతిదినము ... సంధ్యావందనమాచరించవలయును. అదియెట్లనఁగా గ్రామమునకు బహిఃప్రదేశమందున్న తటాకాదులకు వెళ్ళి కూర్చొని ఆచమనము చేసి స్మృత్యుక్తప్రకారము మార్జనాలాదులాచరించి తన శాఖోక్తప్రకారము సంధ్యావందనము చేయవలెను. శౌచవిధియందును, పానకాలమందును, తాకగూడనివారిని[వాటిని] తాకినపుడును, కేశవాది చతుర్వింశతినామములతో పురాణాచమనము జేయవలెను. సంధ్యావందనమందును, కర్మకాలములందును, స్మృత్యాచమనము చేయవలెను. బ్రహ్మయజ్ఞమందు శ్రుత్యాచమనము చేయవలెను. హస్తమును గోకర్ణముగాపట్టి అరచేతి గుంటలో మాషము మునుగునంత జలమును గ్రహించి ఆచమనమునకు పుచ్చుకొనవలయును. ముమ్మాఱును నాయిళ్లె పుచ్చుకొనవలయును. అంతకు తక్కువగాని యెక్కువగాని యుండగూడదు. ఉన్నయెడల ఆజలము సురలో (కల్లుతో) సమానమగును. మాషమనఁగా మినుముగింజయని అర్థము గోకర్ణమనఁగా బొటనవ్రేలిని వంచి చివరను మధ్యమాంగుళియొక్క మధ్యమపర్వమందు లగ్నము చేయును సమస్తమయిన ఆచమనములందీ ప్రకారము చేయవలెను ఇందు ప్రకారాంతరము. అన్ని వ్రేళ్ళను కూర్చి జలమును గ్రహించి చూచి బొటనవ్రేలిని చిటికెన వ్రేలిని విడిచి బ్రహ్మతీర్థము మార్గముగా పుచ్చుకొనవలయును. ఇట్లు ముమ్మాఱు పుచ్చుకొనవలయును ఇదియే యాచమనము స్నానమందును; ఆచమనమందును. దేవపితృకార్యములందును, శీతలమైనదియు, నిర్మలమైనదియు, మధురమైనదియు, ఊరకూన్యమైనదియు జలమును గ్రహించవలెను.

అథ పౌరాణాచమనమ్

శ్లో॥ కేశవాద్యైస్త్రిభిః పీత్వా ద్వాభ్యాం ప్రక్షాళయేత్కరౌ। గండోష్ఠౌ సమ్మృజేద్ద్వాభ్యాం రేకైకం పాణిపాదయోః॥ మూర్ధ్ని చైకం వచస్త్వేకం వస్త్వేకం నేత్రయోర్ద్వయోః। బాహ్వోర్నాభౌ చ హృద్దేశే మూర్ధ్ని చైకం ... పూర్వం తిన్నామచతుర్విం శతిస్స్... సమోంతంస్పృశ్య యేదథ

తా॥ కేశవాదిచతుర్వింశతి [24]నామములలోను ఆచమనమునకు (3)రెండు హస్తములను ప్రక్షాళనమునకు (2) గండములకు (2) పెదవినితుడుచుటకు [2] హస్తమునుతుడుచుటకు 1 పాదములనుతుడుచుటకు [1] శిరస్సునప్రోక్షించుటకు (1) ముఖమునకు (1) నేత్రములకు (2) కర్ణములకు2 [ముక్కులకు) (2) బాహుమూలలకు (2) నాభికి [1] హృదయమునకు [1] శిరస్సునకు (1)మొత్తం(24) ఇందులో మొదట ఆచమనమునకు మూడునామములను ఓంకారముముందుగాను, స్వాహాకారము చివరనుయుంచి పఠించవలెను. తరువాత స్పృశించునామములు(21కి ఓంకారముముందుగాను చివర నమోంతముగాను చెప్పవలెను. అనగా,

ఓం కేశవాయస్వాహా_3
ఓం గోవిందాయనమః_21 } 24

అథ స్మృత్యాచమనమ్

తత్రస్మృతిః ॥శ్లో॥ సంహతాంగులినా తోయం గృహీత్వా దక్షిణేనతు । ముక్త్వాంగుష్ఠకనిష్ఠేచత్రిఃపిబేద్బ్రహ్మతీర్థతఃప్రక్షాళ్య హస్తౌపీత్వాథ సకృదోష్ఠౌతతఃపరం। సంహతాంగుళీమూలేన ద్విఃప్రమృజ్యతతో ముఖమ్॥ధృత్వాకరాంబభిమృశేత్ సంహతాంగులిభిర్జలం। అస్పృశ్యాన్యాకరేసిక్త్వా తాభిఃపాదౌచసంస్పృశేత్॥అంగుళ్యగ్రైస్త్రిభిర్మధ్యైర్గాస్యోష్ఠౌసముపస్పృశేత్।మధ్యేమధ్యేజలంస్పృష్ట్వాస్పృశేన్నాసాదికాన్ క్రమాత్॥ అంగుష్ఠేనప్రదేశిన్యాఘ్రాణంపశ్చాదుపస్పృశేత్।(అంగుష్ఠా) మధ్యమానామికాభ్యాంచ చక్షుశ్శ్రోత్రేపృథక్పృథక్॥అంగుష్ఠకనిష్ఠాభ్యాం నాభింపశ్చాదుపస్పృశేత్ । తలేన హృదయంస్పృష్ట్వా స్పృశేదంగులిభిశ్శిరః॥ అంగుళ్యగ్రైర్దక్షిణాది బాహుమూలద్వయంస్పృశేత్।అనేనవిధినావిప్రఃకుర్యాదాచమనం సదా ॥

తా॥ పూర్వోక్తమురీతినే వ్రేళ్ళను బద్ధముగాచేసి తటాకాదులందు జలమును గ్రహించి అంగుష్ఠకనిష్ఠములనువిడిచి ముమ్మారు బ్రహ్మతీర్థమున పానముచేయవలెను. బ్రహ్మతీర్థమనగా అంగుష్ఠమూలమునవున్న గండియని అర్థము తరువాత హస్తములనుకడగవలయును పెదవులను తుడువవలెను సంహతములైన అంగుళులమూలముతో ముఖమును తుడువవలెను తరువాతచేతులు కడుగవలెనుజలమును యెడమచేతిలోనుంచి కుడిచేతితో ఆజలముతోపాదములనుస్పృశించవలెను మూడు వ్రేళ్ళచివరలతో ముఖమును స్పృశించవలెనుమధ్యలతోపెదవులనుస్పృశించవలెను

మధ్యమధ్యజలమునుతాకుచు ముక్కు మొదలగువాటినితాకవలెను. అంగుష్ఠతర్జనులచేత ముక్కును తాకవలెను. అంగుష్ఠానామికలచేత నేత్రములను కర్ణములనుతాకవలెను. అంగుష్ఠకనిష్ఠలచేత నాభిని తాకవలెను. హస్తతలముతో హృదయమును తాకవలెను. వ్రేళ్ళచివరలతో శిరస్సును తాకవలెను. వ్రేళ్ళచివరలతోనే ముందు కుడిదిగా బాహుమూలములను తాకవలెను, ఇది స్మృత్యాచమనప్రకారము.

అథ శ్రుత్యాచమనమ్

శ్లో॥ దేవ్యాఃపాదైస్త్రిభిఃపీత్వా అబ్లింగైర్నవభిస్స్పృశేత్ ॥ సప్తవ్యాహృతిగాయత్రీ శిరోమంత్రైర్ద్విధాస్పృశేత్॥అదావంతేచ సంధ్యాయా ద్విర్ద్విరాచమనంస్మృతమ్ । తథైవార్ఘ్యప్రదానాంతే మధ్యేమధ్యేసకృత్సకృత్॥భోజనేజలపానేచ శౌచేరథ్యాపసర్పణే। వ్యవహారేతథానిత్యం పౌరాణాచమనంస్మృతం॥స్మార్తమాచమనం ప్రోక్తం స్నానసంధ్యాదికర్మసు।శ్రౌతమాచమనంప్రోక్తం బ్రహ్మయజ్ఞేచకుత్రచిత్ ॥

తా॥ తరువాతశ్రుత్యాచమనముచెప్పబడుచున్నది.గాయత్రియొక్క మూడు పాదములతోను స్వాహాంతముగా మూడుసార్లు జలమునుపుచ్చుకొనవలయునుతరువాత ఆపోహిష్ఠాది నవమంత్రములతోను అంగములనుతాకవలెను. తరువాత వ్యాహృతులుయేడుతోను, గాయత్రిమూడుపాదములతోను,శిరోమంత్రమునురెండు చేసి వాటితోను మొత్తము 24 తోను ఆచమనముచేయవలెను,సంధ్యావందనమునకు మొదట. చివర అర్ఘ్యప్రదానము తరువాతను రెండుమారు లాచమనముచేయవలెను మధ్యమధ్య ఒక్కొక్కమారుచేయవలెనుభోజనమందంతమందును:జలాదిపానమందును, బజారువెళ్ళివచ్చినపుడును, వ్యవహారానంతరమందును, పురాణాచమనము చేయవలెను స్నానమందు, సంధ్యాదికర్మలందు స్మార్తాచమనము చేయవలెను. బ్రహ్మయజ్ఞమందు శ్రుత్యాచమనముచేయవలెను కొందఱుగాయత్రీజపాద్యంతములందును శ్రుత్యాచమనము చేయవలయునని చెప్పుదురు శ్రుత్యాచమనమంత్రవిభాగము తత్సవితుర్వరేణ్యం 1. భర్గో దేవస్యధీమహి 2,ధియో యో నః ప్రచోదయాత్3 ఆపోహిష్ఠామయోభువః 4. తానఊర్జేదధాతన 5.మహేరణాయచక్షసే6.యోవశ్శివతమోరసః 7. తస్యభాజయతేహనః 8 ఉశతీరివమాతరః9,తస్మాఅరంగమామవః 10, యస్యక్షయాయజిన్వథ 11. ఆపోజనయథాచనః 12;ఓంభూః 13,ఓంభువః 14; ఓగ్ంసువః 15, ఓంమహః 16 ఓంజనః 17. ఓంతపః18ఓగ్ంసత్యం19 ఓంతత్సవితుర్వరేణ్యం 20 భర్గో దేవస్యధీమహి 21. ధియోయోనఃప్రచోదయాత్

అథ సువర్ణాది పవిత్రధారణమ్

యోగీశ్వరః॥ దార్భంపవిత్రంతామ్రంవా రాజతం హైమమేవవా। ధారయేద్దక్షిణేపాణౌ పవిత్రంచోత్తరోత్తరమ్॥ యాజ్ఞవల్క్యః॥ అనామికాధృతంహైమంతర్జన్యాంరౌప్యమేవచ। కనిష్ఠికాధృతంఖడ్గం తేనపూతోభవేన్నరః॥ తర్జన్యాంబిభృయాద్రౌప్యం స్వర్ణంచోపకనిష్ఠయా। గృహస్థఃకర్ణయోశ్చైవ శుభేరౌక్మేచకుండలే॥ యోగపట్టోత్తరీయంచ తర్జన్యాంరౌప్యమేవచ। కనీయసానపితాచసధార్యమితి కౌశికః॥ పాదుకేచోత్తరీయంచతర్జన్యాంరౌప్యమేవచ। నధారయేత్పితరిచ జ్యేష్ఠేభ్రాతరిజీవతి॥ తాతేచభ్రాతరిజ్యేష్ఠే యస్యచైవతుజీవతి। నతస్యమానంతర్జన్యాం రజతస్యచధారణమ్॥ విష్ణుః॥ తర్జన్యాంరజతం మానముత్తరీయంచపాదుకే। జ్యేష్ఠభ్రాతాపితావాస్య వర్తతేచేన్నధారయేత్॥ మనుః॥ పాదుకారోహణంచైవ యోగపట్టం తథైవచ। నజీవత్పితృకఃకుర్యాద్గయాశ్రాద్ధంతథైవచ॥

తా॥ బ్రాహ్మణుఁడు సౌవర్ణముగాని, రాజతముగాని, తామ్రమయముగాని దర్భమయముగాని పవిత్రమును ధరించవలెను అనామికవ్రేలియందు సువర్ణమును, తర్జనివ్రేలియందువెండిని; కనిష్ఠికవ్రేలియందుఖడ్గమృగసంబంధమునున్నూ ధరించవలెను అట్లుధరించినయెడల పవిత్రతగలఁగును ఇట్లుగనే కర్ణములందు సువర్ణకుండలములనుధరించవలెను కౌశికుఁడుజీవత్పితృకుడున్నూ జీవజ్యేష్ఠభ్రాతృకుడున్నూ తర్జనివ్రేలియందు వెండినిన్ని, యోగపట్టమునుయుత్తరీయముగధరించుటన్నూ చేయఁగూడదనిచెప్పెను పాదుకాధారణమున్నూ [అనఁగా పాంకోళ్ళుతొడుగుకొనుట] తర్జనియందు వెండినిధరించుటయున్నూ, భోజనసమయమందు మౌనముధరించుటయున్నూ యోగపట్టోత్తరీయధారణమున్నూ తండ్రిగాని, పెద్దఅన్నగారుగాని జీవించియుండగా చేయగూడదని బహుమందిఋషులు చెప్పియున్నారుఇచ్చట మనువచనమందు గయాశ్రాద్ధముగూడా చేయరాదనియున్నది అయితే ఆవచనములో "నజీవత్పితృకః" అనియేయున్నది గాని పైకౌశికవిష్ణువచనములందువలె "జ్యేష్ఠభ్రాతరిజీవతి" అనియుండలేదు కానిపూర్వోక్తక్రమమునుఁబట్టిచూడఁగా మనువచనమందుగూడా జ్యేష్ఠభ్రాతజీవించియుండగానూ గయాశ్రాద్ధముచేయఁగూడదనితోచుచున్నది అయినను. ఆచారమందుఅట్టిదిగానరాదు. గయాశ్రాద్ధాదులు జీవత్పితృకుండు చేయఁగూడదనియు, పాదుకారోహణ యోగపట్టధారములుమాత్రము అన్నగారు జీవించి

యవస్త్రమును ధరించినగృహస్థుడు నగ్నుడు, 6 ఉత్తరీయమునుధరించనివాడునగ్నుడు, 7 అంతఃకచ్ఛముగలవాడునగ్నుడు, 8 బహిఃకచ్ఛము గలవాడునగ్నుడు, 9 కచ్ఛములేనివాడునగ్నుడు. 10 వస్త్రములేనివాడునగ్నుడు, 11 చినిగినవస్త్రముముడుకట్టి ధరించినవాడునగ్నుడు. ఈనగ్నములువదకుండును నిందితములు, 2, 3 అంగుళములువెడల్పుగల పట్టుతోచేయఁబడినపట్టిక ఉత్తరీయమగును. కాషాయవస్త్రము, నల్లనివస్త్రము, మలినవస్త్రము: వెంట్రుకలుగలవస్త్రము, చివరచినిగినవస్త్రమును నిందితములు: దగ్ధమైనదియు, జీర్ణించినదియు, మాసినదియు; మూషకములచేతకొట్టబడినదియు, గోవులు గేదెలు మొదలగునవిభక్షించగామిగిలినదియు, వస్త్రము: నుధరించగూడదు, నల్లనివస్త్రము, రక్తవస్త్రము నిందితము. సువాసినీస్త్రీలకుమాత్రము వివాహకాలమందు ధరించతగినది. గాని వారికిన్ని ఆచారకాలమందు పనికిరాదు. అట్టి రక్తకృష్ణవస్త్రములను యుంచుకొనరాదు. అమ్మరాదు. ఆవిక్రయధనముతోజీవించరాదు ఇట్టికార్యములుచేసిన బ్రాహ్మణుఁడు మూఁడుకృచ్ఛ్రములుచేయవలెను- బ్రాహ్మణుఁడు నల్లవిగాని యెర్రనిదిగాని వస్త్రమును ధరించినయెడల ఆవస్త్రమందెన్ని దారములుండునో అన్నిసంవత్సరములకాలమువరకు యమలోకమందుండును. కంబళికిన్ని పట్టుసూత్రముకున్నూ నీలత్వదోషములేదు. స్త్రీధరించినవస్త్రమునుగాని, అనర్హదారితవస్త్రమునుగాని ధరించగూడదు. ఉతకనిదియు, చాకలివానిచేతనుతకబడినదియు పూర్వదినమందుతికినదియులగు వస్త్రమునుధరించికర్మలచేయఁగూడదు కొంచెముగానుతకబడినదియు, స్త్రీలచేతనుతకబడినదియు శూద్రులచేతనుతకబడినదియు వస్త్రం అధౌతమనఁబడును. మఱియు అంచులుకమ్ములులేనిదిన్ని అధౌతమనఁబడును. అధౌతవస్త్రము నిందితము. బ్రాహ్మణుఁడు జలమందు వస్త్రమును పిండగూడదు. మంచముమీద యెండవేయగూడదు. అట్టివస్త్రమునుధరించగూడదు, ఉతికిన వస్త్రమును స్థలమందు నాలుగుమడతలపెట్టిపిండవలెను: ఆవస్త్రమును యెడమచేతి మోచేయి క్రిందనుంచి ఆచమించవలెను. తడిబట్టను తూర్పుచివరలుగాని యుత్తరాగ్రముగగాని ఆరబెట్టవలెను. దక్షిణపశ్చిమాగ్రముగానుంచినయెడల తిరిగితడిపిఆరవేయవలయును. పక్కవస్త్రముతో భుజించరాదు దేవపూజచేయరాదు పితృకర్మనాచరించగూడదు, దానహోమజపాదులుచేయగూడదు. స్నానముచేయరాదు. స్వాధ్యాయముచేయరాదు. శ్రాద్ధభోజనముఁజేయరాదు. సగముగాని కొంతగానిఖండితముగానున్న వస్త్రమును కప్పుకొన్నవానిమాటను కుక్కచేతభుక్తమైమిగిలినపదార్థమువలె విడువవలయును. దానమునకు యెనిమిదిమూరలపొడవుగలదియు: నూతనమైనదియు, తెల్లనిదియు, అంచులుకమ్ములుగలదియుఅన్యులచేతధరించబడినదిగానిదియులగువస్త్రం యోగ్యము, దీనికి అహతమని నామము పూర్వము కచ్ఛలు చెప్పఁబడినవి వాటిని

యిచ్చటవిస్తరించుచున్నాడు. కుడియెడమలకడ్డా-లందు రెండుకచ్ఛములు ముందర నాభియందును, దానికి యెడుమప్రక్క-నున్నూ, పృష్ఠభాగమందున్నూ, మూ(డు కచ్ఛములు. యుత్తమువంటి కచ్ఛము వుండవలయును ఈకచ్ఛములు లోపలకునుండరాదు. ఛాలాబయటకునుండరాదు. కేవలము లేకుండా నుండరాదు. సంధ్యాదికర్మలందు ఉతికియెండించినవస్త్రములేనపుడు ఆర్ద్రవస్త్రమును యేడుపర్యాయములు వాతమందు గాలిచేయూడించి ధరించవలెను.

అథ ఆర్ద్రవస్త్రనిష్పీడనమ్

శ్లో॥ స్నానంకృత్వార్ద్రవస్త్రస్తు త్యజేన్నద్యాశుధోద్విజః। గృహేతుస్నానంకృత్వా విసృజేచ్ఛేతదూర్ధ్వతః॥ స్నానంకృత్వాథార్ద్రవస్త్రముత్తరీయకమూర్ధ్వతః। ధృతవస్త్రమధఃకుర్యాద్దాచమ్యపునర్ద్వయమ్॥ యోగీశ్వరః॥ నోత్తరీయమధఃకుర్యాన్నోపర్యధస్థమంబరం। అజ్ఞానాద్యదికుర్వీత పునస్స్నానేన శుధ్యతి॥ ధృత్వావస్త్రంవిధానేన కరేవామేనిధాయాతత్। ఆర్ద్రవస్త్రంద్విరాచమ్యనిష్పీడ్యపునరాచమేత్॥ తథాచస్మృతిః॥ నిష్పీడ్యవస్త్రమాచమ్యతతస్సంధ్యాముపాసయేత్। మధ్యాహ్నేతర్పణాదూర్ధ్వం వస్త్రనిష్పీడనంభవేత్॥ నద్యాదిస్నానగేహే స్నానవస్త్రం సదాద్విజః। స్వయమేవతునిష్పీడ్యం స్త్రియాహస్తేనదోషభాక్॥ ద్వాదశ్యాంపంచదశ్యాంచ సంక్రాంతౌశ్రాద్ధవాసరే। వస్త్రంనిష్పీడయేన్నైవనచక్షారేణయోజయేత్।

తా॥ స్నానముచేసి నదులందుక్రిందుగాను గృహమందుపైగాను స్నానవస్త్రమును విడువవలెను, స్నానానంతరము ఆర్ద్రవస్త్రములలో నుత్తరీయమునుపైగా తీయవలెను. కట్టువస్త్రముక్రిందిగా తీయవలెను. అట్లుగాకయుత్తరీయమును క్రిందిగాను కట్టువస్త్రమునుపైగానుతీసినయడలతిరిగిస్నానముచేయవలయును. ఆర్ద్రవస్త్రమును వామకరమందుంచిఆచమించి తరువాతవిడిచి తిరిగిఆచమనమునుచేయవలెను ప్రాతఃకాలమందు స్నానవస్త్రములనువిడిచినతరువాతసంధ్యావందనాదులాచరించవలెను. మధ్యాహ్నమందు సంధ్యావందనమున్ను తర్పణముచేసినతరువాత విడువవలెను. తర్పణము ఆగువరకు స్నానవస్త్రమును తీరమందుపిండకుండానుంచి తర్పణముకాగానే పిండవలయునని సంధ్యాభాష్యమందు చెప్ప(బడియున్నది. స్నానవస్త్రమునుతానే నిష్పీడనము(జేయవలయునుగాని స్త్రీలచేత పిండించగూడదు. ద్వాదశినాడు, పూర్ణిమనాడు,

నోచ్ఛిష్టంతత్పవిత్రంస్యాద్భుక్త్వోచ్ఛిష్టంతువర్జయేత్। యథావజ్రం సురేంద్రస్య శూలంహస్తే హరస్యచ। చక్రాయుధంయథావిష్ణోరేవం విప్రకరేకుశాః॥

తా॥ బ్రాహ్మణునకు నాలుగుదర్భలతోనున్నూ, క్షత్రియునకుమూ(డుదర్భలనున్నూ, వైశ్యునకు రెండుదర్భలతోనున్నూ, శూద్రునకు ఒకదర్భతోనున్నూ పవిత్రము విధించ(బడినది. అందరికిన్ని రెండుదర్భలతోనైనాయుండవచ్చును. శాంతికర్మలందుమూ(డుదర్భలును, పుష్టికర్మలందుఅయిదుదర్భలును, అభిచారకర్మలందు నాలుగుదర్భలును నిత్యమందును కామ్యమందును దక్షిణహస్తమందురెండును. వామహస్తమందు మూ(డును, దర్భలు పవిత్రమునకుండవలయునని కొందఱు చెప్పుచున్నారు. హేమాద్రిపుష్టికర్మయందు అయిదును, యజ్ఞమందునాల్గును, శ్రాద్ధమందు మూ(డుదర్భలును; నిత్యమందురెండుదర్భలునుపవిత్రమునకువిహితములనిచెప్పెను శ్రాద్ధమందు మూ(డుదర్భలు పదారుఅంగుళములపొడుగుగలవి అగ్రములతోనుండునవి గ్రహించవలయును. రెండుదర్భలమూలములుయొకప్రక్క-ను, ఒకదర్భమూలంయొకప్రక్క-కునువుంచి పవిత్రమునుకట్టవలయును. ఆపవిత్రమునకుమూలవలయం రెండంగుళములుండ వలయును. మధ్యముడియొకయంగుళముండవలయును. అగ్రమునాలుగంగుళములుండవలయును, మొత్తముయేడంగుళములు. అన(గాపదహారుఅంగుళములుబారుగలదర్భలు పవిత్రముగాచేయగయేడంగుళములగునని భావము- బ్రాహ్మణు(డు స్నానమందుగాని దానమం(దుగాని జపహోమాదులందుగానిఅధ్యయనమందుగాని శ్రాద్ధమందుగాని రెండుహస్తములందును పవిత్రములనుగాని, దర్భలనుగాని ధరించవలయును. శూన్యముగనుండరాదు. రెండుహస్తములందుదర్భలుగలిగి ఆచమనముచేసినయెడల సోమపానఫలమొందును; ముడిగలిగినపవిత్రమును ధరించి ఆచమనము(జేయ(గూడదు, అట్లుచేసినయడల యుచ్ఛిష్టమగును, బ్రహ్మయజ్ఞమందును హోమమందును ముడియుండవలయును. భోజనమందు గుండ్రముగా దర్భలుండవలెను- పవిత్రముతోగాని, దర్భలతోగాని కర్మాంగమైనయాచమనము చేయవలెను. ఆకర్మాంగాచమనమందు ఆపవిత్రమ్ముపూర్వోక్తమురీతి నియుచ్ఛిష్టముగాదు అన(గా కర్మకాలమందు పవిత్రముండవచ్చునుగాని. ఇతరకాలమందు అన(గా నిత్యము పవిత్రముండరాదనిభావము. పైశ్లోకములకున్నూ యీశ్లోకములకున్నూ భావమును తెలుసుకొనవలయును. ఇంద్రునిహస్తమందు వజ్రాయుధమువలెను, శంకరుని హస్తమందు శూలమువలెను, విష్ణువుహస్తమందుచక్రమువలెను, బ్రాహ్మణునిహస్తమందు దర్భలుండవలెను.

కుశలను సమిథలను కోయఁగూడదు. అట్లుకోసినయడల బ్రహ్మహత్య భ్రూణహత్యలను బొందును (సోముడు ప్రతిదినమందును మూఁడుముహూర్తములుసూర్యునియందును; తరువాతమూఁడుముహూర్తములుజలమందును:తరువాతమూఁడుముహూర్తములు గోవులందును, తరువాతమూఁడుముహూర్తములువనస్పతియందునుండును ముహూర్తమనగా రెండుగడియలన్నర) వ్యర్థముగా దర్భలనుకోయుటకు యీనిషేధముగాని కర్మార్థమై దోషములేదని తెలిసికొనవలయును కాఁబట్టి జాబాలి అమావాస్యాది నిషిద్ధసమయమందునూ, కుశలను; శాకమును, పుష్పములను, గోవులకు గడ్డిని కోయవలయునని చెప్పెను మనువు శ్రాద్ధదినమందు కర్తదక్షిణదిశకు వెళ్ళి దక్షిణమునకు వ్రాలియున్న దర్భలను మూలముతోసహా గ్రహించవలయునని చెప్పియున్నాడు రజకాదులు స్వయముగతెచ్చినవి ప్రశస్తములు లేకపుత్రశిష్యాదులు తెచ్చినవి ... లేక ప్రశస్త ... కూద్రులనుచేతతేబడినవియుక్రియమునకుతేబడినవియు నిందితములు అట్టివాటితో కర్మలనాచరించినయడల అధోలోకమునొందునని పరాశరమహాయోగి చెప్పెను

అథ పవిత్రలక్షణమ్

స్మృత్యర్థసారే ॥శ్లో॥ చతుర్భిర్దర్భపుంజీలై ర్బ్రాహ్మణస్య పవిత్రకం । ఏకైకన్యూనముద్దిష్టం వర్ణేవర్ణే యథాక్రమమ్॥ సర్వేషాం ... వేద్వాభ్యాం పవిత్రం గ్రథితంసదా । త్రిభిస్తు శాంతికే కార్యేం ప్రోక్తి కేపంచభిస్తథా ॥ చతుర్భిశ్చాభిచారేస్యాన్నిత్యే కార్యే ... చ । ద్వాభ్యాం దర్భైర్దక్షిణేహస్తేసవ్యేత్రీన్నాసనేస్మృత్ ॥ హేమాద్రౌ శేష ఉక్తః ॥ పంచభిఃప్రోక్తి కేచైవ చతుర్భిర్యజ్ఞకర్మణి । పిత్ర్యజ్ఞే త్రిభిర్దర్భై ర్ద్వాభ్యాం దర్భైర్నిత్యకర్మణి ॥ శ్రాద్ధేగ్రాహ్యస్త్రయస్సాగ్రాః కుశాస్స్యుః షోడశాంగులాః । ద్విమూలమేకతః కుర్యాత్పవిత్రంచాగ్రమేకతః॥ ద్వ్యంగుళం మూలవలయం గ్రంథికాంగుళాత్తథా చతురంగుళమగ్రంస్యాత్పవిత్రస్య ప్రమాణకమ్॥స్నానేదానే జపే హోమే స్వాధ్యాయేపిత్ర్యకర్మణి॥సపవిత్రౌసదర్భౌవా కరౌకుర్వీత నాన్యథా॥ ఉభయత్రస్థితైర్దర్భై స్సమాచామతియోద్విజః । సోమపానఫలంతస్య భుక్త్వాయజ్ఞఫలంలభేత్ ॥ గ్రంథిరస్యపవిత్రస్య న తేనాచమనంచరేత్ అచామేద్యస్తుమూఢాత్మా యథోచ్ఛిష్టస్తథాసః బ్రహ్మాయజ్ఞేజపేహోమే బ్రహ్మగ్రంథిర్విధీయతే।భోజనేవర్తులంప్రోక్తం ... తే॥సపవిత్రస్సదర్భో ... కర్మాంగాచమనంచరేత్

అమావాస్యనాడు, శ్రాద్ధదినమందు, సంక్రాంతియందు, వస్త్రనిష్పీడనముచేయరాదు. వస్త్రమును ప్రక్షాళనము చేయగూడదు.

అథ సప్తవిధస్నానాని

యాజ్ఞవల్క్యః ॥ మాంత్రంభౌమంతథాగ్నేయం వాయవ్యం దివ్యమేవచ। వారుణంమానసంచైవ సప్తస్నానాన్యనుక్రమాత్ ॥ ఆపోహిష్ఠాదిభిర్మాంత్రంమృదాలిప్యతుపార్థివం। ఆగ్నేయంభస్మనాస్నానం వాయవ్యంగోరజస్స్మృతమ్॥యత్తుసాతపవర్షాద్భి స్స్నానం తద్దివ్యముచ్యతే । అవగాహ్యంవారుణంచ మానసంవిష్ణుచింతనమ్ ॥ ప్రాతస్స్నానాశక్తవిషయే దక్షః॥ ప్రాతస్స్నానేత్వశక్తశ్చేన్మార్జయేదార్ద్రవాససా । ఉత్తమాంగాది పాదాంతం సభవేత్స్నానకృద్ద్విజః॥ప్రాత।కాలేత్వశక్తశ్చే త్సంత్యజ్యస్నానమాచరేత్। స్నానంచైవతుమధ్యాహ్నే ద్విజఃకుర్యాత్సవిస్తరమ్ ॥

తా॥ స్నానము యేడువిధములు, 1 మంత్రస్నానము, 2 భౌమస్నానము, 3 ఆగ్నేయస్నానము, 4 వాయవ్యస్నానము. 5 దివ్యస్నానము, వారుణస్నానము 7 మానసస్నానము. ఇందు 1 ఆపోహిష్ఠాదిమార్జనమంత్రములతో చేయబడునది మంత్రస్నానము. 2 మృత్తికతోచేయబడునది భౌమస్నానము; 3 భస్మమును ధరించునది ఆగ్నేయస్నానము, 4 గోవులపాదములవల్లవచ్చిన పరాగముతోనైనది వాయవ్యస్నానము, 5 ఎండతోగూడినవర్షమందుస్నానము దివ్యస్నానము; 6 తటాకాదులందు మునిగిచేయబడునది వారుణస్నానము, 7 హరినామస్మరణము మానసస్నానము ప్రాతస్స్నానమందు శక్తిలేనివానికి కృత్యమును చెప్పుచున్నాడుదక్షుడు ప్రాతస్స్నానముచేయుటకు శీతాదులవల్లశక్తిలేనివృద్ధాదులుమార్జనమంత్రములతో మార్జనము చేసుకొని తడిబట్టతో శరీరమును తుడుచుకొనవలయును. అట్లయినయెడల స్నానమగును. ఇంతకంటె కొంచెము శక్తిగలవాడు సంక్షేపముగా స్నానముజేయవచ్చును. మధ్యాహ్నకాలమందు విస్తారముగా జేయవలయును.

అథ గృహే ఉష్ణోదకస్నానవిధిః

॥శ్లో॥ గృహేగృహముఖంకుర్యా దన్యత్రాభిముఖంరవేః। ప్రవాహాభిముఖంకుర్యా న్నద్యాంస్నానంద్విజోత్తమః॥ ఆపస్స్వభావతోమేధ్యాః కింపునర్వహ్నిసంయుతాః । అతస్సంతఃప్రశంసంతి స్నానముష్ణేనవారిణా ॥ అభ్యంగేచైవమాంగల్యే గృహేచైవతుసర్వదా ।

శీతోదకేన న స్నాయాన్న ధార్యం గోపిచందనమ్॥ శీతాన్యప్సు నిషిచ్యోష్ణాశ్శీతాస్తాసు నిషించయేత్। తాభిస్స్నానం గృహే ప్రోక్తం నకుర్యాచ్ఛీతవారిణా॥ సంక్రాంతౌ గ్రహణే చైవ హ్యమావాస్యార్కపర్వసు గృహే వాపి ప్రకుర్వీత స్నానం శీతోదకేన చ॥ సంకల్పం సూక్తపఠనం మార్జనం చాఘమర్షణం। దేవాదితర్పణం చైవ గృహే పంచ వివర్జయేత్॥ గృహస్నానే కుర్వీత తర్పణం మార్జనం తథా నాంతరాచమనం కుర్యాత్పశ్చాదాచమ్య శుధ్యతి॥ పాదౌ ప్రక్షాళ్య పాణీ చ సమాచమ్య గృహే ద్విజః॥ స్నాత్వా శిఖాం చ బధ్నీయాద్ద్విరాచమ్య విశుధ్యతి॥ గృహే స్నానం యదా కుర్యాత్స్నానవాసోర్ధ్వతస్త్యజేత్। అధోగ్రేణ నసంపీడ్యం పరాశరవచో యథా॥ విష్ణుః॥ స్నానం కృత్వా చార్ద్రవస్త్రమూర్ధ్వముత్తారయేద్ద్విజః। యది కుర్యాదధస్తాత్తు పునస్స్నానేన శుధ్యతి। గంగాయాం చ మహానద్యాం మార్ద్రవస్త్రమధః క్షిపేత్। గృహే తటాకే వప్రేషు తూర్ధ్వముత్తారయేద్ధ్రువమ్॥ నసర్వరక్తం కృష్ణం వా పరిదధ్యాత్కదాచన। శుష్కం శీర్ణం చ కర్తవ్యం తథా శుష్కేణ వాససా॥ తతో బద్ధశిఖశ్చైవ రాత్ సర్వథ్యన్యథా ధావేత్। సప్తవాతాహతం వస్త్రం శుష్కమిత్యాహ గౌతమః॥ సప్తరాత్రోషితాం విప్రాం మృత్తికామాహ గౌతమః॥

తా॥ గృహమందు గృహాభిముఖముగాను, తటాకాదులందు రవికి అభిముఖముగాను, నదులందు ప్రవాహాభిముఖముగాను స్నానముచేయవలయును. ఉదకములు స్వభావముగానే పవిత్రకరములు. అగ్నితప్తములైన పవిత్రకరములనిచెప్పఁదగినదేమున్నది. కాఁబట్టి విద్వాంసులు ఉష్ణోదకస్నానముచాలాశ్రేష్ఠమనిచెప్పుచున్నారు అభ్యంగసమయమందును, శుభకర్మలందును. శీతోదకస్నానముఁగూడదు. గృహమందెల్లపుడును శీతోదకస్నానముఁగూడదు. గోపీచందనమునుధరించఁగూడదుగృహమందు స్నానముచేయునపుడు శీతోదకమందుష్ణోదకమునుంచి, ఉష్ణోదకమందుశీతోదకముంచి స్నానముఁజేయవలయును సంక్రాంతులందును, గ్రహణములందును; దర్శలందును, ఆదివారములందును, పంచపర్వాలందును, యుపవాసతిథులందును; గృహమందైనమశీతోదకస్నానము, జేయవలయును, గృహస్నానమందుపూర్వోక్త ప్రకారముగ సంకల్పము, సూక్తమంత్రపఠనము, మార్జనము, అఘమర్షణము, తర్పణములను అయిదును విడువవలయును ; మధ్యమధ్యాచమనములున్నూ చేయఁగూడదు చివరకుమాత్రమాచమనముచేయవలెను గృహమందు పాదములు కడిగి

యోగపడును. వాటికి యాతయామదోషములేదు. శ్రావణబహుళ చతుర్దశియందు గ్రహించనయడల యాతయామదోషములేదని విష్ణువుచెప్పెను. కృష్ణపక్షచతుర్దశియందు దర్భలనుతేవలయును. ఇతరకాలములందుతేగూడదనిచెప్పుచున్నాడు-ఇచ్చట శ్రావణామావాస్యఅని చెప్పఁబడియున్నది. ఇతరగ్రంథములందుభాద్రపదామావాస్యయని చెప్పఁబడియున్నది. నభోమాసమనఁగా శ్రావణమని అమరకోశముచెప్పుచున్నది. స్నానముఁజేసి పవిత్రమైనస్థలమందున్న దర్భలవద్దకువెళ్ళి సంకల్పము చేసి కుశలను గ్రహించవలయును. ముందుగా ఓంకారముతో నాలుగుదర్భలనుగ్రహించి ఇంద్ర: యమ. వరుణ, కుబేరమంత్రములతో నాలుగుదిక్కులందుంచి తరువాత "విరించినాసహోత్పన్నపరమేష్ఠినిసర్గజ। నుదపాపానిసర్వాణిదర్భస్వస్తికరోభవ" అనుమంత్రమునుపఠించి హుంఫట్ అని దర్భలను గ్రహించవలయును. అగ్రములతోనుండువాటిని గ్రహించవలెను- యెండినవాటిని గ్రహించరాదు. పితృ కార్యములందు పచ్చని [ఆకుపచ్చని] దర్భలుపయోగపెట్టవలెను. అనఁగానిత్యకర్మలకుదేవకార్యములకున్నూ అమావాస్యయందుతెచ్చినదర్భలు సంవత్సరమువరకుయుపయుక్తములగునుగాని పితృకార్యములకునైమిత్తికములకుపయుక్తములుగావుపితృకార్యములకు అదినమందుతెచ్చినవి పచ్చివి విహితములనిభావము, అంగిరుఁడునిత్యమునకున్నూ ప్రతిదినమందు కుశగ్రహణము ప్రశస్తమనెడు దర్శయందుతెచ్చిన దర్భలు తిరిగివచ్చుదర్శవరకు యుపయుక్తములగునుగానిరెండవమాసమునకుపనికిరావనియు చెప్పెను. మాసమునకుపూర్వము గ్రహించఁబడినదర్భలు పితృకర్మకుపనికిరావు. శ్రాద్ధదినమందుతెచ్చినవి ప్రశస్తములు. కుశలులేనపుడు కాశలు. కాశలులేనపుడు యవలు, యవలులేనపుడు ఇతరదర్భలు గ్రహించతగినవి. గాని శ్రాద్ధమందు మాత్రము కుశలనే గ్రహించవలెను. దూర్వలు శుభకర్మలకుపయుక్తములు "తథాచ సూత్రే" మొదలు "తౌపవిత్రాభిదాయకౌ" అనువరకుగలగ్రంథముఅసందర్భముగానున్నది. అయినను తాత్పర్యమువ్రాయుచున్నను- లోపలగర్భములేవియు. నఖములతో త్రుంచబడనివియు, అగ్రములతోగూడినవియు, ప్రాదేశపరిమాణముగలవియు అగు రెండుకుశలు పవిత్రమనఁబడును. ప్రాదేశమనఁగా అంగుష్ఠతర్జనీమధ్య పరిమాణము. శంఖాదులు నిషిద్ధదర్భలను చెప్పుచున్నారు లోపలగర్భముతో గూడినవియు. నఖచ్ఛిన్నములును, కొచబడినవియు, అగ్నిదగ్ధములును, శ్మశానమందున్న దర్భలును. జలమందున్నదర్భలును, యజ్ఞభూమియందలిదర్భలును. స్తరణాసనదర్భలును, పిండములందుంచినదర్భలును, శ్రాద్ధోపయుక్తదర్భలును; తర్పణదర్భలును మలమూత్రస్థమందున్నదర్భలును నిందితములు అమావాస్యనాఁడు కుశలనుగాని సమిధలనుగాని కోయఁగూడదు సోముఁడు వనస్పతియందుండంగాయేదినమందైనను

ధర్మవిద్భిరసమ్మతాః ॥ పాత్రజ్ఞాసాత్సంభృతాన్ దర్భాన్ వర్జయే చ్ఛ్రాద్ధకర్మణి। సద్యస్సమాహృతాశ్శస్తాః కుశాస్స్యుశ్శ్రాద్ధకర్మణి కుశాః వేతుకాశాస్స్యుః కాశాభావే యవాస్మృతాః । యవాభావే గ్రహీతవ్యా అన్యేదర్భా యథోచితమ్॥పితృకృత్యేషుసర్వేషు కుశాగ్రాహ్యస్సమూహితః॥దూర్వాస్సలక్షణాగ్రాహ్యా స్సర్వేషుశుభకర్మసు॥ తథాచసూత్రే ॥ అప్రచ్ఛిన్నాగ్రావనంతర్గర్భౌ ప్రాదేశమాత్రౌ కుశౌ నానాంతయోరితి॥ తథాచ కారికాయాం॥అనంతర్గర్భిణౌయాతు కుశౌ ప్రాదేశసమ్మితౌ!అనఖచ్ఛేదితౌసాగ్రౌతౌపవిత్రాభిధాయకౌ॥ అథ నిషిద్ధదర్భానాహ శంఖః ॥ యేత్వంతర్గర్భితాదర్భా యేచచ్ఛిన్నానఖైస్తథా । క్వథితా నగ్నిదగ్ధాంశ్చ కుశాన్యత్నేనవర్జయేత ॥చితౌత్ర్యేషు యేదర్భా యేజాతాయజ్ఞభూమిషు। స్తరణాసనపిండేషుషడ్దర్భాంస్తువిసర్జయేత్ ।స్మృత్యర్థసారే॥యైకృతఃపిండనిర్వాపశ్శ్రాద్ధంవాపితృతర్పణం।విణ్మూత్రాదిషుయేదర్భాస్తేషాంత్యాగోవిధీయతే ॥ ప్రచేతాః॥అమాయాంతునచచ్ఛిందాత్కుశాంశ్చసమిధస్తథా। సత్వతాన్నస్థితేసోమే హింసయా బ్రహ్మహాభవేత్॥ తథాచ సోమోత్పత్తౌ॥వనస్పతిగతేసోమే యస్తుహింస్యాద్వనస్పతింఘోరాయాం భ్రూణహత్యాయాంయుజ్యతేనాత్రసంశయః॥ అయంనిషేధో న్యర్థచ్ఛేదనే॥కర్మాంగచ్ఛేదనేనైవనిషేధః।తథాచజాబాలిః।కుశాన్ శాకంచపుష్పాణి గవార్థంచతృణాదికం। నిషిద్ధేపిచగృహ్ణీయాదమావాస్యాహనిద్విజః॥ మనుః॥ తత్రశ్రాద్ధదినేశ్రాద్ధదిశంగచ్ఛేత్తుదక్షిణాం।దక్షిణాపరివర్జ్యాన్దర్భాన్ సమూలానాహరేచ్ఛుచిః॥పరాశరః॥ సమిత్పుష్పకుశాదీని శ్రోత్రియస్స్వయమాహరేత్ ।శూద్రానీతైః క్రయక్రీతైః కర్మకుర్వన్పతత్యధః ।

తాః తరువాత కుశలనుగ్రహించుప్రకారమును చెప్పుచున్నాడు,కుశలనఁగా దర్భలు ఇవి పదివిధములు. 1 కుశలు, 2 కాశలు, 3 యవలు. 4 ధూర్వలు.5 ఉశీరములు, 6 కుంజరములు: 7 గోధుమలు,8 వ్రీహులు, 9 ముంజలు. 10 దర్భలు ఇచ్చట శ్లోకమందు దర్భలుగాక తొమ్మిదివచ్చుచున్నవి. దర్భలు సామాన్యముగాన లెక్కకురాగూడదు. అయినను లెక్కసరిపడనందున వాటినిగూడా వ్రాసినాను. శ్రావణబహుళామావాస్యయందు దర్భలనుతెచ్చినయెడల అదర్భలు సంవత్సరమువరకుయుక్త

చేతులుకడిగి ఆచమనముఁజేసి స్నానముఁజేసి శిఖనుముడివేసి ఆచమించవలయును గృహస్నానమందు స్నానవస్త్రమును పైగా తీయవలయును. క్రిందికి తీయరాదు, నిష్పీడనముఁ జేయఁగూడదు గంగాదిమహానదులందు స్నానవస్త్రమును క్రిందికి తీయవలయును. గృహస్నానమందును, తటాకాదులందును పైకితీయవలయును. స్నానానంతరము రక్తకృష్ణవస్త్రములను ధరించగూడదు. శుష్కవస్త్రమునుధరించవలెను తరువాత జుట్టుముడిపెట్టవలయును యేడుపర్యాయములు వాతధూతవస్త్రము శుష్కమని గౌతముఁడుచెప్పెను యేడురాత్రులుగడిచినతరువాతవిష్టమృత్తికాసమానమగునని గౌతముఁడుచెప్పెను విస్తరభయమునఁ గ్రంథమేత్యము

అథ సచేలస్నానమ్

శ్లో॥ శ్వానకుక్కుటమార్జాల మద్యభాండరజస్వలాః। స్పృష్ట్వా దేవలకంచైవ సచేలం స్నానమాచరేత్ ॥ మాతాపితృవిసృష్టంచ క్రియాముద్దిశ్యయాచకం । చితించ చితికాష్ఠంచ యూపంచండాలమేవచ ॥ స్పృష్ట్వాదేవలకంచైవ సవాసాజలమావిశేత్ ।దేవార్చనపరోవిప్రో విత్తార్థీ వత్సరత్రయం । సన్యాదేవలకోనామ హవ్యకవ్యేషు వర్జయేత్ ॥

తాః కుక్కను, కోడిని, పిల్లిని, కల్లుకుండను. రజస్వలాస్త్రీని, దేవలకు స్పృశించినయెడల బ్రాహ్మణుడు అప్పటికి ధరించినవస్త్రములతోనేస్నానముచేయవలయును. తల్లిదండ్రులచేత విడువబడినవానిని, తల్లిదండ్రులనువిడిచినవానిని. వైదికకర్మలకొరకు యాచించువానిని, శ్మశానమును,శ్మశానకాష్ఠమును,యూపస్తంభమును, చండాలుని, స్పృశించినయెడల సచేలస్నానముచేయవలయును ఇచ్చట "క్రియాముత్సృజ్యయాచకం" అను పాఠాంతరముగలదు కొన్నిగ్రంథములలో అపక్షమందు క్రియాకాలములందు వాటినివిడిచి యాచించువాఁడని అర్థము ధనముకొరకు మూఁడుసంవత్సరములుదేవార్చనచేయుబ్రాహ్మణుఁడు దేవలకుఁడనఁబడును దేవలకుఁడు దేవపితృకార్యములందనర్హుఁడు

అథాన్త్యఖాతకూపస్నానమ్

శ్లో॥ అంత్యజైఃఖానితాః కూపాస్తటాకాదిస్తథైవచ । తేషుస్నాత్వాచపీత్వాచ పంచగవ్యేనశుధ్యతి ॥ బ్రాహ్మణః క్షత్రియో వైశ్య శ్శూద్రశ్చైవా త్యజాదయః।ఏభిస్తుఖానితేకూపాస్నానం తత్రనకారయేత్ ॥పంచపిండాన్ సముద్ధృత్య స్నాతవ్యంపరవారిషు। స్నానమాన్నద్యాం దేవఖాతే హ్రదేషుచసస్సుచ ॥

తా॥ చండాలురచేతత్రవ్వబడిన వాపీకూపతటాకాదులందు స్నానముజేసినగాని, పానముఁజేసినగాని పంచగవ్యప్రాశనచేత శుద్ధుఁడగును. బ్రాహ్మణుఁడు క్షత్రియుఁడు, వైశ్యుఁడు, చండాలుఁడు ఈ సర్వులలో నెవ్వరిచేతనైనను త్రవ్వబడిన కూపములందు స్నానముఁజేయఁగూడదు అనఁగా పరులచేతత్రవ్వబడినకూపములందు స్నానముఁగూడదని భావము. స్వకీయములుగాని దేవఖాతములుగాని లేనప్పుడు పరకీయకూపాదులందు అయిదుమృత్తికాపిండములను తీసి తటమందుంచిస్నానముఁజేయవలెను నదీదేవఖాతములందు మృత్తికాపిండములు వేయనవసరములేదు ఈఘట్టమందు పరస్పరసమన్వయము అంతగాలేదు వృత్తివ్రాయలేదు విరోధపరిహారమునుచేయు వచనములు వ్రాయలేదు కాఁట్టి సమన్వయమును వ్రాయుచున్నాను చండాలురచేతత్రవ్వబడిన తటాకాదులందు స్నానపానములు చేయఁగూడదు బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులచేతత్రవ్వబడిన త్రవ్వించబడినవాటియందుపంచ మృత్తికాపిండములనుయెత్తి తటమందుంచి స్నానముచేయవలయును నదులందు మృత్తికపిండోద్ధరణ మనావశ్యకము

అథ నదీరజోదోషః

శ్లో॥ సింహకర్కటయోర్మధ్యే సర్వానద్యోరజస్వలాః । తాసు స్నానంనకుర్వీత వర్జయిత్వాసముద్రగాః॥ యోగీశ్వరః ॥ రజోదుష్టేషుదస్నానం వర్జ్యంనద్యాదిషుద్విజైః । కదర్థితగరజస్తేషాంసంధ్యోపాస్తించతర్పణమ్। (కదర్థితంకుత్సితం) గంగాచయమునాచైవప్లక్షజాచసరస్వతీ।రజసానాభిభూయంతే యేచాన్యేనదసంజ్ఞకాః ॥ అత్రవిశేషమాహ వ్యాఘ్రపాదః ॥ ఉపాకర్మణి చోత్సర్గే ప్రేతస్నానే తథైవచ ॥ చంద్రసూర్యగ్రహేచైవ రజోదోషోనవిద్యతే ॥ అభావే కూపవాపీనా మనపాయపయోభృతాం । రజోదుష్టేపిపయసి గ్రామభూమానదుష్యతి ॥ అస్థిచర్మాదియుక్తంచ ఖరశ్వానాదిదూషితం । ఉద్ధరేదుదకంసర్వం శోధనం పరిమార్జనమ్॥ధనుస్సహస్రాణ్యష్టౌతు గతిర్యాసాంనవిద్యతే।నతానదీశబ్దవహాః గర్తాస్తాఃపరికీర్తితాః ॥ గర్తాస్వాంశర్వదాచైవ రజోదోషోనవిద్యతే। తతస్స్నానంప్రకుర్వీత భార్గవస్యవచోయథా ॥

తా॥ సూర్యుఁడు కర్కాటకరాశినిబొందినదిమొదలు సింహరాశిముండిట్టలగు వరకు అనఁగా రెండుమాసములు సమస్తనదులు రజోదూషితములగునుగాన వాటియందు స్నానముఁ జేయఁగూడదు సముద్రగాములైన నదులందు దోషములేదు

నదులు రజోదుష్టములగునపుడు స్నానముతర్పణము సంధ్యావందనమువాటిలో చేయగూడదు గంగ. యమున: ప్లక్షజాతములగు కృష్ణాగోదావరులు: సరస్వతి ఇవియు పురుషనదములన్నియు, రజోదుష్టములుగావుఅని యోగీశ్వరవచనము. అపవాదము. శ్రావణపూర్ణిమయందుచేయతగిన యుపాకర్మయందును, ఉత్సర్జనమందును, ప్రేతకార్యమందును గ్రహణములందును రజోదోషములేదు. పరిశుద్ధములగు[illegible]గల వాపీకూపతటాకాదులులేనిస్థలమందు, రజోదుష్టములగుజలములను యుప[illegible]గించవచ్చును వాపియనఁగా దిగుడుబావి. కూపమనఁగాచాదబావి. తటా[illegible]గా చెఱువు, ఎముకలు: చర్మాదులుగలజలమున్నా: ఖరశ్వానదుష్టమగుజలమున్నా, బయటకు తోడివేసి కూపాదులను అనఁగావావులను కూపములను తటాకములను పరిశుభ్రముచేయవలెను. ఎనిమిదివేలధనువులబారుగలవి నదులు, అంతకు తక్కువ బారుగలవి గర్తములుగాని నదులుగావు. గర్తములందు రజోదోషములేదని భార్గవుఁడువచించెను ధనువు అనగా రెండుగజములపొడవు ఇట్లు స్నానప్రకరణము ముగిసెను

అథ కుశగ్రహణవిధిః

స్మృత్యర్థసారే ॥శ్లో॥ కుశాఃకాశాయవాదూర్వా ఉశీరాశ్చసకుంజరాః । గోధూమావ్రీహయోముంజా దశదర్భాఃప్రకీర్తితాః ॥ నభోమాసస్యదర్శేతు కుశదర్భాన్ సమాహరేత్ । అయాతయామాస్తేదర్భా నియోజ్యాస్స్యుఃపునఃపునః ॥ విష్ణుః॥ నభోమాసచతుర్దశ్యాం దర్భాన్ తత్రసమాహరేత్ ॥ అయాతయామాస్తేదర్భాని యోజ్యాస్స్యుః పునఃపునః ॥ కృష్ణపక్షేచతుర్దశ్యా మానేతవ్యాః కుశాఃద్విజైః।అకాలికాస్తదాశుద్ధాఅతఊర్ధ్వంవిగర్హితాః। స్నాత్వాశుచౌదర్భదేశే శుచిర్భూత్వా సమాహితః। ప్రాణానాయమ్యసంకల్ప్యకుశోత్పాటనమాచరేత్ ॥పణవేనైవసంగృహ్యచత్వార్యాదాప్రయత్నతః। దిగ్దేవతానాం మంత్రేణ చతుర్దిక్షు క్షిపేత్కుశాన్ ॥ అథ కుశోత్పాటనమంత్రః।విరించినాసహోత్పన్న పరమేష్ఠినిసర్గజ । నుదపాపానిసర్వాణి కుశస్వస్తికరోభవ॥హుంఫట్కారేణమంత్రేణ సకృచ్ఛిత్వాసముద్ధరేత్ । అచ్ఛిన్నాగ్రాఅశుష్కాగ్రాః [illegible]హరితాఃకుశాః[illegible] ॥ అహన్యహనికర్మార్థం కుశోత్పాటఃప్రశస్యతే । [illegible]ఉద్ధృతకుశా[illegible] [illegible]నోత్తరోత్తరే॥[illegible] [illegible]ఉద్ధృతకు[illegible] [illegible]నోదితాః॥నోత్తరో[illegible]మాసేషు

కూర్చుని మౌనముగ గాయత్రీజపముచేయవలయును దీనికిపరిమితనక్షత్రములు అన్నియువచ్చువరకు నక్షత్రములయొక్క అధ్యాంతమయము మొదలు సూర్యదర్శనము వరకు ప్రాతఃకాలమందు జపముచేయవలయునుఅని కారికాకారుఁడుచెప్పెను మొదలు సంధ్యాదేవి సాయంకాలమందుత్పన్నయైనదిగానప్రథమతః ఉపనయనమందు సాయంకాలమందారంభించవలయును అనఁగా యుదయాన మంత్రోపదేశమునొంది సాయంకాలమువరకు జపించుచుండి సాయంకాలమందు సంధ్యావందన మారంభించవలయును తరువాత రెండుపూటలందు అగ్నికార్యమును భైక్షమును చేయుచుండవలెను కొందఱు మాధ్యాహ్నికసంధ్య మొదలందురు సుఱికొందఱు సాయంసంధ్య మొదలందురు దేశాచారమునుబట్టి నడుచుకొనవలయును

అథ జపవిధిః

వ్యాసః॥శ్లో॥ ప్రాతర్నాసాసమాకుర్యాన్మధ్యాహ్నే తూరసాసమా। సాయంకాలేనాభిసమా కరౌకుర్యాదతంద్రితః ॥ సాయం నాభౌకరంకృత్వా మధ్యాహ్నేహృదిసంస్థితం। ప్రాతర్జపతినాసాగ్రే జపస్త్రివిధఃస్మృతః॥గాయత్ర్యావేదమూలత్వా ద్వేదఃసర్వసుగీయతే।సర్వభిస్తుజపేద్దేవీం నమాలాభిఃకదాచన॥(అన్య [illegible] నియమస్మృతః) ఆరభ్యానామికామూలా త్ప్రదక్షిణమతంద్రితః। మధ్యమామూలపర్యంతంగాయత్రీజప ఈరితః॥ ఉష్ణీషికంచుకీనగ్నోముక్తకేశోగళావృతః।అపవిత్రకరశ్చైవసప్రలపన్నజపేత్క్వచిత్ యోగయాజ్ఞవల్క్యః॥ఓంకారంపూర్వముచ్చార్య భూర్భువస్స్వస్తతఃపరం।గాయత్రీంప్రణవంచాంతే జపస్యైవవిధిస్మృతః ॥ ఏషాసంపుటగాయత్రీ సర్వపాపప్రణాశినీ।తిస్రస్తువ్యాహృతీఃకుర్వ న్పృథగోంకారసంయుతాః। పునస్సంహృత్యచోంకార మ్మంత్రస్యాద్యం తయోస్తథా ॥ ఇదం సార్ధపద్యద్వయమూర్ధ్వరేతోవిషయమ్।గృహస్థబ్రహ్మచారిభ్యాం త్వేకప్రణవైవగ్రాహ్యః॥తదుక్తంస్మృతిరత్నావళ్యాం॥ సంపుటైకషడోంకారా గాయత్రీ త్రివిధామతా। తత్రైకప్రణవాగ్రాహ్యా గృహస్థైర్జపకర్మణిగృహస్థవత్తుజప్తవ్యాసదైవబ్రహ్మచారిభిః।సంపుటాచషడోంకారా భవేత్తామూర్ధ్వరేతసామ్॥ ఇతివాచికాఖ్యఉపాంశుశ్చ మానసస్త్రివిధస్మృతః।త్రయాణాం జపయజ్ఞానాం శ్రేయాన్స్యాదుత్తరోత్తరః ॥ యదుచ్చనీచస్వరితై శ్శబ్దైస్స్పష్టంతథాక్షరైః

మంత్రముచ్చారయేద్వాచా జపయజ్ఞస్స వాచికః॥ శనైరుచ్చారయేన్మంత్రం మందమోష్ఠౌ ప్రచాలయన్। అపరైరశ్రుతం కించిత్స ఉపాంశుజపస్స్మృతః॥ ధ్యాయేద్యదక్షరశ్రేణీం వర్ణాద్వర్ణం పదాత్పదం। శబ్దార్థచింతనం భూయః కథ్యతే మానసో జపః॥ మానససిద్ధికామానాం పుత్రకామ ఉపాంశుకః। వాచికో మారణే చైవ ప్రశస్తో జప ఈరితః॥ వాచికస్త్వేక ఏవ స్యాదుపాంశుశ్శతముచ్యతే। సహస్రం మానసం ప్రోక్తం మన్వత్రిభృగునారదైః॥ స్మృత్యర్థసారే॥ బ్రహ్మచారీ గృహస్థశ్చ శతమష్టోత్తరం జపేత్। వానప్రస్థో యతిశ్చైవ సహస్రాదధికం జపేత్॥ శౌనకః॥ అష్టోత్తరశతం నిత్యమష్టావింశతిరేవ చ। విధినా దశకం వా త్రికాలే సంజపేద్ద్విజః॥ అష్టావింశత్యధికమాపత్కల్పః॥ తదుక్తం॥ దశావత్సు జపేద్దేవీమష్టావింశతిమష్టవా॥ అథ ప్రదోషే జపసంఖ్యా॥ శ్రాద్ధే ప్రదోషే దర్శే చ గాయత్రీ దశసంఖ్యకా। అష్టావింశత్యథాధ్యాయే సుదినే తు యథాక్రమం॥

తా॥ ప్రాతఃకాలమందు ముక్కు సమానముగాను; మధ్యాహ్నమందు వక్షస్థలమునకు సమానముగాను, సాయంకాలమునందు నాభికి సమానముగాను హస్తములనుంచి గాయత్రి వేదమూలముగాన వేదము పర్వములందు లిఖించఁబడునుగాన పర్వములందు గాయత్రిని జపించవలయును. ఇచ్చట ప్రాతఃకాలమందు నాభికి సమానముగాను మధ్యాహ్నమందు వక్షస్థలమునకు సమానముగాను. సాయంకాలమందు ముక్కునకు సమానముగాను హస్తమునుంచి జపించవలయునని పాఠాంతరమున్నది. ఆపాఠమే పూర్వోక్తమైన ఆసనప్రకరణబలమునుబట్టి విచారించగా శ్రేష్ఠమని తోచుచున్నది ఇదిగా యిందుచెప్పఁబడినవిధి అశ్వలాయనులదిఆయివున్నది. అనామికామూలము మొదలు ప్రదక్షిణముగావచ్చి మధ్యమాంగుళీమూలవఱకు లెఖించవలెను. అంగుష్ఠముతో లెఖించవలయును. ఈప్రకారమందు మధ్యమానామికా మధ్యపర్వములు మిగులును. ఆచారమందు అనామికామధ్యపర్వమును మొదలు తర్జనీమూలమువఱకు లెక్కించుచున్నారు, ఆపక్షమందుమాంగుళి మధ్యపర్వము మొదటిపర్వముమిగులును శిరస్సునకు వస్త్రమునుచుట్టియు, కంచుకమును [చొక్కాను] ధరించియు, దిగంబరుడై యుండియు, జుట్టునుముడివేయకయు, కంఠమును వస్త్రముతో కప్పియు, అపవిత్రహస్తుఁడై యుండియు; మాట్లాడుచునుండియు, గాయత్రీజపముచేయగూడదు. ముందుగా ఓంకారమునుపఠించి తరువాత మూఁడువ్యాహృతులుచ్చరించి గాయత్రినిపఠించి చివరను తిరిగి ఓంకారముపచ్చరించవలయును. ఇది సంపుటగాయత్రి యనఁబడును

పర్యంతకాలమందు క్రమముగా అనఁగా ప్రాతస్సంధ్యావందనము మొదలు క్రమముగా చేయవలయును. సౌరమంత్రపఠనమును, బ్రహ్మయజ్ఞమును, తర్పణమును మాత్రము చేయఁగూడదు అనగాహనస్నానముఁగూడా చేయఁగూడదు. కొందఱు రాత్రియందును బ్రహ్మయజ్ఞము చేయవచ్చునని చెప్పుదురు. అందుకు ప్రమాణము "గ్రామే మనసా స్వాధ్యాయ మధీయాత దివా నక్తం వా" అను శ్రుతి. కాని రాత్రియందు బ్రహ్మయజ్ఞవిధానము ఆపస్తంబులకుగాని, ఆశ్వలాయనశాఖవారికి గాదు అందుకు ప్రమాణము శ్లో॥ ఆచార్యాః కేచిదిచ్ఛంతి రాత్రావపి చ తర్పణం। తద్బహ్వృచానామేవ నాన్యేషాం తు విధీయతే"॥ అను స్మృతివచనము. మధ్యాహ్నసంధ్యావందనముచేయక గడచినంతలో రాత్రిసంధ్యావందనమునకు కాలము గడవకయున్నయెడల ముందుగా సాయంసంధ్యావందనముఁజేసి తరువాత మాధ్యాహ్నిక సంధ్యావం చేయవలయును. సాయంసంధ్యాకాలముఁగూడా గడచినయెడల మాధ్యాహ్నిక సంధ్యావందనము మొదలు క్రమముగా చేయవలయును. సౌరసూక్తస్థానమందు సౌరవైశ్వానరీయకమును జపించవలెను.

అథ దేవతార్చనవిధిః

శ్లో॥ అగ్నౌ చైవాథవాప్సు వా ప్రతిమాయాం జలేపి వా। పూజయేద్భక్తిభావేన ప్రత్యహం పరమేశ్వరమ్ ॥ నారాయణం మహాదేవమాదిత్యం గణనాయకం। శక్తిం చైవాథ పంచైతాన్ ప్రత్యహం పూజయేద్ద్విజః॥ దేవతాస్థాపయేద్ధీరః స్థావరే పాత్రిజుష్మఖాహితు। గృహే దాజంగమే వాపి స్థాపయేత్త్రిప్రత్యగాననాః ॥ అభీష్టదేవతామ్మధ్యే స్థాపయేత్తాన్ యథాక్రమం। యద్వామధ్యే భవేచ్ఛంభు రైశాన్యాం పూజయేద్ధరిమ్॥ ఆగ్నేయ్యాం పూజయేత్సూర్యం నైరృత్యాం గణనాయకం। వాయవ్యాం పూజయేద్దేవీ మిత్యేతా వై యథాక్రమమ్॥ తథాచ సంగ్రహే॥ శంభోర్మధ్యగతే హరీ నహరభూ దేవ్యో, హరౌ శంకరేభాస్యే నాగసుతా, రవౌ హరగణేశాజాంబికా స్థాపితాః॥ దేవ్యాం విష్ణుహరైక దంతరవయో లంబోదరే జేశ్వరే। నారాయ్యాం శంకరభాగవతస్తు శుభదా వ్యస్తాస్తు తే హానిదాః॥ అథాగమవిషయే ప్రాచీ ఉచ్యతే ॥ పూజ్యపూజకయోర్మధ్యే పూర్వమిత్యభిధీయతే। నైశానం పూజకాపేక్షం పూజ్యాపేక్షం తు తద్భవేత్॥ దేవస్య ముఖమారభ్య దిశం ప్రాచీం ప్రకల్పయేత్। తదాదిపరివారాణా మంగాద్యావరణం క్రమాత్॥ యస్మిన్నివసస్వాన్ విష్ణువత్యు దేతి ప్రాచీతి తాం వేదవిదో వదంతి। మధ్యే పునః

వైశ్వదేవమేగాని వేరువేరులేదు. వృష్టిగానున్నపుడు వేరువేరుగా చేయవలయును. అన్నములేనపుడు పాలు మొదలగువాటితో చేయవలెను, తండ్రిజీవించియున్నవాడు పృథక్కుగానుండి వైశ్వదేవము చేయుటలో యజ్ఞోపవీతమును యెడమచేతి బొటనయందు తగిలించి పితృయజ్ఞమును చేయవలయును. సంసృష్టులుగానున్న వారిలో నొకడు చేయు వైశ్వదేవము లౌకికాగ్నియందు చేయవలయును. అట్లుచేసినయడల అన్నసంస్కారముగలుగును. అట్లుగాక ఔపాసనాగ్నియందు చేసినయడల ఔపాసనగలవారికే అనఁగా యెవ్వరు హోమముజేసిరో వారికే ఆయన్నము భోజ్యముకాని తదితరులకు భోజ్యముకాదు. బ్రహ్మయజ్ఞము మాత్రము వేరువేరుగాజేయవలయును. గాలవుఁడు విభక్తులయిన సోదరులుగూడినయడల పెద్దవాడు అన్నముతోను. చిన్నవాడు బియ్యముతోను వైశ్వదేవమునుజేయవలయునని చెప్పెను, ఈవచనము బహ్వృచుల విషయముగాని యితరులకుకాదు యాజుషులు సమిష్టికానున్నంతవరకు గృహ్యాగ్నియందు చిన్నవారందఱు బియ్యముతో వైశ్వదేవమునుజేయవలయును. జ్యేష్ఠుడుమాత్రము అన్నముతోచేయవలయునని వ్యాఘ్రపాదుఁడు చెప్పియున్నాడు.

అథాఽనగ్నికవైశ్వదేవం

సాయణీయే॥ సాగ్నికః పితృయజ్ఞాంతే బలికర్మ సమాచరేత్। అనగ్నిర్హుతశేషం తు బలిం కాకబలిం హరేత్॥ సంగ్రహే ॥ హుత్వా వ్యాహృతిభిశ్చాన్నం హుత్వా శాకలకాదిభిః॥ భూతేభ్యశ్చ బలిం దద్యాదన్నమశ్నాత్యనగ్నిమాన్॥ అనగ్నికస్తు యో విప్రస్సోన్నం వ్యాహృతిపూర్వకం। హుత్వా శాకలమన్త్రైస్తు శిష్టం కాకబలిం హరేత్। అన్నం వ్యాహృతిభిర్హుత్వా హుత్వా మంత్రైశ్చ శాకలైః । ప్రాజాపత్యేఽశ్వరవిర్హుత్వా పూజయేదతిథీంస్తతః ॥

తా॥ సాగ్నికుఁడు పితృయజ్ఞాంతమందు బలికర్మనుజేయవలయును, అనగ్నికుఁడు హుతశేషబలితో కాకబలినియివ్వవలయును. అనగ్నికుఁడు వ్యాహృతులతో హోమమునుజేసి భూతబలినిజేసి భుజించవలయునని సంగ్రహమందు చెప్పఁబడియున్నది. అనగ్నికుఁడు అన్నమును శాకలమంత్రములతో వ్యాహృతిపూర్వకముగా హోమముఁజేసి శేషముతో కాకబలినివ్వవలెను. వ్యాహృతులతోను శాకలమంత్రములతోను హోమముఁజేసి ప్రాజాపత్యమంత్రములతో హోమముఁజేసి అతిథిపూజను చేయవలెను.

అథ సూతకేత్యాజ్యాని

తా॥ యతుల అన్నమునుకాని, యతులప్రేరణవల్లకాని అన్నము తినిన యడల నూరుపర్యాయములు గాయత్రిజపముచేయవలెను. ప్రమాదమువలననూద్రాన్నమును భుజించినయడల సహపవారములు జపించవలయును. గణాన్నమును తెలిసికాని తెలియకకాని భుజించినయడలఅప్సైసువమంత్రమునువేయిమారులు జపించవలయును. గణికాన్నమును భుజించినయడల భూమియందుకాని, జలమందుకాని యుండి యజ్ఞాయజ్ఞావ అనుసూక్తమును వేయిమారులు జపించవలయును.దొంగ వానిఅన్నమునుభుజించినయడలఇంద్రానుపూషణమంత్రమునువేయిమారులుజపించవలయును. కుష్ఠువానియొక్కఅన్నమునుతినువాడు ఇంద్రస్తోత్రమును నూరుమారులుజపించవలయును, బ్రహ్మహంతయొక్కఅన్నమునుభుజించినయడలఏహివాం సూక్తమును జలమందు వేయిమారులు జపించవలయును:కల్లుద్రాగువానిఅన్నమును భుజించినయడల పైనవ్రాసినసూక్తమును విష్ణ్వాలయమందు వేయిమారులు జపించవలయును- గురుతల్పగామియొక్కఅన్నమును భుజించినయడల శివాలయమందు శుక్రంతెమంత్రమునువేయిమారులుజపించవలయును. నిత్యముద్వేషించువానిఅన్నమునుబుజించినయడల మానోవృకాయమంత్రమును విష్ణ్వాలయమందు నూరుమారులు జపించవలయును. దీర్ఘవ్యాధియొక్కఅన్నమునుబుజించినయడల జలమందు నూరుమారులు ఆయువానమంత్రమునుజపించవలయును- పిశుని(కొండిగాని)అన్నమునుబుజించినయెడల హూవేవోదేవవర్గమంత్రమునురేగుచెట్టుక్రిందనూరుమారులు జపించవలయును- షోడశశ్రాద్ధమందుబుజించినయడల అపేహిసూక్తమును జలమందు జపించవలయును. ముప్పదిరెండుమారులు సపిండీకరణభోజనమందువిశ్రాద్ధప్రహత్యాస్తను ముప్పదిరెండుమారులు జపించవలయును. ప్రేతశ్రాద్ధములందు బుజించినయడల ముప్పదిరెండుమారులు పూర్వమంత్రమును జపించవలయును. మాసికభోజనమందు ఆశ్వాఇవమంత్రమును జలమందు పదిమారులుజపించ వలయును- నిత్యశ్రాద్ధమందుబుజించువాడుఆరాఇవమంత్రమునుపదవారములు జపించివలయును. సీమంతమందుబుజించినయడల అశ్వత్థవృక్షముక్రింద సత్యేనోత్తభితా

మంత్రమును జపించవలయును. ఉత్సవములందు భుజించినయడల శ్రేష్ఠనరసూక్తమును ఒక్కమారు జపించవలయును: మన్వాదిశ్రాద్ధభోజనమందు ఋతేనఋతం సూక్తమును యొక్కమారు జపించవలయును. యుగాదిశ్రాద్ధములందు భుజించువాడు శివాలయమందు తనూనపాత్సూక్తమును పదిమారులు జపించవలయును. అన్వష్టకా శ్రాద్ధభోజనమందు విష్ణ్వాలయమందు త్వేషంగుణమంత్రమును పదిమారులు జపించ వలయును. వ్యతీపాతశ్రాద్ధభోజనమందు విష్ణ్వాలయమందుతేఆజ్యేష్ఠామంత్రమును పదిమారులుజపించవలయును, పగలురెండుమారులు భుజించినయడల శివాలయమందు పయేనయేన్మంత్రమును నూరుమారులుజపించవలయును. రాత్రియందు రెండుమారులు భుజించినయడల మిమాతుదౌర్యః అనుమంత్రమునుశివాలయమందునూరుమారులు జపించవలయును, భార్యతోసహాభుజించినయడల విష్ణ్వాలయమందు ఆవదంస్త్వంమంత్రమును నూరుమారులుజపించవలయును. హస్తదత్తమునుభుజించువాడు ఆవతేహేళమంత్రమునుజపించవలయును. పంచయజ్ఞములుచేయనివానియింటియందు భుజించినయడల ఈశెఅగ్నిఃమంత్రమును నూరుమారులుజపించవలయును. బహుమంది యేకపాత్రయందుభుజించినయడలఆజ్యేష్ఠానమంత్రమునుపదిమారులుజపించవలయును- కుక్కలు పందులు మొదలగువానినిచూచి భుజించినయడల యదుత్తమేమంత్రమును పదిమారుజపించవలయును- రజస్వలఅయినస్త్రీలమాటలను వినుచు భుజించినయడల అగ్నిశ్చేదంమంత్రమును పదిమారులు జపించవలయును చండాలులమాటలనువినుచు భుజించినయడల ఆగ్నేమరుద్భిఃమంత్రమునునూరుమారులు జపించవలయును- బ్రాహ్మణులు ప్రతిదినమందును యొక్కని అన్నమును తినగూడదు అట్లుభుజించినయడల ఆపాతకమునకు నివృత్తిలేదు.

అథ వమనమ్

ఉత్తరాచమనాత్పూర్వం వమనంజాయతేయది। స్నానంతత్ర నకర్తవ్యం గండూషైశ్శుద్ధిరుచ్యతే। ఉత్తరాచమనంపీత్వా కురుతేవమనంయది॥ తత్రస్నానేనశుద్ధిస్స్యా దితిప్రాహ ర్మనీషిణః। సర్వత్రవమనేస్నాయా త్తథాశోకాశ్రుపాతనే। అశ్నన్భుక్త్వార్ద్రపాణిశ్చే ద్వాంతోనస్నానమాచరేత్ ॥

తా॥ ఉత్తరాచమనమునకు పూర్వము వమనము (డోకు) గలిగినయడల స్నానముచేయనవసరములేదు. గండూషములతో శుద్ధిగలుగును. ఉత్తరాచమనమును త్రాగినతరువాత వమనమైయునడల స్నానముచేయవలయును- వమనమందును

యొకగృహమునకుగాని తీసికొని వెళ్ళవలయునని జయంతసూత్రమునందు చెప్పఁబడియున్నది. ఇట్లె కారికయందును జ్యోతిషగ్రంథమందును చెప్పఁబడియున్నది. అనాగు శిశువునకు స్నానముఁజేయించి అలంకారముఁజేసి ఆశీర్వాదములుజేసిపుణ్యాహముజేసి పంపవలయును. ఈనిష్క్రమణము ప్రథమమాసమందైననూ తృతీయ మాసమందైననూ చేయవచ్చుననియు చెప్పఁబడియున్నది.

అథ పంచమమాసే కర్తవ్యవిధిః

పంచమేమాసికర్తవ్యం శిశోశ్చోపవేశనం। సంపూజ్యసూకరంభూమిం కుమారంచోపవేశయేత్ ॥ వ్రీహిశ్యామాకగోధూమామాషముద్గతిలాయవాః। ఏషాముపరి రాశీనాంనవవస్త్రంప్రసార్య చ॥

తా॥ పంచమమాసమ్యందు ధాన్యములుగాని, చామలుగాని, గోధుమలుగాని, మినుములుగాని, పెసలుగాని, నువ్వులుగాని, యవలుగాని, రాశిపోసి దానిమీద నూతన వస్త్రమునుబఱచి దానిమీద శిశువును కూర్చుండబెట్టవలెను. అందు ముందుగా వరాహమును భూమిని పూజించవలెను- అత్ర నిర్ణయసింధూక్తంప్రమాణం॥శ్లో॥ పంచమేతథామాసిభూపౌతముపవేశయేత్। వారాహంపూజయేద్దేవం పృథివీంచతథా ద్విజం। రక్షైనంవసుధేదేవి సదాసర్వగతంశుభే । ఆయుఃప్రమాణసకలం నిక్షిపస్వహరిప్రియే॥ అచిరాదాయుష స్త్వస్య యేకేచిత్పరిపంథినః ।జీవితారోగ్యవిత్తేషు నిర్హస్యాచిరేణతాం। వసేత్యాశేషభూతానాం మాతాత్వమసికామధుక్ । అజరాచాప్రమేయాచ సర్వభూతనమస్కృతా । చరాచరాణాంభూతానాం ప్రతిష్ఠానావ్యయాహ్యసి ।కుమారంపాహిమాతస్త్వం బ్రహ్మాతదనుమన్యతాం॥ ఇతి॥ పంచమమాసమందు శిశువును భూమియందుంచవలెను: వరాహావతారమును, భూమిని, బ్రాహ్మణునిపూజించియోభూదేవీ యీశిశువును రక్షించుము. అయువును ధనమునుయిమ్ము; ఆయుర్దాయమునకు విఘ్నకర్తలను సంహరించుము. నీవుసమస్తభూతములకు శ్రేష్ఠవు కుమారుని రక్షింపుము.

అథాన్నప్రాశనమ్

సూ॥ షష్ఠేమాస్యన్నప్రాశనమితి॥ కారికా॥ అథపుణ్యేహ్ని షష్ఠేతుమాసేఽన్నప్రాశనంచరేత్ । కృత్వాభ్యుదయికంశ్రాద్ధం దధిమధ్వాజ్యసంయుతమ్ । తథాచస్మృతిః ॥ షష్ఠాష్టదశమేమాసి ద్వాదశేవాన్నమాచరేత్ । అయుగ్మేమాసిపైత్రంనా మితికైశ్చిదురీతమ్ ॥

ఋగ్వేదమునాడు కర్మచేసినయెడల తిరిగి చేయవలయునుగాని. ఋగ్వేదముతోయజు ర్వేదమువాడు కర్మచేసినయెడల తిరిగి చేయనవసరములేదు అని భావము.

అథానుప్రవచనమ్

సూ॥ త్రిష్వేదహాశ్శేషమస్తమితే బ్రహ్మౌదనమితిసూత్రమ్ ॥ కారికా॥ అహశ్శేషంతతిస్తస్మిన్ త్వాయంసంధ్యాముపాస్యచ॥ పూర్ణ పాత్రవిధానేంత ముపలేపాదపూర్వవత్॥ అన్యపక్షః॥ ఉపనీతోహి కుర్వీతసాయంసంధ్యాముపక్రమాత్। అగ్నికార్యంతతకుర్యాదాప సాయానికానవే॥ అనుప్రవచనీయంచ తస్మిన్నేనవహూతానే। సమన్వా రబ్ధ (ఆచార్యేణసహ) ఆచార్యశ్శ్వోహ్యాత్రియంహూనేత్ ॥ మౌంజీ బంధానదేకుర్యాదనుప్రవచనీయకమ్। కేచిదేవంవదంత్యగ్ని లౌకికే చాపరేవిదుః॥ సాయంసంధ్యాముపక్రమ్య బ్రహ్మచారీ సమాచరేత్ । అపరేద్యుః కృతస్నానః ప్రాతస్సంధ్యాముపాస యేత్ । అగ్నికార్యమ్ తతోభిక్షాంసాయంప్రాతశ్చపూర్వవత్ । బ్రహ్మయజ్ఞంహిగాయత్ర్యామథాహ్నేతఃసమాచరేత్॥ ఉపాకరణ పర్యంతం సావిత్ర్యాబ్రహ్మయజ్ఞకమ్ । సంధ్యాయాధ్యాహ్నికం కుర్యాద్బ్రాహ్మణ్యకారోబ్రవీదిధ॥

తా॥ ఉపనీతుఁడు సుముహూర్తముతరువాత సాయంకాలమువరకు నుంచుని గాయత్రినిజపించుచు సాయంకాలమందు సాయంసంధ్యను ప్రారంభించి రాత్రి భుజించవలెను. ఈ భోజనమునకుపూర్వము అస్తమయానంతరము పూర్ణపాత్ర ప్రయోగాంతముజేసి ఉపలేపాదికమును జేయవలెను. ఇచ్చట మఱియొకపక్షము యుపనీతుఁడు సాయంసంధ్యావందనముతరువాతయుపనాయనాగ్నియందేఅగ్నికార్య మును జేయవలయును. ఈగ్రంథమందు చెప్పఁబడినప్రకారము రాత్రిపూర్ణపాత్ర ప్రయోగమున్నూ ఉపలేపాదికమున్నూ [అనఁగా రాత్రినిత్రొక్కుట)అగ్నికార్యము ప్రారంభించుటయున్నూ ఋగ్వేదులకు గాని యజుర్వేదులకుగాదు, యజుర్వేదులకు ఉదయాననే అగ్నికార్యము సాయంకాలమందు అగ్నికార్యముతప్ప పాత్రాసాదన లేదు) ప్రకృతము, ఆయగ్నియందే అనుప్రవచనముచేయవలెను. ఆచార్యుఁడు వటువున్నూ మూఁడాహుతులుంచవలెను. కొందరు అనుప్రవచనమును లౌకికాగ్ని యందు చేయవలయుననిచెప్పిరి. సాయంసంధ్యనుప్రారంభించి మరునాడుప్రాతః కాలమందు స్నానముచేసి సంధ్యావందనాగ్నికార్యములుజేసి సాయంప్రాతఃకాలము లందు పూర్వవత్తుగా భిక్షాచరణముచేయవలెను. ఈఉపాకరణమువరకుబ్రహ్మయజ్ఞము

భావము. బృహద్వసిష్ఠుఁడు చెప్పుచున్నాడు. ఉపనయనమందు ఆచార్యునకు గురు బలము ముఖ్య మగామాత్రవలయును వటువునకు 8.12 స్థానములందున్నను ఆచా ర్యునకు గురుబలమున్నయెడల యుపనయనముచేయవచ్చును ఆచార్యునకు గురు బలములేకున్ననూ వటువునకు గర్భాష్టమసంవత్సరమందు గురుబలవిచారణతోపని లేకయే యుపనయనముచేయవచ్చును. ఉక్తిత్యక్తమైన గర్భాష్టమసంవత్సరమందు గురుబలములేకున్ననూ పూజించినయెడల శుభుఁడగును గనుక పూజించి యుప నయనముచేయవలయును ఉక్తిత్యక్తముగాని సంవత్సరమందు గురుబలమున్ననూ జేయఁగూడదు గురుబలము సంవత్సరబలములలో సంవత్సరముయొక్క బలమే ముఖ్యము రాచార్యుఁడు మఱియొకవిశేషమునుచెప్పుచున్నాడు ముఖ్యకాలము బల వంతము అందు గోచారశుద్ధిని చూడవలయును కాలాతిక్రమణమగునేని గురుబల విచారణతో పనిలేదు ఇట్లు వికల్పములు విశేషములు యున్నవిగనుక చక్కగావిచా రించి చూడవలయును

అథోపనయనప్రతిబంధకాని

నాందీశ్రాద్ధేకృతేపశ్చా దులాపాతాగ్నిష్వపిషు సుతే కాదినిమిత్తే ఋనకుర్యాన్మౌంజిబంధనమ్॥ అథవా మాతారజస్వలాయాం నిర్ణయ మాహా॥ ప్రచేతాః॥ యస్యమాంగళికంకార్యం తస్యమాతా రజస్వలా। తదానతత్ప్రకర్తవ్య మాయుఃక్షయకరంహితత్ ॥ జ్యోతి స్సారే॥ వివాహవ్రతచూడాసు మాతాయదిరజస్వలా।తదానమంగళం కార్యం శుద్ధౌ కార్యం శుభేప్సుభిః ॥ ప్రారంభాత్ప్రాగ్వివాహస్య మాతాయదిరజస్వలా।నినృత్తే స్సూతకేతద్వా సహత్వచోదనాత్ ॥ నాందీశ్రాద్ధేకృతేపశ్చా న్మాతాయదిరజస్వలా । మౌంజీబంధంన కుర్వీతగర్గస్య వచనంయథా॥ ప్రయోగసారావళ్యామ్॥ XXE॥ మాతౄణాంభోజనాత్పూర్వం యస్యమాతారజస్వలా। తదాకర్మ నకుర్వీత యదికుర్యాన్నిరర్థకమ్॥ శౌనకః॥ నాందీశ్రాద్ధేకృతేపశ్చా ద్యతోమాతారజస్వలా।తదాకర్మనకుర్వీతయావద్వైజననంగతా॥ షష్ఠిశేన్నశ్రుతే॥ మాతాప్రసహైవభుంజీత ఊర్ధ్వంమాతారజస్వలా । నప్రతిబంధఃప్రోక్త స్తస్యాన్యదిత్యాహాథగర్గఃన్యమః॥ నాందీశ్రాద్ధేకృతే పశ్చాత్కన్యామాతారజస్వలా।కన్యాదానంపితాకుర్యాద్దినాంగిర సభాషితమ్॥ నాందీశ్రాద్ధేకృతేయస్య భార్యాయదిరజస్వలా॥ వి వాహే నైవదోషస్స్యాదోషస్స్యాన్మౌంజిబంధనే॥ ధర్మార్థఃకురుతే

విప్రో మౌంజీబంధనమేవచ॥ నదోషోగర్భిణీసోజరిత్యాహ స్మృతిసంగ్రహః॥ ఆచార్యః॥ కరోత్యనన్యస్య చేద్వస్తుప్రీతిబంధం వినాశనమ్। భార్యాతస్యనదోషస్స్యాద్గర్భిణీవా రజస్వలా॥ అథోపనయనాహేతుముహూర్తాన్నోభ్యజనాదథః॥ మాత్రా సహైవ భుంజీయా ద్ద్వివాహే భార్యయాసహ॥ మాత్రాసహైవభుంజీయా చ్చౌలవానేకభాజనే॥ శిఖాంహిత్వానపెత్కోశౌక్త స్థాపితాంకులధర్మతః॥ శిఖాస్థానం భవేత్తత్ర మధ్యే శిరసి వర్తులమ్॥ ప్రమాణంత్వస్యచైవోక్తమా చార్యైః నాంగుళిత్రయమ్॥ తథాచస్మృతిః॥ సమాప్యమాత్రా సహభోజనంచ వటోర్విదధ్యాద్వపనాభిషేకమ్। అలంకృతిర్లగ్నపరిగ్రహశ్చాన్యత్సమ్మ్రుఖంసమీక్షతపరస్పరంచ ॥కారికా॥ బ్రాహ్మణస్యోపనయనముక్తే కాలేధవేదిహి। కృత్వాభ్యుదయికం శ్రాద్ధం పూర్వేద్యురపరేపివా॥ కృతస్నానస్తులంకుర్యాత్ బాళిషోచ నమేదథః॥ భుక్తభోజస్య స్యశిరసో వపనం స్నానమేవచ। ఏవం మాతంకుమారంతమునస్థాప్యాంతికేతతః। జ్యోతిశ్శాస్త్రవిదుక్తేతు ముహూర్తే శోభనేతతః॥ ఇత్యాది॥ స్వశాఖోక్తవిధినాకర్మకర్తవ్యమిత్యర్థః।

తా॥ ఉపనయనమునకు నాందీశ్రాద్ధము చేసినతరువాత ఉల్కాపాతముగాని అగ్నివర్షముగాని జాతాశౌచముగాని మృతాశౌచముగాని గలిగినయడల ఉపనయనము జేయగూడదు. ఇంకను తల్లిరజస్వలయినపుడు చేయతగినవిధిని జెప్పుచున్నాడు. తల్లి రజస్వలఅయినంతలో పుత్రునకు శుభముఁజేయఁగూడదు. చేసినయడల అయుపునశించును. వివాహమునందు: ఉపనయనమునందు, చౌలమందు తల్లి రజస్వలయగునేని శుభముజేయఁగూడదు. శుద్ధితరువాత చేయవలయును. వివాహమునకు పూర్వము తల్లి రజస్వల అయినయడల శుద్ధిని ప్రతీక్షించవలయును. భార్యగూడా వుండవలయునని శ్రుతిచెప్పుచున్నందున భార్యలేక చేయఁగూడదు. నాందీశ్రాద్ధముజేసినను తల్లిరజస్వలఅగునేనియుపనయనముజేయఁగూడదనిగర్గుఁడుచెప్పెను.

తల్లితోసహా భుజించకముందు తల్లిరజస్వలఅయ్యేనేనియుపనయనముజేయగూడదని ప్రయోగసారావళియందున్నది నాందీ అయినను మాత్రాసహభోజనము గాకముందు తల్లిరజస్వలఅయ్యేనేని యుపనయనము గూడదుగాని మాత్రాసహభోజనముఅయినతరువాత రజస్వలఅయ్యేనేని యుపనయనముపూర్తిచేయవలెనుననిశౌనకుఁడు వచించెను. కన్యావివాహమందు నాంద్యనంతరం కన్యతల్లి రజస్వలయినను తండ్రివివాహము చేయవలయుననిఅంగీరసుఁడుచెప్పెను, ఉపనయనమందు

నాందిఅయినను తల్లి రజస్వల అయినయడల చేయగూడదుగానికన్యావివాహమందు నాంద్యనంతరమందు తల్లి రజస్వలఅయినయడల వివాహముచేయవచ్చును ధర్మార్థమై బ్రాహ్మణుఁడు బ్రాహ్మణపుత్రునకుయుపనయనముజేయునపుడు భార్యరజస్వలఅయినను, గర్భిణీగానున్నను దోషములేదని స్మృతిసంగ్రహవచనము ఆచార్యవచనమున్ను యీప్రకారమేయున్నది ఉపనయనమందు తల్లితోగూడా భుజించవలయును వివాహమందు భార్యతోగూడా భుజించవలయును చౌలముతరువాత యేకపాత్రయందే తల్లితో భుజించవలయును తరువాత శిఖనువిడిచి కేశవపనము జేయవలయును శిఖమూఁడంగుళములుండవలయును స్మృతివచనము తల్లితో సహా భుజించి వపనముజేసి స్నానముజేయించవలయును అలంకారముచేయవలయును సుముహూర్తమందు పరస్పరముఖ నిరీక్షణ చేయవలయును కారికావచనము బ్రాహ్మణుఁడుయుపనయనమందు పూర్వదినము నాందీశ్రాద్ధమునుజేసి మరునాఁడు భుజించగానే వపనకర్మచేసి స్నానముజేయించి అలంకరించి సుముహూర్తమందు సమీపముననుంచుకొని స్వశాఖాప్రకారము యుపనయనముచేయవలెను

అథ స్వశాఖా పరశాఖోపనయన విషయము

వసిష్ఠః॥ శ్లో॥ స్వశాఖావిధి ముత్సృజ్య త్వన్యస్య విధిమాచరేత్। అప్రమాణమృషింకృత్వా త్వంధేతమసమజ్జతి॥ స్వకంకర్మ పరిత్యజ్య యదన్యత్కురుతేనరః। అజ్ఞానాదథవాలోభా త్సతేన పతితోభవేత్॥ ఋక్శాఖీనైవకుర్వీత స్వకీయంపరశాఖయా। ప్రమాదాద్యదికుర్వీత పునస్సంస్కారమర్హతి॥ యత్రాన్యస్వశాఖీచేదృక్శాఖోక్తంసమాచరేత్। పునర్నార్హతిసంస్కారమన్యథాత్వేతి చేత్పునః॥ యజుశ్శాఖావిధానేన యదిబహ్వృచకర్మచ। కృతంస్యాత్ తత్కర్మ పునఃకుర్యాద్యథా విధిః॥ ఋక్శాఖావిధినా కర్మయాజుషస్య దన్యశాఖినాం। సతత్కర్మపునఃకుర్యా దితిగార్గ్యమతమ్॥

తా॥ స్వశాఖోక్తప్రకారమును విడిచి పరశాఖోక్తప్రకారముగా యుపనయనాదికమును చేయువాడు ఋషిని అప్రమాణముగాచేసినందున అంధతామిస్రమునునరకమొందును. అజ్ఞానమువల్లగాని లోభముచేతగానిస్వకర్మనువిడిచి పరకర్మనాచరించువాడు పతితుఁడగును. ఋగ్వేది, అన్యశాఖోక్తప్రకారము కర్మనాచరించగూడదు. ప్రమాదమువల్ల అన్యశాఖాప్రకారము జేసినయడల ఆకర్మనుతిరిగి చేయవలెను. ఋక్శాఖిగాని వాడు తనశాఖీయుఁడు యాజ్ఞికుఁడుదొరకనపుడు ఋక్శాఖీయయాజ్ఞికునిచేత కర్మచేయించుకొనవచ్చును తిరిగి చేయనవసరములేదు యజుర్వేద.

అథ మహానామ్న్యాదివ్రతాని

కారికా॥ మహానామ్న్యాదికుర్వీత తత్తత్కాలేవ్రతత్రయం। ఉత్సృజ్య పర్వతాద్యంతం చాపనామ్న్యుపనీతివత్ ॥ నవాంబరాజినంవసం దండం ధృత్వా స్వశాఖయాద్యథ ॥ సంవత్సరం చరేదేతత్ పూర్వోక్తైః తూత్తరాయణే ॥

తా॥ మహానామ్నీవ్రతము మొదలు వ్రతత్రయమును ఆయాకాలములందు నాచరించవలయును. ఆయావ్రతాదులకు క్తకాలములందు వ్రతారంభము ఉత్సర్జనము చేయవలయును వసనాదికమును ఉపవీతిగా జేయవలయును నూతనములైన వస్త్రాజిన దండములు ధరించి సంవత్సరము యీ వ్రతములను చేయవలెను

అథోపాకర్మ

తత్రైవసంగ్రహే॥ అథాతో ఽధ్యాయోపాకరణమోషధీనాం ప్రాదుర్భావే శ్రవణేన శ్రావణ్యాం పంచమ్యాం హస్తేనవేతి॥ తథాచ కారికా॥ అధ్యాయానాముపాకర్మ శ్రావణ్యాం శ్రవణేనతత్ తద్వాస్తేహస్తయుక్తాయాం పంచమ్యాంవాతదిష్యతే ॥ అన్యత్ర మేష ధయస్త్రిస్మి న్మాస సేతునామథనంతి చేత్। తదాభాద్రపదేమాసి శ్రవణేన కర్తవ్యమితి॥ శౌనకః॥ మాసద్వయే పూర్వపాకర్మ నభో వేదన్దన్తతదా । అసాధ్యే శ్రావణేమాసి కర్తవ్యం పాకరణం వా॥ తదభావేన్యస్మిన్మాసే శ్రవణేకుర్యాత్ ; నోపకర్మణి సఇతి॥ ఆచార్యః॥కుర్యాన్నవోపనీతస్య శ్రావణేధ్యయనం నవం । తదూర్ధ్వంవాపికుర్వీత నైవకుర్యాదధః క్వచిత్॥ యదిచేత్ మధ్యమాపి విష్ణుర్త్సంఘటికాద్యయం ॥ తత్కర్మ సఫలం జ్ఞేయముపాకరణసంజ్ఞకమ్॥ పుర్వాహ్ణేదయికే కుర్యాచ్ఛ్రావణ్యాం త్రైతృతీయకాః ఋగ్వేదాశ్చ శుక్లపక్షే సామవేదినః ॥ ధనిష్ఠాం ఘటీ తిస్రః ప్రాప్య చాంకిత్య యద్భవేత్ । తిథిస్సాస్సకపౌష్ణయోగాః పాకరణసంజ్ఞకమ్॥ సంక్రాంతౌ గ్రహణే చైవ మూఢయో ర్గురుశుక్రయోః । ఉపాకర్మనకర్తవ్యం నూతనేమృతకేపిచ॥ గర్గః॥ అర్ధరాత్రాదధస్తాచ్చేత్ సంక్రాంతిర్గ్రహణం భవేత్। ఉపాకర్మనకర్తవ్యం పరతశ్చేన్నదోషభాక్ ॥ గురుభార్గవయోర్మౌఢ్యే బాల్యే వా వార్ధకేపివా। తథామాసే సంసర్పే నులమాసాదిషుద్విజైః ॥ సిద్ధమా పాకృతిర్నస్యాత్ కృతంకర్మ వినాశకృత్ । పుత్రికా బీజతయ

అథోపనయనకర్తారః

ఆచార్యః॥ పితైవోపనయేత్పుత్రం తదభావే పితుః పితా । తదభావే పితుర్భ్రాతా తదభావే తు సోదరః॥ పితా పితామహో భ్రాతా జ్ఞాతయో గోత్రజోగురుః। ఉపనాయేఽధికారీస్యాత్ పూర్వాభావే పరః పరః॥ వ్రతబన్ధం కుమారస్య వినాపితురనుజ్ఞయా । యఃకరోతిద్విజో మోహాన్నరకం ప్రతిపద్యతే ఇదందూరస్థ పిత్రువిషయమ్। ఉపనయనాహాః॥ స్మృత్యర్థసారే॥ ఔరసః పుత్రికాపుత్రః క్షేత్రజో గూఢజస్తథా। కానీనశ్చ పునర్భూశ్చ దత్తః క్రీతశ్చకృత్రిమః॥ సహోఢా జోఽథదత్తాత్మా హ్యపవిద్ధస్సుతస్తథా ఏతేద్వాదశపుత్రాస్స్యుః సంస్కార్యాస్సర్వద్విజాతయః॥ కేచిదాహుర్ద్విజైర్జారే జాతో సంస్కార్యః కుండగోళకౌ। అన్యే తేచ వ్యత్యేకే జారజౌ కుండగోళకౌ ॥ కలౌదత్తౌరసావితిస్మృతిమ్॥ దత్తకం చౌరసం వినా। సంస్కార్యాస్సర్వే ఇతి క్వచిన్నుస్మృతమ్॥ తథాచమనుః॥ యఏతేభిహితాః పుత్రాః ప్రసంగాదన్యబీజజాః॥ యస్యతే బీజతోజాతాః తస్యతేనేతరస్యతు ॥

తా॥ కుమారునకు తండ్రియే యుపనయనమును జేయవలయును. తండ్రి లేకున్న తండ్రితండ్రి, అతనులేకున్న తండ్రిసోదరుడు, అతనులేకున్న అన్నగారు అతనులేకున్న తండ్రిపితామహుఁడు, అతనులేకున్న వానిసోదరుఁడు, వాడులేకున్న సపిండుడు, వాడులేకున్న సగోత్రుఁడు. వాడులేకున్న గురువుచేయవలెను. తండ్రి దేశాంతరమునుండి వచ్చుటకు వీలుగానపుడు తండ్రిఅజ్ఞమీద పైవారిలో వాడుచేయ వచ్చును. ఉపనయనమునకు యోగ్యపుత్రులు. 1 ఔరసుఁడు, 2 పుత్రికాపుత్రుఁడు 3 క్షేత్రజాతుఁడు 4గూఢజాతుఁడు, 5 కానీనపుత్రుఁడు, 6 పునర్భూపుత్రుఁడు, 7 దత్తుఁడు. 8 క్రీతుఁడు 9 కృత్రిముఁడు; 10సహోఢుఁడు,1 దత్తాత్ముఁడు. 12 అపవిద్ధుఁడు. ఇట్లుపన్నెండుగురు పేరిలక్షణము లు విజ్ఞానేశ్వరీయమందు విపులముగా చెప్పఁబడియున్నవి. గ్రంధవిస్తరభయముచేత వ్రాయలేదు. కొందరుకుండ గోళకులును యోగ్యులుఅనిచెప్పిరి. భర్తయుండగా జారునివలనజనించినవాడు కుండుఁడు, భర్తచనిపోయినతరువాత జారునివల్ల జనించినవాడు గోళకుండు. మఱి కొందఱు కలియుగమందు పైనచెప్పిన పన్నెండుగురిలోను ఔరసుఁడు (తనకు తన భార్యయగు ధర్మపత్నియందుపుట్టినవాడు] దత్తుడు [యాదపిడిగా దత్తతచేసుకొనబడినవాడు] ఇద్దరుగాక మిగిలిన పదిమంది ఉపనయనమునకు యోగ్యులుకారని

చెప్పుచున్నారు. కలియుగవర్జ్యములలో యీ పదిమంది వున్నారు. ఆవిషయము నిర్ణయసింధ్వాది గ్రంథములందు చూడవలయును.

అథోపనయనేగురుబలమ్

శిరోమణౌ॥ ద్విపంచన వనవమస్థితో జీవశ్శుభప్రదః। వ్రతబన్ధేషుపుత్రస్యకన్యాయాశ్చకరగ్రహే॥జన్మత్రిదశమారిస్థఃపూజయాశుభదోగురుః॥ చతుర్థాష్టమస్థశ్చ ద్వాదశస్థోమృతిప్రదః। చతుర్థే ద్వాదశేజీవే ద్విగుణంపూజయేద్గురుమ్ । నశుభోష్టమరాశిస్థస్సతుపూజాశతైరపి॥ధనుర్మీనకుళీరస్థోజీవోజన్మాంత్యమృత్యుగః। వివాహే మేఖలాదీనాం ముబలోపిబలప్రదః॥కర్కమీనధనుష్ఠోపివటోశ్చేదష్టమో యది। శుత్యాచోక్తం వినావపఠంనకుర్యాద్వ్రతబంధనమ్॥ బృహద్వసిష్ఠః॥ అచార్యస్యబలంశ్రేష్ఠం వటోరత్రోష్టమో యదిన్నవిచార్యంబలంతత్ర కారయేదుపనాయనమ్।ఆచార్యస్యబలే హీనేవటోగణాభాష్టమో యది। నవిచార్యంబలంతత్ర కారయేదుపనాయనమ్॥ [ఉక్తేపివర్షే] (శుత్యుక్తవర్షే) నబలంగురోశ్చ చ్ఛాంత్యావపిశస్తంవ్రతబంధకం॥ అనుక్తవర్షేసుబలప్రదోపి నైవేత వ్యోరబ్దబలీయః॥ తథాచాచార్యోవిశేషమాహ॥ ముఖ్యకాలస్తుబలహీనో వ్రతేగోచారశుద్ధితః। కాలాతిక్రమణేచైవ గురుశుద్ధిం నచింతయేత్ ॥

తా॥ ఉపనయనమందు వటువునకు గోచారమందు బృహస్పతి 2; 5; 7, 9 స్థానములందుండిన శుభుఁడు కన్యకు వివాహమందును యీస్థానములందు శుభుఁడు 1,3,10,6: స్థానములందుండినయడల పూజించిన శుభుఁడగును. 4; 8, 12 స్థానమందున్నయడల మరణమునుచేయును. పూజించినను శుభుఁడుగాడు. అందు 4; 12 స్థానములందున్నవుడు చెప్పినదానికి రెండురెట్లుపూజించిన శుభుండగును. అష్టమమందున్న గురువు నూఱుపూజలుచేసినను శుభమునివ్వడు. విశేషము. వివాహోపనయనములందు గురువు 1, 12 స్థానములందున్నను ధనస్సునందుగాని:మీనమందుగాని. కర్కాటకమందుగాని యున్నయడల శుభుఁడు, ధనుర్మీనకర్కాటకములందున్నను వటువునకు 8 అష్టమరాశియందున్నయడల శ్రుత్యుక్తమైన అష్టమ సంవత్సరమందుగాకయితరసంవత్సరములందుజేయఁగూడదు.అష్టమసంవత్సరమందైతె ముఖ్యకాలముగనుక యుపనయనము గురుబలము లేకున్ననూ చేయవచ్చునని

గాయత్రితోనేజేయవలెను. తరువాత మధ్యాహ్నసంధ్యావందనము చేయవలయును [యజుర్వేదులు మధ్యాహ్నవందనానంతరము బ్రహ్మయజ్ఞముచేయవలెను.)

అథబ్రహ్మచారినియమాః

కౌస్తుభే॥ గాదినజకమళ్ళియా (ద్బ్రహ్మచారీదినత్రియంలశయీతధశ్చతుర్థేహ్ని మేధాజననసమాచరేత్॥ఆచార్యోవాచయేన్మంత్రం సుశ్రీవాన్సుశ్రీవా ఇతితత్రివమేఖలాదీనిహాయాన్యానిధారయేత్ మేఖలాజినదండంచ వస్త్రంయజ్ఞోపవీతకం పాలాశసన్నిధౌత్యాజ్యం సవాన్యన్యానిధారయేత్॥ నియమేనబ్రహ్మచర్యమబ్దంవాపి సమాచరేత్ । అన్యథాకర్మహానిస్స్యాత్ దక్షియజ్ఞవిదాంమతం॥ వాసనీతేస్వగురవే మేధాజననకర్మణి॥ దద్యాత్తావత్పభృత్యేవం కౌపీనం ప్రవర్తతే॥ స్మృత్యర్థసారే సదాధార్యం ద్విజైశ్చ కౌపీనంకటిసూత్రకం॥ కౌపీనమహతంధార్యం ఖండంవావస్త్రపార్శ్వయోః॥ కౌపీనంకటిసూత్రంచయతేస్త్రబ్రహ్మచారిణః॥ గ్రాహ్యంనైవగృహస్థస్య శ్రౌతేస్మార్తేచకర్మణి॥ పాఠాంతరం॥ అనహకస్వతతం త్యాజ్యః కౌపీనకటిసూత్రివాన్ ।ససర్వయాతనాగామీ రౌరవేషు నిమజ్జతి । తథాచబ్రహ్మోత్తరఖండే॥కౌపీనధారీకటినూత్రిధారీ షతత్యధోలోకమధశ్చరాశ్చ। వ్రతాదికర్మస్వ శుచిస్సవిప్రోయదిధ్రువేదషడంగపారగః ॥

తా॥ ఉపనయనమందు మూఁడురోజులుదీక్ష, ఆదీక్షలో ఉప్పుకారంలేకుండా హవిష్యమును భుజించవలెను. భూమియందు శయనించవలయును. అచార్యుఁడు సుశ్రీవాదికమును చెప్పించవలయును. దీక్షానంతరముమేఖలాజినదండాదులనువిడిచి నూతనములను ధరించవలయును. ఈత్యాగము పాలాశకర్మయందు చేయవలెను. తరువాత నియమముతో బ్రహ్మచర్యమును వకసంవత్సరమైనా జరుపవలయును. అట్లుగానియడల కర్మలోపముగల్గును. పూర్వధారి తనవస్త్రాదులను గురువునకు సమర్పించవలయును. అట్లుచేసినయడల మేధావంతుఁడగును తరువాత వటువు కౌపీనమును ధరించవలయును కటిసూత్రమును ధరించవలయును ఈకౌపీనకటిసూత్రధారణ బ్రహ్మచారికిన్ని యతికిన్ని విహితముగాని గృహస్థునకు విధిగాదు గృహస్థు వేదవేదాంగవేత్తయైనను శ్రౌతస్మార్తకర్మలందు కౌపీనకటిసూత్రములను ధరించేనయడల రౌరవాది నరకములనొందును తరువాత అధోలోకమొందునుగనుక గృహస్థునకు కౌపీనధారణ పనికిరాదు

కేగాని తరువాత సప్తిసంవత్సరముజేయు యుపాకరణమునకుగాదు. ఋగ్వేదాధిపతి గురువు, యజుర్వేదాధిపతి శుక్రుఁడు, సామవేదాధిపతి కుజుఁడు, అథర్వణవేదాధిపతి బుధుఁడు, అయాగ్రహములుచ్చయందుండగా అయాశాఖలుగలవారికి మంచిది. ఒక గ్రహము అస్తమించియున్ననూ మఱియొకగ్రహము స్వస్థానమందుగాని, మిత్ర స్థానమందుగాని, ఉచ్చస్థానమందుగాని యున్నయడల చేయవచ్చును. అనఁగా ప్రథమోపాకరణమున్నూ చేయవచ్చును. శ్రావణబాద్రపదములందు మౌఢ్యముండిన యడల ఆశ్వయుజమందుగాని కార్తీకమందుగాని శుభదినమందుచేయవచ్చును. ఎప్పుడుగాని దక్షిణాయనమందు చేయవలయునుగాని యుత్తరాయణమందు చేయఁగూడదు. కాఁబట్టి ఆషాఢాదిమాసచతుష్టయము యోగ్యముగాన యొకమాసమునకు దోషముండినయడల మఱియొకమాసమందు జేయవలయును. శ్రావణమాసమందు నూతనయజ్ఞోపవీతమును ధరించుటమాత్రము మౌఢ్యమందైనను చేయవలయును. స్మృత్యర్థసారమందు మౌఢ్యాదిదోషములున్ననూ, ఓషధులులేకున్ననూ సూర్యుఁడు కర్కాటకమందున్ననూ శ్రావణమాసమందు ఉపాకరణము చేయవలయునని చెప్పఁబడయున్నది

అథోత్సర్జనమ్

సూత్రమ్ ॥ అథోత్సర్గెషణ్మాసానధీయీతేతి॥ కారికా॥ అథాధ్యయోత్సర్జనంమాఘ్యాం పౌర్ణమాస్యాంవిధీయతే గ్రామాద్బహిర్యథోక్తైస్యాదుపలేపాదిపూర్వవత్॥ మనుః ॥ పుష్యేతుచ్ఛందసాంకుర్యాద్బహిరుత్సర్జనంబుధః ॥ మాఘశుక్లస్యవా ప్రాప్తేపూర్వాహ్ణే ప్రథమేహని । ఉత్సర్జనంతుధనుక్తకాలేతుసైయది॥ ఉపాకరణకాలేతు కుర్యాదుత్సర్జనంబుధః ॥ కాత్యాయనః॥ ఉపాకర్మణిచోత్సర్గె గౌతమాదీంశ్చసప్తవై। ఋషీన్దర్భమయాన్కృత్వాపూజయేత్తర్పయేత్తతః॥ అనధ్యాయాన్ సమృతౌసిద్ధాన్ పరిహృత్యత్వధీయతే యః స్వపూర్వ మధీతేసా పారభేతశుభేహని ॥

తా॥ తరువాత ఆయామాసములు చదివి ఉత్సర్జనముచేయవలయును. మాఘపూర్ణిమయందు గ్రామమునకుబయట వివిక్తస్థలమందు పూర్వమువలె ఉపలేపనాదికమాచరించి యుత్సర్జనమును చేయవలయును. పుష్యమాసమందైన చేయవచ్చును, పూర్వాహ్ణమందు చేయవలయును. అట్లుగానిచో శ్రావణమందుఉపాకరణకాలమందు చేయవచ్చును. ఈయుపాకరణమందును ఉత్సర్జనమందును గౌతముఁడు మొదలగు సప్తమహర్షులను దర్భలందావాహనచేసి బూజించి వారికి తర్పణము చేయవలెను.

మంగళస్నానంనమస్కృత్యేష్టదేవతా ॥ సమ్పూజయేద్గణాధీశంతథా చైవ సరస్వతీమ్। నారాయణమ్మహాలక్ష్మీం గంధపుష్పాదిభిస్తథా। ఏతేషా మేవ దేవానాం సత్తన్నం తేభ్యోపూజనమ్। కృత్వా హోమంస్వశాఖోక్తమాఘారాంతంసమాచరేత్ ॥ దేవతానాంచమన్త్రైనా మ్నావాజుహుయాద్ఘృతమ్ । ఏకైకాంచాహుతింహుత్వా హోమశేషం సమాపయేత్ । పాత్రికాయాంసువర్ణస్య ప్రసార్యంకుంకుమాదికం॥ తదభావేతురౌప్యస్య కృత్వావిత్తానుసారతః । సువర్ణలేఖనీయేన లిఖేత్తత్రాక్షరాణిచ । ఓంనమశ్శివాయేత్యాద్యా సిద్ధంనమ ఇతిక్రమాత్ ॥ అక్షరాణీచసమ్పూజ్యస్వయముక్త్వాథవాచయేత్ । పాత్రస్థోసౌ సమానీయకుమారస్తానిలేఖయేత్ । పూజయిత్వాతుగంధాద్యైః పునస్త్రిర్వాచయేదథ। ఆచార్యంపూజయేత్పశ్చాద్వస్త్రాలంకారభూషణైః। త్రిఃప్రదక్షిణమావృత్య దేవతాశ్చాపిసైగురుమ్॥ స్వవిద్యానుత్రికారాంశ్చ స్వవిద్యాశ్చవిశేషతః। బ్రాహ్మణాన్పూజయేద్భక్త్యా గంధపుష్పాక్షతాదిభిః । తోషయేద్దక్షిణాభిస్తు యథావిత్తానుసారతః ॥

తా॥ ఉపనయనమునకుపూర్వము అక్షరాభ్యాసమును నియవలయును. ఉపనయనమునకుపిమ్మట వేదారంభమునుచేయవలయును. ఉపనయనమునకు పూర్వము పంచమసంవత్సరమందుగాని సప్తమసంవత్సరమందుగాని యుత్తరాయణమందు చేయవలయునని బృహస్పతిమతము. అట్లుగానియడల యుపనయనమునకు పూర్వం యెప్పుడో యెకప్పుడు ప్రదోషాదిదినములందుగాక శుభదినమందు శుభలగ్నమందు చేయవలయును. నక్షత్రములు మృగశీర్ష, ఆర్ద్ర, పునర్వసు. పుష్య, ఆశ్లేష; మూల హస్త, చిత్త, స్వాతి, అశ్విని, పుబ్బ పూర్వాభాద్ర, పూర్వాషాఢ, శ్రవణ, ధనిష్ఠ శతభిషక్, రేవతి: అనూరాధ యివి మంచివి. ఆదివారముఆయుష్యము, సోమవారం మాంద్యము: మంగళవారముమరణము: బుధవారముమేధ, గురువారముసుబుద్ధి, శుక్రవారముప్రజ్ఞ, శనివారమునాశనము యివిహారఫలములు. ఇందు బుధ గురు శుక్ర వారములు శ్రేష్ఠములు. రవి సోమవారములు మధ్యమములు, మంగళశనివారములు నింద్యములు, అనధ్యాయములు. ప్రదోషములు, షష్ఠులు; రిక్తతిథులు (4-9-14 తిథులు] నిందితములు, ఈనక్షత్రాదులు అక్షరాభ్యాసమునకున్నూ విద్యారంభమునకున్నూ సమానములు. అక్షరాభ్యాసమందు సరస్వతిని గణనాయకుని పాయసము మొదలగువానితో చూపించవలయును. విద్యారంభమందు హరిని లక్ష్మినిసరస్వతిని

చూపించవలయును. ఈమూఁడుదేవతలకు హోమమును చేయవలయును. ఆజ్యము హోమద్రవ్యము అక్షరాభ్యాసమందు గురువు పూర్వముఖముగా నుండవలయును. శిశువు పశ్చిమముఖముగానుండవలయును. బంగారపుపత్రికయందులేక వెండిపత్రిక యందు కుంకుమాదితో నలంకరించి బంగారపుకలశముతో (ఘంటముతో) "ఓం నమశ్శివాయసిద్ధంనమః" అను నక్షరములనువ్రాసి పూజించవలెను. తరువాత గురువు తానుచెప్పుచు శిశువుచేత చెప్పించవలయును. తరువాతశిశువుపూర్వముఖ ముగానుండి ఆయక్షరములను దిద్దవలయును. తిరిగి ముమ్మారుచెప్పవలయును. తరువాత గురువును వస్త్రాలంకారములతో బూజించవలయును. దేవతలకుగురువు నకు ముమ్మారుపద్రిదక్షిణముచేయవలయును. యథాశక్తి బ్రాహ్మణపూజ చేయవల యును, హోమమందు ఆయాదేవతలనామమంత్రములతో హోమముచేయవలయును. అఘారాంతముచేసి సమాప్తిచేయవలయును.

అథోపనయనమ్

తత్రైదం గృహ్యమ్ ॥ అష్టమేవర్షే బ్రాహ్మణముపనయేద్గ ర్భాష్టమే వేతి తథాచ మనుః ॥ గర్భాష్టమేఽబ్దే కుర్వీత బ్రాహ్మణస్యో పనాయనమ్ గర్భాదేకాదశేరాజ్ఞో గర్భాత్తు ద్వాదశే విశః । బ్రహ్మ వర్చసకామస్య కార్యం విప్రస్య పంచమే ॥ రాజ్ఞో బలార్థినష్షష్ఠే వైశ్యస్యేహార్థినోఽష్టమే ॥ తథాచ యాజ్ఞవల్క్యః । అషోడశాద్ద్వా వింశాచ్చతుర్వింశాచ్చ వత్సరాత్ । బ్రహ్మక్షత్రవిశాం కాల ఔపనాయనికః పరః । అతఊర్ధ్వం పతన్త్యేతే సర్వధర్మబహిష్కృ తాః । సావిత్రీపతితా వ్రాత్యా వ్రాత్యస్తోమాదృతేక్రతోః ॥

తా॥ గర్భము మొదలుకొని జననము మొదలుకొని బ్రాహ్మణునకు అష్టమసంవ త్సరమందును, క్షత్రియునకు పదకొండవ సంవత్సరమందును, వైశ్యునకుపన్నెం డవసంవత్సరమందును, ఉపనయనమును జేయవలెను. అట్లుగాక బ్రహ్మవర్చస్సును కోరిన బ్రాహ్మణునకు పంచమసంవత్సరమందును, బలమునుకోరిన క్షత్రియునకు ఆఱవసంవత్సరమందును, ధనమునుగోరినవైశ్యునకుయెనిమిదవసంవత్సరమందును జేయవచ్చును, బ్రాహ్మణునకు 16 సంవత్సరములు, క్షత్రియునకు 22సంవత్సర ములు, వైశ్యునకు 24 సంవత్సరములు పరమావధికాలము. అంతకుమించినయెడల పతితులగుదురు. అనఁగా సర్వకర్మలందు బహిష్కరించతగినవారగుదురు. వీరిని గాయత్రిచెందదు, అందువల్ల కర్మలకు అధికారులుగారు

తత్కర్మక్రియమాణానదుష్యతి ॥ ఉదయవ్యాపకంచేత్ స్యాద్విష్ణుపూర్ణం ఘటికాద్వయం । ఉపాకర్మ తదా కుర్యాత్ తత్సపుణ్యమనంతకమ్ ॥ గార్గ్యః ॥ ఋగ్యజుస్సామాథర్వాశ్చ జీవశుక్ర క్రియకేంద్రజాః । స్వోచ్చ మిత్రాంశయుక్తాశ్చేత్ తదావ్యధ్యయనం శుభం ఇతి ॥ ఏకోదమాధ్యో భవేన్యాసోచ్చసము త్రాంశగోయది । ఆద్యస్యాస్తముయేకాలేకుర్యా ద్వ్యామణముజనా ॥ పృథమోపాకృతించాపికుర్యాదేవావిచారయన్ నభోనభస్యయోర్వాపథే ఆశ్వినేవాపికేచన ॥ ఉపాకర్మపరికుర్వీరన్ కార్తికే వాపికేచన । శుభేనక్షత్రే సంకుర్యాత్ నియామాన్యయనే హాకేః ॥ భానోరిత్యర్థః హారావితిపాఠే శ్రవణేఇత్యర్థః ॥ స్మృతిచింతా మణౌ ॥ ఆషాఢాద్యాశ్చచత్వారో మాసాయోగ్యా హ్యుపాకృతౌ । యోయోహీదోషయుక్తస్యాత్తంతం హిత్వాగమేచ్చ నోదితః । యజ్ఞోప వీతంకర్తవ్యం శ్రావణే గురుశుక్రయోః । బాల్యేవా వార్ధకే వాపి నిత్యవత్కర్మ చోదితమ్ః ఇతి ॥ స్మృత్యర్థసారే ॥ మాఘాద్యాదిదోషా గ్రహణాంయదిస్యాత్ ఓషధ్యభావోయదికర్కటస్థః । భానుర్ద్విజా శ్రావణకర్మకుర్యాద్రన్త్వాజ్య మేవంమునయో వదంతి ॥

తా॥ ఉపాకరణవిధి చెప్పఁబడుచున్నది. ఓషధులు మొలకెత్తినపుడుశ్రావణ మాసమందు శ్రవణనక్షత్రమందుగాని పంచమీ హస్తనక్షత్రమందుగాని అధ్యా యోపాకర్మ నాచరించవలయును, శ్రావణమాసమందు వర్షములేక ఓషధులు అంకు రించనియెడల భాద్రపదమాసమందు శ్రవణానక్షత్రమందు జేయవలెను. శ్రావణ మాసమందును: భాద్రపదమాసమందును వీలుగానియెడల ఆషాఢమాసమందు చేయ వలయును. దానికివీలుగలుగనపుడు యితరమాసమందు శ్రవణానక్షత్రమందుజేయ వలయును. శ్రవణము ఉదయాన రెండుఘటికలున్ననూ ఆనాఁడే చేయవలయును- అందు శ్రావణశుక్లపూర్ణిమనాడు పుదయాన అనఁగా యుదయవ్యాపినియగుపూర్ణిమ నాడు తైత్తిరీయశాఖీయులున్నూ, శ్రవణానక్షత్రమందు ఋగ్వేదులున్నూ, హస్త నక్షత్రమందు సామవేదులున్నూ చేయవలయును, దనిష్టతోఁగూడిన శ్రవణము శ్రేష్ఠము. సంక్రాంతియందును, గ్రహణమందును: గురుశుక్రమౌఢ్యములందును, సూతకమందును జేయగూడదు అర్ధరాత్రిమునకుపూర్వము గ్రహణముగాని సం క్రాంతిగాని సంభవించినయెడల ఆరోజున జరుగఁగూడదు, అర్ధరాత్రిముతఱువాత సంభవించినయెడల చేయవచ్చును. ఈ మౌఢ్యాదిదోషము మొదటి యుపాకరణమున

ష్వన్యేషు సర్వజ్యోతాని వర్జయేత్॥ నిత్యేజపేచకామ్యేచ క్రతౌపారాయణేపిచ। నాన ధ్యాయో స్తివేదానాం గ్రహణెగ్రాహణేస్మృతః॥ అనగా అనధ్యాయదోషముశాస్త్రము లకులేదు, ఇతిహాసములకులేదు, పురాణములకులేదు, ధర్మశాస్త్రములకులేదు, వేదము లకుమాత్రమున్నదిఅని భావము.

అథ యుగాదయః

శ్లో॥ మాఘే పంచదశీకృష్ణా నభస్యేచత్రయోదశీ। తృతీయా మాధవే శుక్లా నవమ్యూర్జే యుగాదయః॥అథమన్వాదయః॥ఆశ్వయు క్ఛుక్లనవమీ ద్వాదశీకార్తికే సితా। తృతీయాచైత్రమాసస్యసితా భాద్రపదస్యచ ॥ శ్రావణస్యాష్టమీ కృష్ణా పౌషస్యైకాదశీ సితా। సితామాఘస్యదశమీ మార్గమాసస్య సప్తమీ॥ శ్రావణెచాప్యమా వాస్యా జ్యేష్ఠే పంచదశీ సితా। ఆషాఢీ కార్తికీ మాఘే చైత్రీ మన్వాదయస్స్మృతాః॥

తా॥ మాఘ కృష్ణామావాస్యయు, భాద్రపదకృష్ణత్రయోదశియు, వైశాకశుక్ల తృతీయము, కార్తీకశుక్లనవమియు యుగాదులు ఇందులో కార్తీకశుక్లనవమి కృత యుగాది: వైశాఖశుక్లతృతీయ త్రేతాయుగాది: మాఘామావాస్య ద్వాపరయుగాది భాద్రపదకృష్ణత్రయోదశి కలియుగాది మన్వాదులు. ఆశ్వయుజశుక్లనవమిస్వారో చిషమన్వాది; కార్తికశుక్లద్వాదశి స్వాయంభువమన్వాది, చైత్రశుక్లతృతీయఉత్త మమన్వాది, భాద్రపదశుక్లతృతీయ తామసమన్వాది, శ్రావణబహుళాష్టమి సూర్య సావర్ణికమన్వాది, పుష్యశుక్లైకాదశి రైవతమన్వాది, ఆషాఢశుక్లదశమి చాక్షుషమన్వా ది, మాఘ శుక్ల సప్తమి వైవస్వతమన్వాది,శ్రావణామావాస్యఅగ్నిసావర్ణికమన్వాది జ్యేష్ఠపూర్ణిమభౌచ్చకమన్వాది, ఆషాఢశుక్లపౌర్ణిమ రుద్రసావర్ణికమన్వాది: కార్తీక పూర్ణిమ దక్షసావర్ణికమన్వాది, మాఘపూర్ణిమ బ్రహ్మసావర్ణికమన్వాది: చైత్ర పూర్ణిమ రౌచ్చకమన్వాది: ఇవి మన్వాదులు. ఇందనేకమతభేదములున్నవి.

అథాష్టకాః

శ్లో॥ మార్గేపౌషేతథామాఘే నభస్యే ఫాల్గునేపిచ। కృష్ణ పక్షేష్టకాస్త్విసప్తమ్యాదియథాక్రమమ్॥

తా॥ భాద్రపదమాసమందును; మార్గశీర్షమాసమందును: పుష్యమాసమందును మాఘమాసమందును, ఫాల్గుణమాసమందును బహుళపక్షములందు సప్తమి, అష్టమి: నవమి యీమూడుతిథులు అష్టకలనబడును

శ్చిత్తముచేసికొనవలయును. అనగా మూడురోజులు ప్రాయశ్చిత్తము. అలాగే ఎద్దులనుయెక్కిననూ ప్రాయశ్చిత్తముచేసికొనవలయును. అలాగుననే అభక్ష్యభక్ష ణమునకు, అపేయపానమునకును, అవాచ్యవాచనమునకును, అనృతమునకును ప్రాయశ్చిత్తముచేసికొనవలయును. గాని యీప్రాయశ్చిత్తము యుపనయనమందు ముందుగాచేసికొనవలయును. అంతవఱకు దోషములేదు. కాని అనుపనీతుఁడు మోహమువల్ల మద్యపానమునుచేసినయడల దానికి ప్రాయశ్చిత్తము కృఛ్రత్రయ మును వానితండ్రిగాని అన్నగారుగాని చేయవలయును.

అథ చూడాకర్మకరణేనిషేధః

చూడాకర్మ శిశోర్మాతా గర్భిణీయదివాభవేత్॥ గర్భస్యవా విపత్తిస్స్యాద్దంపత్యోర్వా శిశోరపి।సూనోర్మాతరిగర్భిణ్యాం చూడా కర్మనకారయేత్ ॥ గతేతుపంచమేవర్షే గర్భిణ్యామపికారయేత్। యస్యమాతరిగర్భిణ్యాంసూనోఃక్షౌరంనకారయేత్॥పంచాబ్దాత్ప్రా గథోర్ధ్వంతు గర్భిణ్యామపికారయేత్ ॥ గర్గః॥ శిశోర్మాతరిగర్భి ణ్యాంనచౌలంనోపనాయనమ్॥పంచమాత్ప్రాఙ్నిషేధోయం నపాశ్చా దూర్ధ్వంసమస్మృతి ॥

తా॥ తల్లి గర్భవతిఅయియుండగా కుమారునకుచౌలముచేయగూడదు. అట్లు చేసినయడల ఆగర్భము నశించును లేక శిశువునకుగాని తల్లిదండ్రులకుగాని మర ణముగల్గును. అయిదుసంవత్సరములుగడచినయడల తల్లి గర్భవతిఅయివుండగా నయినను జరుపవచ్చును.

అథ కుమారలక్షణమ్

శిశుస్త్వన్నప్రాశనాత్ప్రాగాచౌలం బాలకస్స్మృతః। కుమా రకస్తువిజ్ఞేయ శ్చౌలాదామౌంజిబన్ధనమ్ ॥ శిశోరభ్యుక్షణంప్రోక్తం బాలస్యాచమనంస్మృతమ్। రజస్వలాదిసంస్పర్శేస్నానాచ్ఛుద్ధిః కుమారకః॥

తా॥ అన్నప్రాశనకుపూర్వము శిశువుఅనఁబడును. చౌలమునకుపూర్వము బాలకుఁడు. ఉపనయనమునకుపూర్వము కుమారుఁడనఁబడును. అందు రజస్వలాది సంపర్కముగలిగినపుడు శిశువునకు జలప్రోక్షణముచేత శుద్ధిగల్గును. బాలునకు ఆ చమనము, కుమారునకు స్నానమువల్ల శుద్ధిగల్గును,

అథ కర్మలోపప్రాయశ్చిత్తమ్

మూ॥ ఆరభ్యాధానమాచౌలాత్కాలాతీతే కర్మణామ్। ఆజ్యం వ్యాహృతిభిర్హుత్వా ప్రాయశ్చిత్తం సమాచరేత్॥ ఏతేష్వేకైకలోపేతు పాదకృచ్ఛ్రం సమాచరేత్॥ చౌలకర్మణ్యతిక్రాంతే పాదకృచ్ఛ్రద్వయం భవేత్॥

తా॥ గర్భాధానము మొదలు చౌలమువరకుగల కర్మలకు అతిక్రమణము (కాలాతీతదోషము) గలిగినపుడు వ్యాహృతులతో ఆజ్యహోమము చేయవలయును. ఇందులో యొక్కొక్క కర్మకు లోపముగల్గినపుడు పాదకృచ్ఛ్రము నాచరించ వలయును. చౌలముగూడనతిక్రమించినయెడల రెండుపాదకృచ్ఛ్రములనాచరించవలయును

అథాక్షరస్వీకారవిధిర్లిఖ్యతే

ద్వితీయజన్మనః పూర్వమక్షరాభ్యాసమాచరేత్। మౌంజీబంధనతః పశ్చాద్వేదారమ్భోవిధీయతే॥ పంచమే సప్తమే వాబ్దే పూర్వం స్యాన్మౌంజిబంధనాత్। తత్రైవాక్షరాభ్యాసః కర్తవ్యస్తూత్తరాయణే॥ బృహస్పతిమతంచైవ త్తదభావే ధునోచ్యతే। (యా(సౌ)మ్యాయనేపరిదోషాదిచింతయేద్వ్రితబంధనాత్॥ నక్షత్రాణి॥ మృగాదిపంచస్వపిభేషుమూలహస్తాదికేచత్రితయేశ్వినీషు॥ పూర్వత్రయేచశ్రవణత్రయేచవిద్యాసమారమ్భఉపైతిసిద్ధినమ్। హస్తత్రికే శ్రోత్రత్రికే పూర్వాసుమృగపంచకే॥ మూలాశ్వపౌష్ణమైత్రేషు ముఖసంస్కార ఇష్యతే॥ ఆదిత్యాదిషువారేషు విద్యారంభఫలంక్రమాత్॥ ఆయుర్జాడ్యంమృతిర్మేధా సుధీఃప్రజ్ఞాతనుక్షయః॥ అనధ్యాయాఃప్రదోషాశ్చషష్ఠీరిక్తాస్తథైవచ॥ వర్జనీయాః ప్రయత్నేన విద్యారంభేషుసర్వదా విద్యారంభేశుభాః ప్రోక్తా జీవజ్ఞసితవాసరాః॥ మధ్యమౌసోమసూర్యౌచ నింద్యౌశ్చైవ శనిఃకుజః॥ ఉదగ్గతేభాస్వతి పంచమేబ్దే ప్రాప్తేక్షరస్వీకరణంశిశూనామ్॥ సరస్వతీంవిఘ్నవినాశకంచ గుడోదనాద్యైరభిపూజ్యకుర్యాత్। ఏవంసునిశ్చితేకాలే విద్యారంభస్తుకారయేత్ పూజయిత్వాహరింలక్ష్మీం దేవీంచైనసరస్వతీమ్॥ ఏతేషామేవదేవానాం నామ్నాతుజుహుయాద్ఘృతమ్। ప్రాఙ్ముఖోగురురాసీనః పశ్చిమాభిముఖశ్శిశుః। కుర్యాదక్షరసంస్కారం పంచమేబ్దేశుభేదినే॥ కృత్వాసౌ

శాస్త్రోక్తములైన అనధ్యాయములనువిడచి అధ్యయనము చేయవలయును. ప్రారంభము శుభదినమందుచేయవలయును.

అథానధ్యాయానాహ

పక్షద్వయేచతుర్దశ్యావష్టమీద్వితీయంతథా। ప్రతిపద్ద్వౌదర్శపూర్ణౌచానధ్యాయాః ప్రకీర్తితాః॥ చాతుర్మాస్యద్వితీయాశ్చ యుగమన్వంతరాదయః। అష్టకాశ్చపిసర్వాస్తుతథాసోమపదాశ్చహి అయనేవిషువేచైవ శ్రవణద్వాదశీతథా॥ శయనీబోధనీచైవ ద్వాదశీపరికీర్తితా॥ ద్వితీయాప్రేతపక్షస్యసాభవేత్ప్రేతసంజ్ఞికా। భరణీప్రేతపక్షస్య ద్వితీయాపితృదైనచ॥ అశ్వినస్యతుయాశుక్లాద్వితీయాప్రీతిసంజ్ఞికా॥ అనధ్యాయాస్త్వమేనిత్యా ఇతిప్రోక్తామహర్షిభిః॥ అథ నైమిత్తికానాహ గ్రామదాహాదికానపి। శంకాచతుర్దశీచైవతథా సంఖ్యాచతుర్దశీ॥ నిర్ఘాతేభూమిచలనే జ్యోతిషాంచోపమర్దనే। ఏతానాకాలికాన్విద్యాదనధ్యాయాన్ఋతావపి॥ చాతుర్మాస్యద్వితీయాఅహ॥ శుచౌపూర్జేతపస్యేచయాద్వితీయావిధుక్షయె। చాతుర్మాస్యద్వితీయాస్తాః ప్రవదంతిమహర్షయః॥

తా॥ ప్రతిమాసమందును రెండుఅష్టమీలు, రెండు చతుర్దశులు, రెండుపాడ్యమీలు: పూర్ణిమ, అమావాస్య; మొత్తము యెనిమిదిదినములు అనధ్యాయనములు. అనగా అధ్యయనమునకు నిషిద్ధదినములు ఇవిగాక, చాతుర్మాస్యమందుద్వితీయులు యుగాదులు 4, మన్వంతరములు 14, అష్టకళలు 15, సోమపదలు 3, ఆయనములు 2: విషువములు 2, శ్రవణద్వాదశి 1: శయనద్వాదశి, 1; బోధనద్వాదశి 1, భాద్రపద బహుళద్వితీయ 1. ఆపక్షమందే భరణి 1, అశ్వినశుక్లద్వితీయ 1: మొత్తం 50 యాభైదినములు అనధ్యాయములు. ఆవినిత్యములు. తరువాత నైమిత్తికానధ్యయనములు చెప్పఁబడుచున్నవి గ్రామదాహదినము; శంకాచతుర్దశి: సంఖ్యాచతుర్దశి, పిడుగుబడునపుడు. భూకంపము, ఉల్కాపాతము ఇవి ఈ అధ్యాయములు యింకా అధికములున్నవి కానికలికాలమందు వాటినితెలుసుకొనుటయే కష్టము అందువల్ల శిష్టులు ఆచారమందు అష్టమీలు 2, చతుర్దశులు 2, ప్రతిపత్తులు 2, పూర్ణిమ 1; అమావాస్య 1 యీ యెనిమిదింటివిమాత్రము విడుచుచున్నారుఅని ధర్మసింధువునందు చెప్పఁబడియున్నది కాబట్టియె శ్లో॥ ఆచార్యమష్టమీహంతి శిష్యంహంతిచతుర్దశీ, ఉభౌపంచదశీహంతి ప్రతిపత్పాఠనాశినీ అని పైవాటికిమాత్రమెఫలముచెప్పఁబడియున్నది కించ శ్లో॥ అనధ్యాయస్తునాంగేషు నేతిహాసపురాణయోః। నధర్మశాస్త్రే

క్షి పేత్కన్యాక్షతానూర్వవర్ణం పశ్చాచ్చైవక్షి పేద్వరః । ఋక్చ్వవే త్వృదభిర్మంత్రైః క్షి పేయు ర్మూర్ధ్ని క్షతం ద్విజాః । ఆశిషోవాచ యిత్వాథ యథాచార సమాచరేత్ । తత శ్చోదజ్ముఖ స్తిష్ఠేత్సభార్యః కన్యకాపితా । ప్రాజ్ముఖాయస్థితాయాథ కన్యాం దద్యాద్వరాయవై అద్భి రేవద్విజాగ్ర్యాణాం కన్యాదా నంప్రశస్యతే । ఇతరేషాంతువర్ణానామిత రేతరకామ్యయా ॥ దంపత్యో ర్రక్షణార్థంహి బధ్నీయాత్కంకణంతయోః । ఏక మేకస్య కరయో ర్బధ్నీయాత్తాంతుదంపతీ ॥ అనాదేశేదక్షిణంతు ప్రతీయాదితిభాష్యకృత్ ॥ శౌనకః॥ ద్విగుణేనైవ సూత్రేణ పంచధావేష్టనంతయోః । తతో హ్యథోర్ధ్వంచోర్ధ్వాధః ప్రకోష్ఠే బంధనంతయోః॥ తథాచస్మృతిః ॥ రక్షార్థందక్షిణేహస్తే బధ్నీయాత్కంకణంతయోః । బంధనంకన్యకాపూర్వంవరపూర్వంవిమోచనమ్ ॥ సూత్రంచ ద్విగుణంకృత్వా దంపత్యోర్వేష్టితంచయత్ । రక్షార్థంకంకణంప్రాహు రావికేనసమన్వితమ్॥ విశ్వామిత్రేణచ్రాపుంసాం బధ్నీయాద్దక్షిణేకరే । అథ వామకరేస్త్రీణాం బృహత్సామేత స్మృత్యైవతు॥ ఇత్యనేన కేచిత్కన్యాయా వామకరే బధ్నంతి సకశ్చిద్దేశాచారః ॥ దేశధర్మానుసారత ఇతి వ్యవస్థాత్రిజ్ఞాతావ్య॥ కన్యాయై వాససీదత్వా బధ్నీయాద్వానసీతయోః । బధ్నీయాన్మంగళం సూత్రంకుంకుమాక్తంసుశోభనమ్ ॥ ఇత్యాదికంప్రకుర్వీత దేశధర్మానుసారతః । ఉభావేదిం న్రిజేయాతాం హోమస్తత్ర విధీయతే॥

తా॥ సుముహూర్తమందు వధూవరులు మధ్యను తెరవుండగా అన్యోన్యము శిరస్సులందు అక్షతలనుంచుకొనవలయును. అందు వధువుతూర్పుముఖముగానుండవలయును, వరుడు పశ్చిమముఖముగానుండవలయును, ముందుగా వధువుఅక్షతలనుంచవలెను, తరువాత వరుడుపుంచవలెను. ఋక్చ్వవే అనుమంత్రముతో బ్రాహ్మణులు అక్షతలుంచవలయును. తరువాత ఆశీర్వాదమును చెప్పవలెను ఇచ్చటితమ యాచారప్రకారము జరుపవలెను. తరువాత కన్యాపిత భార్యతోగూడా యుత్తరముఖుడై యుండి తూర్పుముఖముగావున్న వరునకు కన్యను యివ్వవలయును బ్రాహ్మణులు ఉదకముతోనే యివ్వవలయును. ఇతరవర్ణములవారు వారుకోరినవస్తువులతో నివ్వవలెను. వధూవరులకు కంకణమునుకట్టవలెను. వరకచేతికి కట్టవలయును. కుడిచేతికి కట్టవలయును. రెండుపడతల సూత్రముతో అయిదుమారులు త్రిప్పవల

తా॥ "మదర్థం కన్యాం వృణీధ్వం" నాకొఱకు కన్యను వరించవలయును అనియెనిమిదిమందిగాని నలుగురుగాని బ్రాహ్మణులను మధుపర్కముతో బూజించి పంపవలయును. ఆబ్రాహ్మణులు వెళ్ళుచు మధ్యమార్గమందు పక్షులయొక్క అశుభములపలుకులను వినినయెడల "కనిక్రదత్" అనుసూక్తమునున్నూ "దేవీంవాచం" అని మంత్రమునున్నూ పఠించవలయును.

అథ పాణిపీడనమ్

శ్లో॥ ధర్మేచార్థేచకామేచ నాతిచరితవ్యాత్వయా । ఇయం గృహ్ణాతిపాణిభ్యాంపాణిమితిపాణిపీడనమ్॥ గృహ్ణామితేసౌభగత్వాయ హస్తమిత్యంగుష్ఠమేవ గృహ్ణీయాదిత్యేకే పాణిపీడనమాహుః ॥

తా॥ కన్యాదానముతరువాత పాణిపీడనమును చేయవలయును. పాణిపీడనమనగా హస్తగ్రహణము. అపుడు కన్యాదాత "ధర్మమందును; అర్థమందును, కామమందును యీకన్యను విడువవద్దు" అని వరునితో జెప్పవలయును. చెప్పుచు ఈకన్య తన హస్తములతో నీహస్తమును గ్రహించుచున్నదిక్కని చెప్పవలయును. కొందరు సౌభాగ్యముకొఱకు నీహస్తమును గ్రహించుచున్నానని బొటనవ్రేలినిమాత్రమె గ్రహించవలయునని చెప్పుచున్నారు.

అథ సప్తపదీవిధిః

కారికా॥ అభ్యుత్క్రమయ త్యైశాన్యాం వధూం సప్తపదానితు। సాచాభ్యుత్క్రమయేత్పూర్వం దక్షిణంపాదమాత్మనః॥ ఇతి। ప్రసంగతః పంచాంగోపి వివాహోదర్శితః ॥

తా॥ ఈశానదిక్కున యేడుపాదములను వధువును నడిపించవలయును. ముందు కుడికాలునువుంచవలయును ఇట్లు ప్రసంగవశమున వివాహాంగములు అయిదు చెప్పబడినవి.

అథ మధుపర్కః

శ్లో॥ ద్విరాచమ్యసమాసీనః కర్తాప్రత్యఙ్ముఖోవరం । ప్రాఙ్ముఖంతంసమాసీనం మధుపర్కేణపూజయేత్ । సూత్రమ్। కులవక్రోపరీక్షేత యేమాతృతఃపితృతశ్చేతియథోక్తం పురస్తాద్బుద్ధిమతేకన్యాం ప్రయచ్ఛే ద్బుద్ధిరూపశీలలక్షణసంపన్నా మరోగాముపయచ్ఛేతేతి॥ కారికా। యథోక్తలక్షణాంకన్యా ముక్త్వాలేనముద్వహేత్ । స్యాదా

భ్యుదయికం శ్రాద్ధం ద్వితీయేనత్వ్యతేచతత్ ॥ అపరేద్యుః కృతస్నానో ఽహతవస్త్రధృత్ వరః ।స్వలంకృతస్సితచ్ఛత్రః పదాతిర్జాతిబాంధవైః ॥ వృతోవధూగృహంగత్వా మధుపర్కేణపూజితః । స్వగృహ్యోక్తేనవిధినా వృత్వాకన్యాంస్వశాఖినామ్ ॥ వరోథప్రతిగృహ్ణీయాత్స్వశాఖోక్తవిధానతః ॥ దేశాచారానుధర్మేణవివాహః కార్యఏవతు ॥ తథాచసూత్రే ॥ అథఖలూచ్చావచాజనపద ధర్మా గ్రామధర్మాశ్చ తాన్వివాహే ప్రతీయాదితి ॥

తా॥ పూర్వప్రతిజ్ఞానమైన మధుపర్కవిధిని చెప్పుచున్నాడు. కన్యాదాత పశ్చిమముఖముగకూర్చుని ఆచమనముచేసి తూర్పుముఖముగాకూర్చున్నవరునిమధుపర్కములచేత పూజింపవలయును. వివాహమునకుపూర్వము కన్యయొక్క మాతాపితరుల కులమునుపరీక్షించవలెను, తరువాత యథోక్తలక్షణయగు కన్యను వివాహముచేసికొనవలయును. వరునియొక్క కులగోత్రములనుగూడా విచారించి కన్యాపిత, బుద్ధిమంతుఁడగువరునకు కన్యనివ్వవలెను. వరుఁడుపూర్వదినమందు నాందీశ్రాద్ధమునుచేసికొని మరునాడు కృతమంగళస్నానుఁడై నూతనవస్త్రములనుధరించి అలంకృతుఁడైతెల్లనిగొడుగుగలవాడై జ్ఞాతిబాంధవమిత్రాది పరివారముతోగూడినవాడై వధువుగృహమునకువెళ్ళి మధుపర్కముతో బూజింపబడినవాడై కన్యను వరించి స్వగృహ్యసూత్రముప్రకారము పాణిగ్రహణమును చేసికొనవలయును. వివాహమందు దేశాచారము, గ్రామాచారము, కులాచారములను విడువరాదు.

అథ వివాహభేదాః

అలంకృత్యకన్యాముదకపూర్వం దద్యాద్దేవ బ్రాహ్మోవివాహ ఇత్యాదిరుదతీంరుదతోభ్యహరేత్స రాక్షసఇత్యంతేనాష్టవిధోవివాహః ప్రతిపాదితస్సూత్రే ॥ తథాచమనుః ॥ బ్రాహ్మోదైవస్తథైవార్షః ప్రాజాపత్యస్తథాసురః । గాంధర్వో రాక్షసశ్చైవ పైశాచశ్చాష్టమోధమః ॥ చతురో బ్రాహ్మణస్యాద్యా న్ప్రశస్తాన్కవయోవిదుః । రాక్షసంక్షత్రియస్యైకమాసురంవైశ్యశూద్రయోః ॥ ఆచ్ఛాద్యచార్చయిత్వాచ శ్రుతిశీలవతేస్వయమ్ । ఆహూయదానఙ్కన్యాయా బ్రాహ్మోధర్మఃప్రకీర్తితః ॥ యజ్ఞేతువితతేసమ్యగృత్విజేకర్మకుర్వతే । అలంకృత్యసుతాదానం దైవంధర్మంప్రచక్షతే ॥ ఏకంగోమిథునంద్వేవా వరదాదాయధర్మతః । కన్యాప్రదానంచవిధివదార్షోధర్మస్సఉచ్యతే

సహోభౌచరతాంధర్మమితి వాచానుభాష్యతు । కన్యాప్రదానమభ్యర్చ్య ప్రాజాపత్యోవిధిస్స్మృతః ॥ జ్ఞాతిభ్యోద్రవిణందత్వా కన్యాయైచైవశక్తితః । కన్యాప్రతిగ్రహేణైవాసురోధర్మఉచ్యతే ॥ ఇచ్ఛయాన్యోన్యసంయోగః కన్యాయాశ్చవరస్యచ గాంధర్వస్సతువిజ్ఞేయోమైథున్యఃకామసంభవః ॥ హత్వాఛిత్వాచభిత్వాచ క్రోశంతీంరుదతీంగృహాత్ । ప్రసహ్యకన్యాహరణం రాక్షసోవిధిరుచ్యతే ॥ సుప్తాంమత్తాంప్రమత్తాంవా రహోయత్రోపగచ్ఛతి । సపాపిష్ఠోవివాహానాం పైశాచశ్చాష్టమోధమః ॥

తా॥ సూత్రమందు వివాహములు అష్టవిధములుగా చెప్పఁబడినవి. కారికలందును అప్రకారమే చెప్పఁబడినవి. అందు మనువచనము. ౧ బ్రాహ్మము, ౨ దైవము, ౩ ఆర్షము, ౪ ప్రాజాపత్యము, ౫ అసురము, ౬ గాంధర్వము, ౭ రాక్షసము; ౮ పైశాచము. ఇందు మొదటి నాలుగుమాత్రమె బ్రాహ్మణులకుయోగ్యములు. రాక్షసము క్షత్రియునకుమాత్రమె విహితము. ఆసురవివాహము వైశ్యులకున్నూ, శూద్రులకున్నూ యోగ్యములు గాంధర్వమున్నూ క్షత్రియునకేయోగ్యమని గ్రంథాంతరమందు చెప్పఁబడియున్నది. లక్షణములు ౧ వరునిపిలిచి యథాశక్తిగా అలంకారమునిచ్చి కన్యనుయిచ్చుట బ్రాహ్మము, ౨ యజ్ఞమందు ఆర్త్విజ్యమును చేయించుచున్న బ్రాహ్మణునకు కుమార్తెను అలంకరించియిచ్చుటదైవం, ౩ రెండుగాని నాలుగుగాని గోవులను వరునివల్ల పుచ్చుకొని కన్యనిచ్చుట ఆర్షము ౪ మీరు యిద్దరు ధర్మమునుకూడా చేసికొనుఁడుఅనిచెప్పి కన్యనుయిచ్చుటప్రాజాపత్యము, ౫ కన్యాపిత్రాదులకున్నూ, కన్యకున్నూ యథాశక్తిగా ధనమునిచ్చివివాహముచేసికొనుట ఆసురము. ౬ స్త్రీపురుషులుపరస్పరము కామేచ్ఛచేత కలుసుకుని సంభోగించుట గాంధర్వము. ౭ యుద్ధమందుకన్యాపిత్రాదులనోడించిగానిచంపిగాని బలాత్కారముగా కన్యనుహరించుట రాక్షసము: ౮ కన్యనిద్రించియుండగాగాని: మదించియుండగాగాని, ప్రమాదముతోనుండగాగాని రహస్యముగావెళ్ళిపురుషుఁడు స్త్రీతో సంభోగించుట పైశాచము, ఇది చాల పాపిష్టము

అథాక్షతారోపణమ్

సంతిష్ఠేత్ప్రాఙ్ముఖీకన్యాప్రత్యఙ్ముఖోవరః । ... శోభనేకాలే త్వంతర్ధానయావ్యపంత్రమో ॥ స్వర్ణతార్క్షుమహారత్నేషు స్త్రీ పైత్రాంశిరసోమిథః ॥

లంబాభిస్త్రిద్విర్వహస్తాస్యాత్ మున్నతాత్రింశదంగుళా॥ పరిత్యగ్వేద్యాః వివాహేచ విస్తృతా ద్వాదశాంగుళా॥ అష్టావష్టౌప కుర్వీత స్తాపా నాదధపార్శ్వయోః । తత్రాగ్రే కలశాకారం మితియ ఙ్నవిధా మ్మతమ్॥

తా॥ ఉపనయనవేదిక దక్షిణోత్తరభాగములందు అయిదుపాదములు పొడుగున్నూ, తూర్పుపశ్చిమభాగములందు ఆరుపాదములపొడుగున్నూ వుండవలయును ఈలాటివేదికయందుపనయనమునుజేసిన యడలవటువునకునూఱుసంవత్సరములాయు వుపశాంతరము నాలుగువైపులను ఆచార్యునియొక్క పదముతో ఆరుపదములుగాని నాలుగుపదములుగాని యుండవలయును; వకమూర యెత్తుండవలయును. అధికపాఠము వివాహము సంపేదికకు పశ్చిమముంబున పదిఅంగుళములయెత్తున్నూ,రెండు మూరలు పొరుగున్నూ, పన్నెండుఅంగుళములవెడల్పున్నూగల భిత్తి [గోడ]యుండవలయును: సోపానములకు యిరుపార్శ్వములందును యెనిమిది యెనిమిదిచొప్పున యుండవలయును. యెనిమిదిఅంగుళములు వెడల్పుగల గోడయనిఅర్థము-దానికి ముందర కలశాకారముగ నుండవలయును.

అథ పీఠలక్షణమ్

అష్టాత్రింశాంగుళంపీఠంనూన్న త్యే స్యాత్షడంగుళమ్ । అష్టాంగుళంచ విస్తారే కుర్యాద్దౌమంబలం దినా ॥

తా॥ వివాహపీఠము ముప్పదియెనిమిది అంగుళముల పొడుగున్నూ ఆరుఅంగుళములయెత్తున్నూ యెనిమిదిఅంగుళములవెడల్పున్నూగలిగి యుండవలయును మేడికర్ర మొదలగువాటితో చేయించవలయును.

అథ హోమవిధిః

కారికా॥ హోమం దేశంనరిజేయాతాం పరిగృహ్యకరౌమిధః ॥ ఆత్మనోపత్నీ సేవాత్మేన యథూం తాము పావనే యేత్ । వివాహస్యాద్దినే యస్మిన్ దినే నాయుదవాని శి। హోమమంత్రైత్రివకుర్వీతయధానుక్రమణేనతు హోమంపివాహహోమమిత్యభక్ ॥ తానద్వివాహో నైవ స్యాద్యావన్న సప్తపదీ భవేత్ ॥ తస్మాత్సప్తపదీ కార్యా వివాహేమునిభిస్మృతా వృద్ధి నుయ ॥ ఏకత్వంసంగతా తుభాకః పిండేగోత్రే చసూతకేన్యో త్రాస్నత్నైనావివాహాత్స ప్తమేపదే॥ గృహ్యప్రవరోహోమమంత్రు హోమం నైనాహితం చపిఏకత్వ గోత్రే దేశోస్మిన్న నన

యుక్తం సంపూజ్య గణనాయకమ్॥ సన్నిధౌ ద్విజదేవానాం కన్యామే తేసుతాయహై। త్వయాస్వీకృయతాంపాద్యనుయ పాదీయ దేవయకర్మకామనసా చా సుధీరాభూర్ధర్మవృద్ధయే। దారాకత్వానువద్వారై సమవేతేననిశ్చితమ్ ॥ కన్యాతేమమపుత్రీయా స్వీకృతైమయాద్యవై॥ ఏతేషాంసన్నిధావేవ మమనంశాభివృద్ధయే ॥ కంబంధంగోత్రముచ్చార్య దద్యాద్దేవకన్యకాం పితా సీతితర్పణ సాధతాంబూలంసాక్షతంఫలమ్ ॥ దాస్యేహంతేద్యపుత్రాయ సురూపాంముమకన్యకాం । ఆసాదయవివాహార్థం ద్రవ్యం గళకానిచ ॥ స్వీకృతామమపుత్రాయమయాద్యతనపుత్రికా సఫలంచాక్షతం దద్యాద్యథాచారం పరస్పరమ్॥

తా॥ మధుపర్కమునుగుఱించి అశ్వలాయన గృహ్యసూత్రమున నుండు వ్రాసినాడు. ఈ గ్రంథకర్త అశ్వలాయనశాఖీయుడగుటవలన యిందలి సూత్రములు అశ్వలాయనసూత్రములని తెలిసికొనవలయును. ఋత్విక్కులను యజ్ఞాదులందు వరించి వారికిన్ని స్నాతకమునుజేసికొని వివాహమునకువచ్చిన వరునకున్నూ మధుపర్కము యివ్వవలయునని సూత్రార్థము ప్రసంగవశమున మధుపర్కపూర్వకకర్మలుకొన్ని చెప్పబడుచున్నవి. బ్రాహ్మణుడు వేదవేదాంగములనుజదివి గురువువల్ల ఆజ్ఞనొందినవాడై సమావర్తనమును స్నాతకముజేసికొని లక్షణములతోగూడినస్త్రీని వివాహముచేసికొనవలయును. సోదరులులేనిదియు; తండ్రియెవ్వడో తెలియనదియు: అగుస్త్రీని వివాహముచేసికొనగూడదు. ఎందువలననగా పుత్రికాధర్మశంచేత పుత్రికాధర్మమనగా యిచ్చట రెండుఅర్థములున్నవి. సోదరులులేనిస్త్రీని తండ్రి పుత్రస్థానమందుంచుకొనవలయునని మనువుచెప్పియున్నాడు అటిదానికిగలిగిన సంతానము మాతామహునికిగాని తండ్రికిగాదు ఇదియొకటి. సోదరులులేక తండ్రిగానరాకున్నయెడల ఆస్త్రీ తనకు కుమార్తె వానికివచ్చును. తానే పెంచువాడు గనుక అది వివాహమునకు గూడదు, ఇదియొకటి ఇదిగాక సమాన ప్రవరగలదానిని సపిండను; సగోత్రను వివాహముచేసికొనగూడదు. ఆ స్త్రీ తల్లివంటిది. వివాహమునకు అయిదుఅంగములున్నవి, ౧ వాగ్దానము. ౨ ప్రదానము; ౩ వరణము, ౪ పాణిగ్రహణము, ౫ సప్తపది. ఇందువాగ్దానవిధిని చెప్పుచున్నాడు. వివాహమాసమందు కలశమందు గణేశపూజచేసి దేవబ్రాహ్మణసన్నిధియందు భార్యాపుత్రబంధువులతోగూడి "ఈచిన్నది నాకుమార్తె చక్కనిది,ధర్మార్థము నీకుమారునకు యివ్వబడుచున్నది. మనోవాక్కాయములు మూడును యేకముచేసికొని నీకుమారునకు ఇచ్చుచున్నాను స్వీకరించవలయును" అని కన్యాపిత,వర

పితను గోరవలయును. అదివిని వరపిత నావంశాభివృద్ధికొరకు నీకుమార్తెను నా కుమారునకు స్వీకరించినాను" అని కన్యాపితకు చెప్పవలయును. తరువాత కన్య తండ్రి సంబంధమును గోత్రమును చెప్పి అక్షతలతోఁగూడిన తాంబూలమును వరుని తండ్రిచేతియందుంచవలయును.తరువాత "దాస్యేహంతేద్యపుత్రాయసురూపాంసుమకన్యకాం। అసాదయవివాహార్థం ద్రవ్యమంగళకానిచ" అని చెప్పవలెను. అర్థము నీకుమారునకు సురూపిణియగు నాకన్యను యిచ్చుచున్నాను. వివాహము కొఱకు ద్రవ్యములను మంగళద్రవ్యములను జాగ్రత్తపరచవలెను.తరువాత వరుని తండ్రి "స్వీకృతామమ పుత్రాయ్యంమయాద్యతవపుత్రికా"అని చెప్పవలెను.అర్థము నీకుమార్తెను నాకుమారునకు వివాహముకొఱకు పుచ్చుకొనెదను అని చెప్పి ఫలాక్షతల నివ్వవలయును. ఇట్లు వాగ్దానముచేసి తరువాత ప్రదానమును జేయవలెను.

అథ ప్రదానమ్

శ్లో॥ కన్యావరణాత్పూర్వం ప్రదానంచైవకారయేత్ । సంపూజ్యకన్యకాందద్యాత్ వస్త్రాలంకారభూషితామ్ ॥ ప్రదేయం పట్టవస్త్రాది కర్ణకంఠాదిభూషణం । లబ్ధ్వాశిషోథవిప్రేభ్యస్తేభ్యోదద్యాత్ఫలానిచ ॥

తా॥ కన్యావరణమునకుపూర్వము ప్రదానమునుజేయవలయును. కన్యను వస్త్రాలంకారాదులతో బూజించి యివ్వవలయును. పట్టుబట్టలు ఆభరణములు మొదలగువాటిని యివ్వవలెను.బ్రాహ్మణులవల్ల ఆశీర్వాదములనొంది వారికి తాంబూలాదుల నివ్వవలెను.

అథ కన్యావరణమ్

శ్లో॥ ప్రార్థయేద్వేదసంపన్నాన్మధుపర్కేణపూజితః । మదర్థంవృణీధ్వంకన్యా మిత్థందత్వాచదక్షిణామ్ ॥ గోత్రోద్భవస్యగోత్రస్యసంబంధస్యాముకస్యచ। ప్రపౌత్రాయపుత్రాయయుష్మాముకాయవరాయవై॥ కన్యాయాఅపిగోత్రాది యథాపూర్వంసముచ్చరేత్ । ప్రపౌత్రీమథపౌత్రీంచ పుత్రీంకన్యాంయథావిధి ॥ కన్యాసమీపమాగత్య బ్రాహ్మణైస్సహవైపితా । ఇత్యుక్త్వాభోద్విజాయూయంవృణీధ్వంకన్యకామిమామ్॥ ప్రత్యూచుస్తేద్విజాస్సర్వేవయంచేమాంవృణీమహే। ప్రసుగ్మంతేతిసూక్తంవైజపేయుర్బ్రాహ్మణాస్తతః॥ అష్టౌవాప్యథచత్వారో బ్రాహ్మణావేదపారగాః । కన్యాయావరణేచైవ యోజ్యాశ్శకర్మవిదోహియే॥ గచ్ఛతేశ్మనోతివాక్యాని పక్షిణామప్రియాణిచ । జపేత్కనిక్రదత్సూక్తం దేవీంవాచమృచంతథా ॥

యును. మణికట్టునందు కట్టవలయును. ముందువధువునకు కట్టవలయును. తరువాత వరునకుకట్టవలయును. త్యాగమందు ముందు వధునకు విప్పవలయును- తరువాత వధువునకు విప్పవలయును. గొఱ్ఱెబొచ్చుతోగూడిన కంకణమునుకట్టవలెను. విశ్వేత్తాఅను మంత్రముతో వరునకు కట్టవలయును. బృహత్సామమంత్రముతో వధువునకు కట్టవలయును. కొందరు స్త్రీకి యెడమచేతికి కట్టమనెదరు. కాని యిది సర్వదేశసమ్మతాచారముగానందున గ్రహించతగినదికాదు. తరువాత వధువునకు వస్త్రములనివ్వవలయును. వధూవరులకు వస్త్రములనుగట్టవలయును, తరువాతవధువునకు మంగళసూత్రమును గట్టవలయును కుంకుమతో బూజించవలయును. వధూవరులు వేదికమీద హోమమును జేయవలెను.

అథ వేదికాలక్షణమ్

శ్లో॥ హస్తోచ్ఛ్రితాం చతుర్హస్తాం చతురశ్రాంసమాంతతః । స్తంభైశ్చతుర్భిస్సంయుక్తాం వివాహేవేదికాంశుభామ్ । విస్తారితాం హస్తచతుష్టయేన హస్తోచ్ఛ్రితాంమందిరవామభాగే । స్తంభైశ్చతుర్భిశ్చసునిర్మితాంగీం వేదింవివాహే ప్రవదంతిసంతః॥ । అన్యత్రతు॥ । కన్యాహస్తైఃపంచభిస్సప్తభిర్వా వేదింకుర్యాత్ పూర్వకాష్ఠోచ్ఛ్రితాంగీం। రమ్యేహర్మ్యేనిర్గమాద్వామభాగే జాయాపత్యోస్స్వస్తివాచయిత్వా ।

తా॥ వివాహమునకు వేదిక (అరుగు) నాలుగుమూరలపొడుగున్ను,నాలుగుమూరలు వెడల్పున్నూ, వకమూరయెత్తున్నూగలిగియుండవలయును.గృహమందు యెడమప్రక్కన యుండవలయును, నాలుగుమూలలందునాలుగు స్తంభములుండవలయును. మఱియొకపక్షము వధువుయొక్క మూరతో అయిదుగాని యేడుగానిమూరలుబారు వెడల్పుగలిగి యుండవలయును. ఒకమూరయెత్తుండవలయును. గానితాబేలుయొక్క వీపువలె మధ్య యెత్తుగానుండవలయును. సింహద్వారమునుంచి బయటకు వచ్చునపుడు యెడమప్రక్కనుండవలయును,

అథ ప్రతిబంధవేదికా

దక్షిణోత్తరయోఃపంచ షట్ప్రాదాపూర్వపశ్చిమేః కర్తవ్యావేదికావిప్రైర్వటోరాయుష్యవర్ధినీ। ప్రాక్పశ్చిమోర్ధ్వంపదషట్కయుక్తముదీచ్యాయామ్యానిపదానిపంచ ॥ ఏవంవిధాజ్యోతిషరత్నసిద్ధా వటోర్నతాయుర్భవతీహవేదికా । అన్యపక్షః॥ ఆచార్యస్స్యపదైష్షడ్భిశ్చతుర్భిరథవాకరైః॥ విస్తృతాచతురశ్రాచవటోర్వేదీకరాన్నతా

ఏమ్మతీస్యాత్తాం పృథక్కుర్యాన్నవాశనా ॥ చతుర్థేఽహనిసంస్నాతా తస్మిన్నగ్నౌ యథావిధి । వివాహహోమంకుర్యాత్తాంకన్యాదానాదికంతథా॥ చతుర్థేఽమధ్యేకన్యాచేద్భవేద్యదిరజస్వలా । త్రిరాత్రి మశుచిర్భూత్వా శుద్ధేచతుర్థేఽహనిశుద్ధ్యతియుంజానసహోమంకుర్వీతప్రాయ శ్చిత్తంవిధీయతే। శ్రియంసంపూజయిద్భక్త్యా పునర్హోమో విధీయతే ॥

తా॥ రాత్రిని మూఁడుభాగములుచేయవలయును. అందురెండు భాగములు పూర్వదినము. ఒకభాగము పరదినము. ఈప్రకారము వివాహమందును,జాతాశౌచమందును, స్త్రీలకు రజోదర్శనమందును చూచుకొనవలయును. అనఁగా రాత్రిప్రమాణము ౩౦; భాగమువకటి ౧౦. రెండుభాగములు ౨౦,మూఁడవభాగము ౧౦వివాహమందు రాత్రి ౨౦ ఘటికలలోపల హోమముజరిగినయడల ఆవివాహమునకుఅదినమే ప్రథమదినము. తరువాతఅయినచో అనఁగా ౨౦కిలోగా హోమముపూర్తి కానిచో మరునాడు ప్రథమదినము. ఇట్లుగానే రాత్రి ౨౦ ఘటికలలోపలప్రసవించినయడల ఆశౌచమును ఆదినమే ప్రథమదినము. తరువాతఅయినచో మరునాడు ప్రథమదినము ఇట్లుగానే రాత్రి ౨౦ ఘటికలకులోపల రజస్వలఅయినచో ఆనాడు మొదలు మూఁడురోజులుండి నాల్గవదినమందు స్నానముచేయవలెను. వివాహమధ్యను అనఁగా నాలుగురోజులలోపల వివాహాగ్ని నష్టమైనయడలలౌకికాగ్నియందు పునస్సంధానమునుజేయవలయును. ఔపాసనకుముందు నష్టమైనచో యథావిధిగా హోమమునుజేయవలెను. అప్పుడు పరిషేచనాదికమునుజేసి హోమశేషమును పూర్తి చేయవలయును వివాహమధ్యను అనఁగానాలుగురోజులలోపల వధువురజస్వలఅగునేని మూఁడురోజులు దంపతులు వేరువేరుగా శయనించవలయును. నాల్గవరోజున స్నానముచేయించి కన్యాదానాదికమునుచేయించి హోమమును జేయించవలయును. ఇచ్చట కన్యాదానాదికంతథా అని మూలమందున్నది. కొన్నిగ్రంథములలోఇత్యాది స్మృతిశాసనం అని వున్నది. ఆపక్షమందు కన్యాదానాదికములేదు. పక్షాంతరము నాల్గవదినమందు యుంజానహోమమునుచేసి శివపూజచేసి తిరిగి వివాహహోమమును జేయవలయును-

అథ రాత్రౌ కన్యాదానవిధిః

శ్లో॥ కన్యాదానంనిశీథేచే ద్వారాయోపోషితాయచ। ఉపోషిత స్సుతాందద్యా ద్బ్రాహ్మ్యాదిషుచతుర్ష్వపి॥ అన్యపక్షః॥ కన్యాదానన్నిశీథేచే దివాభోజనమాచరేత్ । పునస్స్నాత్వాజపేద్దేవీం పితా

చకారాత్సమావర్తనమ్॥ ఏతేనగోదానంషోడశేవర్షే కేశశ్మశ్రుతుశ్మశ్రుశబ్దార్థః కారయేదితిసూత్రమ్॥ తథాచకారికా॥గోదానంచౌలవత్కార్యం షోడశేబ్దేతదుచ్యతే । అజ్ఞోపవీతంసన్నా స్తిశ్మశ్రూణాం వాపనంభవేత్ ॥

తా॥ గోదానమును, స్నాతకమును, సమావర్తనమును, చౌలమును, యుపనయనమును దక్షిణాయనమందు జేయఁగూడదు. గోదానము; స్నాతకము జరుగకయుండఁగా వివాహము దక్షిణాయనమందు సంప్రాప్తమగునేని అపుడు వివాహమునకుపూర్వము దక్షిణాయనమైనను గోదానమును స్నాతకమునుజేయవచ్చును సమావర్తనమునుగూడాచేయవలయును. గోదానమనఁగా గో అనఁగా కేశములు. దానమనఁగా ఖండించుట. అనఁగా కేశవపనము అర్థమయిననూయిచ్చట కేశపదమువల్ల శ్మశ్రువులను గ్రహించవలయునుగనుక శ్మశ్రువచనమునుజేయవలయును. ఇది (16) పదాఱవసంవత్సరమందు చేయవలెను. ఈకర్మయందు తొడమీద కూర్చుండబెట్టుకొనుట లేదు. చౌలవతుగా ప్రయోగము జరుపవలయును. శ్మశ్రువులనఁగా గడ్డము మీసము.

అథ సమావర్తనమ్

సూత్రమ్॥ అథైతానుపకల్పయీతసమావర్త్యమానే,ఇతి॥ కారికా॥ గురువేతువరందత్వా స్నాయీతతదనుజ్ఞయా । వేదంవ్రతానివాపారంనీత్వాహ్యుభయమేవవా॥ వ్రతపక్షేతుశబ్దార్థః మారణ్యాధ్యయనేకృతే విద్యాం తేగురుమాహోహం కమర్థంకరవాణితే। యమర్థమాహతంకృత్వాతతోనుజ్ఞామవాప్యచ॥ ఆచార్యాయాత్మనేచైవమన్యాదీన్యుపకల్పయేత్ । ఆచార్యాయైవకల్పాన్యని నలభేతోశయోర్యది। కుర్వీతస్వయమేవైతత్సమావర్తనసంజ్ఞకమ్। ప్రాప్యాదగయనాద్యుక్తముక్తస్వస్త్యయనస్స్వయమ్ ॥

తా॥ సమావర్తనము స్నాతకమునకుముందు చేసుకొనవలయును. సమావర్తనమనఁగా స్నానము. గురువుగారికి వరమునిచ్చి స్నానముచేయవలెను. బ్రహ్మచర్యమును కాపాడుకొనుచు గురువువద్ద వేదమునొకదానినిగాని మూఁడువేదములనుగాని చదువుకుని వ్రతత్రయమునుజేసికొని లక్షణాన్వితయైన స్త్రీని వివాహముచేసికొనవలయును. ఇందువేదములను పూర్ణముగాచదివిగాని, వ్రతములనుజరిపిగాని, లేక రెండునుజరిపిగాని వివాహముచేసికొనవలయును. విద్యపూర్తికాగానే గురువును

మీకేమికావలయునుఅని అడిగి వస్త్రాభరణాదులనొసంగవలయును. తరువాత సమావర్తనమును యథావిధిగాచేసికొనవలయును. అట్లు శక్తిలేనపుడు తూష్ణీంసమావర్తనమును జేసికొనవలయును. అనగా స్వయముగానే నద్యాదులందు మేఖలాజినాదుల నుంచి స్నానముచేయవలయును.

అథ స్నాతకవ్రతమ్

సూత్రమ్॥ విద్యాంతే గురుమర్థేన నిమంత్ర్య కృత్వానుజ్ఞాతస్య వా స్నానం తస్యైతాని వ్రతాని భవంతీతి ॥ కారికా ॥ అథశిష్యస్సమావృత్తో నామోచ్చారణం గురోర్వదేత్। ఉచ్చైరూర్ధ్వం వదేత్స్నానే ఇదమస్యేష్టమూత్రమమ్॥ సోం దేవదత్తగార్హస్థ్యం సత్యాస్యమోభో ఇతిత్వథ ॥ఇతి। యథాచార స్తథాకుర్యా ద్దేశస్మిన్నపివాదినే గోదానాదీనికర్మాణి వివాహాత్పూర్వ వాసరే ఏకత్రం తంత్రేణవా కుర్యాదితియజ్ఞవిదోవిదుః ॥

తా॥ విద్య పూర్తికాగానే గురువునకు వరమిచ్చి గోదానమును సమావర్తనము స్నాతకమును చేయవలయును. అట్లుగాదేని వివాహమునకు పూర్వదినమందు యీమూడువ్రతములను ఒకనాడేసమానతంత్రముగా చేసికొనవలయును-(ఇప్పుడు ఒకనాడే చేయుచున్నారు) విద్యాభ్యాసము పూర్తికాగానే సమావర్తనమును జేసికొని ఓగురుపుంగవా ! నేను గృహస్థాశ్రమమును స్వీకరించుచున్నాను అని ప్రార్థించవలయును. ఇంక గురువునామమును రహస్యముగా జెప్పవలయును. అట్లుగాక సన్యాసాశ్రమమును గోరినయెడల అందు జేరవచ్చును,

అథ మధుపర్కః

సూత్రం॥ ఋత్విజోవృత్వా మధుపర్కమాహరేత్స్నాతకాయోపస్థితాయ చేత్యాది మధుపర్కో భవతి భవతీత్యంతమ్॥మనుః॥ గురుణానుమతస్స్నాత్వా సమావృత్తోయథావిధి। ఉద్వహేత ద్విజోభార్యాం సవర్ణాంలక్షణాన్వితామ్ ॥ యస్యాస్తు నభవేద్భ్రాతా నవిజ్ఞాయేత వాపితా। నోపయచ్ఛేత తాంప్రాజ్ఞః పుత్రికాధర్మశంకయా ॥ సమానప్రవరాంకన్యాం సపిండాంచైవగోత్రజాం। నైవతాంవరయేత్ప్రాజ్ఞోమాతృనత్పరికీర్తితా ॥ వాగ్దానంఫలదానంచ వరణంపాణిపీడనం॥ సప్తపదితిపంచాంగో మునిభిఃపరికీర్తితః ॥ తత్ర వాగ్దానం॥ కుర్యాద్ద్వివాహికేమాసి వాగ్దానం ద్విజసత్తమః। కలశేన సమా

లేపిచ॥ స్వాహాసోమగఃపత్నీం లాజాకాహుతీర్వావపేదయత్। యజుస్సప్తపదాదూర్ధ్వం హోమాన్తేచైవబహ్వృచః॥ సాయమౌపాసనం కుర్యాదస్తంయాతేదివాకరే।సభార్యోఽపధిహాచైవతస్మిన్నేసహుతాశనే॥ రాత్రావతీతఃకాలశ్చేచ్చ్వస్సాయంతముపక్రమః। కారికా॥అథ యస్మిన్వివాహాగ్నిరుత్పన్నోహానితస్వతు యత్సాయం తతఆరభ్య వహ్నింపరిచరేత్స్వయమ్॥ఆత్మనోసంభవేపత్నీ పుత్రాదయఇతిస్థితిః

తా॥ వివాహమందు అక్షతారోపణ చేసినతరువాత వధూవరులుపరస్పరము హస్తములనుగ్రహించి హోమస్థానమునకు వెళ్ళవలయును. తనకు కుడిప్రక్కను వధువును కూర్చుండబెట్టవలయును రాత్రిగాని పగలుగాని యెప్పుడు వివాహమైతే అప్పుడె హోమమునుజేయవలయును. సప్తపదికానిది వివాహసిద్ధికాదుగానవెంటనే ప్రధానహోమమును జేయవలయును. సప్తపది అయినతరువాత వధువునకు పితృగోత్రమునుండి సాపిండ్యమునుండియు త్యాగముగలిగి భర్తయొక్క గోత్రముతో సాపిండ్యముగలుగును. ఆశౌచమున్నూ భర్తృజ్ఞాతుల సంబంధముగలిగియుండును ఒకఅగ్నియందేసమానతంత్రముగప్రధానప్రవేశహోమములుచేయవచ్చును. సామవేది లాజహోమమునుజేసినతరువాతను, యజుర్వేదసప్తపదికితరువాతను, ఋగ్వేది హోమము పూర్తియైనతరువాతను వధువును యెడమప్రక్కనుకూర్చుండ బెట్టవలయును: వివాహాగ్నియందే సూర్యాస్తమయానంతరము భార్యతోగూడినవాడై సాయమౌపాసనంజేయవలయును. రాత్రి కాలాతిక్రమణమయ్యేనేని మరునాడురాత్రి ఔపాసనారంభమును జేయవలయును. ఏదినమందు వివాహాగ్నిసంభవించినదో ఆ సాయంకాలమందు ఔపాసనారంభమునుచేసి యావజ్జీవమును జేయుచుండవలయును. తాను యెప్పుడైనను గ్రామాంతరమువెళ్ళినపుడు భార్యగాని కుమారుడుగాని శిష్యుడుగాని ఔపాసన చేయవలయును. మానగూడదు.

అథ రాత్రిభాగః

రాత్రింత్రిభాగాంకుర్వీత ద్వౌభాగౌపూర్వవాసరే॥అపరస్మింస్తృతీయస్స్యాద్వివాహేసూతకేఋతౌ॥మధ్యేఽగ్న్యాధానమిష్టం॥ చతుర్థమధ్యేప్యనలేపనష్టే సంధానముగ్న్యోస్త్వధలౌకికాగ్నౌ ॥ ఔపాసనాగ్న్యాగమనేపినష్టే వివాహహోమంవిధివచ్చకుర్యాత్॥వివాహౌపాసనాత్పూర్వంమనశాంతిమాగతః॥పరిణయాదికంకృత్వాహోమశేషసమాపయేత్।వివాహమధ్యేకన్యాఋతుమతీచేత ।ప్రజాపత్యానారాజాతే॥ వివాహహోమేప్రక్రాంతేకన్యాయదిరజస్వలా। త్రిరాత్రం

అథ దంపతినియమః

తత్రేదం సూత్రమ్॥ అక్షారలవణాశినౌ బ్రహ్మచారిణావలంకుర్వాణావధశ్శాయినౌ స్యాతామత ఊర్ధ్వం త్రిరాత్రం ద్వాదశరాత్రం సంవత్సరం వైక ఋషిర్జాయత ఇతి. తథా చ స్మృతిః॥ వివాహే దంపతీ స్యాతాం త్రిరాత్రం బ్రహ్మచారిణౌ । అలంకృతా వధూశ్చైవ సహశయ్యాసనాశనౌ । కారికా॥ వధ్వా సహైవ కర్తవ్యం నివాసశ్శ్వశురాలయే । చతుర్థరాత్రిమత్రైవ కేచిదేవం వదంతి హి ॥

తా॥ వివాహము మొదలు నాల్గుదినములవరకు వధూవరులు ఉప్పుకారము విడచి భుజింపవలయును. బ్రహ్మచారులుగానుండవలయును. భూమియందుపరుండవలయును. అలంకారములను ధరింపవలయును. ౩ దినములుగాని ౧౨ దినములుగాని ఒకసంవత్సరముగాని యిట్లుండవలయును. ఇట్లున్నయెడల వారికి పుట్టువాడు ఋషితుల్యుఁడగును. లేక వాడు ఋషియగును. నాల్గురోజులుమాత్రమె శ్వశురగృహమందు పూర్వోక్తనియమములని కొందరుచెప్పిరి.

అథ చతుర్థీహోమః

శ్లో॥ ఉత్తరాయాం పరస్యాం రాత్రౌ తు చతుర్థ్యాం కన్యకాపితా । కుర్వీత మంగళస్నానం భార్యయైవ సహ తస్య తు ॥ దంపతీ మంగళస్నాతౌ కన్యాం తాం వస్త్రధారణం । తాభ్యాం చ వాససీ దద్యాదింద్రాణీం సంపూజయేద్వధూ ॥ బలిదానం తతః కుర్యాచ్చతుర్థ్యాం యథాక్రమం । అనేన బలిదానేన ప్రీయంతాం మహదేవతాః॥ పితృవరస్య మాతే చ దద్యాద్వస్త్రాణి వై తతః॥ వరమాతుః కరే దద్యాద్వంశపాత్రం సుపూరితం। వంశదానమిదం పుణ్యం వంశ్యానాం వంశవర్ధనమ్ ॥ వంశస్య దీయతే దానమతశ్శాంతిం ప్రయచ్ఛ మే ॥ అస్మదాదీన్ సుహృద్బంధూన్ ముక్త్వా యాతి భవద్గృహమ్॥ మాతః బాలయా భావేన కన్యా మే పతివత్సలా మే కన్యా సమ్యాల్లిత్వా స్మాభిః పుణ్యమేతం చ జన్మనః । దీయతే తేసుతాయాద్య ప్రీతయే కమలాపతేః॥ కన్యాసుపాలితా వాభ్యాం మతిస్నేహం వపుత్రివత్। ఇదానీం తవ పుత్రాయ దత్తాస్నేహేన పాల్యతామ్ ॥

తా॥ వివాహముకాగానే నాల్గవదినమందు రాత్రియొక్క పరభాగమందు కన్యాపితలేచి తాను భార్యయున్నూ మంగళస్నానముచేసి అలంకృతులై వధూవరులకు నూతనవస్త్రములనిచ్చి ఇంద్రాణి (ఇంద్రునిభార్య) పూజచేసి బలిదానముచేసి

అథ సోమపదాః

శ్లో॥ జ్యేష్ఠశుక్లద్వితీయా చ హ్యాశ్వినే దశమీ సితా । చతుర్థీ ద్వాదశీ మాఘే ఏతాస్సోమపదాస్స్మృతాః॥ మృగకర్కటసంక్రాంతీ ద్వే తూదగ్దక్షిణాయనే । అథచైవ తులామేషే విషువే తే ప్రకీర్తితే ॥ చతుర్దశ్యాం యదా పర్వ ప్రాగస్తాద్భ్రశ్యతే రవేః। అనధ్యాయం ప్రకుర్వీత త్రయోదశ్యాంతు సర్వదా॥ ఆ సాయం ప్రాతరారభ్య త్రయోదశ్యనువర్తతే। అనధ్యాయో భవేత్తత్ర భూతే దర్శో భవేద్యది ॥ త్రయోదశ్యాం తు వై భూతస్త్రయోదశ్యాం భవేద్యది। వేదవిద్భిస్సమాఖ్యాతా సైవ సంఖ్యా చతుర్దశీ॥ అనధ్యాయేష్వధీయానాన్ దేవేంద్రః ప్రహరేద్ధ్రువం। తత్రా దండేన చ ద్రోహీ స్మృతా స్వర్గం నయాంతి హి ॥ మనుః॥ వేదోపకరణే చైవ స్వాధ్యాయే చైవ నైత్యికే । నానురోధోస్త్యనధ్యాయే హోమమంత్రేషు చైవ హి॥ నైత్యికే నాస్త్యనధ్యాయో బ్రహ్మసత్రం హి తత్ స్మృతం। బ్రహ్మాహుతిహుతం పుణ్యమనధ్యాయవషట్కృతమ్ ॥ వృద్ధిసామ్యతహే షూంష త్ర చతుఃపంచనాడికాః । షట్చతుస్త్రిస్సృభిస్స్యాయ మనధ్యాయేష్వనుక్రమాత్ ॥

తా॥ జ్యేష్ఠశుక్లద్వితీయ, అశ్వయుజశుక్లదశమి మాఘశుక్లమందు చవితి, ద్వాదశియు యివిసోమపదములనఁబడును. మకరసంక్రాంతికాలము ఉత్తరాయణం; కర్కాటకసంక్రాంతికాలము దక్షిణాయనము, తులాసంక్రాంతికాలమున్ను, మేషసంక్రాంతికాలమున్ను విషువత్పుణ్యకాలములు. చతుర్దశినాడు సాయంకాలము అస్తమానమునకుముందుపర్వకాలము సంభవించినయెడలఅనధ్యాయము త్రయోదశియందు ప్రాతఃకాలము మొదలు సాయంకాలమువఱకు త్రయోదశియుండినయెడల అనధ్యాయము. భూతతిథియందు దర్శసంభవించినయెడల అనధ్యాయము త్రయోదశియందు భూతతిథిసంభవించినయెడల అది సంఖ్యాచతుర్దశియనఁబడును. అనధ్యాయములందు చదువువానిని దేవేంద్రుఁడు దండించును. అట్టి దండనపొందువారు మృతినొందిన తరువాత స్వర్గమునొందఁజాలరు. మనువు చెప్పుచున్నాడు. ఉపాకరణమునకును, నిత్యస్వాధ్యాయనమునకును, హోమమంత్రములకును అనధ్యాయములేదు. నిత్యస్వాధ్యాయము బ్రహ్మసత్రమనఁబడును. దానికి విరామముగూడదుగాన అనధ్యాయం లేదు. అనధ్యాయములందు హోమమందు బ్రహ్మాహుతిహుతము పుణ్యము. బ్రహ్మమనఁగా, వేదము. దానితో హోమము పుణ్యము. అనధ్యాయమును నిర్ణయించు

చున్నాడు. ప్రాతఃకాలమునందు వృద్ధియందు మూఁడుఘటికలు, సామ్యమందు నాలుగుఘటికలు: క్షయమందు అయిదుఘటికలున్ను, సాయంకాలమందు వృద్ధియందు ఆఱుఘటికలున్ను, సామ్యమందునాలుగుఘటికలున్ను; క్షయమందు మూఁడు ఘటికలున్ను, వున్నయెడల అనధ్యాయములగును, అనఁగాప్రతిమాసమందును ఉభయాష్టములు: ఉభయచతుర్దశులు. ఉభయప్రతిపత్తులు పూర్ణిమ, అమావాస్య యివి అనధ్యాయములు. ఇందులో పూర్ణిమాదర్శలందు చెప్పనవసరములేదు. చతుర్దశులందును సందేహములేదు. మిగిలిన ప్రతిపత్తులు అష్టమీలు యెలాగుంటె అనధ్యాయములు అను విషయమును చెప్పుచున్నాడు. ప్రతిపత్తులందును అష్టములందును ప్రాతఃకాలమందు తిథివృద్ధియందు మూఁడుఘటికలున్ను. తిథిసామ్యమందునాలుగు ఘటికలున్ను, తిథిక్షయమందు అయిదుఘటికలున్ను; ప్రతిపత్తులుఅష్టములున్న యెడల అనధ్యాయములు సప్తమీత్రయోదశులందు సాయంకాలమందు తిథివృద్ధియందు ఆరుఘటికలున్ను. తిథి సామ్యమందు నాలుగుఘటికలున్ను, తిథిక్షయమందు మూఁడుఘటికలున్న అష్టమీ చతుర్దశులున్నయెడల అదినములుగూడా అనధ్యాయములు; ఈపక్షమందు అష్టమీ యందు రెండనధ్యాయములున్ను, పర్వములందు నాలుగనధ్యాయములున్ను తరుచుగా వచ్చును.

అథ ప్రదోషః

షష్ఠీచద్వాదశీచస్యా దర్ధరాత్రాదధోయది। నవనాడ్యస్తృతీయాచే త్ప్రదోషోమునిభిస్స్మృతః॥ యుగసప్తత్రయోదశ్యో వర్తంతేస్తమయాదధః । ప్రదోషంతత్రకుర్వీత ద్వ్యేకార్ధఘటికాసుచ ॥ యుగశ్చతుర్థీ । సప్తసప్తమీ ॥

తా॥ చవితి, సప్తమీ, త్రయోదశి ఇవి ప్రదోషములు. ఇందులో విశేషము తృతీయ, షష్ఠి, ద్వాదశి: ఇవి అర్ధరాత్రమునకు పూర్వముతొమ్మిది ఘటికలున్న యెడల ప్రదోషములగును, చవితి, సప్తమి: త్రయోదశి ఇవి అస్తమానమునకు పూర్వము ౨-౧-౦½ ఘటికలున్నయెడల ప్రదోషములు అనఁగా,చవితి ౨, సప్తమి ౧ త్రయోదశి ౦½, అర్ధఘటికయున్నయెడల ప్రదోషములు,

అథ గోదానమ్

గోదానంస్నాతకంచైవ సమావర్తనకంతథా॥చౌలోపనయనేచైవ నకుర్యాద్దక్షిణాయనే॥ మరీచిః॥ గోదానసుకృతంయస్య వివాహశ్చేదుపస్థితః। సూనుస్యాయనేపికుర్వీత గోదానంస్నాతకంచవై॥

కన్యాంపరియచ్ఛతి॥భుక్త్వాసముద్వహేత్కన్యాం సావిత్రీగ్రహణంయథా। గాంధర్వాసురయోశ్చైవం విధిరేషఉదాహృతః ॥

తా॥ బ్రాహ్మ్యాది వివాహచతుష్టయమందు రాత్రివివాహమగునేని ఉపోషముతోనుండిన వరునకు ఉపోషించియున్న కన్యాపితకన్యాదానమునుజేయవలయును పక్షాంతరము- రాత్రికన్యాదానమందు పగలు వరుఁడున్నూ, శ్వశురుండున్నూభుజించి సాయంకాలమందు తిరిగి స్నానముచేసిసంధ్యావందనముచేసికొనికన్యాదానముజరిగించవలయును ఉపనయనమందుభుజించి సావిత్రిని గ్రహించినట్లు వివాహమందు వరుఁడు భుజించి పాణిగ్రహణమునుజేయవలయును గాందర్వవివాహ మందున్ను అసురవివాహమందును యిట్లుగానే చేయవలెను.

అథ కన్యాదాతారః

శ్లో॥ పితా పితామహోభ్రాతా పితృవ్యో గోత్రిణోగురుః । మాతామహో మాతులోవా కన్యాదా బాంధవాఃక్రమాత్ ॥ పిత్రాదిదాతృభావేతుకన్యాకుర్యాత్స్వయంవరం। ఇత్యేవంకేచిదాచార్యా ఆహుర్మహతిసంకటే ॥

తా॥ కన్యాదానమునకుయోగ్యులు ౧ తండ్రి, ౨ తాత, ౩ భ్రాత ౪ పితృవ్యుఁడు: ౫ గోత్రజుఁడు. ౬ గురువు, ౭ మాతామహుఁడు: ౮ మాతులుఁడు పూర్వము వారులేనపుడు తరువాతవారుచేయవలెను- తండ్రిమొదలగు దాతలు యెవ్వరులేనియెడల స్వయంవరముచేయవలెనుఅనికొందరు చెప్పుచున్నారు

అథాన్యశాఖినే దానమ్

శ్లో॥ స్వశాఖీచేద్వరోనస్యాత్కన్యా సైమ్రదేయాతుకన్యకా। స్వగృహ్యోక్తవిధానేన దద్యాత్తాంపరశాఖినే॥పూజనేమధుపర్కేణ స్వశాఖావిధినావరమ్॥ఆకన్యాదానపర్యంతం పితాకుర్యాత్స్వశాఖయా। మధుపర్కస్తథావర్జ్యం కన్యాదానంవిశేషతః। కన్యాపితాసమాకుర్యాత్స్వశాఖోక్తవిధానతః । పరస్తాద్వరశాఖోక్తం శాఖాభేదేయథాక్రమమ్ ।

తా॥ తనశాఖీయుఁడు వరుఁడులేనపుడు పరశాఖీయునకుకన్యనివ్వవలయును కాని పాణిగ్రహణమువరకు తన సూత్రప్రకారముచేయవలెనుతరువాత ప్రధాన ప్రవేశహోమాదికమును వరసూత్రప్రకారము చేయవలెను

దన్యంకథంనై వాహికంతథా। సమావ్యాబ్దికమధ్యజ్య కృత్వాభ్యుదయికం తతః ॥ దేశకాలభయాద్వాపి సమాహితమనా భవేత్।నైవాహికంద్వితీయం కుర్యాత్సంకటే మహదాపది॥ సపిండనైనకుర్వీత మన్నెక గ్రామగా స్వపి చ । నైవ దేశాంతరే దోష స్స్వధాకారో భవేద్వ ॥

తా॥ నాందీ శ్రాద్ధమైనపుడును; ఆబ్దికమందును యుపవాసము జేయరాదు. చేసినయడల నరకమునొందును ఆబ్దికమువచ్చినపుడు నాందీశ్రాద్ధమునుజేయఁగూడదు. చేసినయడల శుభమునకు భంగముగలుగును. ఆబ్దికమునందుఅనఁగా వివాహ దీక్షలో ఆబ్దికమువచ్చులాగునయుండగా స్వతంత్రులై శుభమునుజేసినయడలయెల్లవుడు శుభములందేని అపమృత్యువునొందుదురు ముహూర్తముదూరముగా దొరకనపుడు ఆబ్దికము పెట్టి అభ్యంగస్నానముచేసి నాందీశ్రాద్ధముబెట్టి వివాహమును జేయవలయును. అతిసంకటముగలిగినపుడు దేశకాలవైపరీత్యశంకయాఆబ్దికముజరిపి అభ్యంగమునుజేసి నాందీశ్రాద్ధముబెట్టి వివాహమునుజేయవచ్చునని మునులుచెప్పిరి వివాహమత్యను యేకగ్రామమందు సపిండులు ఆబ్దికములను బెట్టఁగూడదు.దేశాంతరమందు దోషములేదు.

అథ వివాహాదూర్ధ్వం వర్జ్యానాహ

స్నానంసచేలం తిలమిశ్రితర్మ ప్రేతానుయానం కరకప్రదానం। అపూర్వతీర్థామరదర్శనంచ వివర్జయేన్మంగళతో౽బ్దమేకమ్ ॥ మాసషట్కం వివాహాది వ్రతచారం భోజనంచ । జీర్ణభాండాదినత్యాజ్యం గృహసమ్మార్జనం తథా ॥ ఊర్ధ్వం వివాహాత్పుత్రస్య తథాచ వ్రతబంధనాత్ । ఆత్మనో ముండనంచైవ వర్షంవార్ధకమేనచ ॥ సదద్యాత్కస్యచిత్కాన్యాం డా న్న త్రిపైరకశ్చయేత్ప్రియాత్। వృద్ధేరుపరికర్తవ్యం మాతాపిత్రోర్మృతేహని।పిండనిర్వాపణం కార్యం పితృవ్యాదే సపిండనమ్ ॥ మాతాపిత్రోర్నానుజ్ఞేతు వివాహాదిషుసర్వదా । తిలపిండాసుకతతరార్యా అన్యశ్రాద్ధే వర్జయేత్ ॥ స్మృత్యర్థసారే॥ మహాలయేగయాశ్రాద్ధే మాతాపిత్రోర్మృతే సి । కృతోద్వాహోపి కుర్వీత పిండనిర్వాపణం సుతః॥ సత్యవ్రతః॥ పిండదానం పరిత్యజ్య సంకల్పం కురుతేయది । సంతతేస్తు వినాశస్స్యాత్సంపదాంహరణం భవేత్ ॥ పిత్రోశ్రేవమృతాహే తు గయాయాంచమహాలయే । పిండనిర్వాపణం కుర్యాత్ కృతోద్వాహోపియస్సుతః ॥

నకుర్యాచ్ఛుభక్రియామ్।విధిర్భవేత్సపిండానాంనాపరేవాహయం విధిః। యావదాశౌచమారభ్య సపిండీకరణంభవేత్ ॥ వివాహాదీనిసర్వాణి శుభకర్మాణివర్జయేత్ ॥ మృతేపితరియస్యాథమృతాయాం వాపిమాతరి । నకుర్యాచ్ఛుభకర్మాణి వర్షంవార్ధమేవచ నతబంధంవివాహంచ నకుర్యాచ్ఛుభనంసుతః॥ వర్షాదర్వాక్ చైవ కృతేపి హి సపిండనే। మృతానాం వర్షమధ్యేతు శుభం యదిసమాచరేత్ । ఊనసంకృత్వా విమోకంచ శుభంకుర్యాత్ తత పురః ॥ మోక్షాఖ్యమకృత్వాతు యది సంవత్సరమధ్యే మంగళం తు శుభకుర్వీత వైధవ్యం మరణంధ్రువమ్। మాతాపిత్రోశ్చ ప్రథమ బ్రహ్మద్వాయది త్సవహోపి శు నకుర్యాత్ ॥ ఊనసంకుర్యాద్దిద్వా మోక్షాబ్దికం యావదర్థాచ్ఛుభంచేత్ ॥ వివాహాదిషుకుర్వీత యదా నవమాశీకటే । సపిండీకరణాదూర్ధ్వం మాసికాన్యపకృష్య చ కన్యాయా మాసికాలశ్చ దంర స్యాత్పిత్యపేత్యది ॥ తస్యోక్తాన్ప్రేసిదోషాస్మి తథా చైవాపనాయనే ॥

పితృమృతియందు సంవత్సరమున్నూ; మాతృమృతియందు ఆరుమాసములున్నూ శుభకర్మలును మంగళకర్మములున్ను చేయఁగూడదు. తండ్రికిసంవత్సరమున్నూ, తల్లికి ఆరుమాసములున్నూ. భార్యకు మూడుమాసములయిన్ను సోదరపుత్రులకు మాసము పదిహేనురోజులున్ను సపిండులకు మాసమున్ను ఆశౌచము. అనఁగా వీరు చనిపోయినతరువాత యింతకాలము పుత్రాదులకుఆశౌచముగనుక పుత్రాదులు శుభకర్మలుచేయ గూడదు అని భావము. దశాహానంతరముచెప్పఁబడినయాశౌచము శుభకర్మలకొరకేగాని యితరముగాదు సపిండీకరణమైనను యిట్టి ఆశౌచముండును సపిండీకరణము తరువాతశుభకర్మలుచేయవచ్చునని కొందరుచెప్పుదురుగాని అందరు వప్పుకొనరు వ్యాఘ్రపాదుఁడు చెప్పుచున్నాడు సపిండులలోపల ప్రేతకర్మచేయక (సమాప్తిచేయక) యుండగా శుభకర్మలు చేయఁగూడదు. సపిండీకరణమువరకు శుభములు చేయగూడదు. తల్లిదండ్రులుచనిపోయినతరువాత సంవత్సరములోపల వివాహముగాని ఉపనయనముగాని జేయఁగూడదు కొందరిమతము సంవత్సరము లోపల శుభకర్మలు అవశ్యకములయినయడల ఊనాబ్దికమున్నూ సంవత్సరవిమోకమున్నూ చేసి శుభకర్మలుచేయవలయును- సంవత్సరవిమోకము జేయక శుభకర్మలు జేసినయడల వధువునకు వైధవ్యము సంప్రాప్తించును. [సంవత్సరములోపలయుత్సవాదులున్న జేయగూడదు. ఇందుకు అపవాదము. వటువునకు ఉపనయన కాలాతిక్రమణమందున్నూ, కన్యకు వివాహ కాలాతిక్రమణమందున్నూ, వరునకు

కాలాతిక్రమణకష్టముగల్గినపుడున్ను, సపిండీకరణముతరువాత రాబోవుమాసికములను అపకర్షచేసాచరించి, వివాహోపనయనములను జేయవలయును. దోషములేదు. అనఁగా అతిసంకటమందు దోషములేదని భావము.

అథ వివాహాదిషుసూతకోత్పత్తి

చౌలేచైవోపనయనే సప్తాహే చమహామఖే । త్రిపక్షైకవింశత్యాం ప్రారంభేనాస్తిసూతకమ్॥ తథాచ ॥ ఏకవింశత్యహర్యజ్ఞే వివాహేదశవాసరాః। త్రిషట్ చౌలోపనయయోర్నాందీశ్రాద్ధంపురోదినే॥ ప్రారంభోవరణంయజ్ఞే సంకల్పోవ్రతసత్రయోః। నాందీశ్రాద్ధంవివాహాదౌ శ్రాద్ధేపాకపరిక్రియా॥ వ్రతయజ్ఞవివాహేషు శ్రాద్ధే హోమే జపార్చనే ఆరబ్ధేసూతకంనస్యాదనారబ్ధేతుసూతకమ్॥ ప్రారంభాదూర్ధ్వమాశౌచే వివాహఃకార్యఏవతు! వ్రతాదౌపూజనేచైవ ప్రారంభేనాస్తిసూతకమ్॥ వృద్ధశౌనకః॥ ఋత్విజాందీక్షితానాంచ యజ్ఞీయంకర్మకుర్వతాం । కర్మణిక్రియామాణేతు మధ్యేచేత్సూతకంభవేత్॥ యావత్కర్మసమాప్తిస్స్యాత్తావన్నాస్తిసూతకం। వినాపైతృకమన్యేషు కర్మస్వాశౌచమిష్యతే ॥ విశ్వరూపే ॥ వివాహాదౌ ప్రవృత్తైచేత్సూతకేసతిచాంతరా। పూర్వసంకల్పితంద్రవ్యం దీయమానంనదుష్యతి॥ వివాహోత్సవయజ్ఞేషు త్వంతరామృతసూతకే । శేషమన్నం పరైర్దేయం దాతృభోక్తృశ్చనస్పృశేత్ ॥

తా॥ చౌలమునకు ౩ మూఁడురోజులుముందున్ను ఉపనయనమునకు ౬ దినములు ముందున్ను, వివాహమునకు ౧౦ పదిదినములు ముందున్ను:యజ్ఞమునకు ౨౧ యిరువదియొకదినములుముందున్ను నాందీశ్రాద్ధమును జేయవలయును నాందీశ్రాద్ధము అయినతరువాత ఆశౌచమువచ్చినను కర్మలనుచేయవచ్చును.ఆశౌచములేదు. అనఁగా కర్మారంభముతరువాత ఆశౌచములేదు అని భావము. కర్మారంభము యజ్ఞములందు ఋత్విగ్వరణము వ్రతములందును, సత్రములందును సంకల్పము వివాహోపనయనములందు నాందీశ్రాద్ధము శ్రాద్ధములందు పాకారంభము అయివున్నది. కాబట్టి వ్రతములందున్ను, యజ్ఞములందున్ను వివాహాదులందున్ను శ్రాద్ధములందున్ను హోమములందున్ను, పూజయందున్ను ఆరంభముతరువాత ఆశౌచములేదు. ఆరంభముకానంతలో ఆశౌచము గల్గును వివాహమందు ఆరంభముతరువాత ఆశౌచమువచ్చినను వివాహముచేయవచ్చును ఋత్వి

క్కులకున్ను, యజమానునకున్ను కర్మ సమాప్తివరకు ఆశౌచములేదు. శ్రాద్ధమందున్ను ఆరంభానంతరము ఆశౌచములేదు. ఇతరకర్మలందు ఆశౌచముసంభవించును. వివాహాదులందు ఆశౌచముగల్గినపుడు పూర్వము సంకల్పము జేయఁబడిన ద్రవ్యమునకు ఆశౌచములేదుగనుక దానిని యుపయోగపర్చవచ్చును. ఇట్లుగాక యజ్ఞములందు యుత్సవములందు పూర్వసంకల్పితముఅయినద్రవ్యమునుయితరులవల్ల వినియోగముజేయించవచ్చును అనఁగా శ్రాద్ధమందు ఆరంభానంతరము ఆశౌచము కర్తకును భోక్తలకున్నులేదు వివాహమందు వధూవరులకులేదు యజ్ఞములందు యజమానునకులేదు. గాని యితరులకు వానిబంధువులకువున్నది గాన ఆపదార్థమును జ్ఞాతులుగానివారిచేత యుపయోగముచేయించవలెనుఉత్సవాదులలోనుయితరులవల్ల యుపయోగము చేయించవచ్చును అని భావము

అథ వివాహే నియమానాహ

గర్గః శ్లో। నాందీశ్రాద్ధేకృతేచైవ యావన్మాతృవిసర్జనం।దర్శశ్రాద్ధంక్షయశ్రాద్ధం స్నానంశీతోదకేనచ ॥ అపసవ్యంస్వధాకారం నిత్యశ్రాద్ధంతథైవచ।బ్రహ్మయజ్ఞంచాధ్యయనంనదీసీమాతిపాతనం ఉపవాసవ్రతంచైవ శ్రాద్ధభోజనమేవచ।నైవకుర్యుస్సపిండాశ్చ మంటపోద్వాసనావధి । మంటపోద్వాసనాత్పూర్వం నాందీశ్రాద్ధేకృతే యది । యేకుర్వంతినరామోహాదపమృత్యుంవ్రజంతితే ॥

తా॥ వివాహమునకు నాందీశ్రాద్ధమును జేసినదిమొదలు దేవతావిసర్జనము పర్యంతము దర్శశ్రాద్ధమును: ఆబ్దికమును, శీతోదకస్నానమును. అపసవ్యమును, స్వధాకారమును, నిత్యశ్రాద్ధమును: బ్రహ్మయజ్ఞము,అధ్యయనమును:నదినిదాటుటయును, సీమోల్లంఘనమును, [పొలిమేరదాటుట] ఉపవాసవ్రతమును, శ్రాద్ధభోజనమును జేయఁగూడదు సపిండులున్ను జేయఁగూడదు చేసినయడల అపమృత్యువును బొందుదురు

అథ వివాహేచోపనయనే శ్రాద్ధప్రాప్తౌ

శ్లో॥ నాందీశ్రాద్ధేకృతేచైవ పిత్రోశ్శ్రాద్ధేకృతేపిచ। మోహాదుపవసేద్యస్తు నరకంప్రతిపద్యతే॥పిత్రోఃప్రత్యాబ్దికేప్రాప్తేనాందీశ్రాద్ధంనకారయేత్ । యదిమోహాద్ద్విజఃకుర్యాన్మాంగల్యమశుభంభవేత్॥నివర్తయంతి మాంగల్యం స్వేచ్ఛయా మందబుద్ధయః ॥మాంగల్యవిముఖాస్సర్వే దపమృత్యుంవ్రజంతితే ॥ ముహూర్తేంసలగ్నే

చాదా ॥ ఏకోదరప్రసూతానా మేకస్మిన్నేనవత్సరే । నస్యాత్త్రియం మంగళానాం వివాహశ్చోపనాయనమ్ ॥ చకారాచ్చౌలమ్ ॥ ఏకోదరప్రసూతానాం వివాహశ్చోపనాయనం। చౌలకర్మతథా చేతి మంగలత్రియముచ్యతే ॥ ఏకస్మిన్నంటపేప్యేకో ఏకురాత్స్మంగళత్రియం। యదిభిన్నోదరాణాంస్యాత్సమాప్త్యైకంపునర్భవేత్ ॥ భిన్నోదరాణా మేకస్మి న్నకుర్యాన్మంటపేసితా। సమ కస్య మంగళంచైకం పునఃకుర్యాచ్చ నాందికమ్ ॥ స్మృత్యంతరే ॥ ఉద్వాహ్యపుత్రీం నసితా విదధ్యాత్పుత్రత్యంతరస్యోద్వహనం కదాచిత్ ॥ యావచ్చతుర్థీదిన మంగళస్య సమాపనంతావదసౌవిదధ్యాత్ ॥ పుత్రీపరిణయా దూర్ధ్వం యావద్దినచతుష్టయం । పుత్ర్యంతరస్య కుర్వీత నోద్వాహవిధిసూరయః ॥ పుత్రిస్యాత్ప్యుపలక్షణమిదమ్ ॥

తా॥ బదులువివాహములు చేయఁగూడదు. ఒకసంవత్సరమందు (లేకయొక కాలమందు) ఇద్దరుకుమార్తెలకు వివాహముచేయఁగూడదు. ఏకోదరులకు యిద్దరికి వివాహము; ఉపనయనముయొక్క కాలమందు చేయగూడదు. ఏకోదరులనుయిద్దరు కన్యలను యేకోదరులకు యిద్దరికీయివ్వగూడదు. ఒకతల్లికిపుట్టినవారికిఒకసంవత్సరమందు వివాహముచేయగూడదు. అలాచేసినయడలఅందులో యొకకన్యవిధవయగును. ఇద్దరు ఏకోదరులైనకన్యలను యిద్దరుఏకోదరులైనపురుషులకుయిచ్చినయడలకులనాశనమగును. ఒకసంవత్సరమందు యిద్దరికియేకోదరులకువివాహముచేసినయడలఅందులో యొకతె విధవయగును. నద్యంతరనుందుగాని పర్వతాంతరమందుగానియిద్దరికి యొకసంవత్సరమందు చేయవచ్చును. వివాహాన౦తరము యుపనయనముచేయఁగూడదు. ఇద్దరుకుమారులకు యొకసంవత్సరమందు వివాహముకూడదు- కుమారుని వివాహముతరువాత ఆఱుమాసములవఱకు కూతురువివాహము చేయగూడదు. జ్యోతిశ్శాస్త్రమందుయిట్లున్నది. కుమారుని వివాహానంతరము ఆఱుమాసములవరకు కుమార్తెవివాహముచేయఁగూడదు. ముందుగా తనకుమార్తెను అత్తవారియింటికిపంపి తరువాత కోడలును తనయింటికి తెచ్చుకొనవలయును. గాని కుమార్తెనుపంపక కోడలును తీసుకొనిరాకూడదు. ఏకోదరులకు వివాహముగాని యుపనయనములుగాని ఒకసంవత్సరమందు మూఁడుశుభములుచేయకూడదు. చౌలము యుపనయనము వివాహము యీమూడునూచేయఁ గూడదుఅనగా. మూఁడుశుభములు జేయగూడదు. చౌలముగూడా శుభకర్మయే. ఇదిగాక యొక మంటపమందు యొకఁడు మూఁడు శుభకార్యములను జేయఁగూడదు. భిన్నోదరులైనయడల యొక శుభము

కివ్వవచ్చునని శాస్త్రమున్న దిగాని కలియుగమందుప్రధానహోమముతరువాతయేప్రకారమందును పునర్వివాహము స్త్రీకిగూడదు. వివాహము నిశ్చితమైనతరువాత తమ సగోత్రులలో యెవ్వఁడైననూ మృతుఁడగునేని వివాహముచేయఁగూడదు. చేసిన యడల వధువు వైదవ్యమొందును. లేక తమవారికి మృతిసంభవించును. అందును వధూవరుల తండ్రిగాని, తల్లిగాని, పితృవ్యుఁడుగాని సోదరుఁడుగాని చనిపోయిన యడల అసలు చేయఁగూడదు. గొప్పవిఘ్నము- తమవారు ముఖ్యులు అనఁగా తండ్రి, తల్లి, తాత: మాతామహుఁడు, మాతామహి. పితృవ్యుఁడు, వానిభార్య; కుమారుఁడు, సోదరుఁడు: సోదరి, వీరు చనిపోనపుడు కేవలము ప్రతికూలము అన్యులు అనఁగా సపిండులు మృతినొందిననూ చేయఁగూడదని కొందరుఅందురు కావిఅది యుక్తముగాదు. ఈప్రతికూలమందును, ముసలివాడు చనిపోయినపుడును అంతకుముందు చాలాకాలమునుంచి వ్యాధితోనుండువాడు చనిపోయినపుడును, దూరదేశమందు చనిపోయినపుడును దోషములేదు- కొందరు పైప్రతికూలమందు శాంతిచేసి వివాహముచేయవచ్చునన్నారు మరికొందరు వివాహము మానివేయమన్నారు.

అథ ప్రతికూలే వజ్యకాలనిర్ణయమహ

పితుర్మాతుశ్చ పత్న్యాశ్చ నమధ్యమథాంతం థథకిమ్ । సుతభ్రాతోః స్వార్థమాసమన్యేషా మ్మాసనమ్మితమ్ ॥ తదన్తరా న్నిక్కృత్వా యథోక్తవిధినాతతః । పునశ్చైవాథవా గ్దానం కృత్వా ... విధీయతే ॥ ప్రతికూలేసపిండానాం మాసమేకం ... కృత్వా విధానేన తతోలగ్నంవిధీయతే ... వల్యేవ్యనయోగినా । ... గణేశస్యపూజాం కృత్వా ... శ్రియంవిష్ణు తథా గౌరీ మృత్యుంజయ ... ॥ ... పాత్రయేద్బ్రాహ్మ ... సృతమ్ ॥ ... బ్రాహ్మణాః ... యేజపమ్ । ఏతేషాం ప్రతిమాః పూజ్య ... గ్రహాః సతతః ॥ శాంత్యుక్తవిధినాకుర్యాత్ ... ఫ్చరు ... హోమః ... యథావిధి ॥ తతో ... మష్టోత్తరం హుత్వా ... హోమశేషం సమాప్యేత్ ॥ కలశస్థోదకేనేవ సించేయుర్దంపతీచతౌ । ఆచార్యం పూజయేద్భక్త్యా వస్త్రాలంకారభూషణైః ... గోదద్యాద ... దత్వా ... భోజయేదథ । ప్రతికూలవిధిః ప్రోక్త ఇత్యేవ మూచుర్ప్య సూరిభిః

అకృత్వాశాంతికంయస్తునిషిద్ధేనతిదాతుజే ॥ యఃకరోతిశుభంగర్వా ద్వోఘ్నస్తస్యపదేపదే ॥

తా॥ వివాహమునకు నిశ్చితమైనతరువాత తండ్రి మృతినొందినయెడలసంవత్సరమున్నూ, తల్లిమృతికి ఆరుమాసములున్నూ: భార్యమృతికిమూఁడుమాసములున్నూ, కుమారుఁడు సోదరుఁడు మృతినొందిన సలభైఅయిదుదినములున్నూ, ఆగి తరువాత యథోక్తశాంతిజేసి తిరిగి వాగ్దానము నిశ్చితముచేసి సుముహూర్తనిశ్చయించి వివాహముచేయవలయును. సపిండులుమృతినొందినయెడల ఒకమాసముతరువాత శాంతిజేసి వివాహముచేయవలయును. శాంతిని యాజ్ఞవల్క్యమహాయోగిచెప్పుచున్నాడు. ముందు విఘ్నేశ్వరునిపూజించవలయును. తరువాతలక్ష్మిని. విష్ణువును, గౌరీదేవిని శంకరుని పూజించవలెను. మృత్యువును బూజించవలెను. వారివారిమంత్రములతో బూజించి ప్రార్థించవలయును, బ్రాహ్మణులచేతవారివారి మంత్రములను పదివేలుగాని వేయిగాని జపముచేయించవలయును. వారివారి ప్రతిమలను బూజించవలయును: నవగ్రహపూజచేయవలయును కలశస్థాపనమొదలగు శాంతి కల్పముప్రకారము మంటపారాధనచేయవలయును. సమిత్తులతోను చరువుతోను హోమముచేయవలయును. తరువాత వ్యాహృతిమంత్రములతో ౧౦౦ హోమములు చేయవలయును స్విష్టకృద్ధోమముచేసి హోమమును సమాప్తి చేయవలయును కలశోదకముతో దంపతులకు మార్జనచేయవలయును. ఆచార్యుని ఋత్విక్కులను వస్త్రాలంకారములతో బూజించవలయును బ్రాహ్మణసమారాధన చేయవలెను ఇట్లుగా ప్రతికూలముజరిగినపుడు శాంతినిజేయవలెను ఇట్టిశాంతిని జేయక వివాహము జరిగించినయెడల వారికి మాటిమాటికి విఘ్నములుగలుగుచుండును

అథ పితరిమృతే శుభకర్మనిషేధః

మృతేతాతేజనన్యాంచ వర్షంవహార్ఘమేవచ। నకుర్యాచ్ఛుభకర్మాణి కులధర్మాతథైవచ ॥ పితురబ్దమశౌచంస్యాత్తన్మాత మాసత్రయంతుభార్యాయా సదర్ధం భ్రాతృపుత్రయోః॥ అన్యేషాంతుసపిండానాం మాసమేకముదాహృతమ్। ఉక్తకాలావధిర్యావత్తావన్నేవశుభక్రియా ॥ దశాహానంతరంప్రోక్తమాశౌచంయద్విజన్మనామ్। శుభార్థమేవజానీయాత్ర్యాతేవిహీనసపిండనే। శుభకర్మాణికార్యాణినివృత్తేసూతకేహితు॥ ఇత్యుక్తంతత్సపిండాంతేకేచిన్నేచ్ఛంతిమానవాః॥ ప్రైతృఘ్రపాదః॥ ప్రేతక్రియానిర్వర్త్య

తా॥ వివాహమైనతరువాత సంవత్సరమువరకు సచేలస్నానమును, తిలలతో తర్పణాదికమును, శవానుగమనమును, కరకదానమును, నూతనతీర్థగమనమును, నూతనాదేవతాయాత్రయునుజేయఁగూడదు. వివాహముతరువాతఆరుమాసములవరకు వ్రతముల నారంభించఁగూడదు జీర్ణములైన కుండలను విసర్జించగూడదు. గృహమును తుడువకూడదు. పుత్రులయుపనయనమునందును వివాహమందును సంవత్సరముగాని ఆఱుమాసములుగాని క్షౌరముకూడదు. లేక ఉపనయనమందుఆరుమాసములున్ను, వివాహమందు సంవత్సరమున్ను క్షౌరముకూడదు. కరకదానము చేయఁకూడదు. పిండదానముఁజేయఁకూడదు. తిలలతో పితృపూజచేయఁకూడదు. కరకప్రదానమనఁగా కమండలదానము. అనఁగా ఉదకుంభశ్రాద్ధము. ఈయుదకుంభశ్రాద్ధమును వైశాఖశుక్లతృతీయయందు చేయుమనివిధియున్నది. అదిచేయకూడదు మరియొకఅర్థము కరకక్కాయలు. శుభకర్మలు అనఁగా వివాహోపనయనములు తరువాత తల్లిదండ్రులఆబ్దికములు సంభవించినయెడల పిండదానము జేయవలయును పితృవ్యాదిశ్రాద్ధములందు పిండప్రదానముజేయఁకూడదు. మాతాపితరుల ఆబ్దికములందు సర్వదా పిండదానముచేయవలెను. కారుణ్యశ్రాద్ధములందుకూడదు. మాతామహశ్రాద్ధమందునుకూడదు, మహాలయమందును, గయయందును, తల్లిదండ్రుల ఆబ్దికమునందును వివాహముజేసియున్నను పిండప్రదానముజేయవలయును. పిండదానమువదలి సంకల్పవిధానముగా జేసినయెడల సంతతినశించును సంపత్తులొలగును

ఏకోదరవివాహాది ।

శ్లో॥ ప్రత్యుద్వాహోనైవకార్యో నైకస్మైదుహితృద్వయం। నచైకజన్యయోఃపుంసో ర్ద్వివాహంచోపనాయనమ్॥ ఏకజన్యేతకేసే ద్వేపుత్రయోర్హైకజన్యయోః॥ కన్యేద్వేతునచైకస్మైప్రదద్యాత్తు కదాచన ॥ ఏకమాతృప్రసూతానా మేకస్మిన్వత్సరేఘనః॥ వనైవకుర్వీత వదంతిమునయోన్యథా॥ వివాహస్త్వేకజన్యానామేకస్మిన్నుదయేకులే । నాశంకరోత్యేకవర్షే స్యాదేకావిధవాభవేత్ ॥ ఏకోదరీకరతలగ్రహణం యదిస్యాద్దేకోదరోత్థనరయోః కులనాశనంచ । ఏకాబ్దికేతువిధవాభవతీతికన్యాద్యంతశేతుశుభదంపృథుశైలరోధే॥ నమండనాన్ముండనమూర్ధ్వమిష్టం నపుత్రయోర్మండనమేకనష్టే। నపుంవివాహోర్ధ్వమృతుతత్రమాసివివాహకార్యం యదిమాతుశ్చకుర్యాత్॥జ్యోతిశ్శాస్త్రే॥ ఊర్ధ్వంవివాహాత్తనయస్యనైవకార్యోవివాహోదుహితుస్సమూర్ధం। అప్రాప్యకన్యాంశ్వశురాలయంతువధూప్రవేశస్స్వగృహే।

హుతిసూరతయః ॥ వ్రతబంధనమేకస్య తత్రైకస్యవివాహకం ।
ఏకస్మిన్న పివాన్యస్మిన్ దినేకుర్యాత్తు వైపితా॥ మధ్యే చేద్వ్రతబంధస్య
వివాహోయది వాభవేత్॥ అలాభేసుముహూర్తస్య కన్యాయావాసు
తస్యవా॥ కన్యావివాహమధ్యే చేద్వివాహస్స్యాత్తు సతస్యతు॥ పిత్రైవతు
ఋగ్ సర్వాదితిర్కైశ్చిదుదీరితం ॥ (ఏకలగ్నే తుభిన్నానాం శంవగోత్ర
నువిశేషతే। ఏకోదరజయోరేవ పుత్రీపుత్రికయోర్భవేత్ ॥) ఇత్థం
భేదేవ్యదా తత్రికథంస్యాన్మాతృపూజనమ్॥నాందీశ్రాద్ధం భవేదేకం
స్వస్తివాచనపూర్వకమ్॥ ఏకవనతుకర్తా స్యాద్దనకేష్వపికర్మసు।
అష్టవర్గాభవేదేకస్సంకల్పస్తుపృథక్పృథక్॥గణశః క్రియమాణానాం
యుగపన్మాతృపూజనమ్। నాందీశ్రాద్ధం భవేదేకం హోమమంత్రాః
పృథక్పృథక్ ॥

తా॥ ఇద్దరికిసమయమందు యేకోదరులకు యిద్దరికి వివాహముయేకసంవ
త్సరమందు చేయవలసినయడల నదికి యిరువైపులను యిద్దరికి చేయవలయును.
ఇద్దరిలో యేకలగ్నదోషములేదు. కొందరు సంకటమందుసంవత్సరభేదమందు
యిద్దరికి జేయవచ్చునని. వకడు కుమారుని యుపనయనముచేసి మూడురోజులలో
పల కుమార్తెకు వివాహమునుజేయగూడదు ఒకడు కుమారునకు వివాహము,
ఒకకుమారునకు యుపనయనమున్ను దినాంతరమందు చేయవచ్చును, ఇలాగే
సుముహూర్తము దొరకనపుడు ఉపనయనములోపల వివాహమునుచేయవచ్చును.
అనగాయితరముహూర్తముదొరకనపుడు కుమార్తెవివాహమును కుమారుని యుప
నయనములోపల చేయవచ్చును ఉపనయనములోపల మఱియొకకుమారుని వివాహ
మును జేయవచ్చును. కుమార్తెవివాహములోపల కుమారునివివాహమును జేయవ
చ్చును. సోదరులకు కన్యాపుత్రులకు యేకలగ్నమందైనను భిన్నాంశములందు
వివాహములు చేయవచ్చును. ఇట్టివివాహములందు అనగా యేకలగ్నమందుభిన్నాం
శలలోజరుగు వివాహములందు మాతృపూజయొకటియేచాలును. నాందీశ్రాద్ధమును
యొకటియే చేయవలయును- స్వస్తివాచనమును యొకటియే చేయవలయును. అష్ట
వర్గమును యొకటియే చేయవలయును- సంకల్పమాత్రము వేరువేరుగా చేయవల
యును. హోమమంత్రములు వేరువేరుగా చెప్పవలయును.

అథ మండపోపరి ముండనం సంహితాసారావల్యామ్

శ్లో॥ చౌలంముండనమేవోక్తం వర్జయేద్వరణాత్పరం। ఋతు
త్రియంపునర్న్యాస న్నకుర్యాల్లఘుమంగళమ్ ॥ కులేఋతుత్రయా

పగలు చేయగూడదు. మతాంతరము ౫,౭,౯ దివములలో శుభతిథివారనక్షత్ర
లగ్నములందు చేయవలయును- పదహారుదాటితే ౨,౪,౬,౮,౧౦ మాసములలో
శ్రేష్ఠము. సంవత్సరములలో ౨,౪ సంవత్సరములుమంచివికావు. ౫ అయిదవ
సంవత్సరము ముఖ్యము. ప్రవేశము మూడువిధములు. ౧ వధూప్రవేశము;
౨ యాత్రకువెళ్ళినరాజు తిరిగి గృహప్రవేశము, ౩ నూతనగృహప్రవేశము. ఇం
దులో ౧ వధూప్రవేశము పగలుచేయగూడదు. ౨ రాజప్రవేశము రాత్రిగూడదు,
౩ నూతనగృహప్రవేశము రాత్రిగాని పగలుగాని చేయవచ్చును.

అథ దేవతోత్థాపనమ్

శ్లో॥ సమే చ దివసే కుర్యాద్దేవతోత్థాపనం బుధః॥ షష్ఠే చ విష
మే నేష్ట స్త్యక్త్వా పంచమసప్తమౌ॥ పరిత్రిప్తాదిసమారభ్య షోడశాహా
చ్చమధ్యతః॥ మంటపోద్వాసనం కుర్యాదుద్వాహే చ వ్రతే దశ॥ ఇతి
ఇతి, ఉపనయనే, దశాహాన్మధ్య ఇత్యర్థః॥ వంశోదానంవినా యస్తు మంట
పోద్వాసనం యది । అజ్ఞానాత్కురుతే మూఢో దంపత్యోః క్షయ
ఆయుషః ॥

తా॥ ఉపనయనముతరువాత పరదినములలోపలను, వివాహముతరువాత ౧౬
పదారుదినములలోపలను మంటపోద్వాసన[దేవతోద్వాసన]చేయవలయును. సమసం
ఖ్యలో ఆఱవదినమందును, విషమసంఖ్యలో ౫, ౭ అయిదు యేడు విడిచిమిగిలిన
దినములలోను జేయవలయును. మంటపోద్వాసనమందు వంశదానము(మూసివాయ
నము) నుచేసి జేయవలయును అలావంశదానమునుజేయక మంటపోద్వాసన చేసిన
యెడల దంపతులకు ఆయువు నశించును.

అథ వివాహాబ్దే ఆషాఢే భర్తృగృహవాసనిషేధః

శ్లో॥ ఉద్వాహాత్ప్రథమేపుష్యే ఆషాఢే చాధిమాసకే । నచ
భర్తృగృహేవాసశ్చైత్రే తాతగృహే తథా ॥ నిబంధే॥ వివాహాత్ప్ర
థమే వర్షే ఆషాఢే చాధిమాసకే నైవ భర్తృగృహే వాసశ్చైత్రే తా
తగృహే తథా॥ మూసేథి శేషాన్ హరిప్రసుప్తే ద్వితీయన రైప్రతిశు(క
షాఢే ॥ నవోఢజాయాః నకరోచమందిరం పశుప్రనష్టం పునశాశ్రి
యంతి॥ ఆషాఢే చాధిమాసే చ పుష్యే చైవతు మూఢయోః॥ నస్వాభ
ర్తుఃపితుర్గేహే చైత్రే తాతగృహే తథా ॥

తా॥ వివాహము అయిన సంవత్సరములో పుష్యమాసమందును, ఆషాఢ
మందును, అధికమాసమందును వధువు భర్తృగృహమందుండగూడదు. చైత్ర

మాసమందు తండ్రియింట నుండఁగూడదు. రెండవసంవత్సరమందును, గురుశుక్ర మౌఢ్యములందును, భర్తృగృహమందు నివాసముగూడదు. శుక్రునకు యెదురుగా భర్తృగృహమునకు వెళ్ళగూడదు. ఈ మూఁడుదోషములు చాలా నష్టకరములు. పశువులు నశించును.

వాగ్దానాదుపరిప రేమృతే

శ్లో॥ స్మృత్యర్థసారే॥ వరే దేశాంతరగతే త్రీన్ఋతూన్ సంప్రతీక్ష్యవై। కన్యాన్యస్మైప్రదాతవ్యా వాగ్దానే తు కృతే సతి। పంచత్వం చేద్వ్రజేద్వాపి వాగ్దానేయదవైకృతే॥ కన్యాన్యస్మై ప్రదాతవ్యా యతః సప్తపదాత్పురా॥ కృతే సప్త పదే భర్తుర్వియోగో యది జాయతే । నదేయా పునరన్యస్మై కలౌకన్యా మనీషిభిః॥ అథప్రతికూలమ్॥ స్మృతిచంద్రికాయాం॥ కృతే వాఙ్నిశ్చయే పిస్యాత్ స్మృత్యర్థం తుల్యగోత్రిణామ్॥ తదానమంగళంకార్యం నారీవైధవ్యదం ధ్రువమ్॥ భృగుః॥ వాగ్దానానంతరం యత్ర కులయోః కస్యచిన్మృతిః। తదోద్వాహో నైవ కార్యః స్వ పక్షక్షయదో యతః॥ వృద్ధశౌనకః॥ వరవధ్వోః పితామాతా పితృవ్యశ్చ సహోదరః। ఏతేషాం ప్రతికూలం చ మహావిఘ్నప్రదం ధ్రువమ్॥ పితా పితామహశ్చైవ మాతా చైవ పితామహీ । పితృవ్యస్త్రీసుతో భ్రాతా భగినీ చ వివాహితా॥ ఏభిరేవ విపన్నైశ్చ ప్రతికూలం బుధైః స్మృతమ్॥ అన్యైరపి విపన్నైస్తు కేచిదూచుర్న తద్భవేత్॥ మాండవ్యః॥ వరవధ్వోః పితా భ్రాతా హ్యుపనీతస్తు సోదరః। పితృవ్యస్తాదృశశ్చైవ పితామహః పితామహీ। ఏషామన్యతమః కశ్చిన్మృతో భవతి మానుషః। కృతే వాఙ్నిశ్చయే పుంసాం ప్రతికూలం ప్రజాయతే ॥ దీర్ఘరోగాభిభూతస్య దూరదేశస్థితస్యచ ॥ మృతేతి వయసశ్చైవ ప్రతికూలం నవిద్యతే॥ ప్రతికూలేతు సంజాతే వివాహం నైవ కారయేత్ । ప్రతికూలేపి కేష్వాపి హ్యుః కర్తవ్యశ్శాంతిపూర్వకమ్ ॥

తా॥ కన్యను యిచ్చెదనని వాగ్దానముచేసినతరువాత వరుఁడు దేశాంతరగతుఁడైనయడల ఆరుమాసములవరకుచూచి మరియొకనికి యివ్వవలయును. ఇట్లుగానే వాగ్దానానంతరము వరుఁడు మృతుఁడయ్యెనేని అన్యునకివ్వవలయును. వివాహమైనను ప్రధానహోమమునకుముందు వరుఁడు మృతుఁడైనయడల అన్యునకివ్వవలయును ప్రధానహోమముతరువాత భర్త చనిపోయినయడల పూర్వయుగములందు అన్యున

తరువాత మరియొకటి చేయవచ్చును- వకడు (తండ్రి) భిన్నోదరులకున్ను యొక మంటపమందు యేకకాలమందు మూఁడుకార్యములు చేయఁకూడదు- చేయవలసిన అవసరమైనయడల యొకటిచేసి సమాప్తిజేసి (దేవతావిసర్జనముచేసి) తిరిగి నాంది శ్రాద్ధముజేసి మరియొకశుభమును జేయవలయును- స్మృత్యంతరము కుమార్తెవివాహముచేసి నాలుగురోజులుగానిది మరియొకకుమార్తెవివాహము చేయఁకూడదు, కుమారులకున్ను కుమార్తె కుమారులకున్ను యిదియెప్రకారము వివాహదీక్షసమాప్తిగానిది మరియొకటి చేయకూడదు.

అథ యమలవిషయే

జ్యోతిః॥ శ్లో॥ ప్రతాంతం జాతకర్మాది యమజాతకుమారయోః పృథక్ జ్యేష్ఠక్రమేణైవ నిత్యకార్మాణి కారయేత్॥ ఏకవేద్యాప్యేకలగ్నే ఏకబ్రాహ్మణం కుర్యాత్ప్రణం ఏకనాందీముఖం కుర్యాద్ దగ్నికార్యం పృథక్ పృథక్॥ జ్యోతిః॥ ఏకస్మిన్వత్సరే చైక వాసరే మంటపేపిచ ॥ కర్తవ్యం మంగళం స్వసోర్భ్రాత్రోర్యమళజాతయోః ॥

తా॥ యమళజాతులు అనఁగా కవలపిల్లలు అనఁగా యొకతల్లికే వకగర్భమందేజనించిన యిద్దరుపిల్లలు. వీరికి జాతకర్మ మొదలు యుపనయనముపరకున్ను యిద్దరికి వక్కకాలమందె వేరుగాజేయవలెను. అందు జ్యేష్ఠక్రమముగా చేయవలయును. వేదికయొకటి. యేకలగ్నమందు బ్రాహ్మయొకఁడు నాందియొకటి. అంకురార్పణముయొకటి. అనఁగా కూర్చుండబెట్టుకొని వకనికివలెనే అన్ని కర్మలుయిద్దరికి వక్కమారే చేయవలెను. పెద్దవానికి ముందుచేసి తరువాత చిన్నవానికిచేయుచుండవలయును. అగ్నికార్యముమాత్రము వేరువేరుగా చెయ్యవలెను, వివాహమువక సంవత్సరమందు యొకదినమందు యొకలగ్నమందుయొకమంటపమందుజేయవలెను ఇద్దరుఆడపిల్లలకున్ను కవలలకు యీప్రకారమే జరుపవలయును.

అథ సంకటె ప్రవృత్తిమాహ

జ్యోతిః॥ ఏకోదరయోర్వరయోరేకదినే ద్వ్యాహతో భవేన్నాశః । నద్యంతర ఏకాబ్దే కేపాహుస్సంకటే చ శుభమ్॥ నప్రతిషిద్ధం లగ్నం సంప్రాప్తే సంకటే మహతి। ఏకోదరసంభవయో రేకాహేమంటపే కాలే। తథాచ స్మృత్యంతరే । నచైకజన్యయోః పుంసోర్వివాహస్త్వేకవత్సరే। అబ్దభేదేషు కేచిత్ప్రాహుర్గమాహతి సంకటే ॥ కృతే చైకోపనయనే భవేద్వ్యవధినత్రియం। కన్యాదాన నకర్తవ్యం పిత్రా

వరదారసుతాదిషు । వివాహాధానయజ్ఞేషు పరివేత్త్రాద్యదూషణమ్॥ షండాంధబధిరస్తబ్ధ జడగద్గదపంగుషు । కుబ్జవామనరోగార్త సక్లాంగవికలాంగిషు॥ స్తబ్ధప్రాంస్వేచ ముత్తేచ శయనస్థేనిరింద్రియే । మూకోన్మత్తేషు సర్వేషు నదోషః పరివేదనే॥ కన్యాస్వపి మయేపిప్రయోగ పారిజాతే॥ ఏకమాతృప్రసూతానాంపుత్రీణాంపరివేదనే॥ దోషస్స్యాత్సర్వవర్ణేషు నదోషో౽భిన్నమాతృషు॥ వివాహాధికారాసా జ్యేష్ఠకన్యాస్థితా యదా । తదనుజ్ఞాంవినావాపి కనిష్ఠాముద్వహేత్తదా ॥ కాలప్రతీక్షణాన్నస్యా ద్రజోదృష్టాహి దోషభాక్॥ పరివేత్తాథ వేద్యస్తు పతితఃకన్యకాపిచ ॥

తా॥ జ్యేష్ఠునకు వివాహముకానిది కనిష్ఠుఁడు వివాహముచేసికొన్నయెడల ఆ కనిష్ఠుఁడు పరివేత్తయనఁబడును. ఆజ్యేష్ఠుఁడు పరివిత్తియనఁబడును. జ్యేష్ఠుఁడు అథానముచేయవిది కనిష్ఠుఁడు ఆధానముజేసినను యీ పరివేత్రాదికము సిద్ధించును. ఇది దోషము జేయగూడదు. పినతండ్రి పెత్తండ్రికుమారులకున్ను, సవతులకుమారులకున్ను, పరదారకుపుట్టినవారికిన్ని యీదోషములేదు. జ్యేష్ఠుఁడు నపుంసకుఁడుగాని అంధుఁడుగాని, స్తబ్ధుడుగాని; జడుఁడుగాని, గద్గదుఁడుగాని, పంగువుగాని, కుబ్జుఁడుగాని, వామనుఁడుగాని, రోగిగాని, కుష్ఠిగాని, అంగవికలుఁడుగాని, మూకుఁడుగాని ఉన్మత్తుఁడుగాని, అగునేని యీదోషములేదు. ఇకకన్యావిషయము ఒకతల్లికిపుట్టిన స్త్రీలలోపల పెద్దదానికి వివాహముగానిది చిన్నదానికివివాహముజరిగినయెడలవారికిన్ని యీ దోషముగల్గును. అన్నివర్ణములవారికిన్ని యీదోషముగల్గును భిన్నోదరులకు యీదోషముగలుగదు పెద్దపిల్ల వివాహయోగ్యకానంతలో దానియంగీకారముతో బనిలేకయే చిన్నపిల్లను వివాహముజేసికొనవచ్చును. అయోగ్యఅనఁగా రజస్వలఅగుటయనఁగా పెద్దపిల్ల రజోవతిఅయినయెడల వివాహయోగ్యకాదు. గాన అపుడు చిన్నదానిని వివాహముచేసికొనవచ్చును. పరివేత్తయయినపురుషుఁడు గాని కన్యగాని పతితులగుదురు. అనఁగా బహిష్కారయోగ్యులగుదురు.

అథాసంస్కృతకన్యారజోదోషః

స్మృత్యంతరే॥ శ్లో॥ అసంస్కృతాతుయాకన్యా రజసాచేత్పరిప్లుతా। భ్రాతరఃపితరస్తస్యాః పతితాస్స్యుర్నసంశయః ॥ తథాచేతిహాసః॥ పితుర్గృహేతు యాకన్యా రజఃపశ్యత్యసంస్కృతా। సాకన్యా వృషలీజ్ఞేయా తత్పతిర్వృషలీపతిః ॥

యీ బలిదానముతో దేవతలు సంతుష్టినొందుదురుగాక అని త్యాగముచేయవలయును తరువాత వరునియొక్క తల్లిదండ్రులకునూతనవస్త్రములనివ్వవలయును. తరువాత శ్లో॥ వంశదానమిదంపుణ్యం వంశానాంవంశవర్ధనం। వంశస్యదీయతేదానమతశ్శాంతిం ప్రయచ్ఛమే॥ అస్మదాదీన్ సుహృద్బంధూన్ ముక్త్వాయాతి ప్రపద్గృహం। మాతః [మాతః] పాలయభావేన కన్యాంమెవతివత్సలాం॥ కన్యాసంపాలితాస్మాభిః క్షణమేతంచజన్మనః। దీయతేతేసుతాయాద్య ప్రీతయేకమలాపతేః॥ కన్యాసుపాలితా ౽ ఽవాభ్యాం అతిస్నేహేనపుత్రివత్। ఇదానీంతవపుత్రాయ దత్తాస్నేహేన పాల్యతాం ॥ అని చెప్పుచు వంశవాయనమును వరునితల్లికి యివ్వవలయును. ఇందులో మొదటి శ్లోకమును చెప్పి వంశదానమును జేయవలయును. తరువాత అస్మదాదీన్ మొదలు శ్లోకములను చెప్పి కూతురును అత్తగారికి వప్పగించవలయును. అర్థములు మా వంశమునకు వృద్ధికరమైన వంశదానమును (వేణుపాత్రదానమును) జేయుచున్నాను. ఈ కన్య మాబంధులను మమ్ములను మిత్రులను విడిచి మీయింటికి వచ్చినది. నీవు తల్లివలె దీనిని పాలించవలయును. ఇంతవరకు సుఖముగా పెంచినాము, సుఖమువలన యింతకాలము క్షణముగా వెళ్ళినది ఇప్పుడు లక్ష్మీపతిప్రీతికొరకు నీకుమారునకు ఇచ్చినాము, ఇంతవరకు మిక్కిలి గారాముతో నేను నాభార్య దీనిని పెంచినాము. ఇపుడు నీకుమారునకు యిచ్చినాము. నీవున్ను తల్లివలె స్నేహముంచి పాలించుము.

అథ పునర్వివాహః

శ్లో॥ చతుర్థమధ్యేజ్ఞాయంతే దోషాయదివరస్యచేత్ । దత్తామపిపునర్దద్యాత్ పితాన్యస్మై విదుర్బుధాః ॥ ఆచార్యః॥ ప్రవరైక్యాదిదోషాస్స్యుః పతిసంగాదధోయది। దత్తామపిహరేద్దద్యాదన్యస్మాఇతికేచన ॥ హేమాద్రౌః కలౌతుపునరుద్వాహం వర్జయేదితిగాలవః । కస్మింశ్చిద్దేశఇచ్ఛంతి నతుసర్వత్రకేచన ॥

తా॥ వివాహము మొదలు నాలుగురోజులలోపలవరునియందు దోషమున్నట్లు తెలిసినయెడల ఆకన్యనుతిరిగి మరియొకనికియిచ్చి వివాహముచేయవలయును. కొందరు గర్భాధానమునకుపూర్వము వారికి వీరికి ప్రవరైక్యము (ఋషులుకలియుట) మొదలగుదోషములు తెలిసినయెడల అన్యునికివ్వవలయుననిరి. కలియుగమందున పునర్వివాహము చేయఁగూడదుఅని గాలవుఁడు చెప్పెను. ఒకానొకదేశమందు పునర్వివాహముగూడును [చేయుచున్నారు] గాని సర్వదేశములందుచేయగూడదు.

అథ వధూప్రవేశః

తత్రేదం సూత్రమ్ ॥ ప్రయాణ ఉపపద్య పూషేవ ప్రాపాత్వేతో నయతు హస్తగృహ్యేతి యానమారోహయేదితి ॥ కారికా॥ వివాహానంతరం గచ్ఛేత్ సభార్యస్స్వస్యమందిరమ్॥ యద్యగ్రామాంతరే తత్స్యాత్ తత్ర యానేన గమ్యతే ॥ వివాహమారభ్య వధూప్రవేశో మధ్యేశుభష్షోడశవాసరస్య ॥ నిషిద్ధతారా తిథి యోగదోషోసతత్ర చైవం మునయో వదంతి॥ వివాహమారభ్య వధూప్రవేశో యుగ్మే దినేషోడశవాసరాంతే ॥ నవారఋక్షేంనతిథిర్న యోగో నలగ్న మిందుశ్చ వశోధనీయః॥ ఆరాత్ర్యక్చ షోడశదినాన్న వవధ్వాః ప్రవేశనే। తిథివారతారాణాం దోషస్తత్ర నవిద్యతే॥ యథాచార స్తథైవ కార్యః॥ వివాహమారభ్య వధూప్రవేశో యుగ్మే దినే షోడశవాసరావధి। నచాసమానే యదిపంచమేహ్ని శస్తస్తదూర్ధ్వం నదివా ప్రశస్తః॥ వధూప్రవేశన జ్యోర్ష్య మ్పంచమే న స్తమేపివా । నవమే చశుభే వారే సులగ్నే శశినో బలే ॥ ఉద్వాహాచ్చతురష్టషడ్దశదినే శ్రేష్ఠం వధూవేశనం మాసే ఋద్వి చతుష్షషష్టదశసు శ్రీవర్చ ఆయుః ప్రదమ్ ॥ నమేఋషుద్వి చతుష్టయం త్వశుభ సంపంచాబ్దముఖ్యః పరః పూర్వః పుణ్యమ రిక్ధో విభవదో వధ్వాః ప్రవేశే భవేత్ ॥ వధూప్రవేశోన దివాప్రశస్తో నృపప్రవేశో ననిశి ప్రశస్తః॥ దివాచ రాత్రౌ చ గృహప్రవేశ స్సంకీర్తితశ్చాన్యతస్త్రి విధః ప్రవేశః ॥

తా॥ వివాహము అయినతరువాత వరుడు వధువును హస్తమునుబట్టుకొని పూషాత్వేతోనయతు అను మంత్రముతో యానము నెక్కి బయలుదేరి స్వగ్రామమునకు లేక స్వగృహమునకు రావలయును అందులో గ్రామాంతరమైనచో యానముయెక్కవలయును యేకగ్రామమైనచో యానము అవసరము వివాహము మొదలు పదహారుదినములలోపల వధూప్రవేశమునకు తిథినక్షత్రవారదోషములేదు తారాచంద్రబలముతో అవసరములేదు లగ్నవిచారము అనవసరము గాని ౧౬ దినములలో ఉ:రా: ౧౦, ౧౨: ౪,౧౬ యీ సమదినములందు ప్రవేశించవలయును విషమదినములలో అయిదవరోజుమాత్రము మంచిది, మిగిలినవి మంచివి గావు. కాబట్టి వివాహముమొదలు ౨.౬,౮,౧౦,౧౨,౧౪,౧౬ ఈదినములలో ప్రవేశించవలయును॥ ఎప్పుడైనను వధూప్రవేశము రాత్రికావలయును గాని

దర్శా జ్మండనాన్న తుముండనం। ప్రవేశాన్నిర్గమం పశ్చాన్న కుర్యాన్మంగళత్రయమ్॥ సపుంవివాహాదూర్ధ్వం న్మృతుత్రయేపి వివాహాకార్యం మహితుశ్చకుర్యాత్ ।న ముండనాచ్చాపిహి ముండనం చ గోత్రైకతాయాం యదినాబ్దభేదః ॥ కుభేఋతుత్రిమాసార్వాజ్మండనాన్నతు ముండనం , అబ్దభేదే ప్రకుర్వీత ముండనాన్మండనం పరమ్ ॥ పుత్రోద్వాహాన్నైన పుత్రీవివాహస్స్యాదృతుత్రయే॥ ఉద్భ్రాంతరాన్మండనంచ నైకదాముండనద్వయమ్॥ ఫాల్గునే చైత్రమాసే చ పుత్రోద్వాహోపనాయనే। అబ్దభేదేనదోషస్స్యా దిత్యాచార్యో బృహస్పతిః॥ గర్గః॥ దోషస్స్యాదూర్ధ్వముద్వాహాత్కృతే చేదుపనాయనం॥నదోషః పురుషోద్వాహా దూర్ధ్వం కన్యా వివాహకే ॥ వ్యాఘ్రః॥ పుత్రోద్వాహాత్పరం దోషో దుహితుర్న వివాహకే । నైసదోషః సపిండేషు నదోషో భిన్నమాతృషు ॥ భృగుః॥ ఫాల్గునే చేద్వివాహస్స్యాత్ చైత్రే చైవోపనాయనం । అబ్దభేదాత్ప్రకుర్వీత నర్తుత్రయవిళంబనమ్ ॥

తా॥ ముండనమనగా చౌలకర్మ,దీనినివివాహముతరువాతచేయగూడదు గురు మంగళముతరువాత ఆరుమాసములవరకు లఘుమంగళము జేయగూడదు. గురుమంగళమనగా వివాహము లఘుమంగళమనగా చౌలోపనయనాదికము- ఒకకులమందు ఆరుమాసములవరకు వివాహముతరువాత చౌలాదులు జేయగూడదు. వధూప్రవేశమునుజేసినతరువాత బయటకు వెళ్ళగూడదు అనగా ముందుగా పుత్రవివాహమునుజేసి తరువాత కన్యావివాహమును జేయరాదు॥ఏకకులమందు సంవత్సరభేదమందు మండనానంతరము ముండనమునుజేయవచ్చును.ఏకకాలమందు రెండు ముండనములు జేయగూడదు. ముండనమనగా చౌలాదికము. మండనమనగా వివాహము ఒకకుమారునివివాహము మరియొకకుమారుని వివాహమును సంవత్సరభేదమందు అనగా ఫాల్గుణ చైత్రమాసములందు చేయవచ్చును గర్గుడు పుత్రవివాహానంతరము పుత్రీవివాహముచేయవచ్చునని చెప్పెను. సపిండులలోను భిన్నోదరులలోను కుమారునివివాహముతరువాత కుమార్తెవివాహము దోషముగాదని వ్యాఘ్రుడు వచించెను ఫాల్గుణమాస మందుపనయనమును, చైత్రమాసమందు వివాహమును జేయవచ్చును అబ్దభేదమందు ఆరుమాసములునిల్పడము నవసరము లేదు అని భృగువు పలికెను

అథ పరివేత్త్రాది

స్మృత్యర్థసారే॥ దారాగ్నిహోత్రసమ్బంధంకురుతేయోగ్రజే స్థితే।పరివేత్తాసవిజ్ఞేయః పరివిత్తిస్తుపూర్వజః॥ పితృవ్యపుత్రే సాపత్నే

వలయునుగాని ధర్మకార్యములందును పోషణయందును విడువరాదు, అదుష్టాఅనుట వల్ల దుష్టాత్మయగునెడల ఆసలేవిడువవలయునని తెలియుచున్నది. అనేక మంది భార్యలుగలవాడు జ్యేష్ఠభార్య గు వతియగునేని దానిచేత అగ్నిసేవాదికమును చేయించవలయును మంచిరూపముగలదియును, మంచిసంతానము గలదియును, ఐశ్వర్యలక్షణములుగలదియు; తనకు యిష్టమును జేయునదియు. ధర్మకార్యములకు సహాయముజేయునదియులగు భార్యను విడువఁగూడదు.

అథాగ్నిసంయోగః

శ్లో॥ జీవంత్యాం జ్యేష్ఠపత్న్యాంచ కథంస్త్రీం పునరుద్వహేత్। కృత్వాప్యమంగళం పూర్వాం తత్ర మధుపర్కాదిపూర్వవత్॥ విధివజ్జ్యేష్ఠ భార్యాగ్నౌ ... ద్వైవాహికం స్మృతం। సర్వకనిష్ఠభార్యాయా హావసంతత్రైవహి॥ వాక్య॥ కనిష్ఠభార్యాయాస్సర్వం వైవాహికం హావనం జ్యేష్ఠభార్యాగ్నౌ కుర్యాదిత్యన్వయః। శ్లో॥ తదభావే తాతేకాగ్నౌ సర్వంవైవాహికం భవేత్॥ వక్ష్యేహమగ్నిం సంయోగం పత్న్యోర్జ్యేష్ఠాకనిష్ఠయోః। నిదధ్యాజ్జ్యేష్ఠభార్యాగ్నిం స్థండిలేదక్షిణే చతిష్ఠ తమత్తరేక నిష్ఠాగ్నిం స్థండిలేసన్నిధాయచ। పృథక్ స్థండిల యోరగ్నిం సమాధాయయథావిధి। తంత్రంకృత్వాజ్యభాగాంతమన్వాధానాదికం తతః। జుహుయాజ్జ్యేష్ఠభార్యాగ్నౌ సమన్వారబ్ధ ఆహుతీః। అగ్నిమీళ ఇతిత్వృగ్భిర్మన్త్రవిభ్యాయథాక్రమమ్। తతస్స్విష్టకృతంహుత్వా హోమశేషం సమాపయేత్। సమిధ్యగ్నిం సమారోప్య త్వయంతే యోనిరిత్యృచా॥ ప్రత్యవరోహేత్యనయా కనిష్ఠాగ్నౌ నిధాయతాం। ఆజ్యభాగాంత మంత్రాదికృత్వా రభ్య తదాదితః॥ సమన్వారబ్ధపత్నీభ్యాం పత్నీభ్యాంజుహుయాద్ఘృతమ్॥ శ్రుతి॥ "అగ్నినాగ్నిస్సమిధ్యతే కవిర్గృహపతిర్యువా హవ్యవాడ్జుహ్వాస్యః। త్వం హ్యగ్నే అగ్నినా విప్రోవిప్రేణ సన్త్సతా సఖాసఖ్యాసమిధ్యసే॥ పాహినో అగ్న ఏకయా తిసృభిశ్చ తతః పరం। అగ్నిస్తిగ్మేన శోచిషా స్యయ ద్విశ్వం న్యత్రిణమ్॥" తత స్స్విష్టకృతం హుత్వా హోమశేషం సమాపయేత్। తతౌపాసనం కుర్యాత్ప్రాయమాదియథాక్రమమ్॥ శ్రుతి॥ 'అగ్నావగ్నిశ్చరతి ప్రవిష్టఋషీణాం పుత్రో అధిరాజ ఏషః।' తస్మై జుహోమి హవిషా ఘృతేన మా దేవానాం మోమువద్భాగధేయం మోఅస్మాకం మోమువద్భాగధేయమ్॥

యింట్లో సంపత్తులుండును. భార్యవల్ల భర్తకున్నూ, భర్తవల భార్యకున్నూ సుఖములేనిగృహమందు సంతానవృద్ధిగాదు. అట్టియింట నివసించగూడదు. భార్య భర్తయొక్క సేవనువిడిచే, వ్రతమునుగాని: తపమునుగాని, ధర్మమునుగాని. ప్రమాదంవల్లచేసినను వ్యర్థమగును. నరకమొందును. భర్త ఆర్తుడైనపుడు భార్య ఆర్తినొందవలయును. సంతోషించినపుడు సంతోషించవలయును. గ్రామాంతరము వెళ్ళినపుడు మలినముగానుండి కృశించవలయును మృతినొందినపుడు సహగమనము జేయవలయును. ఇట్టిస్త్రీ పతివ్రతయనఁబడును.

అథ విధవాధర్మాః

శ్లో॥ విధవాయాః పరోధర్మః కథ్యతే మునిసత్తమాః। స్వపతింప్రాప్తురర్థాయ స్మరేద్దేవం జగత్ప్రభుం। స్మరణం కీర్తనంచాస్య స్నానదానాదికర్మసు॥ తముద్దిశ్య క్రియాః కార్యాః స్త్రీర్థయాత్రాదికాశ్చయాః॥ క్షీయంతేచేంద్రియాణీహ కర్మకుర్యాద్యథాతథా॥ కృచ్ఛ్రచాంద్రాయణాదీని చాతుర్మాస్యవ్రతానిచ। నానుభూయాత్ స్వదేహస్య సుఖం భోజ్యాదికంచహి॥ దేహద్విజనిమిత్తార్థం కుర్యాద్యోజ్యం యథారుచి ఏవమాచరితానారీ పతిహీనాచయా భవేత్॥ సర్వపాపవినిర్ముక్తా విష్ణుసాయుజ్యమాప్నుయాత్। నకుర్యాద్విధవాభ్యంగం గంధపుష్పాదిధారణమ్॥ తాంబూలచర్వణంచైవ పునర్భోజనమేవచ ఆత్మసౌఖ్యంతథోన్మాద దివ్యభూషణమేవచ॥ పుంగమ్యత్వ తిపాస్యంచ త్యజేద్వోత్కటభాషణం। ఖట్వాదిశయనంశేశ రుక్మాంచకకంకణ్ మోహాచ్చేత్తురుపేయాచ సానారీనరకం వ్రజేత్। ... యాచ నిషిద్ధం పృతభర్తృకా॥ దీనా ... నరకేవసేత్। నిషిద్ధా ... పతిహీనాచ చేద్యది। సంతాపశ్చ లహాదుఃఖం ... విధవాయాః ... కదాచన। ఆశిరవపన గారిణ్యా సుధియామాత్రరంవినా॥ ... పతిహీనాయా వపనాద్రోన గృహ్యతే। ఆశిరవపనస్నాయః ... సంశయః॥ నిషిద్ధచారిణీయస్య పతిహీనాగృహేవసేత్। నతస్యాన్వయ విస్తారో ధర్మోపివచవర్ధతే॥ స్పర్శయోగాత్పతిహీనాభవేత్ఖలు॥ సుస్నాతాచాపినాన్యేషామితిధర్మస్సనాతనః। రుక్మాభరణధారీచయతిర్వా విధవాయది॥ ... పతిహీనాశ్చోధర్మసంతతిసంపత్

దామ్। భూషణానిచతాంబూలం దధతేవిధవాయతిః॥ తత్రతో వ్యధకే ఘోరేత ప్తతామ్రరసంపిబేత్॥ యానారీకురుతేమోహాజ్జాయాపత్యో శ్చవిప్రియమ్। సత్వజన్మసురండాస్యాద్ దంతేచనరకేవసేత్। మిథ్యాప్రవాదంకురుతే జాయాపత్యోర్విప్రియమ్॥ సానారీబాలరండాస్యాత్ పుమాంశ్చేత్ షండఏవహి॥ బాలరండాచషండస్స్యాదగ్రాహ్యస్సర్వకర్మసు। అశుచిస్సర్వదాలోకే జన్మజన్మనిచైవహి। అపుత్రాచాతివంధ్యాచ పుమాన్నాపిపునఃపునః॥ నరకాన్ ప్రతిపద్యేత యావదాభూతసంప్లవమ్॥

తా॥ విధవాధర్మములు చెప్పఁబడుచున్నవి. ప్రాతఃకాలమందులేచితనభర్తను స్మరించవలయును. తరువాత దేవిని పరమేశ్వరుని స్మరించవలయును. స్నానదానాదులందు భర్తను స్మరించవలయును. భర్తనుగురించియే తీర్థయాత్రాదులనుజేయవలయును. ఇంద్రియబలము తగ్గులాగున కర్మలుచేయుచుండవలయును: కృఛ్రచాంద్రాయణాదులనుజేయుచు శరీరమును కృశింపఁజేయవలెను. చాతుర్మాస్యవ్రతములను జేయుచుండవలయును- తన శరీరసౌఖ్యమును గోరకూడదు. శరీరపుష్టికొరకుభుజించరాదు. దేవద్విజనిమిత్తముకొరకు భుజించవలయును. ఇట్లు నడుచుకునే విధవస్త్రీ దేహాంతమందు విష్ణులోకమొందును. విధవఅభ్యంగస్నానమును, గంధధారణమును తాంబూలచర్వణమును. పుష్పధారణము, రెండవమారుభోజనమును; ఆత్మసౌఖ్యమును, మత్తతనుగలుగజేయు పదార్థములను భుజించుటయును. పురుషులతో స్నేహమును, హాస్యమును. అతిభాషణమును మంచముమీదశయనమును కేశధారణమును సావర్ణధారణమును: కంచుక (రెవిక) ధారణమును, శాలువనుధరించుటయును, చేయఁగూడదు. మోహవశమున జేసినయెడల నరకమొందును. విధవ కామమువలన నిషిద్ధాచరణముచేసినయెడల నిషిద్ధాక్షరసంఖ్యగల వేలసంవత్సరములువరకమందుండును. విధవ యేయింట నిషిద్ధాచరణముచేసునో ఆయింట సంతానము, కలహము దుఃఖము: దారిద్ర్యము, మరణము గలుగుచుండును. తల్లివినాగా విధవకు నమస్కారముచేయఁగూడదు. ఆమెవల్ల ఆశీర్వాదము నొందరాదు- నమస్కరించువారికి అయుపుతరుగును. సంశయములేదు, విధవ తనకుమారునితప్ప యితరులను పురుషులను తాకఁగూడదు. విధవగాని, యతిగాని. బంగారముధరించి యేగృహమందుందురో ఆగృహమందు ధర్మము, సంతానము నశించును. విధవగాని, యతిగాని అలంకారములను తాంబూలములను సేవించినయెడలతప్తతామ్రమనునరకమందు తప్తమైన తామ్రరసమును పానముజేతురు ఏవిధవ భార్యాభర్తలకు కలహమును

చేయునో అవిధవ యేడుజన్మలందు రండయగును(ముండ) అంతమందు నరకమొందును భార్యాభర్తలకు లేని అపవాదములను గలుగచేసి విడదీసిన విధవ బాలరండయగును. పురుషుడైనచో నపుంసకుఁడగును బాలరండయు, నపుంసకుఁడును సర్వకర్మలందును యోగ్యులుగారు. అట్లుపునఃపునః సంతానహీనయు. పతిహీనయు అగుచు నరకముల నొందుచుండును ప్రళయకాలమువరకు నరకములుతప్పవు. ["దీనాక్షరా" అనునది మూలమందున్నది సరియైయినఅర్థము గాన రాకున్నది "దోషాక్షర" అను పాఠమును చేసి అర్థము వ్రాసినాను.)

అథ ద్వితీయవివాహ కారణమ్

స్మృత్యర్థసారే॥ శ్లో॥ అప్రజాం దశమేవర్షే స్త్రీప్రజాం ద్వాదశే త్యజేత్। మృతప్రజాంపంచదశే సద్యస్త్వప్రియవాదినీమ్॥ స్మృత్యంతరే॥ వ్యాధితా స్త్రీప్రజావంధ్యా ఉన్మత్తా విగతార్తవా॥ అదుష్టాలభతేత్యాగం తీర్థతో నతుధర్మతః॥ తీర్థంయోనిః॥ అగ్నిశిష్టాదిశుశ్రూషాఃబహుభార్యస్సవర్ణయా। కారయేత్తద్బహుత్వేచే జ్యేష్ఠయాగర్హితానచేత్॥ సురూపాంసుప్రజాంచైవ సుభగామాత్మనఃప్రియాం। ధర్మానుచారిణీంభార్యాం నత్యజేద్గృహస్థవ॥

తా॥ ఒకభార్యయుండఁగా రెండవభార్యనుచేసికొనుటకు కారణములు చెప్పబడుచున్నవి సంతానములేని భార్యను పదిసంవత్సరములు విరీక్షించి ద్వితీయభార్యను చేసికొనవలయును. స్త్రీసంతానమునేకను భార్యను పన్నెండుసంవత్సరములు చూచి ద్వితీయభార్యను చేసుకొనవలయును మృతప్రసవయగు భార్యనుపదిహేనుసంవత్సరములుచూచి ద్వితీయభార్యనుజేసికొనవలయును. అప్రియవాదినియగు భార్యనులనఁగా భర్తమాటకు అడ్డముచెప్పుచు, కఠినముగాపలుకుభార్యను అప్పుడే విడువవలయును. అనఁగా యెప్పుడు అప్రియములనుబలుకునో అప్పుడెవిడిచిద్వితీయభార్యనుచేసికొనవలయును (ఇందులో అప్రజను. స్త్రీప్రజను. మృతప్రసవను ధనాదులయిచ్చి తనయింట్లోనే మామూలుగా పోషించుచుండవలయునునీలునుబట్టి సంభోగాదులనుచేయుచుండవలయును. అప్రియవాదిని వెళ్ళగొట్టవలయును. భరణముగూడా యివ్వనవసరములేదని పరాశరమాధవీయమందు జెప్పఁబడియున్నది) ఈగ్రంథమందును స్మృత్యంతరమందిట్లు చెప్పఁబడియున్నది దీర్ఘరోగముతోగూడినదియు, స్త్రీసంతానమునే గనునదియు గొడ్రాలును, ఉన్మాదముగలిగినదియు, ఋతుసంబంధములేనిదియుఅగు స్త్రీ దుష్టాత్మగానియెడల తీర్థసంబంధములోదానిని విడువవలయునేగాని ధర్మములో విడువరాదు తీర్థమనఁగాన యోనిగాన సంభోగమందుమాత్రమె విడువ

భవేత్ ॥ పాహినోఅగ్న ఇత్యేకా యత్రవేత్థవనస్పతే । అనాజ్ఞాతం యదేత్యేకా జుహుయాదాహుతిత్రయమ్ ॥

తా॥ రెండుఔపాసనాగ్నులకు సంయోగముగలిగినపుడుజరుపవలసిన ప్రకారమును జెప్పుచున్నాడు. స్థండిలమందు తూర్పునయొకటియుపశ్చిమమునయొకటియు అగ్నులమంచవలయును. పేత్రాహివేత అనుమంత్రముతో యొక్క-హోమమును చేయవలయును. ముందు ప్రాయశ్చిత్తాహుతులను చేయవలయును పశ్చిమాగ్ని యందు రెండుఆహుతులను స్వర్ణవస్తోఅను మంత్రముతో చేయవలయును. గృహాగ్నికి గృహదాహముజేయుఅగ్నితో సంయోగమునలిగినపుడు అధూరహోమవర్యాతముజేసి సోమునికి అజ్యాహుతులను జేయవలయును. గ్రామదాహాగ్నికిగృహ్యాగ్ని సంయోగము గలిగినయెడల పూర్వవత్తుగాహోమము జేసి సంవర్గాహుతుల రెండును చేయవలయును. గృహస్థునియొక్క- గృహ్యాగ్నియందు బ్రహ్మచారియొక్క- అగ్ని కార్యసంసర్గముగలిగినయడల గృహస్థుడు ఆయగ్నియందే ప్రాయశ్చిత్తమునుచేసికొనవలయును. గానిఅగ్నివిభాగము చేయనవసరములేదు. చతుర్హోత్రామంత్రముతో యొక్క- ఆజ్యాహుతినిచేయవలయును వైదికాగ్నికి అవైదికాగ్నికి సంయోగము గలిగినపుడు ఏమిచేయవలయునంటె చెప్పుచున్నాను.పాహినోఅగ్న యేకయామంత్రిముతోను, యత్రవేత్థవనస్పతె మంత్రముతోను: అనాజ్ఞాతం మంత్రముతోను మూడుహోమములను చేయవలెను.

అథౌపాసనకాలాతిక్రమ ప్రాయశ్చిత్తమ్

కారికా॥శ్లో॥నిత్యహోమే త్వతిక్రాంతే సంస్కృత్యాజ్యంచ పూర్వవత్ । చతుష్కృత్వో గృహీత్వాజ్యం మనస్వాజుహోత్యధ! అర్వాక్ త్రిరాత్రా జ్జుహుయాదయాశ్చేత్యాస త్వరాత్రాత్తుమానస త్రింశ । ఏకాదశాహేనవాతంతుమత్యా స్వాద్ద్వాదశాహే ఽభవదగ్ని నాశ॥సూతకాంతరికేవహన్యా మనో ఽయాభూర్భువస్స్వరోం।మధ్యే పర్వణిసంప్రాప్తె పునస్సంధిర్విధీయతే॥అర్వాక్చదాద్వాదశదినాత్ప్రాయశ్చిత్తం కథంభవేత్ । తంత్రం కృత్వాజ్యభాగాంతే మయాశ్చే త్యాదిస ప్తకమ్॥హుత్వాస్విష్టకృదాదిస్యాద్ధోమ శేషంసమాపయేత్ దినసాత్ప్రాక్షా దూర్ధ్వం కుర్యాద్ధోమంవివాహవత్ ॥గృహ్యాగ్నా వేవకుర్వీత ప్రాయశ్చిత్తనిమిత్తకం॥ తదభావేతుకుర్వీత లౌకికాగ్నౌ యథావిధి॥ప్రాతర్హోమో ఽథవాసాయం ప్రమాదాన్నకృతో యదిహు

దన్యథానహి॥అసందిగ్ధం పరిజ్ఞాతే త్యార్తవే శుద్ధికారణం ॥ సందిగ్ధమాత్రే స్నానంస్యా దిత్యుచపజాపతిః ।

తా॥ రజస్వలయగుస్త్రీ నాల్గవదినమందు అరువదిమృత్తికలచేత శౌచముచేసికొని దంతధావనముజేసి భస్మము. గోమయము, మృత్తిక యీ మూటితోగాని యిందులో నొకదానితోగాని సంగవకాలమందు సచేలస్నానముచేయవలయును. సచేలస్నానమనగా కట్టువస్త్రముతో స్నానము. సంగవకాలమనగా ఆరుఘటికలు పొద్దుఅయినతరువాత. ఇట్లు స్నానముజేసి పొడిబట్టగట్టి గంధధారణజేసి పుష్పములతో అలంకరించుకొని ఆచమనముజేసి పుష్పములతో సూర్యునిబూజించి" ప్రభో నాకు ఇప్పుడు ఇంద్రసమానుడైన వరునియిమ్ము" అనిపలికి- తనభర్తను ఇంద్రభావముతో ప్రార్థించవలయును. రజస్వలఅయినస్త్రీ స్నానానంతరము ప్రేమతో యెవ్వనిజూచునో అట్టికుమారునిగనును గనుక తనభర్తనే జూడవలయును రజోదర్శనమును తెలిసికొనజాలకమాసినవస్త్రమునులేక రంగువస్త్రమును ధరించియుండి గృహమందున్నంతవరకు శుచియగును- కష్టమువల్లగానీ,కార్యముతొందరవల్లగాని నిద్రవల్లగానిరజస్సును తెలిసికొనకయుండునంతవరకు శుచియగును. తెలిసికొనిన తరువాత యేవస్తువు తాకగూడదు. తాకినయెడల మృత్తికాకుండలను బరిత్యజించవలయును. లోహమయములను కాచవలయును. దారువులను కంచువాటిని భస్మముతో శుద్ధిచేయవలయును. గృహమును గోమయముతోను మృత్తికతోను అలికవలెను. ధాన్యాదులను జలముతో ప్రోక్షించవలయును. తెలిసితెలియనిదోషములకు పుణ్యాహవాచనముజేయించవలెను. బ్రాహ్మణులకుదక్షిణలిచ్చి అనుశాసనమును బొందవలయును-ప్రజాపతి నిస్సంశయముగా రజస్సుతెలిసినపుడు యథోక్తమైన శుద్ధినిజేయవలెను- సంశయగ్రస్తమైనపుడు స్నానముమాత్రముచాలునని పలికెను

అథ పతివ్రతాధర్మాః

వక్ష్యే పతివ్రతాధర్మం సర్వకామఫలప్రదమ్॥సర్వపాపప్రశమనం సర్వసంపత్ప్రదాయకమ్॥ భర్తుర్వా దానమస్కృత్య త్వతి రుత్థాయసువ్రతా॥ సంవీక్ష్య వానసంతస్య పతిత్యహంతును సిసీ। శౌచాదికంస్వయంకృత్వా తచ్ఛుశ్రూషాపరాభవేత్॥కామోపయోగినంసర్వం ప్రియచ్ఛేదనుకారిణీ హిం వివిస్త్రీర్యత్ఛేలంధార వేదనవ్యదంబరమ్ హారిద్రాలేపనంకుర్యాత్ తాపకయోఃకరయోర్ముఖే ప్రకిర్యజంధయేత్కాశ్చా కుంకుమంచానను లేపయేత్।పతిధర్మానుకూ

లాస్యాచ్ఛుభదా చ సదా మునా॥ ఇహాభుక్త్వా తు విపులాన్ సాస్వకామాన్యథేప్సితం । తతస్స్వర్గమవాప్నోతి సా నారీ పతినా సహ ॥ దుష్టస్వామిపతిత్వస్యాస్స్వపి సా భవేద్యది । తస్యాః శ్రేణ్యా వ్రతాభావేప సచ స్వర్గమవాప్నుయాత్ ॥ యది గ్రామాంతరం గచ్ఛేన్నారీ రూపవతీ భవేత్ । స్మరణం భర్తురేవ స్యాత్సదా శయ్యాసనాశనే ॥ (పరాన్య పురుషేణేహ క్రియతే హాస్యభాషణమ్ ॥ జీవపత్న్యథవా నార్యా వా భవేత్సర్వ్యస్తదిందిర యమ్) కురుతే చేద్ధాస్యం వై సహాన్యేన పరాంగనా లోకనిందామవాప్నోతి మహా నిరయగామినీ । సంతోషం జనయేద్భర్తుః పత్నీ పత్యుస్తథా పతిః । గృహే యస్య భవేదిత్థం వర్ధతే సర్వసంపదః ॥ సుఖం ప్రాప్నువతే నస్యాస్స్నపత్న్యాః పతినా సహ ॥ నవసేచ్చ గృహే తస్య సంతతిశ్చ న వర్ధతే । పతినే చాంపరిత్యజ్య యదన్యత్కురుతే వ్రతం తపో ధర్మం ప్రమాదాచ్చ సా నారీ నరకం వ్రజేత్ ॥ ఆర్తార్తే ముదితే హృష్టా ప్రోషితే మలినా కృశా । మృతే మ్రియేత యా నారీ సా స్త్రీ జ్ఞేయా పతివ్రతా ॥

తా॥ అనంతరము పతివ్రతాధర్మములను చెప్పుచున్నాను వినినంతలో ఇష్టార్థములను బొందును. సమస్తపాపములను శమించును. సమస్తసంపత్తులు గల్గును. పతివ్రతయగు భార్య ప్రతిదినమందు ప్రాతఃకాలమందు లేచి పతిపాదములకు మొక్కవలయును. భర్తముఖమును జూడవలయును. ముందుగా తాను శౌచవిధిని జరుపుకొని తరువాత భర్తయొక్క శుశ్రూషము జేయవలయును. కామమునకుపయోగించువస్తువులను, కార్యములను భర్తకు యివ్వవలయును. భర్త చెప్పినట్లు చేయవలయును. రాత్రి ధరించిన వస్త్రములను త్యజించవలయును. అన్యవస్త్రమును ధరించవలయును- పాదములకును చేతులకును పసుపుబూసికొనవలయును. ముఖమందు పసుపుబూసికొనవలయును. వెంట్రుకలనుదువ్వి ముడిపెట్టవలయును. కుంకుమను బూసికొనవలయును భర్తయేధర్మమును జేసునో తానాధర్మమును జేయవలయును. ఇట్టిస్త్రీ యీలోకమందు యథేచ్ఛగా భోగములనుభవించి దేహాంతమందు భర్తతో గూడా స్వర్గలోకమొందును భర్తదుష్టుఁడైనను భార్య పతివ్రతయగునేని భార్యాపుణ్యముతో భర్తస్వర్గమొందును భర్త గ్రామాంతరము వెళ్ళినపుడు సుందరియైన భార్య మంచమునందు భర్తృస్మరణము చేయుచుండవలయును. మగఁడు జీవించియున్న దిగాని విధవగాని అన్యపురుషునితో హాస్యములాడినయెడల నరకమొందును ఈలోకమందు నిందనొందును భర్తకు భార్యయు, భార్యకు భర్తయు సంతోషముగలుగజేయవలయును ఇట్లున్నయెడల ఆ

తా॥ జ్యేష్ఠభార్య జీవించియుండఁగా రెండవభార్యను జేసికొనినపుడు మధుపర్క ప్రయోగము మొదలు మంగళసూత్రధారణపర్యంతము ప్రథమవివాహమందు వలె జరిపించి జ్యేష్ఠభార్యాగ్నియందు హోమమును జేయవలయును అనఁగా కనిష్ఠభార్యాగ్నిహోమము జ్యేష్ఠభార్యయొక్క అగ్నియందు చేయవలెను, జ్యేష్ఠాగ్నిలేనపుడు లౌకికాగ్నియందు చేయవలయును. ఇకను యిద్దరుభార్యలయొక్క అగ్నిసంయోగవిధిని చెప్పుచున్నాము స్థండిలమేర్పరచి అందు దక్షిణమున జ్యేష్ఠభార్యయొక్క అగ్నినుంచవలయును. దానికిఁ నుత్తరమున కనిష్ఠభార్యయొక్క అగ్నిని ఉంచవలయును ఇట్లు వేరువేరుగా అగ్నిద్వయమును వుంచి ప్రజ్వలింపఁజేసి ఆజ్యభాగాంతం సమానతంత్రముగాచేసి అన్వాధానాదికమును చేయవలెను అగ్నిమీళే అను తొమ్మిది ఋక్కులతోను జ్యేష్ఠభార్యాగ్నియందు అన్వారబ్ధముగా హోమము చేసి స్విష్టకృద్ధోమమును చేసి హోమశేషము సమాప్తిజేయవలయును సమిత్తునందు అగ్నిసమారోపణ చేసి అయంతేయోనిః అను ఋక్కుతో ప్రత్యవరోహము జేసి ఆసమిత్తును కనిష్ఠభార్యాగ్నియందుంచవలయును తరువాత ఆజ్యభాగాంతము చేసి అన్వారబ్ధముగా ఇద్దరి భార్యలతో గూడి ఆజ్యహోమము చేయవలెను శ్రుత్యుక్తమంత్రములతో అగ్నినా పాహినో అగ్నయేకయా ఇత్యాదివిధానముగా హోమము చేసి స్విష్టకృద్ధోమము చేసి హోమశేషము సమాప్తిచేయవలయును సాయంకాలము మొదలు ఆయగ్నియందే ఔపాసనచేయవలయును అగ్నావగ్నిశ్చ అను శ్రుతిప్రకారము హోమమును చేయవలెను

అథౌపాసనాగ్న్యోస్సంయోగః

సంయోగో జాయతే చాగ్న్యోర్వగ్నౌ రౌపాసనస్య తు । నిదధ్యాత్తం విభజ్యాగ్నిం పూర్వపశ్చిమయోర్దిశోః । అద్యైతత్పూర్వభాగాగ్నౌ ప్రాయశ్చిత్తాహుతీర్హునేత్ । వేత్థాహి వేధ ఇత్యేకా స్వాహా దేవా నా మపి త్యదా । ద్వితీయే పశ్చిమస్థే గ్నా వా హుతీ ద్వే హునేదథ । స్వర్ణాః ప్రాశ్రయ రా త్వామగ్నేమానుషీరితి ॥ గృహదాహాగ్నిసంసర్గే గృహ్యే గ్నే జాయతే యది ॥ కృత్వా చాఘారపర్యంతం (కా) (సా) మాయా జ్యాహుతీర్హునేత్ ॥ (గ్రామదాహాగ్ని సంయోగో గృహ్యే గ్నేర్యస్య చేద్భవేత్ జుహుయాత్పూర్వవత్కృత్వా సంసర్గాత్సూ హుతిద్వయం ॥ అగ్నికార్యం కృతం చేత్స్వద్రృహ్యాగ్నౌ బ్రహ్మచారిణా । ప్రాయశ్చిత్తం గృహీకుర్యాత్తస్మిన్నేవహుతాశనే ॥ పవిత్ర గచ్ఛేత్ హా ర్హోత్రాణ్యేకా మాజ్యాహుతిం హునేత్ వైదికా వైదికాగ్ని నాం సంయోగే తత్రికం

చున్న అగ్నిని తాకినయెడల పునరాధానమును చేయవలయును. కొందరు యజ్ఞవేత్తలు మండుచున్న సమిత్తు నశించినను లేక భగ్నమైనను పునరాధానమును జేయవలయునని చెప్పుచున్నారు, సమిత్తులుఉంచి ప్రజ్వలింపఁజేయుటకు ముందు అగ్నిచల్లారిన యెడల పునరాధానమువలె "అయాశ్చాగ్నే" అను సప్తహోమములు జేయవలెను.

అథ విధురోపాసనమ్

తత్తైత్తిరీయంశ్రుతిః' తదాహుర్యాచాపత్నీకః అగ్నిహోత్రంకథమేనజుహోతీతి ॥తథాచస్మృతిః ॥ మృతాయామపిభార్యాయాం వైదికంనత్యజేద్ద్విజః ॥ఉపాధినాపియత్కుర్యాత్ యావజ్జీవంసమాచరేత్॥ అన్యేకుశమయీంపత్నీం కృత్వాతుగృహమేధినః ॥అగ్నిహోత్రముపాసంతే యావజ్జీవమనువ్రతాః॥ అథవిధిః॥ ఉద్ధృత్యవహ్నింప్రణవేనచాదావన్వగ్నిమంత్రేణహరేత్పురస్తాత్ ॥నిధాయపృష్ఠోదివిమంత్రకేణ తతస్తుహోమశ్శకలైశ్చతుర్భిః ॥ రేఖాదయోనైవచతత్సతాంస విశ్వానిచాద్యావసిమేచమంత్రాః । ఆరోపణంనాప్యవరోపణంచ హ్యుత్పత్తిరేవంవిధురానలస్య ఇత్థంకృత్వాతతోహోమం సాయంప్రాతర్యథావిధి ॥ వ్రతహోత్సమిధంవాపి పాణినాయుగపత్తపేత్ ॥ ఉపావరోహణంనైవ నచైవారోపణంతథా ॥ విధురస్యవిధిఃకైశ్చిదుక్తోయమితిసూరిభిః॥

తా॥ భార్యతో వుండగా యధాఅగ్నిహోత్రమును విడువఁగూడదుతథాభార్య చనిపోయినను అగ్నిని విడువఁగూడదు మృతభార్యుఁడు విధురుఁడనఁబడును అట్టి విధురుఁడును యావజ్జీవము అగ్నిహోత్రాదికర్మను విడువరాదు అనిచెప్పుచున్నారు శ్రుతిస్మృతికారులుకొందరు కుశలతో భార్యను జేసిఅగ్నిహోత్రమును జేయవలయును అందురు విధి చెప్పఁబడుచున్నది ముందుగా ప్రణవముతో అగ్నిని తీసి అన్వగ్ని మంత్రముతో ముందుకుతెచ్చి పృష్ఠోదివి మంత్రముతోవుంచినాలుగుశకలములతో హోమముజేయవలెను. అచ్చటరేఖాదులులేవు విశ్వానిచాద్యా మంత్రములులేవు. ఆరోపణముగాని; అవరోపణముగానిలేవు ఇట్లు రెండుమారులు అనఁగా సాయం ప్రాతఃకాలములందు హోమముజేయవలయును, సమిధను కాచవలయును. అట్లుగాదేని రెండుఅరచేతులను కాచవలయును. ఉపావరోహణము అవరోహణము విధురాగ్నికిలేదు.

యాసార్ధమేకగేహేనసంవసేత్ । ప్రతిగ్రహంచసంవాదమన్నం తస్యావివర్జయేత్॥ రజస్వలారతింగచ్ఛే చ్ఛండాలోజాయతేసుతః । రేతోదస్తుతథైవస్యాత్ పాపిజన్మనిజన్మని॥ ఆతఃవాభిప్లుః స్నాతా జాతస్యప్సునిమజ్జతి । తైలేనాభ్యంజనేచైవ కుష్ఠరోగీతుజాయతే॥ ఆతఃవేనిఖనేద్భూమి మల్పాయుర్జాయతేఖలః । నేత్రయోరంజనం కుర్యాత్ కాణోఽపాణిశ్చ జాయతే॥ పుష్పిణీదంతథావీస్యాత్ జాయతేశ్యావదంతకః। నఖానాం కృంతనంకుర్యాత్ కునఖీజాయతేసుతః వర్ణపాత్రేతుయాభుంక్తే ప్రమత్తోజాయతేసుతః । ఉదక్యాపలలం క్షౌద్రం గంధపుష్పంఫలంత్యజేత్ ॥ శౌచాదిశోధనంజైహ్మ్యం ప్రజాదోషకరంస్మృతం। చర్మకాష్ఠమయేవాపి పాదుకేనాధిరోహయేత్ రజస్వలాయదాస్పృష్టా శ్వానశూద్రాంత్యజైర్భవేత్ । తావత్తిష్ఠేన్నిరాహారా స్నాత్వాకాలేనశుద్ధ్యతి॥ అశక్తాహ్యుపవాసేషుదత్వా శక్త్యాచదక్షిణాం॥ఏవముక్తప్రకారేణ త్రిస్రోరాత్రీర్నయేదథ। ఆగళాన్నైత్యికస్నానం పతిపత్న్యావిధీయతే॥ అస్పృశ్యేచప్రయోగేచ (అస్పృశ్యస్పర్శనేచైవ)సశిరస్కంవిధీయతే। శుద్ధాభర్తుశ్చతుర్థేహ్ని స్నానేనస్త్రీరజస్వలా । దైవేకర్మణిపిత్ర్యేచ పంచమేహనిశుద్ధ్యతి

తా॥ రజస్వలయినస్త్రీ ముఖ్యమైనయింట్లో నుండగూడదు. మంచివారితో కలిసి కూర్చొనగూడదు. స్నానముతరువాత శుద్ధియగును. మూఁడురోజులు తన ముఖమును చూడఁగూడదు. తనమాటను వినిపించగూడదు, కాటుక ధరించఁగూడదు; అభ్యంగముచేసికొనగూడదు. స్నానముచేయరాదు. ప్రవాసముచేయ జనదు. దంతధావనము నాచరింపఁగూడదు. గ్రహములనుచూచుట మానవలయును. గోళ్ళను త్రుంచగూడదు. తాడుతో వుస్తకములనుగట్టగూడదు. కాల్చిన మూకుడులో భుజించవలయును. దోసిలితో జలపానముజేయవలయును. రాత్రిభుజింపరాదు; తేనె మాంసము భుజించఁగూడదు; ధర్మములు చేయఁగూడదు. గంధమాల్యములను సేవించఁగూడదు. పగలు నిద్రించగూడదు. తాంబూలమును నవలగూడదు ముఖమును శోధించఁగూడదు. మరియొకరజస్వలతో గలిసి యొకయింటనుండఁగూడదు. ప్రతిగ్రహమును సంవాదమును రజస్వలవల్ల జేయఁగూడదు. దానిఅన్నము నుతినగూడదు. రజస్వలతో సంభోగించఁగూడదు. సంభోగించినయెడల పుట్టువాడుచండాలుఁడగును. రజస్వలయు ప్రతిజన్మమందును రేతస్సునుయిచ్చునదియగును. రజస్వలస్నానముజేసినయెడల జనించువాడుజలమందుమునుగును. తైలాభ్యంగము జేసి

యెడలజనించువాడు కుష్ఠురోగియగును బావినిత్రవ్వినయెడల అల్పాయుష్మంతు డైన దుర్జనుండు జనించును. కాటుకధరించినయెడల గ్రుడ్డివాడును, చేతులులేనివాడును పుట్టును: దంతధావనముచేసినయెడల నల్లనిదంతములుగలవాడగును దంతరోగియగును. గోళ్ళుత్రుంచినయెడల కుష్ఠుగోళ్ళుగలవాడగును. ఆకులవిస్తరిలో భుజించినయెడల ప్రిముత్తుఁడుజనించును. మాంసమును, తేనె, గంధ;పుష్పములను ఫలములను విడువవలెను. శౌచముచేయరాదు. నాలుకగీయరాదు ఈచేయఁగూడనివి అన్నియు సంతానమునకు దోషములనిచ్చును, చెప్పులుగాని పాదుకలుగాని తొడగరాదు. కుక్కనుగాని. శూద్రునిగాని, చండాలునిగానితాకినయెడల ఉపవాసముచేసి స్నానముతరువాత భుజించవలయును. ఉపవాసమునుచేయుటకు శక్తురాలుగాకుండెనేని దక్షిణయిచ్చి భుజించవలయును. ఇట్లు మూఁడురాత్రులుగడపవలయును. నిత్యస్నానము సువాసినిస్త్రీకంఠముపఱకు చేయవలయును తాకగూడనివాటిని తాకినపుడు శిరస్నానము చేయవలయును. నాల్గవదినమందు భర్తకుభోగమునకున్నూ పంచమదినమందు దేవపితృకర్మలకున్నూ యోగ్యయగును.

అథ రజస్వలా స్నానవిధిః

శ్లో॥ రజస్వలాచతుర్థేహ్ని స్నాత్వా తిక్తామృత్తికాభిః క్రమాత్ । శౌచం
కృత్వా యథాన్యాయం దంతధావనం తథా । కృత్వా తు సంగవే
చైవ సచేలం స్నానమాచరేత్ । భస్మగోమయమృద్భిశ్చ సర్వైరన్య
తమేన వా ॥ స్నాత్వా శుష్కం పరిధాయ వస్త్రం గంధపుష్పైరలంకృతా । ఆచమ్య
పుష్పైరాదిత్యమర్చయిత్వా యథోచితమ్ ॥ ఐంద్రం పరం ప్రభో మహ్య
మిద్రానీందాతుమర్హసి । ఇత్యుక్త్వా ఖేంద్రభావేన ప్రార్థయేత్తు స్వకం
పతిమ్ । ఋతుస్నాతా తు యా నారీ స్నేహేనాన్యం న మీక్షతే । తాదృశం
జనయేత్పుత్రం పతిమేవ నిరీక్షయేత్ ॥ (అవిజ్ఞాతం రజో యస్య మలవ
ద్వాసనాయది । కృతే గేహే స్థితా యా స్యాదజ్ఞాతా శుచిరిష్యతే) వ్యసనా
త్కార్యకరణా న్నిద్రావిస్మరణాదపి । రజో యా వదవిజ్ఞాతం సా శుచిః
పూర్వకర్మసు । జ్ఞానాదూర్ధ్వం యది స్పృష్టం శోధయేత్కర్మసాధ
నమ్ । మృన్మయానిపరిత్యజ్య స్నేహానపి విలాపయేత్ । తత్ కుణందారు
శృంగాది కాంస్యం వా భస్మభిశ్శుద్ధిః ॥ గృహం విలేపయేన్మృద్భిర్గోమ
యేన చ వారిణా । ధాన్యాదీనాం చ సర్వేషాం ప్రోక్షణాచ్ఛుద్ధిరిష్యతే ॥
జ్ఞాతాజ్ఞాతేషు దోషేషు వ్యాయుక్తేష్వశుభేషు చ । పుణ్యాహవాచనం
కుర్యాద్విప్రాణామనుశాసనాత్ । స్వకేత్యాదకీణాం దత్వా శుద్ధా స్యా

త్వా వ్యాహృతిభిశ్చాజ్య మతీతేఽహని హావయేత్ ॥ ప్రాయశ్చిత్త
విశేషస్య యత్రనోక్తో విధిర్భవేత్ । హునేదాజ్యాహుతీస్తత్ర భూ
ర్భువస్స్వరితీహతు ॥

తా॥ గృహస్థు నిత్యముచేయవలసిన ఔపాసనహోమకాలము అతిక్రమించినయెడల పూర్వమువలె ఆజ్యసంస్కారమునుచేసిననాలుగునూరులుగ్రహించిమనస్వతీ మంత్రముతో హోమముచేయవలయును, అందు మూఁడురాత్రులకులోపలఆయాశ్చహోమముచేయవలయును యేఁడురాత్రులలోపల మనస్వతీహోమమును చేయవలయును. పదకొండురాత్రులకులోపల తంతుమతీస్థాలీపాకమునుచేసి ప్రాయశ్చిత్తాహుతులనుచేయవలెను- పన్నెండుకోజులుఅయినయెడల అగ్నినశించును- ఆశౌచముతో అగ్ని అంతరించినయెడల మనః ఆయాశ్చభూర్భువస్స్వరోం అను మంత్రములతో హోమముచేయవలెను. ఆశౌచమత్యము పర్వము వచ్చినయెడలపునస్సంధానముచేయవలయును: పన్నెండుదినములకులోపలఅయితె ప్రాయశ్చిత్తమును చెప్పుచున్నాము ఆజ్యభాగాంతముచేసిఆయాశ్చ అనునది మొదలు యేఁడుహోమములుచేయవలయును స్విష్టకృత్తులనుచేసి హోమసమాప్తినిచేయవలయును- పన్నెండుదినములకు పైగా నిత్యగ్నిహోమమునకు లోపముసంభవించినయెడల వివాహమందువలె అగ్నిసంధానము హోమములును చేయవలయును ప్రాయశ్చిత్తహోమమును గృహ్యాగ్నియందే చేయవలయును. గృహ్యాగ్నిలేనియెడల లౌకాగ్నియందుచేయవలెను ఒకదినమందే ప్రాతర్హోమముగాని సాయంహోమముగాని ప్రమాదమువలన చేయబడకపోయిన యెడల వ్యాహృతులతో హోమముచేసి ఔపాసనహోమములురెండును చేయవలయును-ఎచ్చట ప్రాయశ్చిత్తవిశేషము స్పష్టముగా చెప్పఁబడదో అచ్చటభూర్భువస్స్వః అను వ్యాహృతులతో హోమముచేయవలయును ఈప్రకారముగా కాలాతిక్రమణమందు హోమప్రకారము చెప్పఁబడినది. శాఖాంతమువారికి భేదమున్నయెడల తెలిసికొనవలయును

అథ పునరాధానమ్

శ్లో॥ ఉదక్యా పతితశ్శూద్రో రక్తం మూత్రం పురీషకం । స్పృశే
దగ్నిం సమిద్ధం చేత్పునరాధానమిష్యతే ॥ సమిధశ్చేత్ప్రతప్తాయా
నాశస్స్యాద్భంగ ఏవ వా । పునరాధానమిచ్ఛంతి కేచిద్యజ్ఞవిదో జనాః
సమిత్త్రితాపనాత్పూర్వ మగ్నిశ్చేదుపశామ్యతి । పునరాధానవత్కు
ర్యాత్ తస్మాచ్ఛేత్యాదిసప్తకమ్ ॥

తా॥ అగ్నికి పునరాధానకారణములను చెప్పుచున్నాడు-రజస్వలగాని; పతితుఁడుగాని, శూద్రుఁడుగాని రక్తముగాని మూత్రముగాని; పురీషముగాని, మంటు

ద్వాహ మాచరేత్ । కదలీం వారకం వృక్షం వా హ్యంగులీయక మేవ వా ।
ఉద్వహేత్ త్రికరయేత్పశ్చా ద్వివాహంచతుర్థీయకం। వివాహోక్తను
లగ్నేచ సుముహూర్తే శుభేదినే॥ సువర్ణనిర్మితాం కన్యా మంగులీయక
రూపిణీం । శ్వేతతండులసంన్యస్తాం చిత్రవస్త్రసమన్వితామ్ ॥ గంధ
పుష్పాక్షతైర్వస్త్రై రాశిషః కారయేచ్ఛుభాః। ఉక్తానియాని వైవాహే
తాని మంత్రాణి యోజయేత్ ॥ చతుర్థోద్వాహకం తత్ర కుర్యాద్దా
యుష్యవర్ధనమ్॥ వృక్షసమీపే క్షీరంపిబేదితిచ బోధాయనః॥ అర్క
సన్నిధిమాగత్య కుర్యాత్స్వస్త్యాది వాచనం॥ నాందీశ్రాద్ధం హిరణ్యేన
హ్యష్టవర్గాన్ ప్రపూజయేత్ ॥ పూజయేన్మధుపర్కేణ వరమాచార్య
హస్తతః। అర్కస్య పురతస్తిష్ఠన్ ప్రార్థయేత్తం ద్విజోత్తమః॥ త్రిలోక
వాసిన్ సప్తాశ్వ ఛాయయా సహితో రవే। తృతీయోద్వాహజం దోషం
నివారయ సుఖం కురు॥ అభ్యంగైరభిషిచ్యాథ శ్వేతవస్త్రేణ వేష్టయేత్।
కార్పాసతంతుభిశ్చైవ గంధపుష్పైస్సమర్చయేత్ ॥ గుడౌదనంచ
నైవేద్యం తాంబూలంచ నివేదయేత్ ॥ అర్కం ప్రదక్షిణం కుర్యాజ్జప
న్మంత్రమిమం బుధః॥ మమ ప్రీతికరా చేయం మయా సృష్టా పురాతనీ॥
అర్కజా బ్రహ్మణా సృష్టా సర్వప్రాణిహితాయ చ । వృక్షాణామాది
భూతా త్వం దేవానాం ప్రీతివర్ధనీ ॥ తృతీయోద్వాహజం పాపం మృ
త్యుంచాశు వినాశయ ॥ ఇతి సంప్రార్థ్య తాం విప్రః కన్యావరణమాచ
రేత్॥ గోత్రం స్వస్య తు సంబంధ ముచ్చార్యాథ త్రిపౌరుషం। ఆదిత్య
స్యార్థభువం తు రక్తస్యచ యథాక్రమమ్॥ పుత్రీం పౌత్రీం ప్రపౌత్రీంచ గో
త్రం కాశ్యప మిత్యపి। ఆచార్యముఖతః కుర్యాత్సుముహూర్తాదికంచ
యత్। మంత్రముచ్చారయేత్తాం దద్యా దాచార్యోఽథ వరాయచ।
అర్కకన్యా మిమాం విప్ర యథాశక్త్యా విభూషితాం । గోత్రాయ
శర్మణే తుభ్యం దత్తాం విప్ర సమాశ్రయ ॥ ఇత్థం కృత్వా యథోక్తంచ
విద్వద్భిర్బ్రాహ్మణైస్సహ॥ కంకణంచాథ బధ్నీయా ద్వస్త్రంమంగళ
సూత్రకం। స్వశాఖోక్తవిధానేన తత్తన్మంత్రేణ కారయేత్ ॥ గాయ
త్ర్యా హావికుర్వీత కేచదేవం వదంతి హి। నిక్షిపేచ్చతురః కుంభాన్ వర్క
స్య పురతోవరః దృషద్వి జేత్యేతయర్చా చాగ్నేయాదిచతుష్టయం।
సనత్రం ప్రతికుంభంచ త్రిసూత్రైర్వేష్టయేత్ ॥ హారిద్రా గంధసం

తా॥ వివాహముకాని కన్య రజస్వలఅయ్యెనేని దాని తల్లిదండ్రులు అన్నలు పతితులు [పాపాత్ములు] అగుదురు. సంశయములేదు. వివాహముగాకుండా రజస్వల అయినస్త్రీ వృషలియనఁబడును. దానిని పెళ్ళాడువాడు వృషలీపతియనఁబడును. వృషలియనఁగా శూద్రస్త్రీ కాఁబట్టి యీదోషము బ్రాహ్మణక్షత్రియవైశ్యులకుమాత్రమేనని తోచున్నది. (శ్లో॥ కలౌ కలికృతాన్ దోషాన్ ద్రవ్యదేహాత్మసంభవాన్ । సర్వాన్ హరతి చిత్తస్థో భగవాన్ దేవకీసుతః॥ అర్థము, కలియుగమందు కలిప్రాబల్యమువల్ల సంభవించెడి ద్రవ్యదోషమును; శరీరదోషమును, మనోదోషమును యితర సర్వదోషములను శ్రీహరిస్మరణవల్ల నశించును)

అథ స్త్రీణాం రజోదోషః ప్రసంగాత్కథ్యతే

రాగజం రోగజంచైవ ద్రవ్యజం కాలజం తథా । స్త్రీణాంచైవం ర
జః ప్రోక్తం కాలజం దోషకృద్భవేత్ ॥ యావత్పంచాశదబ్దాని పరతో
దశవత్సరాత్ । మాసిమాసి రజః స్త్రీణాం కాలజం తత్ప్రచక్షతే॥ రాగ
జం రోగజం వాపి ద్రవ్యజం చైవ యద్భవేత్ । అకాలే చేద్రజః స్త్రీణాం
తద్రజో నైవ దుష్యతి। పంచాశద్వత్సరాదూర్ధ్వం నైవదోషః ప్రకీర్తి
తః। యాజ్ఞవల్క్యః॥ రజస్నాత్ హేతునారీణాం రజోదోషాదినత్రయం ॥
చతుర్థదివసే స్నాత్వా స్పర్శనా దేవనిందితా॥ శుద్ధా భర్తుశ్చతుర్థేఽహ్ని
స్నానేన స్త్రీ రజస్వలా। దైవకర్మణి పిత్ర్యే చ పంచమేఽహని శుధ్యతి॥
స్మృత్యంతరే॥ రజస్వలాయాః పునరేవ చేద్రజః ప్రాగ్గృశ్యతే ఽష్టాదశ
వాసరాచ్ఛుచిః॥ అష్టాదశాహే యది చేద్దినద్వయా దేకోనవింశే త్రిది
నాత్తతఃపరమ్॥ రజోయుతాష్టాదశవాసరేషు చ ప్రాయేణయా యావన
కాలి నివర్తతః ॥ త్ర్యహేణ నాశుధ్యతి దైవపిత్ర్యయోః రజోనియుక్తాసు
చిరాద్విశేషతః॥ రజస్వలా యది స్నాతా పునరేవ రజస్వలా। అష్టాదశ
దినాదర్వా గశుచిత్వం న విద్యతే॥ ఋతుకాలే వ్యతీతే తు యది నారీ రజస్వ
లా తత్ర స్నానేన శుద్ధిస్స్యా దష్టాదశ దినాత్పురా॥ దినాచేత్షోడశాద
ర్వాక్ స్నారీయా చాతియావనా। భూయో రజస్వలా సా స్యాచ్ఛుద్ధా స్నా
నేన కేచన ॥ రాత్రిం కుర్యాత్త్రిభాగాత్తం ద్వౌ భాగౌ పూర్వవాసరే ।
ఋతౌ సూతౌ మృతౌ చైవ శేషయోంత్యాం శాంశః పరేఽహని॥ అన్యచ్చ॥ రా
త్రావేవ సముత్పన్నే మృతే రజసి సూతకే । పూర్వమేవ దినం
గ్రాహ్యం యావన్నోదయతే రవిః॥ ఏకే త్విదేశాచారః॥ వతుసర్వత్ర।

తా॥ స్త్రీలకుగలిగెడి రజస్సు నాలుగువిధములు. ౧ రాగమువల్లజనించినది రాగజము. ౨ రోగమువల్లజనించినది రోగజము- ౩ ద్రవ్యమువల్లజనించినది. ద్రవ్యజము. ౪ కాలమువల్లజనించినది కాలజము. ఇందులో కాలజము దోషకరము. పది సంవత్సరములు మొదలు యాభైసంవత్సరములవరకు ప్రతిమాసమందు గలుగు రజస్సుకాలాజమనఁబడును. ఇదిదోషము. మిగిలిన రాగజరోగాజద్రవ్యములుఆకాలమందైనయడల దోషములేదు. యాభైసంవత్సరములతరువాత రజస్సు దోషముగాదు. రజోదోషము రజస్సు మొదలు మూఁడుదినములుండును. నాలుగవ దినమందు స్నానం చేసినతరువాత కొంతశుద్ధిగలుగును. భర్తతో సంభోగించుటకు యోగ్యురాలగును. అయిదవదినమందు దేవపితృకార్యములకు యోగ్యురాలగును. ఒకమాటు రజస్వలయి తిరిగి ౧౮ పదునెనిమిదిలోపల రజస్వలయినయడల దోషములేదు. ౧౮ దినమచిదైతె రెండురోజులుండి స్నానముచేయవలెను. ౧౯ దినమందైతె మూఁడులోజులుండవలెను యౌవనమదముతోనుండి తరచుగా అనఁగా మామూలుగా ౧౮ దినమందు తిరిగి రజస్వలఅగుచుండెనేని మూఁడుదినములుండియే స్నానముచేయవలయును.ఋతుగాలముగడచినతరువాత ౧౮ దినములకులోపల రజస్వలయ్యేనేనిస్నానముతోశుద్ధి. కొందరు యౌవనమదముతో ౧౬ దినములకు లోపల రజస్వలయ్యేనేనిస్నానముతోశుద్ధిఅని చెప్పిరి రాత్రివిమూఁడుభాగములుజేసి అందురెండుభాగములు పూర్వదినముగాను, చివరభాగము పరదినముగాను లెక్కించుకొనవలయును' ఈన్యాయము రాజస్వలకు జననమునకు, మరణమునకున్నూ పట్టును సూర్యోదయమువఱకు పూర్వదినమే గ్రహించవలయునని కొందరుచెప్పిరిగాని అది యొకదేశాచారమేగాని సర్వదేశాచారముగాదు. (ధర్మసింధువునందు అర్ధరాత్రముకు పూర్వమైతెపూర్వమును. అర్ధరాత్రమునకు పరమైతె పరదినమును గ్రహించుమని ఉన్నది.

అథ రజస్వలాధర్మాః

శ్లో॥ ఆతవాభిప్లుతానారీ నైకవేశ్మ నిసంవిశేత్ । నసంసర్గే నసేత్సద్భిః స్నాత్వాపాపాత్ప్రముచ్యతే॥ త్రిరాత్రంస్వముఖంనైవ దర్శయేచ్చాప్రవయేన్వచః। అంజనాభ్యంజనంస్నానం ప్రవాసందంతధావనమ్॥ నకుర్యాత్సార్తవానారీ గ్రహాణామీక్షణంతథా। నఖానాంకృంతనంరజ్జు తాళపత్రాది బంధనమ్ ॥ దర్గేశరావేభుంజీయాత్స్వయంచాంజలినాపిబేత్।అస్తంగతో యదాసూర్యో నైవభోజనమాచరేత్॥ వర్జయేన్మధుమాంసంచ సద్ధర్మమపివర్జయేత్। గంధం మాల్యందివాస్వాపం తాంబూలంచాస్యశోధనమ్ ॥ తస్మాదుదక్య

అథ మృతభార్యస్య పునర్వివాహవిషయః

సంగ్రహే॥ ప్రమదామృతవత్సరాదితః పునరుద్వాహవిధిర్విబాధవేత్ ॥ విషమేపరివత్సరే శుభస్సమవర్షేతుమృతిప్రదోభవేత్ । పత్నీవియోగే ప్రథమేచవర్షే నోచెద్వివర్షేపునరుద్వహేంత్సః॥ అయుగ్మమాసేతుశుభోప్రదస్స్యాద్ద్వ శిష్టగార్గ్యాత్రిపరాశరాద్యాః॥ వదంతీతిశేషః భార్యాంతర వివాహస్స్యాద్ యయుగ్మేవత్సరేశుభః॥యుగ్మేభర్తృవినాశస్స్యాద్ ద్రాగ్యస్యవచనంయథా॥ అపుత్రిణీమృతాభార్యా భర్తుస్త స్సాద్విధిస్మృతః॥ యుగ్మాశ్ఛేద యుగ్మమాసేవాపివాహశ్శుభదోమతః ॥ ప్రజావత్యాంచ భార్యాయాం మృతాయాం బ్రాహ్మణస్యతు। ప్రథమాబ్దేకర్తవ్యోశుభకృద్భవేత్ ॥ తథాచగర్గః॥ మృతేజననాంజనకేంగనాయాంద్వితీయవర్షేప్రకరోతిశోభనమ్॥ కరోతిమోహాత్ప్రథమేతు హానింవదంతి గార్గ్యాత్రిపరాశరాద్యాః ॥

తా॥ భార్య చనిపోయినతరువాత ౧,౩,౫, మొదలగువిషమసంవత్సరములందుతిరిగి వివాహమును జేసికొనవలయును. అట్లుగాక ౨,౪,౬ మొదలగు సంవత్సరములందు వివాహముచేసికున్నయడల మరణముగల్గును. కొందరిమతముప్రథమసంవత్సరమందుగానియడల రెండవసంవత్సరమందైనను జేయవచ్చును విషమమాసములందుజేయుట మంచిది. చనిపోయినభార్యకు సంతానములేకుండిన యడల సమమాసములందును సమవత్సరములందును ద్వితీయవివాహము శుభప్రదము, సంతానవతియగుభార్య చనిపోయినయడల బ్రాహ్మణుఁడు సమసంవత్సర మందు తిరిగి వివాహము జేసికొనగూడదు. గర్గవచనము,తండ్రిగాని,తల్లిగాని, భార్యగాని చనిపోయినపుడు ప్రథమసంవత్సరమందు వివాహాదిశుభకర్మలు జేయఁగూడదనిరి. జేసినచో హానిగలుగును.

అథ అర్కవివాహాది విధిః

అకృత్వార్కవివాహంతు తృతీయాంయాదిచోద్వహేత్ ।విధవాసాభవేత్కన్యా తస్మాత్కుర్యాద్విచక్షణః॥ గర్గః ॥తృతీయాముద్వహేత్కన్యాం జ్ఞానాదజ్ఞానతోపివా । ధనధాన్యాయుషాంహానిః రోగస్స్యాద్వధిజీవతి॥చతుర్థోద్వాహసిద్ధ్యర్థంమర్కన్యకంసముద్వహేత్ ॥ ఇతి ॥ బోధాయనః ॥ చతుర్థోద్వాహసిద్ధ్యర్థం తృతీయో

ద్వాహేద్విప్రః కేచిదేవం వదంతిహి। భగినీం మాతరం నైవ యది చేత్ప్రతితో భవేత్॥ ఆచార్య॥ ధాత్రీపుత్రీం స్వసారం చ నైవత్తాం వరయే ద్ద్విజః కేచిదాహుః క్వచిద్దేశే పుత్రికాముద్వహేదితి॥ తృతీయాం వా చతుర్థీం వా పంచమీం పితృసుతృతః। దక్షిణే తూద్వహేత్కన్యాం స్వసారమ్మాతరం వినా॥ జననీం భగినీంచైవ పుత్రికాం జ్ఞాం చ కన్యకాం॥ నైవత్తాం వరయే ద్విప్రో గాలవో మునిరబ్రవీత్॥ తథా చ వ్యాఘ్రపాదః॥ ఉద్వహేద్దక్షిణే విద్వాన్మాతులస్య చ వై సుతాం। ఉత్తరే నోద్వహే ద్విప్రో హ్యేత ధర్మస్సనాతనః॥ ఆచార్య॥ మాతులస్యసుతాం విప్రో దక్షిణే తు సముద్వహేత్। వర్జనీయా ప్రయత్నేన నైవ వా జననేయిభిః॥ తథా చ స్మృతిః॥ మాతులస్య సుతాం కేచిత్కేచిత్పితృష్వసుస్సుతాం। వివహంతి క్వచిద్దేశే సంకోచాద్యపి న పిండతా వ్॥ అసపిండేపి కేచిద్విశేష మాహుః॥ పితృవ్య భార్యా భగినీం తత్పుత్రీం చ పరిత్యజేత్। సాపత్నమాతృ భగినీం తత్పుత్రీంచ పరిత్యజేత్॥ తథా చ॥ పితృవ్య భార్యా భగినీం చ తత్సుతాం సాపత్నమాతుర్భగినీం చ తత్సుతాం। నైవోద్వహేత్తాం యదిచేత్ప్రమాదా చ్చాండాలయోనేరిహ కారణం భవేత్॥ వాక్సంబాధకృతస్యాత్రి స్నేహసంబంధభాజినః। నతయోరుద్వహేత్కన్యాం సాకన్యా భగినీ భవేత్॥ సావిత్రీం యస్య యో వద్యాత్తత్కన్యాం న వివాహయేత్। తద్గోత్రే తత్కులే చాపి వివాహో నైవ దోషకృత్॥ శాఖాంతర విషయమాహ వాజసనేయా సమానప్రవరైః శ్న మాతృగోత్రే నరస్య చ। వివాహో నైవ కర్తవ్య స్సాకన్యా భగినీ భవేత్॥ సైషా ప్రవరభిన్నత్వం చింతనీయం నమాతృకే। కేవలమాతృకం గోత్రం నద్యజ్జ కాత్యాయనో బ్రవీత్॥

తా॥ పిండముతోగూడా వుండువాడుగాన సపిండుడు. సపిండుని ధర్మము సాపిండ్యము. అదిరెండువిధములు సగోత్రసాపిండ్యము, అసగోత్రసాపిండ్యము అసగోత్రసాపిండ్యమనఁగా యేకగోత్రము గలవారిలో సప్తపురుషపర్యంతమైన సాపిండ్యము. అసగోత్రసాపిండ్యమనఁగా అసగోత్రులలో మాతులసుతా వివాహ నిషేధము మొదలగు వివాహనిషేధమున కుపయుక్తమగు సాపిండ్యము, అందు సగోత్రసాపిండ్యమునుగురించి మనువు చెప్పుచున్నాడు కూటస్థుని మొదలు లెక్కపెట్టగా కూటస్థునితోసహా క్రిందికి నలుగురు లేపభాక్కులు. తరువాత ముప్పురు

చైత్రమును, మిథునాషాఢమున్ను మంచివిఅనికొందరు చెప్పుచున్నారు. మీనమందు ౨౦ ఇరువదిదినములు మంచివి మేషము మంచిదిగదు. మార్గశిరమందును జ్యేష్ఠ మాసమందును, జ్యేష్ఠపుత్రున కుపనయనమున్ను, వివాహమున్ను; జ్యేష్ఠకన్యకు వివాహమున్ను చేయగూడదు. జన్మనక్షత్రమందును, జన్మమాసమందును, జన్మదినమందును [తిథియందును] శుభకర్మలు చేయఁగూడదు, జ్యేష్ఠమాసమందు జ్యేష్ఠపుత్రునకు, జ్యేష్ఠకన్యకకు వివాహము చేయఁగూడదు.

అథ జ్యేష్ఠత్రియమ్

శ్లో॥ జ్యేష్ఠేన జ్యేష్ఠయోః కార్యం న్మనార్యోః పాణిపీడనం। తయోరేకతరే జ్యేష్ఠే జ్యేష్ఠమాసేపి కారయేత్॥ జ్యేష్ఠపంచక మాచార్య స్త్వ జ్యేష్ఠ చతుష్టయం। జ్యేష్ఠత్రియం నిషిద్ధం స్యాద్ద్విజ్యేష్ఠం చైవ మధ్యమమ్॥ జ్యోతిరర్ణవే॥ కన్యావరౌయదిస్యాతాం మాద్య గర్భసముద్భవౌ॥ తయోరేవ భవేజ్జ్యేష్ఠా నక్షత్రం చాపి న్యేయది॥ జ్యేష్ఠమాసో భవేచ్చాపి జ్యేష్ఠపంచకమిత్యథ। కుర్యాద్యస్తు రో మోహాః దాశుమృత్యుర్భవేత్తయోః॥ జ్యేష్ఠానాం తు చతుష్కం చ జ్యేష్ఠత్రియమథాపివా। నిషిద్ధంస్యాదథ జ్యేష్ఠద్వయం శుభదం భవేత్॥

తా॥ జ్యేష్ఠమాసమందు జ్యేష్ఠపుత్రునకు, జ్యేష్ఠకన్యకకు వివాహము గూడదు కన్యావరులలో వకరు జ్యేష్ఠులైనయెడల చేయవచ్చును అనఁగా జ్యేష్ఠపంచకముగాని జ్యేష్ఠచతుష్టయముగాని జ్యేష్ఠత్రియముగాని షిద్ధములు జ్యేష్ఠద్వయము సామాన్యము అనఁగా యితరమాసములలో అనుకూలముగానియెడల సంకటమందు రెండుజ్యేష్ఠలు చేయవచ్చునని భావము, యెంతసంకటమందు త్రిజ్యేష్ఠ చతుర్జ్యేష్ఠ పంచజ్యేష్ఠలు గూడవు. జ్యేష్ఠపంచకమనఁగా జ్యేష్ఠకన్య జ్యేష్ఠవరుఁడు, ఇద్దరికి జ్యేష్ఠానక్షత్రములు, జ్యేష్ఠమాసము యివి. జ్యేష్ఠచతుష్టయమనఁగా పైనాటిలో యేనాలుగోకలిసి. జ్యేష్ఠత్రియమనఁగా యిద్దరుజ్యేష్ఠులు, జ్యేష్ఠమాసము యిది. ఇట్లుగాక పైనచెప్పిన పంచకములో యేమూఁడుకలసినను జ్యేష్ఠత్రియమగునని చెప్పఁబడియున్నది, కానిజ్యేష్ఠమాసముమాత్రము వకటి అన్ని ప్రకారములందును యుండవలయును. జ్యేష్ఠదోషమునకు ఫలము దంపతులకు మృత్యువు.

అథ వరగుణాః

జ్యోతిస్సారే॥ శ్లో॥ కులం శీలం వపుర్విద్యా వయోవిత్తం సనాథతా। గుణాస్సప్తపరీక్ష్యేయస్మై తస్మై కన్యా ప్రదీయతామ్॥ అంధో మూకః

క్రియాహీనో హ్యపస్మారీ నపుంసకః। దూరస్థః పతితః కుష్ఠీ దీర్ఘరోగీ వరోనకః॥ తథాచవసిష్ఠః। మూకోంధో బధిర స్తబ్ధః పంగుః కుబ్జో నపుంసకః । కుష్ఠీరోగీ హ్యపస్మారీ దశదోషాః ప్రకీర్తితాః ॥

తా॥ ఏపురుషునకు మంచికులము, మంచినడవడి, శరీరకాంతి, విద్య, యౌవనము, ధనము, అధికారము యీయేడుగుణములుండునో అట్టివానికి కన్యను యివ్వవలయును. అంధుడు, మూకుడు, క్రియాహీనుడు. అపస్మారరోగి. నపుంసకుడు, దూరదేశవర్తి: పతితుడు, కుష్టురోగి, దీర్ఘరోగి; స్తబ్ధుడు, పంగువు, కుబ్జుడు యిట్టివానికి కన్య నివ్వగూడదు.

అథ కన్యాగుణాః

శ్లో॥ రూపం శీలం కులం కాంతి ర్వయో విత్తం సనాథతా । యస్యాం సప్తగుణా వధ్వాం వృణుయాత్తాం చ బుద్ధిమాన్ ॥

తా॥ చక్కదనము, శీలము, కాంతి, యౌవనము, ధనము, సమర్థత అధికారము యీయేడుగుణములు యేకన్యయందుండునో అట్టికన్యను వివాహము చేసికొనవలయును.

ఇతి శ్రీ నారాయణభట్ట విరచితాయాం ధర్మప్రవృత్తౌ
గర్భాధానాది పంచదశకర్మ ప్రకరణం
సమాప్తమ్

....

అథ సప్తమపంచమయోః సాపిండ్యం వర్ణ్యతే

పిండేన సహావర్తతే సపిండః. సపిండస్యేదం సాపిండ్యమ్॥ తద్ద్వివిధమ్॥ సగోత్రే చాన్యగోత్రే చ. తత్ర సగోత్రవిషయే మనురాహ॥ శ్లో॥ లేపభాజశ్చతుర్థాద్యాః పిత్రాద్యాః పిండభాగినః॥ పిండదస్సప్తమస్తేషాం సాపిండ్యం సాప్తపౌరుషమితి॥ యన్మనునోక్తం తత్ జ్ఞాతివిషయమేవ జ్ఞేయం నాన్యత్ర॥ జ్ఞాతివ్యతిరిక్తేపి సాపిండ్యమవ్యథోక్తర్వాణ భావ్యకారః॥ సన్తానం భిద్యతే యస్మాత్ కన్యాయాశ్చ సుతస్య చ తత్రైవ నష్టమాపద్యా గన్యగోత్రాత్ర్యస్తు జాయతే॥ సంతతిః శ్వశురస్య స్యాత్ పిత్రీయా అపి చ వా యది। సాపిండ్యం తద్ద్విజానీయా ద్వరవధ్వో ర్వివాహకే॥ పిత్రాతః సప్తమాద్వర్వాఙ్మాతృతః పంచమాదథః సపిండతానుభావేన నోద్వహే

త్తత్ర కన్యకామ్॥ తథాచాచార్యః॥ సన్తానం భిద్యతే యస్మాత్పూర్వజాదుభయత్ర చ। గణయేచ్చతమాదాయ వరం యావచ్చ కన్యకామ్॥ అసపిండాం చ వరయే త్పితృతస్సప్తమాత్పరమ్॥ మాతృతః పంచమాదూర్ధ్వం మనుమానాప్యగోత్రజామ్॥ యాజ్ఞవల్క్యః॥ మాలగోత్రాం దన్యగోత్రామ్ముద్వహేదష్టమోష్టమీమ్॥ అన్యగోత్రా హ్యన్యగోత్రాం షష్ఠషష్ఠీం సముద్వహేత్। పఇచ్ఛమాత్సప్తమాత్పూర్వం కన్యాముద్వహేతేయది॥ స్వసారం మాతరం చాపి ద్విజస్స్యాద్గురుతల్పగః॥ ఆచార్యః॥ సాపిండ్యం మునిభిః ప్రోక్తం మాతృతః పితృతః క్రమాత్। తత్సాపిండ్యం విజానీయా న్నర్మదోత్తరకః సినాం। సాపిండ్యం ప్రాహ రాచార్యా స్సంకోచాద్యాపిసపిండతామ్॥ జ్ఞాతవ్యం తద్విధమర్జ్ఞై నర్మదాయాశ్చ దక్షిణే॥ పంచమీం సప్తమీం చైవ మాతృతః పితృతస్తథా। త్రీణీ చాతీత్య మాతృతః పంచాతీత్య చ పైతృకః॥ సంగ్రహే॥ చతుర్థీమాద్వహేత్కన్యాం చతుర్థః పంచమీమపి । పారాశర్యమతాత్షష్ఠీం పంచమోనతు పంచమీమ్ ॥ సప్తమీం పంచమీం చైవ చతుర్థీం తు తృతీయికామ్॥ షష్ఠీం సముద్వహేత్కన్యాం పంచమోనతు పంచమీమ్॥ శంకరః॥ గణ్యమానార్ద్వౌ షష్ఠౌ పంచమః పంచమీం యది। వివాహో నైవ కర్తవ్యో న్యాసస్స్వీకస్సుభావహః। తృతీయాం వా చతుర్థీం వా పక్షయోరుభయోరపి॥ వివహేత్తాం మనుః ప్రాహ పారాశర్యాంగిరోయమాః॥ [illegible]దాత్రిశాకలః॥ భవేతాం పూర్వజాత్పుత్రౌ తయోరపిచ సంతతిః। పంచమః పంచమీం కన్యాం వతత్రవరయే ద్ద్విజః॥ కన్యే ద్వే పూర్వజాత్స్యాతాం సంతతిస్స్యాత్తయోరపి। పంచమః పంచమీం తత్రవరః కన్యాం సముద్వహేత్॥ కన్యాపుత్రౌ చ సమ్భూతౌ పూర్వజాత్సంతతిస్తయోః। యదిస్యాద్వరయే త్తత్ర పంచమః పంచమీం చహి॥ ఆచార్యః॥ కన్యావరస్య సాపిండ్యే మాతృసంజ్ఞా భవేద్యది। స్వస్వసంజ్ఞా ఉభవా పుత్రీ నైవతాం వరయే ద్బుధః॥ హేమాద్రౌ॥ చతుర్థీం పంచమీం వాపి షష్ఠీం వా మాతృసంజ్ఞికామ్॥ స్వస్వసంజ్ఞాం చవై పుత్రీ సంజ్ఞాతాం చ పరిత్యజేత్॥ తథాచ॥ యత్రోక్త సాపిండ్య నివృత్తి పూర్వం తత్రైవ పకన్యాయది మాతృసంజ్ఞా । పుత్రీ యదిస్యాద్భగినీ యదిస్యాత్తదా వివాహో నకదాచి దేవ॥ పుత్రీ విషయే కేచిదాహుః॥ పుత్రీక వ్య

వివాహము నిషిద్ధము. కొన్ని దేశములందు మేనత్తకూతురును వివాహముచేసికొనుచున్నారు. అసపిండులందును విశేషము. పినతండ్రి పెత్తండ్రులభార్యయొక్క తోబుట్టువులను ఆమెకుమార్తెను. సవతితల్లితోబుట్టువును, ఆమెకూతురును, వివాహముచేసికొనగూడదు. ప్రమాదమువల్లచేసికొన్నయెడల చండాలుండై పుట్టును. మిత్రునికూతురును, వరుసకు భ్రాతృనికూతురుని అనఁగా అన్నదమ్ములవరుసను పిలుచుకొనువానికూతురును వివాహముచేసికొనగూడదు, ఆచిన్నదితోబుట్టువులగుసు ఇదిగాక సావిత్రిని యిచ్చువానికూతురును (గురుపుత్రికను) వివాహముచేసికొనగూడదు. ఆగురువువంశమందు బుట్టినదానినిగాని, గోత్రమందుబుట్టిన దానినిగాని వివాహము చేసికొనవచ్చును. వాజసనేయిశాఖవారు సమానప్రవరగలవారిని, భిన్నప్రవరమందును తల్లిగోత్రమువారిని వివాహముచేసికొనగూడదు. తల్లిగోత్రమందు అనఁగా తల్లిజనకగోత్రమందు ప్రవరైక్యమా లేదా అను విషయమే అవసరము లేదు. వివాహము గూడదు. తండ్రిగోత్రముసుబట్టి ప్రవరభేదమందుచేయవచ్చును ప్రవరైక్యమైనందు చేయఁగూడదు.

అథ గోత్రప్రవరనిర్ణయః

భృగ్వంగిరః కశ్యపాత్రి వసిష్ఠాగస్త్యగాధిజాః॥ సప్తబాహ్య షడ్యాయస్తేభ్యోగణా అష్టాదశాథవః॥ భృగోః పంచగణాః పూర్వమష్టావంగిరసోగణాః॥ అన్యేత్వేకైకగణిన ఇత్యష్టాదశతద్గణాః॥ జామదగ్న్యో వీతహవ్యస్తథాగృత్సమదాభిధః॥ వా(ధ్య్)శ్వో వైన్య ఇత్యేతే భృగోః పంచగణాస్మృతాః॥ పాగ్జామదగ్న్యవత్స్యవత్సశ్చ శ్రీవత్సో వత్సఇత్యపి॥ తత్రోమాండన్యమాండూక మండూకేయైతి శాయనాః॥ స్వరో హితశ్చాపార్ష్టికిః పాణిర్విజమహస్త్రిః॥ బుష్టిషేణాష్టిషేణౌ చానూపో బిడవటాఅపి॥ పౌచీనయోగ్యాప్యైదాద్యా జామదగ్న్య గణా షడ్యయః॥ అత్రాదితో దశానాంచ పంచత్రి ప్రవరా మీ॥ భార్గవచ్యావనాప్నవానౌర్వజామదగ్న్యఇతి పంచప్రవరాః॥ శోద్ధజామదగ్న్యవత్స్యేతి ప్రవరాః॥ భార్గవచ్యావనాప్నవానా, ఇతి॥ బుష్టిషేణాష్టిషేణయోః పంచప్రవరాః। భార్గవచ్యావనాప్నవానాష్టిషేణానూపా ఇతి॥ బిదాదీ ౦ పంచప్రవరాః॥ భార్గవచ్యావనాప్నవానౌర్వబైదా ఇతి॥ ఏవంచతుర్ణాం ప్రవరైర్భిన్నో వ్యోగణోహ్యయమేకః ప్రవరఋషిసామ్యేన మిథో వివాహవిహీనః॥ ఇతి జామదగ్న్య

తా॥ నాందియనఁగా శుభకర్మలకు ముందుచేయఁబడు పితృపూజ యేకర్మలకైననూ ముందు పితృపూజచేయవలెను చేయనియెడల శుభమునకు భంగముగలుగుటయేగాక వంశవృద్ధికిగూడా భంగముసంభవించును. తన కుమారుని వివాహము వరకు తండ్రిచేయవలయును. తరువాత కుమారుఁడు తానుచేయవలయును. అనఁగా తండ్రి జీవించియున్నను తానేచేయవలయును. అందు విశేషము. తండ్రి యెవ్వనిగురించి చేయునో కుమారుఁనూ వారినిగురించియే చేయవలయును. ఎట్లన నాందీశ్రాద్ధమందు పితృపితామహ ప్రపితామహులు ౩ ముప్వురు. మాతృపితామహీప్రపితామహీలు ౩ ముప్వురు మాతామహ మాతృపితామహ మాతృప్రపితామహులు సపత్నీకులు ౩ ముప్వురు. మొత్తము ౯ తొమ్మిదిమంది పితరులు పూజ్యులు, తండ్రి జీవించియుండగా కుమారుఁడు నాందీశ్రాద్ధము పెట్టవలసివచ్చినపుడు తనతండ్రి జీవించియున్నందున తండ్రితండ్రిమొదలు ముప్వురకున్నూ, తండ్రితల్లిమొదలు ముప్వురకున్నూ, తండ్రి మాతామహుఁడుమొదలు ముప్వురకున్నూ పూజచేయవలయును. నాందీశ్రాద్ధమందు మూఁడు పార్వణములు. మూఁడు పార్వణములు మూఁడు రోజులు చేయవలయును, అట్లుగాదేని యొకదినముననె చేయవచ్చును. నాందీశ్రాద్ధమందు ముందు మాతృశ్రాద్ధమును, తరువాత పితృశ్రాద్ధమును, ఆతరువాత మాతామహశ్రాద్ధమును; చేయవలయును. ౧ మందు ప్రపితామహి, తరువాత పితామహి ఆతరువాత మాత ౨ ముందు ప్రపితామహుఁడు: తరువాత పితామహుఁడు: అరువాత పిత. ౩ ముందు మాతృప్రపితామహుఁడు తరువాత మాతృపితామహుఁడు సపత్నీకుండు: ఆతరువాత మాతామహుఁడు సపత్నీకుఁడు ఇట్లు వరుసగా పూజించవలయును. వివాహమందు గోత్రప్రవర చెప్పునపుడును ఇట్లుగానే ప్రపితామహుని ముందుచ్చరించవలయును. ఇతరశ్రాద్ధములందు పితృపూర్వకముగానుచ్చరించవలెను. అథ పాదప్రక్షాళనవిధిః

శ్లో॥ అప్రక్షాళితపాదస్తు నాచామేత్కథంచన। [illegible] ముఖఃకుర్యాత్సంధ్యానందనకర్మణ॥ అత్రివిశేషః॥ నాంద్యాం కృతేచైవ ద్వాదశాంగపిసర్వదా। విప్రాణాం [illegible] దపాద్యు ముఖ సూపవిశ్యచ॥ విప్రాణా ముపవిష్టానాం పాద్యుముఖా తు సర్వదా। పాదౌప్రక్షాళయేద్భర్తా సంస్థిప్తశ్చ పత్న్యాగాననయుక్తా। శ్రాద్ధేనవశ్రాద్ధే సపిండేప్రేతకర్మను తిష్ఠతఃక్షాళనంకుర్యాద్దక్షిణతో ప్రవిశేద్బుధః॥ శ్రాద్ధేయజ్ఞేవివాహేచ దీక్షాయామాగతేగురౌ తిష్ఠతఃక్షాళనంకుర్యాన్నిరాశాఃపితరోగతాః॥ వివాహోత్సవయజ్ఞేషు శ్రాద్ధేచైవతు సర్వదా। విప్రాణా ముపవిష్టానాం పాదౌప్రక్షాళయేద్ద్విజః॥

తా॥ ప్రవాహములేని జలమందు స్నానముచేయుటయు, బ్రాహ్మణుని కాళ్ళు కడుగుటయు, సంధ్యావందనమునుచేయుటయు ఈ మూడును సూర్యాభిముఖముగా చేయవలయును. ప్రవాహస్నానము ప్రవాహాభిముఖముగా జేయవలయును. ఇందు విశేషము. నాందీశ్రాద్ధమందును, ద్వాదశియందును, తాను తూర్పుముఖముగాకూర్చుని బ్రాహ్మణుని పశ్చిమముఖముగా కూర్చుండబెట్టి కాళ్ళుకడుగవలయును. ఇతరశ్రాద్ధములందు బ్రాహ్మణుని తూర్పుముఖముగా కూర్చుండబెట్టి తానుపశ్చిమముఖముగా కూర్చుని కాళ్ళుకడుగవలయును. నగ్నశ్రాద్ధమందును, నవశ్రాద్ధమందును, సపిండీకరణమందును; ప్రేతకర్మలందును బ్రాహ్మణుని నుంచుండబెట్టి కాళ్ళుకడుగవలయును. ఇతరకర్మలందు కూర్చుండబెట్టి కడుగవలయును. వివాహములందు యుత్సవములందు యజ్ఞములందు శ్రాద్ధములందు బ్రాహ్మణుని కూర్చుండబెట్టి కడుగవలయును- శ్రాద్ధములన(గా పైనచెప్పిన ప్రేతశ్రాద్ధములుగాని శ్రాద్ధములు ప్రేతశ్రాద్ధేతర శ్రాద్ధములందును, యజ్ఞములందును, వివాహమందును, దీక్షయందును. గురువువచ్చినపుడును నుంచుండబెట్టి కాళ్ళుకడిగినయెడల పితరులు శాపమిచ్చి వెళ్ళుదురు.

అథ వివాహమాసాః

శ్లో॥ మాఘఫాల్గునవైశాఖ జ్యేష్ఠమాసాశ్శుభావహాః। వివాహేమార్గశీర్షోపి దేవలస్యమతేసతు ॥ పౌషేపిమకరస్థేర్కే చైత్రే మీనగతేరవౌ॥ఆషాఢేమిథునాదిత్యే కేప్యాహుఃకరపీడనమ్॥ మీనరాశిస్థితేసూర్యే వింశతిర్యాసరాయది। వివాహశ్శుభదశ్చైత్రే నతు మేషేకదాచన ॥ యదిరవిగతమీనేవింశతిర్వాసరావా నభవతిఖలు దోషశ్చైత్రమాసేవివాహః। యదిరవిగతమేషేచైత్రమాసేవివాహస్సకలశుభవినాశస్సర్వదావర్జనీయః॥మార్గేమాసితథాజ్యేష్ఠే వివాహంచోపనాయనం। జ్యేష్ఠపుత్రదుహిత్రోస్తు యత్నేనపరివర్జయేత్॥ నజన్మధిష్ణ్యేనచజన్మమాసే నజన్మకాలీనదినేవిదధ్యాత్। జ్యేష్ఠేనమాసిప్రథమస్యసూనోస్త్రథాసుతాయాఅపిమంగళాని॥ తథాజ్యోతిస్సారే। జన్మమాసి నచజన్మభేతథా నైవజన్మదివసేపికారయేత్। ఆద్యగర్భసుహితుస్సుతస్యవా జ్యేష్ఠమాసిసతుజాతుమంగళమ్ ॥

తా॥ వివాహమునకు మాఘము, ఫాల్గుణము, వైశాఖము, జ్యేష్ఠము యివి మంచివి. దేవలమతమందు మార్గశీర్షమున్నూ మంచిది. మకరపుష్యమును, మీన

పిండభాక్కు-లు. అనగా తండ్రిమొదలు ముత్తాతవరకు ముగ్గురు పిండభాక్కు-లు (పిండమునుభుజించువారు) నాల్గవవాడుమొదలు కూటస్థునితోముగ్గురులేప భాక్కు-లు. (పిండమునుంచి రాలినకణములను భుజించువారు) పిండములనిచ్చు కర్త యేడవవాడు. గాన సాపిండ్యము సప్తపురుషపర్యంతము అనువర్తించును. అసగోత్రసాపిండ్యమును చెప్పుచున్నాడు. భాష్యకారుడు, కూటస్థుడు; విష్ణుశర్మవానికి శంభుశర్మ కుమారుడు మాయాదేవి అనుకూతురు. అయిద్దరికి పైప్రకారము వంశములవృద్ధిగా యేడుతరములవరకు సాపిండ్యమువుండును. ఇదికేవలము వివాహమునకే వర్తించును. అందులో పితృవర్గములో యేడుతరములకులోపలను, మాతృవర్గములో అయిదుతరములకు లోపలను వివాహముచేసికొనగూడదు. అనగా కూటస్థుని మొదలులెక్కించగా యెనిమిదవవాడుపితృపక్షమందువివాహముచేసికొనవచ్చును. మాతృపక్షమందు ఆఱవవాడుగాని కన్యగాని చేసికొనవచ్చును. అందును ప్రవరగాని గోత్రముగాని యొకటిగాకుండావుండవలయును, అష్టముడుఅష్టమకన్యనున్ను, ఆరవవాడు ఆరవకన్యనున్ను వివాహముచేసికొనవచ్చును. పంచమసప్తములకు లోపల వివాహము గూడదు. అందును భగినీవరుస తల్లివరుస బొత్తిగకూడదు ఆచార్యవచనము, నర్మదానదికి యుత్తరదేశవాసులకు పూర్వోక్తసాపిండ్యము విధించబడినది. నర్మదాదక్షిణదేశవాసులకు అందుకొంత తగ్గించబడినది ఎట్లనగా తల్లినిబట్టి పంచకన్యను తండ్రినిబట్టి సప్తమకన్యను వివాహముచేసికొనవచ్చును. అవసరమైనచో తల్లినిబట్టినాల్గవకన్యను, తండ్రినిబట్టి ఆరవకన్యనుచేసికొనవచ్చును చతుర్థుడు చతుర్థకన్యనుగాని పంచమకన్యనుగానిషష్ఠకన్యనుగాని చేసికొనవచ్చును పంచముడు పంచమకన్యనుచేసికొనగూడదు. పంచముడు ౩-౪-౬-౭తరముల కన్యనుచేసికొనవచ్చును. విశేషము కూటస్థునకుయిద్దరుకుమారులున్నారు అయిద్దరిసంతిలోవారు పంచముడు పంచమకన్యనుచేసికొనవచ్చును. తల్లివరుస:భగినీవరుస, కూతురువరుసగల కన్యనుమాత్రము వివాహముజేసికొనగూడదు చతుర్థకన్యకాని. పంచమకన్యగాని, షష్ఠకన్యగాని తల్లితోబుట్టువు, కూతురువరుసలుగలది యోగ్యకాదు కొందరు కూతురువరుస పనికివచ్చునుకానితల్లివరుస తోబుట్టువరుస బొత్తిగ పనికిరాదని చెప్పినారు. పెంపుడుతల్లికూతురును, తోబుట్టువును వివాహము జేసికొనగూడదు. కొందరు ఒకానొకదేశమందు పుత్రికావివాహము జేయవచ్చునని దక్షిణదేశమందు తృతీయకన్యను; చతుర్థకన్యను; పంచమకన్యనువివాహముచేసికొనవచ్చును తోబుట్టువువరుస, తల్లివరుసమాత్రముపనికిరాదు కాబట్టి మేనమామకూతురును వివాహము చేసికొనవచ్చును ఉత్తరదేశమందు మాతులకన్యా వివాహము నిషిధము మేనమామకూతురు తనకు తృతీయకన్యఅగును, వాజసనేయిశాఖవారికిమాతులకన్యా

మదగణమునగార్త్స్నమదుఁడు, శ్యైతుఁడు, వీరికిప్రవరము, భార్గవగార్త్స్నమదశౌనుకులు, వీరికి పరస్పరవివాహముకూడదు. ౪ వాధ్ర్యశ్వగణము, వాధ్ర్యశ్వుఁడుమిత్రయుఁడు వీరికి ప్రవరము భార్గవదైవోదాస వాధ్ర్యశ్వులు, వీరికి పరస్పవివాహము గూడదు, ౫ వైన్యగణము, వైన్యుఁడు, పార్థుఁడు వీరికి త్రిప్రవరము. భార్గవవైన్య పార్థులు వీరికి పరస్పరవివాహముగూడదు. ఇందులో మొదటివాడైన భార్గవునివిడిచి ఆయిదుగురు పరస్పరము వివాహము చేసికొనవచ్చును.

అథాంగిరసోగణాః

గౌతమోథభరద్వాజః కపిఃకణ్వోథముద్గలః। విరూపోహారితో విష్ణువృద్ధశ్చాష్టమోమతః॥ తత్రాయాస్యోచథ్యౌశిజకక్షీవద్దీర్ఘతామసాః। వామదేవో బార్హదుక్థో గౌతమస్యగణషట్కయః ॥ అష్టౌతి ప్రవరకాఃపంచప్రవరకోంతిమః॥ తథాహి॥ ఆంగిరసాఽయాస్య గౌతమాఇతి ॥ ఆంగిరస గౌతమోచథ్యాఇతి ॥ ఆంగిరసగౌతమౌశిజాఇతి॥ ఆంగిరసగౌతమకాక్షీవతాఇతి॥ ఆంగిరసగౌతమదైర్ఘతామసాఇతి॥ ఆంగిరసగౌతమ వామదేవాఇతి॥ ఆంగిరస గౌతమోచథ్యౌశిజబార్హదుక్థాఇతి ॥ ప్రవరేష్వృషీణాం సామ్యేనమిథోవివాహః ॥

తా॥ అంగిరసునిగణము ౧ గౌతముఁడు; ౨ భరద్వాజుడు, ౩ కపి ౪ కణ్వుఁడు, ౫ ముద్గలుఁడు, ౬ విరూపుఁడు, ౭ హారీతుఁడు. ౮ విష్ణువృద్ధుఁడు ౧ గౌతమునకు ఋషులు. ఆయాస్యౌచథ్యౌశిజకక్షీవద్దీర్ఘతామసులు- వామదేవబార్హదుక్థులు ఇందులో ఆరుగురు పంచప్రవరకులు. చివరవాడు త్రిప్రవరకుడు ౧ ఆంగిరసాయాస్య గౌతములు; ౨ ఆంగిరసగౌతమోచథ్యులు, ౩ ఆంగిరస గౌతమౌశిజులు, ౪ ఆంగిరసగౌతమ కాక్షీవతులు ౫ ఆంగిరసగౌతమ దైర్ఘతామసులు, ౬ ఆంగిరసగౌతమవామదేవులు, ౭ కు ఆంగిరసగౌతమోచథ్యౌశిజబార్హదుక్థులు; వీరికి యిద్దరుఋషులుకలిసినందున పరస్పరము వివాహము చేయఁగూడదు

అథ భరద్వాజగణః

భరద్వాజోథకుత్సోగ్ని వేశో్యహాజాకాయనస్తథా॥ స్తర్వస్తంభస్తంభశబ్దశ్శుంగశ్చాపికతస్తథా॥ శౌంగశైశిరిరాక్షిలబుఋక్షోవాదనఇత్యపి॥ తథామాతవచాగాగర్గ్యః కపిఃకపిలఇత్యపి॥ ఏతేషస్తదశోప్యష్టౌభరద్వాజగణషట్కయః॥ అత్రాదితఃకతాంతానాంప్రవరాస్త్రిః

ఆయువును, కీర్తిని, సంతానమును, పశువులను, లక్ష్మిని, పుష్టిని యిమ్ము. నీవు నీస్థానమందు స్థిరముగానుండుము.

అథ పుణ్యాహవాచనవిధిః

శ్లో॥ ద్వాత్రింశదంగుళందీర్ఘం సమంతాచ్చతురశ్రికం॥ రేఖే ద్వేకోణతఃకోణే తిర్యక్కుర్వీతపార్శ్వయోః॥ కోష్ఠానికారయేత్తత్ర ద్వాత్రింశత్సంఖ్యకానితు । పదవత్పర్శ్వయోస్తస్య పురతోగజతుండవత్॥ పశ్చిమేకలశాకారం నిర్మితంబ్రహ్మణాపురా । తదేవస్వస్తికంచేతి ప్రవదంతిమహర్షయః ॥ తండులేనంలిఖేద్భూమావాథాతుశుభకర్మణాం । రేఖాఃప్రాగాయతాఃపంచ రేఖాఃపంచోదగాయతాః॥ తన్మధ్యేస్థాపయేద్విశౌ సజలంకలశద్వయం । సౌవర్ణం రాజతంవాపి కాంస్యంవా తణ్డపూరితమ్ ॥ పాత్రేద్వేవిన్యసేత్తత్ర సౌవర్ణేరాజతేపివా । సఫలేకాంస్యపాత్రేవా న్యసేత్తండులపూరితే॥ సువర్ణపుష్పపత్రేచ్ఛపంచరత్నసమన్వితే। పత్నీపుత్రసమాయుక్తశ్శుభార్థీబ్రాహ్మణైస్సహ ॥పుణ్యాహవాచనంకుర్యాత్సర్వేష్వప్యభివృద్ధి కర్మసు॥ వివాహాంతేషుసర్వేషు గర్భాధానాదికర్మసు। నాందీశ్రాద్ధం సముద్దిశ్య స్వస్తివాచనమాచరేత్ ! స్వస్తివాచనమత్రేష్టంసర్వేషామృద్ధికర్మణాం। ఆదానంత్రేచకతత్య మితియజ్ఞవిదాంస్మృతమ్ ॥

తా॥ పుణ్యాహవాచనమునకు విధినిచెప్పుచున్నాడు. ముప్పదిరెండంగుళములు పొడవును, అంతటను నాలుగుఅంచులును, పార్శ్వములందు యొకకోణమునుండి మరియొకకోణమునకు అడ్డముగా రెండురేఖలనుండవలయును ఇట్టిమండలమందు ముప్పదిరెండుకోష్ఠములను. జేయవలయును. అనఁగా ముప్పదిరెండుఅంగుళములు బారున చతురశ్రముగ మండలమునుగీసి యిరుప్రక్కలనురెండురేఖలను గీయవలయును. ముప్పదిరెండుకోష్ఠములు అనఁగా పదములువచ్చును. దానికి యిరుప్రక్కల పదాకారమును. ముందు యేనుఁగుతుండముయొక్క ఆకారమును, పశ్చిమమందుకలశాకారమును జేయవలయును. అనఁగా యిట్లు బ్రహ్మచేత నిర్మింపఁబడినది. దీని స్వస్తికమని ఋషులు చెప్పుచున్నారు భూమియందు తండులములనుంచి వాటిమీద తూర్పుగా అయిదురేఖలున్నూ, ఉత్తరముగా అయిదురేఖలున్ను గీయవలెను. దాని మధ్యను జలముతో గూడిన కలశములను రెంటినియుంచవలయును. బంగారముతోగాని, వెండితోగాని చేయఁబడినవి రెండు కలశములనుంచవలయును. అథవా కంచుపాత్రలనైనా యుంచవలయును. వాటిలో తండులములనుంచవలయును. పుష్పములు

అక్షతలు పంచపల్లవములు వుంచవలయును. తాను భార్యాపుత్రాదులతోగూడి బ్రాహ్మణులతోగూడి పుణ్యాహవాచనమును జేయించవలెను. సకలబుద్ధికర్మలందును ముందు పుణ్యాహవాచనము జేయవలెను. వివాహోపనయన గర్భాధానాది శుభకర్మలందు నాందీశ్రాద్ధమునకు ముందు పుణ్యాహవాచనమునుచేయవలెను. అంతమందును ఆదియందును శుభకర్మలకు పుణ్యాహవాచనము చేయవలయునని శాస్త్రముగలదు.

అథ షోడశసంస్కారానాహ

భాష్యకారః ॥శ్లో॥ గర్భాధానం పుంసవనం సీమంతో జాతకర్మ చ । నామనిష్క్రమణంచాన్న ప్రాశనం చౌలకర్మ చ॥ తథోపనయనం చైవ మహానామ్నీ మహావ్రతం । ఉపనిషద్వ్రతగోదానం సమావర్తనకం తతః ॥ వివాహాంత్యేష్టికం చేతి సంస్కారాష్షోడశైవతు । ఏభిర్వై మునిభిః ప్రోక్తాః కర్తవ్యాహి ద్విజన్మనామ్ ॥

తా॥ బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులకు షోడశకర్మలు విహితములు. ౧ గర్భాధానము, ౨ పుంసవనము, ౩ సీమంతము, ౪ జాతకర్మ, ౫ నామకరణము, ౬ నిష్క్రమణము, ౭ అన్నప్రాశనము, ౮ చౌలము. ౯ ఉపనయనము; ౧౦ మహానామ్నీవ్రతము, ౧౧ మహావ్రతము, ౧౨ ఉపనిషద్వ్రతము, ౧౩ గోదానవ్రతము ౧౪ సమావర్తనము. ౧౫ వివాహము, ౧౬ అంత్యకర్మ ఇవి

అథ నాందీశ్రాద్ధమ్

స్మృత్యర్థసారే ॥ స్వపితృభ్యః పితా దద్యాత్సుత సంస్కారకర్మసు । యావద్వా వాపాంపుత్రస్య తావ దేవపితామహాః ॥ నాందీశ్రాద్ధం పితా కుర్యాదాద్యే పాణిగ్రహే బుధః। అతఊర్ధ్వం సుతః కుర్యాత్ స్వయం తత్రాంతరద్ధినైపితుః॥ నాందీముఖే కర్మణి సంప్రవృత్తే పితా యదా జీవతి తస్య పుంసః । యేషాం చ కుర్యాత్ స్వపితా స్వయం చ తేషాం చ కుర్యాదితి శాస్త్రసిద్ధమ్ ॥ యదాజీవత్పితా నాందీ శ్రాద్ధం కుర్యాద్విధానతః। పితుః పితామహాదీనాం మేషధర్మస్సనాతనః॥ మాతుః శ్రాద్ధం చ పూర్వం స్యాత్ పితౄణాం తదనంతరం। తతో మాతామహానాం చ వృద్ధౌ శ్రాద్ధత్రయం స్మృతమ్ ॥ ఏకైకస్మిన్ దినే శ్రాద్ధమేకైకం వృద్ధిసంజ్ఞితం। శుభార్థీ విధివత్కుర్యాద్దేశస్మిన్నపి వా దినే॥ హేమాద్రౌ॥ నాందీముఖేవివాహే చ ప్రపితామహపూర్వకం । నామసంకీర్తయేద్విద్వాన్ అన్యత్ర పితృపూర్వకమ్ ॥

గణః॥ వీతహవ్యశ్చ యాస్కశ్చ వాధూలో మౌనమౌకనౌ॥ శార్కరాక్షిశ్చ సార్ష్టిశ్చ శాలంకాయనజైమినీ। దైవంత్యాయన జాబాలీ సావర్ణిశ్చ గణస్మృతః॥ వీతహవ్యాదయస్త్వేషాం స్యుస్త్రిప్రవరకా అమీ॥ భార్గవవైతహవ్యసావేదసాఇతి॥ ఏవమేతత్ప్రవరకా మిథోమీనవివాహినః॥ ఉభౌగౌత్సమదశ్చైతౌ తృతీయో గణ ఇష్యతే॥ అనయోః ప్రవరాః॥ భార్గవగార్త్సమదశౌనకాఇతి॥ ఏవం ప్రవరసామ్యేన మిథోమీనవివాహినః॥ వాధ్ర్యశ్వో మిత్రయుశ్చైవ చతుర్థో గణ ఇష్యతే అనయోః ప్రవరాః॥ భార్గవదైవోదాసవాధ్ర్యశ్వాఇతి । ఏతత్ప్రవరసామ్యేన మిథో మీనవివాహినః॥ అథ వైన్యశ్చ పార్థశ్చ పంచమో గణ ఇష్యతే॥ ప్రవరాభార్గవో వైన్యః పార్థ ఇత్యేవ తే త్రయః ॥ ఏతేష్వేవం ప్రవరకా మిథో మీనవివాహినః ॥ మిథో వివాహ్యాః పంచైతే త్యక్త్వా భార్గవమాదిమమ్। జామదగ్న్యాదయః పంచమిథోగ్రాహ్యా వినాదిమమ్ ॥

తా॥ సమానప్రవరమందు వివాహముగూడదని చెప్పినందున ప్రవరవివరణ ఆవసరమైనందున దానిని చెప్పుచున్నాడు. ౧ భృగువు, ౨ అంగిరసుడు. ౩ కశ్యపుడు. ౪ అత్రి, ౫ వసిష్ఠుడు, ౬ అగస్త్యుడు, ౭ విశ్వామిత్రుడు వీరు సప్తమహర్షులు. ఇందులో భృగువునకు ౫ గణములు; అంగిరసునకు ౮ గణములు. మిగిలిన అయిదుగురికి యొక్కొక్కగణము. మొత్తము అష్టాదశ ౧౮ గణములు అయినవి అందు భృగుగణ పంచకము. జామదగ్న్యవీత హవ్యగృత్సమదవాధ్ర్యశ్వవైన్యులు ౧ జామదగ్న్యగణమునకు ఋషులు జామదగ్న్యుడు. వత్సుడు శ్రీవత్సుడు మాండవ్యుడు, మాండూకుడు: మాండూకేయుడు; ఐతిశాయుడు. వైరోహితుడు వాల్మీకి, పాణిని, జమదగ్నికుడు, ఋష్టిషేణుడు, ఆర్ష్టిషేణుడు, అనూపుడు, బిదవటుడు. ఇందులో మొదట పదిమందికి పంచప్రవరము కొందరికి త్రిప్రవరము. భార్గవచ్యావనాప్నువానౌర్వజామదగ్న్యులు పంచప్రవరము. శుద్ధజామదగ్న్యనకుభార్గవచ్యావనాప్నువానులు త్రిప్రవరము ఋష్టిషేణార్ష్టిషేణుల కు పంచప్రవరముభార్గవచ్యావనాప్నుశానార్ష్టిషేణానూపులు. బిదాదులకు పంచప్రవరము. భార్గవచ్యావనాప్నువానౌర్వబైదులు. ఇదియొకగణము. వీరుపరస్పరము వివాహము చేసికొన గూడదు. ౨ తరువాత వీతహవ్యగణము. వీతహవ్యుడు, యాస్కుడు, వాధూలుడు: మౌనుడు, మౌకనుడు, శార్కరాక్షుడు, సార్ష్టిడు; శాలంకాయనుడు, జైమిని, దైవంత్యాయనుడు, జాబాలి. సావర్ణి వీరందరు త్రిప్రవరకులు. భార్గవవైతహవ్యసావేదసులు. వీరికి పరస్పరవివాహముగూడదు. ౩ గృత్స్ని

ధిరితిచాప్యథా॥ కపిపుత్రా స్సమాఖ్యాతా స్తేషాంక పివివివ్యతే। కపిన దిత్యనేనపతేషాం భరద్వాజకులే వివాహాసిద్ధిరిత్యుక్తమ్ ॥ కపిపుత్ర త్యాత్క్రామిథో మిధానవివాహినఇత్యుక్తం అత్రిప్రయోగపారిజాతే॥ భరద్వాజగణస్యాపి తథా కపిగణస్యచ। వివాహోనవిధేయ స్స్యాద నోన్యన్యంనికదాచనేతి ॥

తా॥ తరువాత కపిగణము యిందు యెనిమిదిమంది పుత్రులు అనఁగా కపికి యెనమండ్రు పుత్రులు. కాఁబట్టి గార్గ్యకపికి స్వాతంత్ర్యముగలదు. అందు వలన వీరందరికి భరద్వాజులతో వివాహము అంగీకరించఁబడినది. అనఁగా స్వస్వ గణమును విడిచి పరగణముతో వివాహముచేసికొనవచ్చును. స్మృతివచనముకపులు యిద్దరు అందులో వకడు స్వతంత్రుఁడు, మరియొకఁడు అస్వతంత్రుఁడు. అనఁగా వివాహమందు స్వతంత్రుఁడు అందువలన స్వతంత్రుఁడైన కపికి భరద్వాజకుల ముతో వివాహము విహితము. గ్రంథాంతరతాత్పర్యము. వకకపి హారీతునకు క్రింద పరులతో పరస్పరవివాహములేదు. కపులకు వివాహముగూడదనువారుగాక మిగిలినవారితో వివాహము విహితము ఆశ్వలాయన గృహ్యపరిశిష్టమందు స్పష్ట ముగా భరద్వాజులలో కపులకు పరస్పరవివాహము చెప్పఁబడియున్నది. ఇందులో విశేషము మహీయ్యాభిదానకులతోను, ఉరుక్షులతోను, కపులతో: ముగ్గురితో వివాహము చెప్పఁబడియున్నది. ఈకపికి ప్రవరత్రయము, ఆంగీరస, మహీయవ ఉరుక్షయములు, తరస్థితి తరబిందుళల్కా పతంజలి బూయసిద్ధాణ్ణిక జలందరులు కపిపుత్రులు యెనమండుగురు వీరికి భరద్వాజులతో వివాహముగూడును. వీరిలో వీరికిమాత్రము వివాహముగూడదు భరద్వాజగణమునకున్నూ కపిగణమునకున్నూ పరస్పరవివాహము విహితము,

అథ కణ్వగణః

అంగిరసాఽజామిళాఃకణ్వాశ్చపిత్రియోప్యమీ। మిథోపివా హంనాహాఁంతి సమానప్రవరాయతః ॥ కేచిత్ప్రవరానన్యానేవా హుః॥ ఆంగిరసఘోరకణ్వాఇతి ॥

తా॥ అంగీరసుఁడు అజామిళుఁడు కణ్వుఁడు వీరు ముప్వురు సమాన ప్ర వరలుగాన పరస్పర వివాహము చేసికొనగూడదు కొందరు ప్రవరలోనే మార్పు అంగీరస ఘోర కణ్వులు అనిచెప్పుచున్నారు.

అథ ముద్గలగణః

ముద్గలశ్చతి వేదీచ తార్క్ష్యోభార్మ్యత్రిక్ష్యఏవచ। మూర్ధలశ్చేతి కంచైతే ముద్గలస్యగణఏకయః ॥ ఏతేషాంత్రిప్రవరాః ॥ అంగిరస

యుక్తం పూరయేచ్ఛీతళంజలం । ప్రతికుంభేమహావిష్ణు మత్రో దేవేతిపూజయేత్ ॥ అర్కంచపూజయేద్భక్త్యా గాయత్ర్యాప్రణవే నచ। అర్కస్యోత్తరదిగ్భాగే స్థండిలంకారయేద్బుధః ॥ వరస్తత్రైవ చాజ్యేన జుహుయాదాహుతీరథ । షడాహుతీస్సృతేణైవ సంగోభి శ్చైకయాబుచా (రిత్యృచైకయా) ॥ శు ॥ యస్మైత్వాకామకా మాయ వయంసమ్రాడ్యజామహే।తమస్మభ్యంకామందత్త్వాథేదం త్వంఘృతంపిబ ॥ యస్మైత్వాకామకామాయే త్యృచైకయాతతః పరం॥ హుత్వావ్యాహృతిభిశ్చైవ కుర్యాత్స్విష్టకృదాదికమ్।ఆచా ర్యాయాథగాందద్యా ద్దక్షిణాంచైవశక్తితః।పునరర్కంతుసంపూజ్య మంత్రేణానేనచార్థయేత్ ॥ ఆయుర్దేహి యశోదేహి ప్రజాందేహి పశూనపి । దేహి మేర్క శ్రియంపుష్టిం స్వస్థానేత్వంస్థిరోభవ ॥

తా॥ ప్రథమ ద్వితీయ భార్యలు మృతులైననూ లేకసంతానహీనులైననూ లేక రోగాయోగ్యులైననూ తృతీయ భార్యను చేసుకొనదలచిన పురుషుఁడు తృతీయ వివా హము శాస్త్రనిషిద్ధముగాన తృతీయవివాహస్థానమందు అర్కవివాహముగాని; కదళీ వివాహముగాని, అంగుళీవివాహముగాని జరుపుకొని చతుర్థవివాహమును జేసికొన వలయును. అట్లుగాక తెలియకగాని తెలిసిగాని తృతీయవివాహముస్త్రీని జేసికొన్న యెడల ఆస్త్రీ విధవయగును. అనఁగా తాను మృతుఁడగును. లేక జీవించియున్న యెడల ధనము ధాన్యము నశించి రోగిఅగును. గనుకతృతీయవివాహము స్థానమందు అర్కాదివివాహవిధిని చెప్పుచున్నాడు. వివాహోక్తసుముహూర్తమందు బంగారము తో అంగుళీయకరూపముగా కన్యనుజేయించి చిత్రవస్త్రమునుగట్టి తెల్లనిబియ్యము మీదవుంచి గంధపుష్పాక్షతలతో బ్రాహ్మణులచేత ఆశీర్వాదములుచేయించి వివాహ మంత్రములనన్నిటిని చెప్పవలయును. అర్కవృక్షసమీపమందు క్షీరము త్రాగ వలెను. అర్కవివాహములను చెప్పుచున్నాడు. అర్కవృక్షమనఁగా జిల్లేడుచెట్టు. ఇది సూర్యనిపుత్రిక.అర్కసమీపమునకుబోయి పుణ్యాహముచేయించి హిరణ్యము తో నాందీశ్రాద్ధమునుజేసి అష్టవర్గపూజచేసి ఆచార్యుఁడు కన్యాదాతస్థానమందుండి వివాహముగోరువానిని పరస్థానమందుంచి మధుపర్కముతో బూజించవలయును. తరువాత అర్కసన్నిధిని నిలవఁబడి ప్రార్థించవలయును. "మూఁడు శ్లోకములం దుండు స్వామీ! యేఁడు గుఱ్ఱములుగలవాడా ! ఛాయాసమేతా ! రవీ ! మూఁడవ వివాహమువలనగలుగు దోషమును పరిహరించుము. సుఖమునుజేయుము"అనిప్రా ర్థించవలయును. తరువాత ఆపోహిష్ఠాదిమంత్రములతో అభిషేకముచేయవలయును

తెల్లనివస్త్రము చుట్టవలయును. దారములతోను గంధపుష్పములతోను బూజించవలయును. బెల్లముతో గూడిన అన్నమును నివేదనచేయవలయును. తాంబూలమును నివేదనచేయవలెను. తరువాత "మమప్రీతికరాచేయం-మృత్యుంచాశువినాశయ" అను మంత్రమునుచెప్పుచు అర్క-వృక్షమునకు ప్రదక్షిణమునుజేయవలయును. మంత్రార్థము. ఈవృక్షము నాకు సంతోషదాయకము, నాచేత వరముల నడుగబడియిచ్చును. అనాదివృక్షము. సూర్యునకుకూతురు. బ్రహ్మవల్ల సృష్టింపఁబడినది. సమస్తప్రాణులకు మేలుచేయునది. వృక్షములలోపల మొదటిది. దేవతలకు సంతోషమునిచ్చునది. మూఁడవవివాహమువల్లగలుగు దోషమును ఆసఁగా మృత్యువును నశింపజేయును. ఇట్లు ప్రార్థించి కన్యావరణములను యివ్వవలయును. గోత్రమును సంబంధమునుచెప్పి త్రిపురుషులను చెప్పవలెను. ప్రవరము చతుస్సాగరపర్యంతం గోబ్రాహ్మణేభ్య శ్శుభంభవతు కాశ్యపావత్సారాని తత్ప్రయార్షేయ ప్రవరాన్విత కాశ్యపగోత్రోద్భవస్య అర్క-దేవస్యన ప్త్రీం - పునఃప్రవరముక్త్వాసవితృదేవస్య పౌత్రీం-పునఃప్రవరముక్త్వా ఆదిత్యదేవస్యపుత్రీం- పునఃప్రవరముక్త్వా అర్క-నామ్నీంకన్యాం ఇతి తరువాత సుముహూర్తాదికమును ఆచార్యుఁడు చేయవలెను. మంత్రముతో ఆచార్యుఁడు ఆకన్యకనువరునకివ్వవలయును. మంత్రముశ్లో॥ అర్క-కన్యామిమాంవిప్ర యథాశక్త్యావిభూషితాం । గోత్రాయశర్మణేతుభ్యం దత్తాం విప్ర సమాశ్రయ॥ ఇతితరువాత కంకణమును నూతనవస్త్రమును మంగళసూత్రమును కట్టవలయును. వారివారి శాఖరీతికా వివాహప్రయోగమును జరుపవలయును. గాయత్రితో జరుపవలయునని కొందరందురు. వరుఁడు అర్క-మునకుముందుగా నాలుగు కుంభములను (కలశములను) వుంచవలయును. ఋష్త్విజ అను మంత్రములను నుంచవలయును. ప్రతికుంభమునకు వస్త్రమునుచుట్టవలయును. సూత్రముతో మూఁడుచుట్లు చుట్టవలయును. పసుపు కుంకుమ గంధముతో ఆజలమును పూజించవలయును. అతో దేవమంత్రముతో ప్రతికుంభమందు విష్ణువును బూజించవలయును. నాయత్రితోను, ప్రణవముతోను, సూర్యునిగూడాపూజించవలెను. లేక అర్క-వృక్షమున కుత్తరభాగమందు స్థండిలమందు అగ్నిప్రతిష్ఠాపనచేసి వరుఁడు ఆజ్యముతో సంగోభిరిత్యాది మంత్రములతో ఆరుహోమములుజేయవలయును వ్యాహృతిహోమమునుజేసి స్విష్టకృద్ధోమమును జేయవలయును. ఆచార్యునకుగోవునివ్వవలయును యథాశక్తిగా దక్షిణయివ్వవలయును, తిరిగి అర్క-మును బూజించి ప్రార్థించవలయును. మంత్రము శ్లో॥ ఆయుర్దేహియశోదేహి ప్రజాందేహివరూనపి । దేహిమేర్క-శ్రియంపుష్టిం స్వస్థానేత్వంస్థిరోభవ॥ అర్థము. ఓఅర్క-వృక్షమా నాకు

ప్రకీర్తితాః ॥ ఆంగిరసబార్హస్పత్య భారద్వాజ ఇతి॥ శౌంగశైశిరాత్యక్షీలాః పంచప్రవరాః॥ ఆంగిరసబార్హస్పత్యభారద్వాజకాత్యాక్షీ-గా ఇతి॥ ఋక్షాదీనాంపంచప్రవరాః ॥ ఆంగిరసబార్హస్పత్య భారద్వాజశైన్యగార్గ్య ఇతి ॥ ప్రవరేద్వ్యృషేణసామ్యేన మిథోమీనవివాహినః ॥

తా॥ భరద్వాజగణమునకు ఋషులు ౧ భరద్వాజుఁడు ౨ కుల్యుడు ౩ అగ్నివేశ్యుఁడు, మౌద్గాయనుఁడు, ౫ సర్వస్తంభుఁడు: ౬ స్తబ్ధుఁడు, ౭ శుంగుడు ౮ కతుఁడు, ౯ శౌంగుడు ౧౦ శైశిరి ౧౧ అక్షీలుఁడు, ౧౨ ఋక్షుఁడు ౧౩ వాదనుఁడు, ౧౪ మాతవచుఁడు ౧౫ గార్గ్యుడు. ౧౬ కపి ౧౭ కపిలుఁడు. వీరుపదిహేడుగురు. ఇందు మొదటివాడుమొదలు కతునివరకు మూఁడుప్రవరలుఅంగిరసబార్హస్పత్య భారద్వాజులు- శైంగశైశిరి అక్షిలులకు పంచప్రవరలు అంగిరసబార్హస్పత్య భారద్వాజ కాత్యాక్షీలులు, ఋక్షుఁడు మొదలగువారికి పంచప్రవరలు-ఆంగీరసబార్హస్పత్యభారద్వాజశైన్యగార్గులు - ఇందులో యిద్దరుఋషులు సమానులగుటవలన వీరికి పరస్పము వివాహముగూడదు.

అథ కపిగణః

గౌతమాదివ దేవా యంగణః పుత్రాప్రకాన్వితః॥ అతోగాగ్యకపేథ్రణతుర్ణస్యాతంత్ర్యంచపిశేషతః॥ భరద్వాజైస్సహాతోస్యవివాహోంగీకృతోఖిలైః। గణంస్వస్వపహాయాంధవివాహాశ్నభదోభవేత్ ॥ తథాచోక్తంస్మృత్యర్థసారే॥ కపీప్రసిద్ధావుదితావిహద్వ్యాస్వతంత్రఏక స్వపరోస్వతంత్రః॥ తత్రస్వతంత్రస్యకపేర్వివాహంమిథోభరద్వాజకులేనచాహురితి॥ గ్రంథాంతరేప్యయమర్థః ప్రకారాంతరేణదర్శితః। తత్రికతిచిద్భారద్వాజానభిధాయోక్తమ్। నాతఃపరేషాం హారితాదథస్తాన్మిథోవివాహంతుకపిర్న యాస్యతి॥ అవివాహ్యాభృశఃపర్యుదస్తానాం కపీనాంచవివాహోస్తీత్యుక్తంభవతి॥ ఆశ్వలాయనగృహ్యాపరిశిష్టేతు స్పష్టతయాభరద్వాజేషుకపీనాంవివాహసద్భావఇత్యభ్యమజ్ఞాయి భరద్వాజకుతెకేషాంచిద్వివాహమభిదాయోక్తమ్ఏతేషాంతు విశేషోయం మహార్షప్రప్రభిదానశైః। ఉరుక్షయ్యసైన్యకపిభిఃవివాహత్రిభిరిష్యతే ॥ అయం కపిప్రప్రవరకః ॥ ఆంగిరసమహీయవోరుక్షయనేతి॥ అత్రికపిభిరితిబహువచనం తత్పుత్రాభిప్రాయేణ। తేచాప్యుక్తాః తరస్థితితరశ్చాపి బిందుశల్క-ఃపతంజలిః। భూయసీథాణిఃకశ్చైవ జలం

సనమాస్యంచ శ్రాద్ధంమాతుర్మృతేహని। కుర్యాత్పిండవిధానేన పితర్యపిచజీవతి॥ ఆపత్న్యన్న వమీశ్రాద్ధం యావద్దైవతర్తతేపితా॥ తత్రైవలుప్యతే శ్రాద్ధం మృతిసాన్యదపిపైపితా॥సువాసిన్యాః మృతాయాంచ యచ్ఛ్రాద్ధంప్రతివత్సరమ్।సువాసిన్యైప్రదాతవ్యం బ్రాహ్మణైస్సహభోజనమ్॥ సంవర్తః॥ శ్రాద్ధేసువాసినీగ్రాహ్యా పూజాయుక్తాసతివ్రతా। సద్వంశోజాసువాసిన్యైనాపూజ్యాసతుగర్భిణీ॥

తా॥ తండ్రి జీవించియున్నవాడు జీవత్పితృకుఁడనఁబడును, అట్టివాడుదర్శశ్రాద్ధమును, గయాశ్రాద్ధమును, మహాలయశ్రాద్ధమును జేయఁగూడదు. నల్లనువ్వులతో తర్పణము జేయఁగూడదు. తీర్థములందు తీర్థప్రయుక్తముగా క్షౌరము చేయించగూడదు. తండ్రి తనతండ్రి శ్రాద్ధమును పెట్టుటకు శక్తుడుగానపుడుతండ్రియొక్క ఆజ్ఞమీద కుమారుఁడు తాతగారిఆబ్దికమును పెట్టవచ్చును.నాందీశ్రాద్ధమును తీర్థశ్రాద్ధమును తండ్రి సన్యసించినయడల తాతగారి ప్రత్యాబ్దికమమ్మా, తండ్రి పతితుఁడైనపుడును తండ్రి యేపితరులకు శ్రాద్ధమునుపెట్టునో ఆపితరులకు కుమారుఁడు పెట్టవలయును. పతితుఁడనఁగా వర్ణభ్రష్టుఁడు ౧ కుమారునియొక్కయు. కుమార్తెయొక్కయు వివాహము, ౨ పుత్రుఁడుజనించినపుడు, ౩ పుత్రేష్టియందు: ౪ సోమయజ్ఞము ౫ తీర్థము ౬ యోగ్యుడైన బ్రాహ్మణుఁడు సంప్రాప్తించినపుడును జీవత్పితృకుఁడు శ్రాద్ధములను బెట్టవలయును మహాలయపక్షమందలి నవమీశ్రాద్ధమును: గయకువెళ్ళినపుడు: తల్లియొక్క ఆబ్దికమఁడును తండ్రియున్ననూకుమారుఁడు శ్రాద్ధమునుచేయవలయును. తండ్రిచనిపోయినతరువాత నవమీ శ్రాద్ధమును జేయగూడదు. తల్లిమొదలగు సువాసినీలశ్రాద్ధమందు బ్రాహ్మణులతోగూడా సువాసినికిగూడా భోజనము సువాసిని నియుద్దేశించిపెట్టవలయును.ఆశ్రాద్ధభోజనీయగు సువాసిని. సంతానవతిగా నుండవలయునుగాని సంతానములేనిది పనికిరాదు.గర్భిణీ స్త్రీ పనికిరాదు. మంచివంశమందు బుట్టినదిగా నుండవలయును.

అథ సపత్నీమాతృవిషయమ్

సారావళ్యామ్ ॥శ్లో॥ ఏకభర్తృకపత్నీనా మపుత్రా నిధనంగతా। అన్యస్యాఃపుత్రవత్త్వేపి కర్తాభర్తైవతత్ర తు॥ అత్రకేచిద్విశేషమాహుః॥ సాపత్నజననీ యస్య పితోర్ధ్వజీనతోర్మృతా। అపుత్రాయదిసాచాపి తస్యాఃకార్యాఃకథంక్రియాః॥ అత్రి మనుః॥ సర్వాసామేకపత్నీనా మేకాచేత్పుత్రిణీభవేత్ ।సర్వాస్తాస్తేనపుత్రేణ పుత్రిణ్యో మనురబ్రవీత్॥ఏకైవపుత్రిణీచాంతు వ్యాపుత్రా నిధనంగతా। తస్యాః క్రియాదికంకేన కర్తవ్యం పైతృమేధికం। ఏకేనైవతు

తా॥ విశ్వామిత్రగణమును చెప్పుచున్నాడు. విశ్వామిత్రుడు; దేవరాతుఁడు: చకితుఁడు; గానవుఁడు, మనుః, తత్తాలకి, వాలఖిల్యుఁడు, యాజ్ఞవల్క్యుఁడు, కౌశికుఁడు, ఉలూకుఁడు, బృహదగ్ని; ధూమ్రుఁడు, శాతాతపుఁడు.శాలంకాయనుఁడు, శాలాగ్ని, శాలావతుఁడు, ఔదకుఁడు, శ్రీమతుఁడు, దైవతరసుడు, కామకాయనుఁడు, దైవశ్రవుఁడు, ధనంజయుండు, మధుఛందుఁడు, అజుఁడు,అజ్యుఁడు,రోహిణుఁడు, రౌహిణుఁడు; అష్టకుఁడు, లోహితుఁడు, పూరణుఁడు, పారిభాషయుఁడు, ఊరణుఁడు, కతుఁడు, కాశీరుఁడు. కాత్యుఁడు, అక్షీలుఁడు, అఘమర్షణుఁడు, సనూపనుఁడు, సథూమ్రుఁడు: పౌవర్ష్యుఁడు: జతరుఁడు: ఏకహవ్యుఁడు: అగ్నివేశ్యుఁడు శాలంకాయనుండు; శాలాక్షుండు; లోహితాక్షుఁడు: జహ్నువు- ఇంద్రకౌశికుఁడు: ఘృతకౌశికుఁడు, వీరువిశ్వామిత్రగణర్షులు.విశ్వామిత్రగణమునకు ప్రవరత్రయం ఎట్లనఁగా- విశ్వామిత్ర దేవరాతాదులకు విశ్వామిత్ర దేవరాతౌదకులు. శ్రీమతాదులు నలుగురికి విశ్వామిత్ర దైవతరసదైవశ్రవసులు. ధనంజయాది నలుగురికి విశ్వామిత్రమాధుఛందస ధనంజయులు. అజాజ్యులకు విశ్వామిత్ర మాధుఛందసాజ్యులు. రోహిణాదులకు విశ్వామిత్రరోహిణాష్టకులు, అష్టకాదులు ఇరుగురికి విశ్వామిత్రాష్టకపూరణులు. కతాదులు నలుగురికి విశ్వామిత్రకాత్యాక్షీలు.అఘమర్షణాదులు యెనమండుగురకు విశ్వామిత్రాఘమర్షణాగ్నివేశ్యులు, శాలంకాయనాదులు అరుగురికి విశ్వామిత్ర శాలంకాయనకౌశికులు. ఇట్లు విశ్వామిత్రగణమునకు ఋషిప్రవరము చెప్పఁబడినది. ఇట్లుసప్తర్షులకు గణములు గోత్రములు ప్రవరలు చెప్పఁబడినవి. ఇందులో ప్రవరలో ఒక్కఋషికలిసిననుసమానగోత్రముతోసమానులగుదురు. భృగుగణమునందున అంగిరోగణమందుమాత్రముఒక్కఋషికలిసినందున సమానగోత్రసామ్యమురాదు ఇద్దరుఋషులుకలిసినయడల వచ్చును.పంచార్షేయులకు ముగ్గురుఋషులు కలిసిన సమానగోత్రత్వము వచ్చును. ఇట్లుముందుగా ౧౬౪ ఘట్టములో చెప్పఁబడినప్రకారము అష్టాదశ ౧౮ గణములుగలవు. వీరికి పరస్పరవివాహమునుగురించి యిదివరకే చెప్పియున్నాము. విశేషముగా యిప్పుడు చెప్పుచున్నాము. భృగుగణమువారికిన్ని అంగిరసగణమువారికిన్ని స్వగణమునుండి అన్యగణమునకు అనువృత్తియున్నందున సగోత్రత్వము సంప్రాప్తమైనది.అందువలన వారు పరస్పరవివాహము చేసికొనగూడదు. ఇతరులు తమతమ గణములను విడిచి యితరగణములతో వివాహము చేసికొనవచ్చును. గణాంతరమందునుసమానమైన ఋషినామమున్నయడల గూడదు. ఆసమనన మవివరమును చూపుచున్నాము కపులయిద్దరు ఇందొకడు స్వతంత్రుడు. మరియొకడు అస్వతంత్రుడు. గణభేదముగలవారు విశ్వామిత్రభరద్వాజుల లోకతాక్షీరులు యిద్దరున్నారు విశ్వామి

తుఁడు వైతహవ్యుఁడు శాలంకాయనుండు యిద్దరున్నారు. విశ్వామిత్రగణము అందు ధనంజయుండువకడు రెండుమారులనఁగా రెండునామములుగలవాడున్నాడు విశ్వామిత్రునితోను శుంగునితోను భరద్వాజునకు శైశిరునకు సంబంధమున్నది. అందువల్ల ద్వ్యాప్రవరగణము వీరికి వివాహముగూడదు. సంకృతి; పూతిమాషుఁడు, శంభు, శైవంగవుఁడు, శండిలుఁడు; వ్యాఘ్రపాదుఁడు వీరు భరద్వాజకులమందు బుట్టినవారు. వీరిని వసిష్ఠుఁడు ధనమిచ్చి కొన్నాడు. వీరికి పరస్పరవివాహము గూడదు. జామదగ్న్యుండు దేవరాతుఁడున్నూ విశ్వామిత్రకులమున కివ్వబడినారు వీరిద్దరు దత్తపుత్రులగుటవల్ల పరస్పరవివాహముగూడదు. అవష్టి, అకులి; శాత్రి రాజచారి; సౌరజుండు, క్షీరజుండు, బాహవు, సైరంధ్రి-రాజసేవకుండు, స్వాకుబి ఖపులింగుండు, లౌకాక్షి, శారదంబకుండు, వీరుపదమగ్గురు గౌతమవంశమునందు బుట్టినవారు. వీరిని కాశ్యపుఁడును,వసిష్ఠుఁడును ధనముతో కొన్నారు.వీరికి స్వాతంత్ర్యముగలదు గాన మునిత్వమువచ్చినది. ఈస్వామ్యము "రాత్రియందు నాకు, పగలునీకు" అని నియముతోగూడినది. అనఁగా రాత్రిమేము ప్రభులము, పగలు మీరుప్రభులు అను నిబంధనచేసికుని అధిపతులైనారు. యీ మూఁడుగణములవారు అనఁగా సంకృతిమొదలుశారదంబకుఁడువఱకు గలవారు పరస్పరవివాహము చేసికొనగూడదు. అట్లుగానే స్మృతివచనము జమదగ్నిగణమువారికిన్ని, విశ్వామిత్రగణమువారికిన్ని,దేవరాతగోత్రములవారికిన్నిపరస్పరవివాహముగూడదు.భరద్వాజగణమువారికిన్ని, విశ్వామిత్రగణమునకున్ను, కత, శైశిర, శుంగులతోవివాహము లేదు. కశ్యపగణమునకు, వసిష్ఠగణమునకు, సంకృతి, పూతిమాషులకు పరస్పర వివాహముగూడదు. ఆత్రేయగణమునకు, విశ్వామిత్రగణమునకు ధనంజయ గోత్రముతో వివాహముగూడదు. భరద్వాజగణమునకు కపిగణమునకు పరసకిర వివాహములేదు. మౌద్గలగణమునకు విరూపగణమునకు వివాహముగూడదు. శుంగ శైశిరులకువలె దత్తక్రీతాదులైన ద్వ్యాముష్యాయణులకు పరస్పర వివాహముగూడదు. దత్తుడనఁగా యివ్వబడినవాడు క్రీతుఁడనఁగా కొనఁబడినవాడు- ద్వ్యాముష్యాయణుఁడనఁగా ఒకనికిబుట్టి దత్తకుడుగాగాని: క్రీతుఁడుగాగాని మఱియొకనికి పుత్రుడైనవాడు- గణమనఁగా సంఘము అనఁగా సంతానమని భావము. ఈ ద్వ్యాముష్యాయణులలో విశేషమున్నది. ఒక తండ్రికిబుట్టినయిద్దరికి భిన్నగోత్రులైన యిద్దరికియిచ్చెదరు. అలాభిన్నగోత్రులైననూ వారిద్దరుమొదలు వక్క-గోత్రమందు బుట్టినవారేగనుక పరస్పరవివాహము చేసికొనగూడదు. కానిఆయిద్దరితరువాత వారి సంతానములకు తండ్రులనుగ్రహించినవారి గోత్రములేగనుక పరస్పరము వివాహము చేసికొనవచ్చును. క్షత్రియవైశ్యులు గురువుయొక్క- గోత్రప్రవరగలవారు

గాన వక గురుశిష్యులు పరస్పర వివాహము చేయరాదు. తమగోత్రము తెలియని బ్రాహ్మణులకున్ను గురుగోత్రమేగతి. వారికిన్ని పరస్పరవివాహములేదు.బ్రాహ్మణులైననూ తమవారెవ్వరో తెలియనివారికి ఆచార్యగోత్రమె విహితము, ఈపక్షమందును అట్టిగోత్రమునకు సమానగోత్రమువారితో వివాహముగూడదు. తెలియకగాని ప్రమాదమువల్లగాని తెలిసియు వివేకాభావముతోగాని సమాన ప్రవరగోత్రమైన కన్యను వివాహముచేసికొన్నయెడల ఆకన్యనుతల్లినివలె పరిపాలించవలయునుగాని భార్యగానంభోగాదుల కుపయుక్తముగా చేయగూడదు.ఇదియే ఆవివాహమునకు ప్రాయశ్చిత్తము.

ఇతిశ్రీనారాయణభట్ట విరచితాయాం
ధర్మప్రవృత్తౌ గోత్రనిర్ణయ
ప్రకరణం సమాప్తము
శ్రీహయగ్రీవాయనమః

•••• • • •

అథ జీవత్పితృకశ్రాద్ధవిధిః

ఆమశ్రాద్ధంగయాశ్రాద్ధం శ్రాద్ధంచాపరపక్షికమ్ ॥ నజీవత్పితృకఃకుర్యాత్తిలైఃకృష్ణైశ్చతర్పణం॥ నజీవత్పితృకఃకుర్యాన్ముండనంత్వేధిఃశంచయత్ । మహాలయంగయాశ్రాద్ధంవహన్నంపితృతర్పణం శ్రాద్ధాదికంయదాకర్తుమశక్తశ్చపితాయది॥ తదాపుత్రేణకర్తవ్యమవశ్యంపితురాజ్ఞయా ॥ పరాశరః ॥ విద్యమానేపిపితరి శ్రాద్ధంకర్తుముపస్థితమ్ । పితృవత్పితృపితాద్రేః కుర్యాచ్ఛ్రాద్ధమసంశయః ॥ తథాచ వృద్ధాతీర్థేచసన్యస్తే తాతేచపతితేసతి॥ యేభ్యఏవ పితాదద్యాత్తేభ్యోదద్యాత్స్వయంసుతః॥ ఉద్వాహేపుత్రజననేపుత్రేష్ట్యాంసౌమికేమఖే॥ తీర్థేబ్రాహ్మణఆయాతే షడేతేజీవతః పితుః ॥ గృహ్యపరిశిష్టే॥ అన్వష్టక్యంగయాశ్రాద్ధం ప్రాప్తాసత్యాం మృతేహని। మాతుఃశ్రాద్ధం సుతంకుర్యాత్ పితర్యపిచజీవతి । అన్వష్టక్యమిత్రిప్రేతపక్షే నవమీశ్రాద్ధమిత్యర్థః॥ నజీవపితృకఃకుర్యాచ్ఛ్రాద్ధంమాతుఃక్షయాదృతే।ఋతేచ నవమీశ్రాద్ధం మృతచ్ఛపిలుప్యతే॥ తదాచగోభిలః॥జీవమానఃపితాయస్యమాతాచేన్మ్రియతేయది॥ ప్రేతపక్షేనవమ్యాంతు మాతుశ్రాద్ధం విధీయతేమహాలయే

విక్రీతః కృత్రిమస్స్యాత్స్వయంకృతః ॥ దత్తాత్మాతుస్వయందత్తో గర్భేవిన్నస్సహోఢజః ॥ ఉత్సృష్టోగృహ్యతేయస్తుసోపవిద్ధోభవేత్సుతః। పిండదోంశహరశ్చైషాం పూర్వాభావేపరఃపరః। మనుః ॥ యఏతేభిహితాఃపుత్రాఃప్రసంగాదన్యబీజజాఃయస్యతేబీజతోజాతాస్తస్యతేనేతరస్యతు॥ ప్రయోగపారిజాతే॥ జ్యేష్ఠఏవసుతఃకుర్యాద్దవిభక్తైస్సహానుజైః॥ పితృశ్రేవాబ్దికంశ్రాద్ధం మన్యేషాంనచతైస్సహ ప్రత్యబ్దంపార్వణేనైవ విధినాక్షేత్రజౌరసౌ। కుర్యాతామితరేకుర్యురేకోద్దిష్టం సుతాదయః ॥ ఔరసఃపార్వణేనైవ పితృర్వైవిధినాచరేత్॥ క్షేత్రజాద్యాస్సర్వే ప్యేకోద్దిష్టవిధానతః॥ ద్వ్యాముష్యాయణాకాదద్యుర్ద్వాభ్యాం పిండోదకేపృథక్ పితౄన్దారతృగ్రహీతోస్తు శ్రాద్ధంకుర్యుస్సయోరపి॥ యస్యయోబీజతోజాతస్తస్యవైపార్వణంస్మృతమ్॥ ఏకోద్దిష్టమథాన్యస్య విధిరేవఉదాహృతః॥ పితుశ్చైవగృహీతుస్తు మాతుశ్చైవతథైవతు। దత్తఃకుర్యాత్త్రయోరేవనాన్యేషాంతుకదాచన ॥

తా॥ యాజ్ఞవల్క్యుడు విజ్ఞానేశ్వరీయమందు చెప్పుచున్నాడు. ౧ధర్మపత్నియందుబుట్టిన కుమారుడు . ఔరసుడు. ౨ పుత్రికాపుత్రుడు దౌహిత్రుడు వీడు ఔరసతుల్యుడు. ౩సగోత్రునివల్లగాని అన్యగోత్రునివల్లగానితనభార్యయందు బుట్టినవాడు క్షేత్రజుడు ౪ తనగృహమందు ప్రచ్ఛన్నముగా బుట్టినవాడు గూఢజుడు ౫ పెళ్ళిగానికన్యకను బుట్టినవాడుకానీనుడు, వీడుమాతామహునికొమారుడేను ౬ రెండుమారులు పెళ్ళాడినదానికి బుట్టినవాడు పౌనర్భవుడు. ౭ తల్లిదండ్రులచేత యివ్వబడినవాడు దత్తుడు, ౮ తల్లిదండ్రులచేత అమ్మబడినవాడు క్రీతుడు. ౯ స్వయంగాతాను తెచ్చుకున్నవాడు కృత్రిముడు. ౧౦ స్వయంగా తానువచ్చిచేరినవాడు దత్తాత్ముడు. ౧౧ పెళ్ళిగాకముందు గర్భములోవుండగా పెళ్ళిచేసినతరువాత బుట్టినవాడు సహోఢజుడు. ౧౨ తల్లివిడిచినతరువాత తీసికొనిరాబడినవాడు అపవిద్ధుడు. ఇట్లు ద్వాదశపుత్రులు, వీరిలో పూర్వపూర్వుడుచని పోయినతరువాతవరుడు కర్తయు భాగహరుడునుఅగును. మనువు బీజముప్రధానముగనుకయెవ్వనిబీజమువలన యెవ్వడుబుట్టినాడోవాడు వానికుమారుడని చెప్పెను సోదరులు అవిభక్తులుగా న్నంతవఱకు జ్యేష్ఠకుమారుడు తమ్ములతోగూడి మాతాపితరుల శ్రాద్ధములను జేయవలయును. ఇతరులశ్రాద్ధమును తాను వేరుగానే చేయవలయును. పైనచెప్పిన౧౨ మందిలోను ఔరసుడు, క్షేత్రజుడుమాత్రమే మాతాపితరుల శ్రాద్ధ

అథ విశ్వామిత్రగణః

శ్లో॥ విశ్వామిత్రోదేవరాతశ్చకతోగాలవోమనుః। లిత్రాం [illegible] ర్వాలఖిలోశ్య యాజ్ఞవల్క్యశ్చకౌశికః॥ ఉలూకోబృహదగ్నిశ్చ [illegible] మధ్రిశ్చాత్తాతప స్తథా। శాలంకాయనశాలాగ్ని తథాశాలాపతౌదకః॥ శ్రీమతోదైవతరసః కామకాయనసంజ్ఞకః। దైవశ్రవాశ్చధనంజయఇత్యథకౌస్మృతౌ ॥ మధుఛంద అజశ్చజ్యోరోహిణోరాహిణాష్టకా। లోహితఃపూరణఃపారి భాషయశ్చతథోరణః।కతఃకాత్యాయనశ్చ హ్యతికీలశ్చాఘమర్షణః।సనూపనవధూమాత్రిచపాణిన్యోజవర స్తథా॥ ఏకహవ్యోగ్నివేశ్యశ్చ శాలంకాయనసంజ్ఞకః। శాలాక్షోలోహితాక్షశ్చ జహ్నుశ్చాపేంద్రికౌశికః॥ ఘృతకౌశికఇత్యేతే విశ్వామిత్రగణర్షయః ॥ ప్రవరాస్త్రయఏవోక్తా విశ్వామిత్రగణస్యతు॥ వాక్యమ్॥ విశ్వామిత్రదేవరాతాదీనాం త్రిప్రవరః॥ విశ్వామిత్రదేవరాతౌదకాఇతి॥ శ్రీమతాదిచతుర్ణాం త్రిప్రవరః॥ విశ్వామిత్రదైవతరసదైవశ్రవసాఇతి॥ ధనంజయాదిచతుర్ణాం ప్రవరః॥ విశ్వామిత్రమధుఛందసధనంజయాఇతి॥ అజాద్యస్త్రి [illegible] విశ్వామిత్ర రోహిణాష్టకాఇతి ॥ [illegible] విశ్వా[illegible] మి[illegible] పూరణాఇతి కతాదిచతుర్ణాంత్రిప్రవ[illegible] ॥ విశ్వామి[illegible] కాత్యాత్కీలాఇతి॥ అఘమర్షణాదష్టానాం త్రిప్రవరః॥ విశ్వామిత్రాఘమర్షణాగి[illegible]శ్చా ఇతి। శాలంకాయనదిపణా [illegible] విశ్వామిత్ర శాలంకాయనకౌశికాఇతి॥ ఇతివిశ్వామిత్ర [illegible] ఏకఏవఋషి[illegible] త్వనేష్వనుకీర్తితే। తావతైవసగోత్ర[illegible] మృతేభృగ్వంగిరోగణాత్ ॥ ఏవమశేషభేదేన గణ[illegible] సామాన్యనోద్వహే [illegible] విశేషాత్రినిగద్యతే [illegible] దీనాం స్వగణానువృత్తితః। సగోత్రత్వమతస్తేషాం నోద్వాహస్తేషువిద్యతే॥ అన్యోన్యంస్వంగణంహిత్వా వివాహేయుర్గణాంతరైః। గణంతరేపితుల్యార్షా నోద్వహేయుః॥ పరస్పరమ్॥ ప్రదర్శయామనులాక్ష్యర్గణభేదేష్వవసిష్ఠాః।స్వతంత్రాశ్చస్వతంత్రాశ్చద్యాకపీగణభేదతః ॥ కత్యాత్కీలౌభరద్వాజ విశ్వామిత్రగణాద్వయో॥ విశ్వామిత్రోవైతహవ్యశ్శాలంకాయనఇవ్యతే। విశ్వామిత్రగణయోర్ద్వ

తా॥ మహాపాతకముగాక జన్మమొదలు చేయఁబడినసామాన్యపాతకములకు షడబ్దవ్రతముచేసిన శుద్ధిగలుగును. ఇదిచేయలేక యిందుకు బదులుచేయవలనంటె ధనవంతుఁడు దానముచేయవచ్చును- ఎట్లనఁగా ప్రత్యామ్నాయముగా నూటయనభై గోవులను దానముచేయవలయును. దరిద్రుఁడైతే పదునెనిమిదిలక్షలు గాయత్రీజపం చేయవలెను అందును ముప్పదిఆరువేల ప్రాణాయామములనుజేయవలెను. లక్షయెనుబదివేలు తిలహోమముచేయవలెను. ప్రత్యామ్నాయమునకు గోవులును, దక్షిణలును సరిపోవును. ప్రాజాపత్యమునుజేయుటకు శక్తిలేనపుడు శుభమైనగోవును యివ్వవలయును అదిగాకపోతే నిష్కము బంగారమును యివ్వవలెను అర్ధమును పాదమునుయివ్వవలయును లేక పన్నెండుగురు బ్రాహ్మణులకు భోజనముపెట్టవలయును. లేక యుపవాసముచేయవలెను లేక వేదములో సంహితాపారాయణచేయవలయును. కృచ్ఛ్రమునకు గాయత్రీజపముపదివేలున్నూ రెండువందలుప్రాణాయామములున్నూ వేయి తిలహోమములున్నూ చేయవలెను అనఁగా కృచ్ఛ్రమునకుసమానములుగా వీటినిచేయవలెను ఉపవాసము: సహస్రగాయత్రీజపము: బ్రాహ్మణభోజనము, రెండువందల ప్రాణాయామములు యీ నాలుగున్నూ సమానములు. అతికృచ్ఛ్రము, పరాకము. తప్తకృచ్ఛ్రము, మూఁడు ప్రాజాపత్యములు యీనాలుగుసమానములు, మూఁడుచాంద్రాయణములు, ముప్పదివేలు గాయత్రీజపము, మూఁడుగోదానములు; కృచ్ఛ్రము యీనాలుగుమాసములు, పుణ్యతీర్థమందు పన్నెండుమారులు శిరస్నానముచేయుట; రెండుఆమడలదూరము తీర్థయాత్ర పాదములతోచేయుటయు,

యేనామధారకావిప్రా మూర్ఖాధనవివర్జితాః। కృచ్ఛ్రచాంద్రాయణాదీని తేభ్యోదద్యాద్విశేషతః। రాజావారాజపుత్రోవా పుస్య నేవ్యాధనికాస్తథా। భూమిదానాదికంతేభ్య శ్శక్త్యాభక్ష్యదుష్కృతం ॥ విద్వద్విప్రనృపస్త్రీణాం నేష్యతే కేశవాపనం। సతాంమహాపాతకినాం గోహంతుశ్చావకీర్ణినామ్ ॥

తా॥ అహితాగ్నియగు బ్రాహ్మణుఁడు కామముతో అగ్నులనువిడిచినయెడల బాలహత్యాసమదోషమొందును. అందుకు చాంద్రాయణముప్రాయశ్చిత్తము. ఎన్ని సంవత్సరములు అగ్నులులేకుండాజరుగునో అన్నికృచ్ఛ్రములుచేయవలయును. తన ద్రవ్యమునంతను బ్రాహ్మణునకివ్వవలెను. అసత్ప్రతిగ్రహము చేసినవాడుబ్రహ్మచారిగా గోశాలయందుండి పాలు ఆహారముగా పుచ్చుకొనుచు గాయత్రీమంత్రజపనిరయుతుఁడైనయెడల శుద్ధినొందును. యుక్తకాలమందుపనయనముగాని వానికి యాజనముచేయించిన యాజ్ఞికుఁడు కృచ్ఛ్రత్రయమునుజేసికొనవలయును. శరణాగతుడైనవానిని విడిచినయెడల యవాన్నమును భుజించుచు వేదమును పఠించుచు అబ్దవ్రతమునుజేయవలయును, గురువుతో "నీవు హుం" అనినను వాదమందు బ్రాహ్మణునిజయించి నిందించినను, వారిని నమస్కరించి అనాదుయుపవాసముచేసినయెడల అదోషము తొలగును. గాడిదలమీద ఒంటెలమీద యెక్కినయెడలస్నానంచేసి ప్రాణాయామముచేయవలెను, దిగంబరుడైన స్నానముజేసినను; భుజించినను దివామైథునముచేసినను: స్నానముచేసి ప్రాణాయామముచేయవలెను. బ్రాహ్మణుడు పతితునివలన ద్రవ్యమునుగ్రహించినయెడలఆద్రవ్యమును తిరిగిమరియొకరికియిచ్చి అతికృచ్ఛ్రమును చరించవలయును. బ్రాహ్మణునిదండించుటకు యత్నించినయెడల కృచ్ఛ్రమును, కొట్టినయెడల అతికృచ్ఛ్రమును; ఘాతచేసినయెడలకృచ్ఛ్రాతికృచ్ఛ్రమును, రక్తమును స్రవింపజేసినయెడల కృచ్ఛ్రమునుజేయవలయును మార్గమందు చండాలునిచూచినసూర్యునిచూడవలెను మాట్లాడినయెడల గాయత్రినిపఠించవలెను బ్రాహ్మణుడు చండాలునికుండలోనిజలమును త్రాగినయెడలఆరుమాసములుకృచ్ఛ్రమునుజేయవలెను అన్నమునుభక్షించినయెడల అబ్దకృచ్ఛ్రముచేయవలెను బ్రాహ్మణుడు అజ్ఞానమువలన శూద్రాన్నమునుతినినయెడల ప్రాజాపత్యమునుజేయవలెను జ్ఞానమువలనతినినయెడల ఆరుమాసములు వ్రతమునలుపవలయును అమేధ్యాన్నమును (అపవిత్రాన్నమును) తినినయెడల ప్రాజాపత్యముచేయవలెను శూద్రునిహస్తముతో భుజించినను త్రాగినను అహోరాత్రముపవాసముండి పంచగవ్యమును పుచ్చుకొనవలయును లేనిపాతకమును పరునియందారోపణచేసినయెడల మాసకాలం జపముచేయుచు జలాహారముతోనుండవలయును బ్రాహ్మణునియొక్క వ్రణము గుండా నెత్తురు చీము కారుచు పుదుగులుపుట్టినయెడల మూడురోజులు పంచగవ్య

మతో స్నానముచేసి యుపవసించి స్వర్ణదానముచేసినయెడల శుద్ధినొందును. స్త్రీ యొక్క పాలను మోహముచేత ఒక్కమారు త్రాగినను తిరిగి యుపనయనమును చేసి కొని ప్రాజాపత్యముచేయవలయును. బ్రహ్మచారి మధువును (తేనెను) మాంసమును భుజించినయెడల ప్రాజాపత్యవ్రతమునల్పి మౌంజిని హోమము జేయవలెను. సూర్యోదయ సూర్యాస్తమయములందు నిద్రించువారుబ్రహ్మస్వహరణతుల్యదోషులగుదురు. యొక్క దినముపవాసముతో శుద్ధులగుదురు; లేనినిందలుచేసిన యెడల దోషము. అసత్యమాడినయెడల మిథ్యాభిశంసిదోషము సంప్రాప్తించును.కోపముతో తనభార్యతో సంభోగముచేయునియెడల ప్రాజాపత్యముచేయవలెను. బ్రాహ్మణుని గురించి అసత్యముపల్కి అసత్యప్రజ్ఞనుజేసినయెడల యావకాన్నమునతిమచాంద్రాయణమునుజేయవలయును. భిక్షాపాత్రనుగ్రహించి పుణ్యమైనమంత్రమునుపఠించవలెను. దుష్టప్రతిగ్రహముచేసినపుడు అసొమ్మునువిడిచివేసి అతికృచ్ఛ్రమునుజేయవలెను, యేప్రతిగ్రహమందైనను అలవభాగమును దానముజేసి చాంద్రాయణము జేయవలెను. కృష్ణాజినమును, శయ్యను, గజమును, అశ్వమును, రథమును:లవణమును, ద్వి ధీధేనువును గ్రహించినయెడల త్ర్యబ్దవ్రతమునలుపవలెను వ్రాత్యులకు యాజనమును, పరులకు అంత్యకర్మను, గొప్పఅభిచారమునుజేసినయెడలమూడుకృచ్ఛ్రములుచేయవలెను, శరణాగతత్యాగమందును,వేదమునుమరచినను సంవత్సరము యావకాహారముచేయవలయును. కన్యాదూషకుఁడు, సోమలతవిక్రయి. నాస్తికుఁడు, మిథ్యాభిశంసి, కృతఘ్నుఁడు గురువునకు తిరిగి అపకారముచేసినవాఁడు, మాతాపితృసుతత్యాగియు, భార్యనువిడిచినవాఁడును, ఆసచ్ఛాస్త్రములనుచదువువాఁడు తటాకారామకూపాదులను విక్రయించువాఁడు, అయాజ్యయాజకుఁడు; ధూర్తుఁడు: అబద్ధమునపలుకువాఁడు వీరు సంవత్సరవ్రతమునుజేయవలెను. ద్విజులుఛత్రాకం‑కుక్క గొడుగు, విడ్వరాహం‑గ్రామసూకరము; అశునం వెల్లుల్లి;గ్రామకుక్కుటం‑గ్రామకోడి: పలాడుం‑నీరుల్లి: గృంజనం‑వెల్లుల్లిభేదము వీటినిభుజించినయెడల సాంతపనమునుజేయవలయును, సంసర్గదుష్టమును;క్రియాదుష్టమును,స్వభావదుష్టమును అగు అన్నమునుతినినయెడల తప్తకృచ్ఛ్రమునలుపవలెను. చండాలపతితుల అన్నమును మూత్రపురీషదుష్టాన్నమును భుజించిన యొకకృచ్ఛ్రమునలుపవలెను.తేనెయు పంచదారయు, శాకమును, మజ్జిగ, పాలు, పెరుగు, లవణము:నేయి వీటిని చేతితో వడ్డించిన భుజించఁగూడదు. అట్లు భుజించిన సాంతపనముచేయవలయును. అతిధి వాకిటనుండఁగా అతనికిపెట్టక భుజించినయెడల ఆయన్నము రుధిరమగును, చాంద్రాయణమునుజేయవలెను. ఆచమనముచేయక భుజించినను;పానముచేసినను; ఆపోశనము లేక భుజించినను: సాంతపనముచేయవలెను. సూతికయొక్క భాండమునుగాని,

యెడల బుషిచాంద్రాయణమనఁబడును. ఒక్కమాసమందు యెలాగో అలాగు ౨౪౦ రెండువందలనలభైపిండములను భుజించినయెడలమరియొకచాంద్రాయణము అదిష్టములుగాని పాపములకు చాంద్రాయణముతో శుద్ధిగల్గును అదిష్టములనఁగా చెప్పఁబడినవి ఒకనికిగాని మరియొకఁడు ధర్మార్థముగా చాంద్రాయణమును జేసినయెడల వానికి చంద్రలోకము సంప్రాప్తించును.

అథ ప్రత్యామ్నాయాః

శ్లో॥ జన్మప్రభృతిపాపాని కృతానిసుబహూన్యపి।షడబ్దైనైవ శుద్ధ్యంతి మహతఃపాతకాదృతే॥ ప్రత్యామ్నాయేగవాందేయం సాశీతి ధనినాకృతం। తథాష్టాదశలక్షాణి గాయత్ర్యావా జపేద్బుధః॥ ప్రాణాయామసహస్రాణి ద్వాదశత్రిగుణానిచ। ఏవంసరవిశేషేణ ప్రాయశ్చిత్తంప్రకల్పయేత్॥తిలహోమస్సలక్షంతుసహస్రాణ్యష్టశీతిచ॥ప్రత్యామ్నాయనమూగావో దక్షిణాహితద్వైనచ॥ ప్రాజాపత్యక్రియాశక్తౌ గాదద్యాచ్ఛుభలక్షణాం। తదభావేతునిష్కంస్యాత్తదర్ధంపాదమేవవా॥విప్రాద్వాదశభోజ్యాఉపవాసస్తథైవచ।పారాయణంసంహితాయాఃసమానాహుకర్మనిషిణః॥ కృచ్ఛ్రోదేవ్యయుతంచైవ ప్రాణాయామశతద్వయం।తిలహోమసహస్రంతుసమానాహుకర్మనిషిణః॥ ఉపవాసస్తుగాయత్ర్యాస్సహస్రంద్విజభోజనం। ప్రాణాయామశతేద్వేచ సమమేతచతుష్టయమ్॥ అతికృచ్ఛ్రః పరాకశ్చ తప్తకృచ్ఛ్రస్తథైవచ।ప్రాజాపత్యత్రయంచైవసమమేతచ్చతుష్టయమ్॥ చాంద్రాయణత్రయంకృచ్ఛ్రంగాయత్ర్యాఅయుతత్రయం గోదానానితథాత్రీణి సమమేతచ్చతుష్టయమ్॥ పుణ్యతీర్థేనార్ద్రశిరిస్నానం ద్వాదశసంఖ్యయా। ద్వియోజనేతీర్థయాత్రా ప్రాజాపత్యసమంస్మృతమ్॥ గాయత్ర్యాస్తుజపన్కోటిం బ్రహ్మహత్యాంవ్యపోహతి।లక్షాశీతింజపేద్యస్తు సురాపానాత్ప్రముచ్యతే॥ పునాతిహేమహర్తారం గాయత్ర్యాలక్షసప్తతిః। గాయత్ర్యాష్షష్టిభిర్లక్షైర్ముచ్యతే గురుతల్పగః॥మండలంపావమానంచ జపేన్నిత్యం హవిష్యభుక్। మాసమేకంతునక్తాశీ శుద్ధిర్బ్రహ్మవధాదృతే॥ ఇంద్రమింద్రమిదం సూక్తం మధుశ్చందనమేవచ।సురాపానాద్విముచ్యేతమాసమేకంతు యోజపేత్॥షణ్మాసంవత్సరంవాపి నియతోనియతాశనః॥ జప్త్వాతు

తపనము. గోమూత్రాదిప్రమాణము బ్రహ్మకూర్చమందుచెప్పఁబడినది[శ్లో॥మూత్రమేకఫలం, దద్యాదంగుష్ఠార్ధంతుగోమయం। క్షీరంసప్తఫలందద్యా ద్దధిత్రిఫలముచ్యతే। ఘృతమేకఫలందద్యా త్పలమేకంకుశోదకం॥ ఇతి॥ పిణ్యాకము, ఆచామం తక్రము; అంబు సక్తుయోవస్తువులను ఒక్కొకదానిని ఒక్కొకనాడుభుజించుచు చివరనాడుపవాసముచేయుట సౌమ్యకృఛ్రము. వీటిని యొక్కొకదానినిభుజించుచు మూఁడు మూఁడుదినములుచేసినయెడల పదిహేనుదినములగును. ఇది తులాపురుష కృఛ్రమనఁబడును, పిణ్యాకం-గానుగపిండి లేక తిలపిష్టము: అచామః-అన్నరసం గంజి; తక్రం-మజ్జిగ, అంబు-జలము, సక్తు- పిండి. గోక్షీరమున నాలుగు స్తనముల పాలుత్రాగుచు యేఁడురోజులున్నూ, మూఁడు స్తనములపాలుత్రాగుచు యేఁడు రోజులున్నూ, రెండు స్తనములపాలుత్రాగుచు యేడు రోజులున్నూ, ఒక స్తనముపాలు త్రాగుచు ఆరు దినములున్నూ. తరువాత మూఁడురోజులుపవాసమున్నూ చేయుట సోమాయనమనఁబడును. సమస్తపాపములను పోగొట్టును. పర్ణము[మోదుగఆకు]ఉదుంబరము [మేడి] రాజీవము (పద్మము) బిల్వపత్రము (మారేడు) వీటి ఆకులతోను కుశోదకముతోను ఒక్కొకరోజు ఆహారముతోగడుపుట పర్ణకృఛ్రమనఁబడును. యీమూఁడు యీ మొత్తముఆకులను నీటిలోవేసికాచిఆనీళ్ళుత్రాగుచు మూఁడురోజులుపవాసముచేయుటపర్ణకృఛమనఁబడునని చెప్పెను, పత్రములతో పత్రకృఛ్రము పుష్పములతో పుష్పకృఛ్రము. ఫలములతోమాసముగడిపిన ఫలకృఛ్రము. శ్రీఫలములతో శ్రీకృఛ్రము పద్మాక్షములతో పద్మాక్షకృఛ్రము. ఆమలకముతో మాసం గడిపిన ఆమలకకృఛ్రము. మూలములతో మూలకృఛ్రము. జలముతో జలకృఛ్రము, చాంద్రాయణముచేయుచు నెమలిగుడ్డంతపిండములనుజేసి శుక్లపక్షమందు పాడ్యమిమొదలు వృద్ధిగా అనఁగా పాడ్యమిని, ౧: విదియను ౨ ప్రకారముగా వృద్ధిగాను, కృష్ణపక్షమందు ఒక్కొకటి తక్కువగాను భుజించవలెను. మూఁడుకాలములందు స్నానముచేయవలెను. పవిత్రమంత్రములను జపించవలెను, గాయత్రితో పిండములను అభిమంత్రించవలయును. గాయత్రితో అభిమంత్రించి హవిష్యాన్నమును భుజించవలయును. అమావాస్యనాడుభుజించఁగూడదు, స్నానముమాత్రము మూఁడుపర్యాయములు చేయవలయును. ఇట్లుచేయుట చాంద్రాయణమనఁబడును. మధ్యాహ్నకాలమందు హవిష్యాన్నమును యెనిమిదిపిండములుభుజించుచు నియమముగా మాసముగడిపినయెడల యతిచాంద్రాయణమనఁబడును, బ్రాహ్మణుఁడు ప్రాతఃకాలమందు నాలుగుపిండములను రాత్రికాలమందు నాలుగుపిండములను మాసము భుజించినయెడల శిశుచాంద్రాయణమనఁబడును. మాసము మూఁడుమూఁడు పిండములను అనఁగా పగలుమూఁడురాత్రి మూఁడునుహవిష్యాన్నములో భుజించిన

అఖండమును తాకినవానినిగాని, తాకినను, అఖండమందున్న దానిని, భుజించినను, మూఁడురాత్రులుపవాసముచేయవలెను. భోజనకాలమందు అశుచిస్పర్శజేసి భుజించినయెడల మూఁడుదినములుపవాసముచేయవలయును, చండాలరజస్వలాదివాక్యములను వినుచు భుజించినయెడల యొక్కదినముపవాసము శూద్రునియింట భుజించినను త్రాగినను యొక్కదినముపవాసము చేయవలెను. నేయిలేకుండా ప్రాణాహుతులు పుచ్చుకొని తరువాత నేతితోభుజించినయెడల చాంద్రాయణముజేయవలెను. కల్లుకుండ మూత్రకుండలతో పానముచేసినయెడల తప్తకృఛ్రము చేయవలయును. విణ్మూత్రములతో దూషితమైనజలమును త్రాగినయెడల మూఁడుదినములుపవాసముజేసి తిరిగి యుపనయనముజేసికొనవలయును. చండాలులచేతత్రవ్వఁబడిన నూతులు చెరువులు మొదలగువాటిలో నిజలమును త్రాగినయెడల ప్రాజాపత్యముచేయవలయును ఈజలమును మాసముత్రాగినఅఖుసంవత్సరములురెండుమాసములుత్రాగినపన్నెండు సంవత్సరములు వ్రతము జేయవలయును ఇది బ్రాహ్మణులకు క్షత్రియులకు పాదముతక్కువ: వైశ్యులకు అర్ధము; శూద్రులకుపాదము ఇట్లుచేసినయెడల బ్రాహ్మణాదులు పవిత్రులగుదురు. కల్లునుతాకినను చూచినను గ్రహించినను శూద్రోచ్ఛిష్టములైనజలమునుత్రాగినను మూఁడురోజులు కుశజలముత్రాగవలెను, ద్విజులు అభోజ్యాన్నమునుభక్షించిన మూఁడురోజులకు శుద్ధినొందును. రేతమునుమూత్రపురీషములను తెలిసిభుజించినయెడల కృఛ్రమునుజేయవలయును. ఆచార్యుఁడైన బ్రాహ్మణునిఅన్నమునుభక్షించినయెడల ప్రాజాపత్యచతుష్టయమునుచేయవలయును బుద్ధిపూర్వకముగా మహాపాతకులఅన్నమును, కృతఘ్నుఁడు మొదలగువారిఅన్నమును, సగోత్రనువివాహమాడినవానిఅన్నమును: పాషండులఅన్నము; యతీశ్వరుని అన్నముభుజించినయెడల అతికృఛ్రము చాంద్రాయణముచేయవలయును. జాతిభ్రంశాదిపాతకమును యిచ్ఛతోజేసినయెడల సాంతపనముచేయవలెను. అనిచ్ఛతోచేసినయెడల ప్రాజాపత్యమునుచేయవలెను. పాదముబ్రాహ్మణునితన్నినయెడల నమస్కరించి మూఁడురోజులుపవాసముచేయవలెను. బ్రాహ్మణుఁడు నల్లనిదిగాని యెర్రనిదిగానివస్త్రమునుధరించినయెడల యొక్కదినమువాసచేయవలయును. పంచగవ్యప్రాశనముచేయవలయును నీలిరంగము రోమకూపములోనికి వెళ్ళినయెడల మూఁడువర్ణములకును తప్తకృఛ్రమునుజేయవలయును. బ్రాహ్మణశరీరమందు నీలిదారువుతో బెజ్జముపడిరక్తముస్రవించినయెడలరెండుచాంద్రాయణములుజేయవలయును బ్రాహ్మణుఁడు నీలిమధ్యగానడచినయెడల మూఁడురోజులుపవసించి పంచగవ్యమును పుచ్చుకొనవలయును. నీలియనఁగా నీలిమందుచెట్టు అపాంక్తేయుని పంక్తియందు భుజించినను యజ్ఞోపవీతములేకభుజించినను ఒక్కదినముపవాసము

జేయవలయును. ఆపత్తులేనపుడు యింటియందుండియే బ్రాహ్మణుఁడు భిక్షమెత్తిన యెడల ప్రాజాపత్యమును జేయవలెను. ఆపత్కాలమందు మూఁడురోజులుపవాసము చేయవలయును. భోజనపంక్తియందు వకరికంటె మరియొకరికి భేదముగా పెట్టగూడదు పెట్టమని అడుగగూడదు. అట్లుజేసినయెడల ప్రాజాపత్యము చేయవలయును. నదినిదాటుటకు సాధనమైన తెప్ప మొదలగువాటిని అపహరించువానికిన్ని కన్యను వివాహముకాకుండా విఘ్నముచేయువానికిన్ని, సమునియందు విషమమునుచేయువానికిన్ని లేక సమముగానుండదగినవాటియందు విషమముగానుండువానికిన్ని ప్రాయశ్చిత్తములేదు హోమకాలమందును గోవును పాలుపితుకునపుడును అధ్యయనమును పఠించునపుడును వివాహమందును మధ్యగావెళ్ళినయెడల చాంద్రాయణమును చేయవలయును. ఇందులో హోమకాలమందు దంపతులనడుమను లేక యాజ్ఞికుఁడు యజమానుఁడు మధ్యను వివాహమందు దంపతులమధ్యను: అధ్యయనమందు గురుశిష్యులమధ్యను, గోవును పాలుపితుకునపుడు దూడ, ఆవుమధ్యను వెళ్ళగూడదని తెలిసికొనవలెను. గాడిదలు మొదలగువాటిమీదయెక్కిన ప్రాజాపత్యమును, దూరమువెళ్ళినయెడల తిరిగి యుపనయనముజేయవలెను. కన్యకు ధనమునకు అన్నములేక కన్యాన్నధనములకు విఘ్నముచేసినయెడల ప్రత్యేకము ప్రాయశ్చిత్తమునుజేసితీరవలయును, ధనమునిచ్చి వేదమునుచదువుకున్నను. ధనముగ్రహించి చదువుచెప్పిన చాంద్రాయణముచేయవలసినది: ధనముండి శక్తియుండియు పంచమహాయజ్ఞములను జేయకభుజించినయెడల కృచ్ఛార్ధము జేయవలసినది, బ్రహ్మచారినిక్కరించినయెడల మూఁడురోజులు సాయంకాలముదాక యుండిపాలుత్రాగవలసినది. గృహస్థుఁడు రెండురోజులున్ను ఆహితాగ్ని యొకదినమున్నూ సాయంపాలుత్రాగవలసినది బొడ్డునకుపైన కఱచినయెడల రెట్టింపునియమముచేయవలసినది. ముఖమందుకఱచిన యెడల మూఁడురెట్లుచేయవలసినది. శిరస్సుకఱచినయెడల నాలుగురెట్లుజేయవలసినది రజస్వలకుక్కచేతగాని నక్కచేతగాని గాడిదచేతగాని కరవబడినయెడల అయిదు రోజులుపవసించి పంచగవ్యమునుపుచ్చుకోవలెను. తనాశతో ప్రేతకార్యములను జేయువాడు వధలో అర్ధము ప్రాయశ్చిత్తమును జేసికొనవలసినది, తురుష్కులచేత చండాలులచేత, దొంగలచేత బలాత్కారము భృత్యులుగా చేయఁబడినవారై గోహింస మొదలగు హింసలనుచేయించబడినవారై యెంగిళ్ళుతినుచుట, యెంగిళ్ళు తినుట, గాడిదలు, ఒంటెలు, గ్రామపందులు వీటియొక్కమాంసము తినిపించఁబడినవారై. వారిస్త్రీలతో సంగమమును భోజనమును జేయించఁబడినవారైన ద్విజాతులు వకమాసమునకు ప్రాజాపత్యమును, సంవత్సరమునకు చాంద్రాయణము పరాకము. సంవత్సరానంతరము యథోక్తప్రాయశ్చిత్తమును చేసికొనవలయును.

యా ద్గాయత్ర్యా చాభిమంత్రితమ్॥ అమావాస్యాం నభుంజీత హ్యనస్త్రీషవణం స్పృశేత్। వర్ధమానే తథా సోమే గ్రాసానర్ధం త్రిషైసదా॥ హీయమానే చ హీయంత ఏతచ్చాంద్రాయణం స్మృతం। అష్టౌ పిండాన్ సముశ్నీయాన్ మధ్యందినే రవౌ॥ నియతాత్మా హవిష్యస్య యతి చాంద్రాయణం స్మృతం। చతుఃపాత్రతరశ్నీయాన్ పిండాన్ విప్రస్సమాహితః॥ చతురో స్తమితే సూర్యే శిశుచాంద్రాయణం స్మృతం। త్రీన్ త్రీన్ పిండాన్ సమశ్నీయాన్ నియతాత్మా దృఢవ్రతః॥ హవిష్యాన్నస్య వై మాస మృషిచాంద్రాయణం స్మృతం। యథా కథంచిత్పిండానాం చత్వారింశచ్ఛతద్వయమ్॥ మాసేనైవోపభుంజీత చాంద్రాయణమథాపరం। అనాదిష్టేషు పాపేషు శుద్ధిం చాంద్రాయణేనతు। ధర్మార్థం యశ్చరేదేత చ్చంద్రస్యైతి సలోకతామ్॥

తా॥ ఈప్రాజాపత్యమందు ఏకభక్తమందు పన్నెండుగ్రాసములును, నక్తభోజనమందు పదిహేనుగ్రాసములును,ఆయాచితమందుపదిగ్రాసములునుచేయవలెను ఇట్లు మూఁడుమూఁడులు తొమ్మిదిరోజులుసలిపి మూడురోజులుపవాసము చేయవలయును. అతిక్రియందు ఏకభక్తమందు యిరువది అరుగ్రాసములును,నక్తభోజనమందు ఇరువదిరెండుగ్రాసములును, ఆయాచితభోజనమందు ఇరువదినాలుగు గ్రాసములును, తరువాత యుపవాసమున్ను చేయవలయును. గ్రాసమనగా కబళము. [ముద్ద] ఆదికోడిగుడ్డంతగానుండవలెను లేక నెమలిగుడ్డంతగానుండవలయును. లేకనోటియందు ప్రవేశించులాగునయుండవలెను. నక్తభోజనముఒకదినము: ఏకభక్తముఒకదినము. ఆయాచితమురెండుదినములు, ఉపవాసమురెండుదినములు చేసినయెడల కృచ్ఛార్ధమనబడును పూర్వమువలె 3 దినములు ఒక్కొక్కగ్రాసమును మూఁడుదినములుపవాసము జేయుట అతికృచ్ఛ్రమనబడును.3 రోజులు వేడినీళ్ళుత్రాగుట, 3 రోజులు వేడినేయిత్రాగుట; 3 రోజులు వేడిపాలుత్రాగుట, 3 దినములుయుపవాసమునుచేయుట సప్తకృచ్ఛ్రమనఁబడును ఈ తప్తకృచ్ఛ్రము కేవలశక్తవిషయము పాలు రెండుపలములున్నూ. నేయివకపలమున్నూ జలము 3 పలములున్నూ త్రాగవలయును. ఇరువదియొకదినములు పాలుత్రాగుట కృచ్ఛ్రాతికృచ్ఛ్రమనబడును పన్నెండుదినములుపవాసముచేయుట పరాకమనఁబడును గోమూత్రము: గోమయము: గోక్షీరము, గోదధి, గోసర్పి, కుశోదకము వీటిని ప్రాశనచేసి మరునాడుపవాసముచేయుట సాంతపనమనబడును ఈపంచగవ్యమును ప్రాశనచేయుచు ఆరుదినములుగడిపి చివరనాడుపవాసముచేయుట మహాసాం

యతే॥ ఏకైకం గ్రాసమశ్నీయాత్ త్ర్యహాణి త్రీణి పూర్వవత్ । త్ర్యహం చోపవసేదంత్యమతికృచ్ఛ్రః ప్రకీర్తితః ॥ త్ర్యహముష్ణం పిబేదంభస్త్ర్యహముష్ణం ఘృతం పిబేత్ । త్ర్యహముష్ణం పయః పీత్వా వాయుభక్షో దినత్రయమ్॥ అయం తప్తకృచ్ఛ్రశ్శ్రౌతవిషయః॥ తప్తక్షీరఘృతాంబూనామేకైకం చ త్ర్యహం పిబేత్। త్ర్యహం స్యాదుపవాసశ్చ తప్తకృచ్ఛ్ర ఉదాహృతః॥ క్షీరం తు ద్విపలం తత్ర ఘృతమేకపలం స్మృతమ్। జలం తు త్రిపలం గ్రాహ్యం పరిమాణం ప్రకీర్తితమ్॥ కృచ్ఛ్రాతికృచ్ఛ్రః పయసా దినసానేకవింశతిం। ద్వాదశాహోపవాసేన పరాకః పరికీర్తితః॥ గోమూత్రం గోమయం క్షీరం దధి సర్పిః కుశోదకం। ప్రాశ్య పరేహ్న్యుపవసేత్కృచ్ఛ్రం సాంతపనం చరన్ ॥ పృథక్సాంతపనద్రవ్యైః షడహస్సోపవాసకః। సప్తాహేన తు కృచ్ఛ్రోయం మహాసాంతపనస్స్మృతః॥ అత్ర గోమూత్రాదిపరిమాణం బ్రహ్మకూర్చోక్తం జ్ఞేయమ్ ॥ పిణ్యాకాచామతక్రాంబుసక్తూనాం ప్రతివాసరం । ఏకరాత్రోపవాసశ్చ కృచ్ఛ్రస్సౌమ్యోయముచ్యతే। ఆచామఓదననిస్రావః॥ ఏషాం త్రిరాత్రమభ్యాసాదేకైకస్య యథావిధి। తులాపురుష ఇత్యేష కృచ్ఛ్రః పంచదశాహికః॥ గోక్షీరం సప్తరాత్రం తు పీతం స్తనచతుష్టయాత్ । స్తనత్రయాత్సప్తరాత్రం సప్తరాత్రం స్తనద్వయాత్ ॥ స్తనేనైకేన షడ్రాత్రం త్రిరాత్రోపోషితశ్శుచిః। ఏతత్సోమాయనం నామ వ్రతం కల్మషనాశనమ్। పర్ణోదుంబరరాజీవబిల్వపత్రకుశోదకైః। పర్ణః పలాశః । ప్రత్యేకం ప్రత్యహం పీతైః పర్ణకృచ్ఛ్ర ఉదాహృతః॥ యమస్తు॥ ఏతాన్యేవ సమస్తాని త్రిరాత్రోపోషితశ్శుచిః । క్వాథయిత్వా పిబేదద్భిః పర్ణకృచ్ఛ్రోభిధీయతే॥ ఇత్యాహ॥ పత్రైర్మతః పత్రకృచ్ఛ్రః పుష్పైస్తత్కృచ్ఛ్ర ఉచ్యతే। ఫలైర్మాసేన కథితః ఫలకృచ్ఛ్రో మనీషిభిః । శ్రీకృచ్ఛ్రశ్శ్రీఫలైః ప్రోక్తః పద్మాక్షైరపరస్తథా। మాసేనామలకైరేవం శ్రీకృచ్ఛ్రమపరం స్మృతమ్॥ మూలకృచ్ఛ్రస్స్మృతో మూలైస్తోయకృచ్ఛ్రో జలేన తు । తిథివృద్ధ్యా చరేత్పిండాన్ శుక్లే శిఖ్యండసమ్మితాన్॥ ఏకైకం హ్రాసయేత్కృష్ణే పిండం చాంద్రాయణం చరన్ । కుర్యాత్త్రిషవణస్నాయీ కృచ్ఛ్రం చాంద్రాయణం తథా॥ పవిత్రాణి జపేత్పిండాన్ గాయత్ర్యా చాభిమంత్రయేత్। హవిష్యాన్నం సమశ్నీ

మూఁడుసంవత్సరములయితే వారిభావమునొందును. చండాలుఁడుతాకిన కంచుకుండ మొదలగువాటిలో భుజించినయెడలకృఛ్రముచేయవలసినది. చండాలాదులతో ఒక్కదినము సంచరించినయెడల మూఁడురాత్రులనుమూఁడుదినములుసంచరించినయెడల ఆరుదినములనువ్రతముచేయవలెను తరువాత మనువచనములు మూఁడు. "దాసీఘటం, పతితస్య నివర్తేరన్" అనుశ్లోకములు మూఁడు ఇవి ప్రస్తుతమునకు అంతగా అవసరములేకున్నను ప్రాయశ్చిత్తప్రకరణములో నివిగనుక వ్రాయబడెను. ఇందుపతితునిగురించి బంధువులుచేయఁదగినకృత్యమును చెప్పుచున్నాడు. పతితుఁడనఁగా పాపములుచేసి కులమునుండి విడిచినవాడు. ఇట్టి పతితుని వానిబంధువులను విడువవలెను. అవిడుచుటకుముందు సపిండుల దాసితో కుండనిండాజలముంచిదక్షిణముఖముగాతిరిగి ఆకుండలోనిజలమునంతను ప్రక్షేపించవలయును. అనగా దానికాలు అడ్డముతో జలమంతయుపహరించి కుండను దక్షిణముగా పరిహరించవలెను అపుడు జ్ఞాతులు యొకదినము ఆపతితునిగురించి ఆశౌచమునుపట్టవలయును, జ్ఞాతులు ఋత్విక్కులసహాయముతో సాయంకాలమందు తిలోదకమునుయివ్వవలయును. అది మొదలు అపతితునితోసహా సంభాషణమును, కూర్చుండుట, భోజనమునకువానియింటికివెళ్ళుట, వానిని తమయింటికి పిలచుట మొదలగు యేవిధమైనసంబంధమును చేయఁగూడదు. ఈచేయుట నిందితమైనయొక్కతిథి యందనిమూలమందున్నదిగాని దానికి మూలమైన మనుస్మృతియందు నవమీతిథియందని యున్నది. స్త్రీలు పతితులైనను యీప్రకారమేచేయవలయును. కాని స్త్రీలకు అన్నమునకు సామగ్రిని వస్త్రములనుయిచ్చియింటికి బయటయింట్లోనుంచవలెను. పతితులలోహింసకులుకానివారిని అన్నమునుబెట్టి గృహమునకు బయటవుంచవలెను. హింసకులు యింటిసమీపమందు గూడా వుంచఁగూడదు. అనఁగా హింసకులను ప్రాయశ్చిత్తముచేసికున్నను పోషించఁగూడదు. ఏపాపమునకు ప్రాయశ్చిత్తము వివరముగా చెప్పఁబడియుండదో ఆ పాపమునకు బుద్ధిమంతులూహించి ప్రాయశ్చిత్తమును చెప్పవలెను యేప్రాయశ్చిత్తమునకైననూ దేశకాలములనుబట్టియు, పాపియొక్క వయస్సును శక్తినిబట్టియు విచారించి ప్రాయశ్చిత్తమునుచెప్పవలసినది. ప్రాణములుపోయినందున శుద్ధిగలుగదు, కాన యేవిధితో ప్రాణములుపోవునో లేక గొప్పకష్టమునొందునో అట్టి ప్రాయశ్చిత్తవిధిని చెప్పఁగూడదు. అయిదుసంవత్సరములకుపైన పదకొండుసంవత్సరములకులోపలవయస్సుగలవానికిప్రాయశ్చిత్తమును చేయవలసినయెడలతండ్రికాని; మిత్రుఁడుకాని, సోదరుఁడుకానిచేయవలెను, అయిదుసంవత్సరములకులోపల వయస్సుగలవానికి మద్యపానమువల్లను; మాంసభక్షణవల్లను, పురీషభక్షణవల్లను; దోషములేదు, అయిదుసంవత్సరములకు పైనానిదోషము గురువునకు తండ్రి మొద

లగువారికి గలుగును. గృహస్థునకుచెప్పఁబడినపాపములను పిల్లలుచేసినయెడల యుపనయనమువరకు అనఁగా లోపల శౌచవిధివలె ప్రాయశ్చిత్తమునుచేసినచాలును. స్వల్పదోషములందు ప్రాజాపత్యముచేయవలయును. సమస్తదోషములకు చాంద్రాయణముచేయవలెను. పాపమునుచేసినతరువాత భుజించకుండాయుండిసభ్యులకువెంటనేచెప్పవలయును, అట్లుచెప్పకభుజించినయెడల పాపమువృద్ధియగును, పాపములనుచేసినవారు సభకుబోయి సభ్యులకు పాపములనుచెప్పి శక్తినిబట్టిగోవునువృషభమును దక్షిణనుయిచ్చి ప్రాయశ్చిత్తమునకనుజ్ఞనొంది వ్రతముజేయవలెను. ఆసభ్యులు మహాపాతకములకు వేయిమందియుండవలెను. ఉపపాతకములకు యాభైమందియుండవలెను- స్వల్పపాపములకు కొద్దిమందిచాలును. పాపములుచేసిపశ్చాత్తాపమొంది ప్రాయశ్చిత్తవిధానమునకుగాను పండితులకొరకు తిరుగువానికి తమకు తెలిసియు ప్రాయశ్చిత్తవిధానమును చెప్పనివారు ఆపాపములలోభాగమునుచేసినవారితోబాటు బొందుదురు. మోహమువలనకాని; లోభమువలనగాని, భయమువలనకాని అజ్ఞానమువలనకాని; పాపులయందు అనుగ్రహముతో తమకు సంపూర్ణముగాతెలియకున్నను ప్రాయశ్చిత్తమును చెప్పినయెడల పాపులు పవిత్రులగుదురు. చెప్పినవారు పాపులగుదురు. పండితుఁడైనబ్రాహ్మణుఁడు క్షత్రియాదులకు ప్రాయశ్చిత్తమును చెప్పవలసినపుడు మధ్యను యొకబ్రాహ్మణునియుంచుకొని చెప్పవలయును. శూద్రులకు అలాగేచెప్పవలెను. జపహోమములనుమాత్రము శూద్రులకు చెప్పఁగూడదు కర్మనిష్ఠులు తపోనిష్ఠులు ఒకానొకప్పుడు పాపములనుచేసినయెడల వారికి జపహోమాదికమునుచెప్పవలయును. ఆనగా నియమవంతులైన బ్రాహ్మణులకు ప్రమాదంవలన యొకప్పుడు పాపముసంభవించినయెడల వారికి జపహోమాదులను మాత్రమే పాపనివృత్తికిచెప్పవలయునుఅనిభావము. నామమాత్రము బ్రాహ్మణులనఁబడువారును, మూర్ఖులును, ధనహీనులునగు బ్రాహ్మణులు పాపములనుచేసినయెడల కృఛ్రచాంద్రాయణాది ప్రాయశ్చిత్తములనుచెప్పవలెను. రాజుగానిరాజసమానుఁడుగాని ధనముగలవానికి ప్రాయశ్చిత్తమునుచెప్పవలసినవుడు చాంద్రాయణాదులకు చెప్పఁగూడదు, భూదానము, గోదానము, సువర్ణదానము మొదలగుదానములనుచెప్పవలయును, విద్వాంసులైనబ్రాహ్మణులకున్నూ: రాజులకున్నూ. స్త్రీలకున్నూకేశవపనము (క్షౌరము) విహితముగాదు. మహాత్ములకు గోవధ మొదలగుపాతకములు సంభవించినపుడును అవకీర్ణపాతకములు సంభవించినపుడును క్షౌరముగూడదు.

అథ వ్రతాంగభూత యమనియమ పరిగణమ్

శ్లో॥ బ్రహ్మచర్యందయాక్షాంతి ర్మౌనం సత్యమకల్పతా ।
అహింసాస్తేయమాధుర్యే దమశ్చేతియమాదశ ॥ స్నానమౌనోపవాసేజ్యా స్వాధ్యాయోపస్థనిగ్రహాః । నియమాగురుశుశ్రూషా శౌచాక్రోధాప్రమాదితాః ॥

తా॥ బ్రహ్మచర్యము, దయ, క్షాంతి, మౌనము; సత్యము, అవల్కత్వము, అహింస అస్తేయము, మాధుర్యము; దమము యివి నియమములుపది. స్నానము, మౌనము, ఉపవాసము. ఇజ్య, స్వాధ్యాయము; సంధి, నిగ్రహము,గురుశుశ్రూష, శౌచము, అక్రోధము: అప్రమాదము యివి నియమములు. ఈనియమములను వ్రతమునలుపువారు తప్పక నాచరించవలయును.

అథ కృచ్ఛ్రాదిలక్షణమ్

శ్లో॥ ఏకభక్తేనన క్తేన తథైవాయాచితేనచ॥ ఉపవాసేనచైకేన పాదకృచ్ఛ్రః ప్రకీర్తితః॥ యదాకథంచిత్రిగుణః ప్రాజాపత్యోయముచ్యతే। అయమేవాతికృచ్ఛ్రస్స్యాత్పాణిపూరాన్నభోజనః॥

తా॥ ఏకభుక్తము [ఒకమారుభోజనము] నక్తభోజనము.అయాచితాన్నభోజనము: కేవలోపవాసము యివిచేయుట పాదకృఛ్రమనఁబడును. ఇదియెత్రిగుణితమైనయెడల ప్రాజాపత్యమనఁబడును. ఇదియె హస్తమందుంచుకొని యన్నమును భుజించినయెడల అతికృఛ్రమనఁబడును. అనఁగా యేకభక్తాదికమును ఒక్కొక్కమారుచేసినయెడల కృఛ్రమనఁబడును. మూఁడురోజులుచేసినయెడల ప్రాజాపత్యమనఁబడును. పాణిభోజనముచేసినయెడల అతికృఛ్రమనఁబడును ఆనఁగా కృఛ్రమందు ఒకరోజున యేకభక్తము, మరునాడు నక్తభోజనము, మూఁడవనాడు అయాచితభోజనము: నాల్గవనాడుపవాసము. దీనిని త్రిగుణీకృతముచేసినయెడల ప్రాజాపత్యము ఆనఁగా ३ ఏకభక్తములు: ३ నక్తభోజనములు, ३ అయాచితములు: ३ ఉపవాసములుప్రాజాపత్యము.

అథ ప్రాజాపత్యే గ్రాససంఖ్యా పరిమాణవిధిః

శ్లో॥ ప్రాతస్తుద్వాదశగ్రాసా స్సాయంపంచదశైవతు। అయాచితేనద్వావష్టౌ త్రియహంమారుతాశనః ॥ సాయం ద్వావింశతిర్గ్రాసాః ప్రాతష్షడ్వింశతి స్తథా। చతుర్వింశతిరయాచ్యాః పరంనిరశనంస్మృతమ్॥ కుక్కుటాండప్రమాణంతు మయూరాండప్రమాణకం। గ్రాసం మానంవిజ్ఞేయంయథావాస్యంవిశేత్సుఖమ్॥ సాయప్రాతస్త్వేకైకస దినద్వయమయాచితం। దినద్వయంచనాశ్నీయాత్కృచ్ఛ్రార్థంతద్వ

న్వంతరాదిషు । తత్రాలవ్యాపినీంకుర్యాత్ పూర్వాంవా పృథవాపరామ్॥ తత్కాలవ్యాపినీంకుర్యాత్ పూర్వాహ్ణాంతవ్యాపినీమిత్యర్థః ॥

తా॥ అక్షయతృతీయయే త్రేతాయుగాది; కార్తీకశుక్ల నవమీదినమందు కృతయుగాది, వైశాఖశుక్ల తృతీయయందు త్రేతాయుగాది. మాఘకృష్ణామావాస్య ద్వాపరయుగాది, భాద్రపదకృష్ణత్రయోదశి కలియుగాది, ఈయుగాదులు శ్రాద్ధకాలములు, అందు శుక్లపక్షమందు మధ్యాహ్నకాలమంచును, కృష్ణపక్షమందు అపరాహ్ణకాలమందును శ్రాద్ధములనుబెట్టవలెను కుతపకాలము పితృకర్మారంభమునకు ప్రశస్తము అందు మొదట శుక్లయుగాదులును; చివరకృష్ణయుగాదులును ఆరంభించవలయును వైశాఖతృతీయయందు పూర్వవిద్ధయందు శ్రాద్ధమునుచేయగూడదు చేసినయెడల పితృదేవతలు శ్రాద్ధమును భుజించరు. ఏశ్రాద్ధమున కేకాలమువిహితమో ఆశ్రాద్ధమాకాలమందుచేయవలెను దినద్వయమందును మధ్యాహ్నవ్యాపినియగునెడల పూర్వదినమందు త్రేతాయుగాదిశ్రాద్ధమునుజేయవలెను పరదినమందు నిష్ఫలమగును మన్వాదులకు, యుగాదులకు: అష్టకలకు మధ్యాహ్నవ్యాపినీతిథిని గ్రహించవలెను సంగవకాలాంతభాగవ్యాపినియైనను గ్రహించవచ్చును మన్వాదులందును, యుగాదులందును, మహాలయపక్షమందును. అష్టకలందును దర్శయందువలె శ్రాద్ధములను చేయవలెను వ్యతీపాతలందును వైధృతులందును: యుగాదులందును, మన్వంతరములందును పూర్వదినమందుగాని, పరదినమందుగాని శ్రాద్ధకాలవ్యాపినియగు తిథిని గ్రహించవలయును.

అథ పరశురామజయంతి

అస్యామేవతృతీయాయాం పరశురామోజాతః॥
తేన ఇయమేవ పరశురామజయంతీత్యుచ్యతే

బ్రహ్మపురాణే ॥శ్లో॥ వైశాఖేమాసిశుక్లాయాం తృతీయాయాంజనార్దనః॥ బ్రహ్మలోకాత్ త్రిపథగాం పృథివ్యామవతారయత్॥ యస్మాత్తస్మాద్దయామాస రవౌమాహాత్మ్యందినేసతి॥ప్రోక్తాపరశురామస్యజయంతీతిచసూరిభిః॥సాప్రదోషవ్యాపినీగ్రాహ్యేతముక్తం స్కాందభవిష్యయోః॥ వైశాఖస్యసితేపక్షే తృతీయాయాంపునర్వసౌ। నిశాయాఃప్రథమేయామే రామాఖ్యస్సమయేహరిః॥స్వోచ్చగైష్షడ్గ్రహైర్యుక్తే మిథునేరాహుసంస్థితే । రేణుకాయాస్తుయోగర్భా దవతీర్ణోహరిస్స్వయమ్॥ఇతి॥దినద్వయేతద్వ్యాప్తావంశేతస్సమవ్యాప్తౌచపరా

స్తుకృచ్ఛ్రస్సశ్లేకాబ్దస్యతు వై పునః।షడ్గుణీకృత్యతంచాబ్దంషడబ్దః పరికీర్తితః॥ హేమాన్న స్నానధాన్యానాం సమాసంస్యాచ్చతుష్టయం। ఇత్థంకతుర్మశ క్తశ్చేద్దేకైకంవాపికృచ్ఛ్రకమ్॥ యత్కించిత్తు శక్త్యతేచైషా మపశిష్టాంశ్చ కీర్తితః। కించిద్దత్వాన న్యూనంతు స్నానాన్యపిసమాచరేత్ ॥ కుర్యాత్తాన్యసమర్థోపి యథావిత్తానుసారతః । ప్రత్యామ్నాయస్వరూపేణ తామ్రికషట్కమానతః॥ నివేద్యకృతపాపాని పరిషత్సన్నిధౌస్వయం।ఆజ్ఞాపితంతయాలబ్ధ్వా వపనాదికమాచరేత్ ॥ స్నాత్వాప్రాచ్యాంగగోదానం ప్రాయశ్చిత్తనిమిత్తకం।ఆదౌదద్యాత్తథాచాంతే వృద్ధిచ్యాంగనిమిత్తకమ్॥హావనంపంచగవ్యస్యతత్తన్మంత్రపురస్సరం।కృత్వావ్యాహృతిభిశ్చైవ తిలాజ్యంజుహుయాదథ॥ ప్రాయశ్చిత్తంనిమిత్తంచపంచగవ్యంపిబేత్తతఃపఠర్దుక్తం యథాపాపంప్రాయశ్చిత్తంసమాచరేత్॥పునఃపరిషదంనత్వాసమభ్యర్చ్యస్వశక్తితః। సర్వపాపవినిర్ముక్తఃపూతోభవతిమానవః॥ ప్రాయశ్చిత్తంయముక్తంస్యాదుత్తమస్యాధికారిణః । ద్విగుణంమధ్యమస్యస్యాత్ త్రిగుణంచాధమస్యతు॥ షట్కర్మనిరతోవిప్రః ఉత్తమఃపరికీర్తితః। వేదహీనకర్మనిష్ఠో మధ్యమఃపరికీర్తితః॥నీచసేవారతోవేదశూన్యస్స్యాదధమోమతః।ఏవంజ్ఞాత్వాతతోవిద్వాన్ ప్రాయశ్చిత్తం వినిర్దిశేత్॥ కర్షమాత్రసువర్ణంతు కృచ్ఛ్రమిత్యభిధీయతే । తదభావేర్ధమర్ధంవాగుంజామాత్రమథాపివా॥ ద్వాదశాఢకధాన్యస్య కృచ్ఛ్రమిత్యభిధీయతే।కృచ్ఛ్రమేకంనదీస్నానం ద్వాదశద్విజభోజనమ్॥ గుంజామాత్రసువర్ణంవా కృచ్ఛ్రసర్వత్రచైవహి।తదభావే తామ్రకంతు లోహంసీసమథాపివా॥షడబ్దంబ్రాహ్మణస్యోక్తం బ్రాహ్మణాశ్చతదర్ధకం । జీవత్రిహత్యుక్తమేవస్యాచ్చవేదిగుణముచ్యతే ॥ అస్థిషుత్రిగుణంప్రోక్తంపలాశేతుచతుర్గుణమ్ ॥

తా॥ అబ్దకృచ్ఛ్రలక్షణమును చెప్పబడును, హిరణ్యము, ధాన్యము. అన్నము సముద్రగామి నదీస్నానము యీనాల్గింటికి అబ్దమనిపేరు, సాలంకారగోదానముకాని తన్మూల్యముకాని (మూడునిష్కములు) హేమకృచ్ఛ్రము, అవి ముప్పది అబ్దము పన్నెండుతూములు ధాన్యము కృచ్ఛ్రము. అవి ముప్పది అబ్దము. పన్నెండుగురు బ్రాహ్మణులకు భోజనము పెట్టుట కృచ్ఛ్రము అవి ముప్పదిఅబ్దముసముద్ర

గామినదీస్నానము కృచ్ఛ్రము అని ముప్పది అబ్దము. ఆనాల్గును ఆరురెట్లుచేసిన యెడల షడబ్దమనఁబడును. గనుక ప్రాయశ్చిత్తము నాలుగువిధములు. బ్రాహ్మణుఁడు మెరుపువలనహతుఁడైనయెడల ఏకషడబ్దమును. అగ్నిహతుఁడైన ద్విషడబ్దమును, జలమందు మరణించిన త్రిషడబ్దమును, పాశములలో హతుఁడైనచతుష్షడబ్దమును; చండాలులచేత హతుఁడైన పంచషడబ్దమునుచేయవలెను. ఈప్రాయశ్చిత్తము సంవత్సరాంతమందుచేసినయెడల విహితము. ఆరుమాసములకుచేసినయెడల ద్విగుణము, మూఁడుమాసములకు త్రిగుణము. అప్పుడేఅనఁగా హతుఁడైనసమయమందే చేసేయెడల పంచగుణముచేయవలెను. షడబ్దమునకు కృచ్ఛ్రములు ౧౮౦ నూటయెనుబది. నాలుగునకు కృచ్ఛ్రసంఖ్యయిదియేను. అనఁగా ౭౨౦ కృచ్ఛ్రములు ఇట్లుచేయుటకు శక్తిలేనియెడల శక్తినిబట్టి తీర్థయాత్రవలనకాని, దానమువలనకాని. హోమమువలనకాని. జపమువలనకాని చేసికొనవలయును. ప్రాయశ్చిత్తమందు దశదానములుచేయవలయును. శక్తియందు యథావిధిగాను అశక్తియందు యథాశక్తిగాను దానములుచేయవలయును. దశదానములనఁగా గోవు; భూమి, తిలలు, హిరణ్యము, అజ్యము; వస్త్రము, ధాన్యము; గుడము, వెండి, లవణము ఇవి. గోదానము దూడతోను అలంకారముతోను పాలుయిచ్చేదానినియివ్వవలెను, శక్తిలేనియెడల శక్తినిబట్టిధనము, భూదానము నివర్తనపరిమితభూమినియివ్వవలయును. మూఁడుయిద్దములు తిలలు; సువర్ణము నిష్కము, నేయి తూము, సన్నవిరెండువస్త్రములు, గుడముయెనిమిదిఫలములు, ధాన్యము రెండుపుట్లపందుము, వెండిమూఁడునిష్కములు, లవణము పుట్టిలోసగము. ఇవి వీటిపరిమాణములు. లేతదూడలతో గూడిన వేయిఆవులుండుచోటు నివర్తనమనఁబడును: ౩౦ కృచ్ఛ్రములు అబ్దము; ౬ అబ్దములు షడబ్దము, బంగారము: అన్నము: స్నానము: ధాన్యము ఈనాలుగు సమానములు, నాలుగుచేయుటకు శక్తిలేనియెడల యొక్కటిఅయినాచేయవలయును. అందునుదేనిని చేయగలిగితే దానినేచేయవలయును- మిగిలినవాటిని యదాశక్తిగాజేయవలయును- కొంచెము బంగారమునుయిచ్చి స్నానముఅయినా చేయవలయును అదియుచేయుటకు శక్తిలేనియెడల యథాశక్తిగా ప్రత్యామ్నాయములనుచేయవలయును: అందుకుగాను తామ్రకర్షమును పరిషత్సన్నిధిలో నివేదించవలెను. ఆసభవల్లఆజ్ఞనొంది క్షౌరమును జేయించుకొనవలయును. ప్రాయశ్చిత్తనిమిత్తమైన ప్రాచ్యాంగగోదానముచేయవలయును, అంతమందు ఉదీచ్యాంగగోదానమునుజేయవలెను; ఆయామంత్రములతో పంచగవ్యహోమమునుచేయవలెను. వ్యాహృతులతో తిలాజ్యహోమమునుజేయవలయును తరువాత పంచగవ్యమును పానముచేయవలయును. ఆసభవారుచెప్పినప్రకారముగా పాపమునకు తగినట్టుగా ప్రాయశ్చిత్తమునుజేసికొనవలయును తరువాత

ఖండాచేత్పరవిద్ధైవ కర్తవ్యాతువిశేషతః। ద్వయోర్మధ్యాహ్నయుక్తాచే న్నోపోష్యాపూర్వసంయుతా॥ పరవిద్ధైవకర్తవ్యా మధ్యాహ్నవ్యాపినీసదా ॥

తా॥ చైత్రశుక్లనవమియందు మధ్యాహ్నకాలవ్యాపినియందు శ్రీరామపూజ చేయవలయును. మధ్యాహ్నమందు శ్రీరాముడుజనించెను. అష్టమీయుక్తయగునవమిని శ్రీరామభక్తులువిడువవలయును- నవమియందుపవాసమును, దశమీయందుపారణను చేయవలయును- శ్రీరామనవమీతిథి మహాఫలప్రదము-ఇదిఖండమైనయెడల పరవిద్ధయే గ్రహించతగినది- రెండుదినములందును మధ్యాహ్నవ్యాప్తియున్నయెడలపూర్వదినమునువిడిచి పరదినమందుపవాసముచేయవలెను-

అథాక్షయతృతీయా

సాత్రేతాయుగాదిః ॥ తథాచ హేమాద్రౌ ॥శ్లో॥ ఊర్జేరాథే సితేమాఘే నభః కృష్ణేకృతాదయః।నవమీతృతీయాదర్శ త్రయోదశీష్వనుక్రమాత్ ॥ రాధోవైశాఖః॥ రత్నమాలాయాం॥ మాఘే పంచదశీకృష్ణా నభస్యేచ త్రయోదశీ। తృతీయామాధవేశుక్లా నవమ్యూర్జేయుగాదయః ॥ స్మృత్యర్థసారే ॥ ద్వాచశుక్లేద్వాచకృష్ణేయుగాదీకవయోవిదుః॥ శుక్లేపౌర్వాహ్ణికోగ్రాహ్యః కృష్ణేచైవాపరాహ్ణికః॥ మధ్యాహ్నేత్పూర్వంశుక్లే యుగాదిశ్రాద్ధమాచరేత్ । కృష్ణేతుమధ్యాహ్నాదుపరి అపరాహ్ణేవేత్యర్థః॥ ఆరభేత్కుతుపేశ్రాద్ధం సర్వత్రపితృకర్మణి। ఆరౌహిణంతు యుగాద్యోవ్యరసితే తథా॥జ్యోతిః॥ వైశాఖస్యతృతీయాంతు పూర్వవిద్ధాంకరోతిచేత్ । హవ్యందేవానగృహ్ణంతి కవ్యంచపితరస్తథా ॥ పూర్వవిద్ధాదినేదత్తం పితౄణాంనోపతిష్ఠతి । యథాకాలేతుయద్దత్తం పితౄణాముపతిష్ఠతి ॥ యథాకాలఇతి అపరాహ్ణకాలఇత్యర్థః ॥ తృతీయామాధవేశుక్లా మధ్యాహ్నంవ్యాప్యమాధవే। ప్రథమైవతదాకార్యానిష్ఫలాతుపరాస్మృతా॥మన్వాదౌచయుగాదౌచ హ్యష్టకాసుతథైవచ । మధ్యాహ్నవ్యాపినీకుర్యాత్సంగవాంత్యామథాపివా । అనంతభట్టీయే ॥ మన్వాద్యాసుయుగాద్యాసు పైత్రపక్షేష్టకాసుచ॥ శ్రాద్ధానిదర్శవత్కుర్యాత్తిథిష్వేతాసువా॥ వ్యతీపాతేచవైధృత్యాం యుగమ

యుండవలయును. నక్తవ్రతమునకు అస్తమయవ్యాపినియగుతిథియుండవలెను. ఏకభక్తవ్రతమందు మధ్యాహ్నవ్యాపినియగుతిథి యుండవలెను.

ఇతి నారాయణభట్ట విరచితాయాం ధర్మప్రవృత్తౌ

సారసంగ్రహే సామాన్యతిథినిర్ణయః

అథ శ్రావణ్మాసప్రయుక్తతిథయో విశేషేణ నిర్ణీయంతే పూర్వమేవ సంవత్సరప్రతిపన్నిర్ణీతా ॥

తా॥ ఇదివరకు సామాన్యముగా తిథినిర్ణయమునుజెప్పఁబడును. సంవత్సరమాసమంచేతిథివ్రతదినమో అమాసమందాతిథిని వివరముగాచెప్పఁబడును,సంవత్సరప్రతిపత్తును యిదివరకే నిర్ణయింపబడినది. కనుక దానినివిడిచి చెప్పఁబడుచున్నది

అథ గౌరీతృతీయా

నాళం౦దె॥శ్లో॥ చైత్రశుక్ల తృతీయాయాం గౌరీం శావత్ప్రపూజయేత్ । యానన్నాసోఖ వేన్నిత్యం నారీపతివతీసదా॥జ్యోతిః॥ చతుర్థీసహితాయాతు తృతీయా సాఫలప్రదా । అవైధవ్యకరా స్త్రీణాం పుత్రపౌత్రప్రదాయినీ ॥ మాధవీయె॥ రంభాతృతీయాపూర్వాస్యాదుత్తరాస్యాద్వ్రతాంతరే । స్త్రీరేహ్నా నాపచేత్పూర్వా విద్ధాప్యస్తువ్రతాంతరే॥ ముహూర్తమాత్రయుక్తేపి దినేగౌరీవ్రతంచరేత్ ॥ శుద్ధాధికాయామప్యేనం గణయుక్తాప్రశస్యతే ॥

తా॥ చైత్రశుక్లతృతీయనుందు గౌరీపూజచేయవలయును అమాసమంతయపూజించవలయును చతుర్థితోగూడిన తృతీయ మహాఫలప్రదము అవైధవ్యకరము పుత్రపౌత్రప్రదము రంభాతృతీయమాత్రముపూర్వవిద్ధగావలయును ఇతరవ్రతములందు పరయుతగావలయును ఇతరవ్రతములందును పరదినమందు లేనియెడల బూర్వదినమందే చేయవలయును ముహూర్తమాత్రమున్నను తృతీయ గౌరీబూజకు మంచిది శుద్ధాధికయందును యిట్లుగానే చతుర్థీయుక్త ప్రశస్తము

అథ శ్రీరామనవమీ

శ్లో॥ చైత్రశుక్లనవమ్యాంతు శ్రీరామస్యప్రపూజనం । తత్రమధ్యాహ్న వేలాయాం సంజాతోహి జగత్పతిః ॥ జ్యోతిః ॥ నవమీచాష్టమీవిద్ధా త్యాజ్యా శ్రీరామపరాయణైః । ఉపోషణం నవమ్యాంతు దశమ్యామేవ పారణం । శ్రీరామజన్మనవమీ సంపూర్ణఫలదా సదా ॥

తిరిగి సభకు నమస్కరించి యథాశక్తిగాపూజించి సర్వపాపములనుండి ముక్తుఁడై పవిత్రుఁడగును. ఉత్తమాధికారికి యీచెప్పినప్రాయశ్చిత్తము మధ్యమాధికారిద్విగుణముచేయవలయును. అధమాధికారి త్రిగుణముచేయవలయును. షట్కర్మలు. అధ్యయనాధ్యాయన యజనయాజన దానప్రతిగ్రహములనుజేయువాడు ఉత్తముఁడు వేదములనుచదువక కర్మలుచేయువాడు మధ్యముఁడు. వేదమురానివాడు నీచసేవారతుడు అధముఁడు ఇట్లుతెలిసికొని ప్రాయశ్చిత్తమును చెప్పవలయును. కర్షసువర్ణం కృచ్ఛ్రమనఁబడును. అథవా అందు సగము అంశసగము. గింజయెత్తుబంగారము కాని కృచ్ఛ్రము. పన్నెండుతూములధాన్యము కృచ్ఛ్రము. మహానదీస్నానము కృచ్ఛ్రము. ద్వాదశబ్రాహ్మణభోజనముకృచ్ఛ్రము. గురువిందగింజంతబంగారముకృచ్ఛ్రంలేక రాగి, లోహము, సీసము, కృచ్ఛ్రముబ్రాహ్మణునకు షడబ్దము. బ్రాహ్మణస్త్రీకి అందర్ధము, బ్రతికియున్నవానికి చెప్పఁబడినది. చనిపోయినతరువాత ద్విగుణము. అస్థులుండఁగా త్రిగుణము బలాశవిధిగా దహనముచేయుచో చతుర్గుణము విధించఁబడినది.

అథ భూమిపరిమాణమ్

శ్లో॥ యావతా భూస్తావతీ ప్రోక్తా యదుత్పన్నఫలంభువః । ద్విజస్సంవత్సరం చైకం స్వస్త్రీబాలాన్వితోశ్నుతే ॥ దశహస్తాభవేద్దండస్త్రింశద్దండానివర్తనం । నివర్తనైశ్చ తావద్భిర్గోచర్మపరికీర్తితమ్ ॥

తా॥ ఒక బ్రాహ్మణుఁడు తనకుటుంబముతోసహా సంవత్సరము యెంతధాన్యమునుభుజించునో అంతధాన్యము పండుభూమి భూదానమునకు యోగ్యము. పదిహస్తములు దండము, ముప్పదిదండములు నివర్తనము. ముప్పదినివర్తములు గోచర్మమనఁబడును, అనఁగా షుమారుగా యకరముభూమి గోచర్మమనఁబడును.

అథ ధాన్యపరిమాణమ్

శ్లో॥ పలద్వయంతుప్రసృతిః ద్విగుణం కుడపం మతం । చతుర్భిః కుడపైః ప్రస్థః ప్రస్థాశ్చత్వార ఆఢకః ॥ ఆఢకైస్తైశ్చతుర్భిశ్చ ద్రోణస్తు కథితో బుధైః । భవేద్ద్రోణద్వయం శూర్పః ఖారీ ద్రోణాస్తుషోడశ ॥

తా॥ ౨ ఫలములు ప్రసృతి, ౨ ప్రసృతులు కుడపము, ౪ కుడవములు ప్రస్థము, ౪ ప్రస్థములు అఢకము. ౪ అఢకములుద్రోణము, ౨ ద్రోణములు శూర్పము. ౧౬ ద్రోణములు ఖారీ (పుట్టి)

అథ సువర్ణపరిమాణమ్

శ్లో॥ జాలసూర్యమరీచిస్థం త్రసరేణూరజస్స్మృతః । తేఽష్టౌ లిక్షాతు తాస్తిస్రో రాజసర్షప ఉచ్యతే॥ గౌరస్తు తే త్రయష్షట్తు యవో మధ్యస్తు తే త్రయః। కృష్ణలః పంచ తే మాష స్తే సువర్ణస్తు షోడశ॥ పలం సువర్ణాశ్చత్వారః పంచవాపి ప్రకీర్తితమ్ ॥

తా॥ కిటికియందు ప్రసరించెడి సూర్యకిరణములందుండు పరాగము త్రసరేణువనఁబడును. ఆత్రసరేణువులు యెనిమిదిఅయితే ఒకలిక్షయగును మూఁడు లిక్షలు రాజసర్షపము, మూఁడుసర్షపములు గౌరము, ఆరుగౌరములు యవము: మూఁడుయవలు కృష్ణలములు: అయిదుకృష్ణలములు మాషము; పదారుమాషములు సువర్ణము; నాలుగుసువర్ణములు పలము అయిదుసువర్ణములుపలమని యొకమతము.

అథ రౌప్యపరిమాణమ్

శ్లో॥ ద్వేకృష్ణలే రౌప్యమాషో ధరణంషోడశైవ తే । శతమానం తు దశభిర్ధరణైః పలమేవ చ ॥ నిష్కం సువర్ణాశ్చత్వారః కర్షకస్తామ్రికః పణః॥

తా॥ రెండుకృష్ణలములు రౌప్యమాషము; పదారుమాషములు ధరణము, పది ధరణములు శతమానము ఫలమున్నూ నాలుగుసువర్ణములు నిష్కము. అదియె తామ్రమైతె కర్షము,

అన్యపక్షః

శ్లో॥ యవస్స్యాత్సర్షపైష్షడ్భి ర్గుంజా చ స్యాత్త్రిభిర్యవైః । గుంజాభిః పంచభిశ్చైకో మాషకః పరికీర్తితః॥ భవేత్ షోడశభిర్మాషైస్సువర్ణస్తైః పునస్స్మృతః। పలం సువర్ణాశ్చత్వారః పంచవాపి ప్రకీర్తితమ్ ॥ మానంతు లంగులిప్రస్థైః గుంజాః పంచాద్యమాషకః । తే షోడశాక్షః కర్షో స్త్రీ పలం కర్షచతుష్టయమ్ ॥

తా॥ అరుసర్షపములు యవము. మూఁడుయవలుగుంజము, అయిదుగుంజలు మాషము. పదారుమాషములు సువర్ణము, నాలుగుగాని అయిదుగాని సువర్ణములు పలము, అమరమునందు తుల- అంగుళి: ప్రస్థము వీటిచేత మానము మూఁడువిధములు అనివున్నది. అయిదుగుంజలు ఆద్యమాషకము పదారుఆద్యమాషములు అక్షము: కర్షము: నాలుగుకర్షములు యొకఫలము

ఇతి నారాయణభట్ట విరచితాయాం ధర్మప్రవృత్తౌ అబ్దకృచ్ఛ్రాది సువర్ణాదిపరిమాణం సమాప్తమ్

....

సంయుతః। యతిశ్చ విధవా చైవ కుర్యాత్తత్సదివాకరమ్ ॥ ఏవంవిధురకస్యాపి హ్యపుత్రస్య తు తన్మతం। అనాశ్రమో హ్యాశ్రమీ స్యాదపత్నీకోఽపి పుత్రవాన్ ॥ వేదయుక్తో ద్విజస్తస్మాద్గృహస్థసదృశో భవేత్ । ఉదయే తూపవాసస్య నక్తస్యాస్తమయే తిథిః। మధ్యాహ్నే దృశ్యతే యాతు సైకభుక్తే ప్రగృహ్యతే ॥

తా॥ ఎప్పుడును పూర్ణిమను చతుర్దశీయుక్తనుగ్రహించరాదు. సావిత్రీవ్రతమందు మాత్రము పూర్వవిద్ధనుగ్రహించవలెను. అష్టాదశ ఘటికలున్న యెడ అపరయుక్తనుగ్రహించవలయును. చింతామణియందిట్లున్నది. విదియ మూఁడుముహూర్తములచేతను. నవమీతిథి యామముచేతను, దశమి ఘటికార్ధముతోను యుత్తరతిథినిదూషించును. పంచమి ద్వాదశఘటికలతోను; సప్తమి యేడుఘటికలచేతను, చతుర్దశిఅష్టాదశఘటికలచేతనుయుత్తరతిథినిదూషించును. ఈచెప్పినఘటికలతో అయాతిథులుగూడిన యెడల రెండుపక్షములందును యుత్తరతిథినిదూషించును. ఆయాతిథులందాయాఘటికలున్నకాలమందే స్నానదానములుచేయవలెను. నక్తవ్రతములందు ప్రదోషకాలవ్యాపినియగు తిథిని గ్రహించవలెను. ఏకాదశిమాత్రము ప్రదోషవ్యాపిని పనికిరాదు. పగతియందే చివరముహూర్తమునందు నక్తమనిచెప్పినారు. నక్షత్రదర్శకాలమందు నక్తమని యొకమతము. ప్రదోషవ్యాపినిలభించనియెడల దివానక్తముచేయవలెను. ఆదివారము పరదినమందు అబ్దికము మొదలగు రాత్రిభోజన నిషిద్ధదినములందు ఛాయానక్తమునుజేయవలయును, ఛాయానక్తమనఁగా తననీడకు రెట్టింపుఛాయవచ్చిన తరువాత కాలమందు భుజించుటయని తెలిసికొనవలయును. ఇట్లుతెలిసికొని సాయంకాలమందు భుజించినయెడల నక్తభోజనఫలమొందును. సర్వదా నక్షత్రదర్శనము తరువాత నక్తభోజనము గృహస్థునకు విహితము; యతికి రాత్రిభోజనమునిషిద్ధము గనుక నక్తవ్రతమందు దినమందు అష్టమభాగమందు భోజనమువిహితము. విధవయును, యతియును సూర్యుఁడస్తమించకముందే భుజించవలయును. గృహస్థుమాత్రము రాత్రియందే భుజించవలయును. పుత్రులు భార్యయులేని విధురుడున్నూ పగటియందేభుజించవలెను. వేదముచదివినబ్రాహ్మణుఁడు అపత్నీకుఁడయినను, అపుత్రుఁడయినను, అనాశ్రమిఅయినను గృహస్థు సమానుడుగనుక రాత్రినక్తవ్రతమునుజేయవచ్చును. అనఁగా వేదవేదాంగములుచదివిన బ్రాహ్మణుఁడు బ్రహ్మచారిగానున్నను, భార్య చనిపోయినవాఁడయినను గృహస్థువలె సర్వకర్మలందును యోగ్యుఁడగునని భావము ఉపవాసమునకు యుదయవ్యాపినియగుతిథి

నాన్యాశుక్లాకదాచన ॥ శుక్లాపిరాత్రియుక్తాస్యాచ్చైత్రశ్రావణ మాసయోః । కృష్ణాసదాపిపూర్వైవ యదిస్యాద్దావరాహ్ణికీ॥

తా॥ శుక్లపక్షమందు చతుర్దశినిపూర్ణిమాయుక్తముసుగ్రహించవలెను. పూర్వవిద్ధపనికిరాదు పరవిద్ధగావలయును. ఇందునుగూర్చి యొకవిశేషము చైత్రశ్రావణమాసమందు శుక్లచతుర్దశిగూడా పూర్వవిద్ధనే గ్రహించవలయును. ఇతర మాసమందు శుక్లపక్షమందు పూర్వవిద్ధపనికిరాదు. ఆచైత్రశ్రావణ మాసములందును శుక్లపక్షమందు రాత్రియుక్తయైనయెడల పూర్వవిద్ధపనికిరాదు. కృష్ణపక్షమందు అపరాహ్ణప్రాప్తికలిగియున్నయెడల యెల్లప్పుడును పూర్వవిద్ధ చతుర్దశినే గ్రహించవలెను.

అథ పూర్ణిమా

శ్లో॥ భూతవిద్ధానకర్తవ్యా పూర్ణిమాహికదాచన । వర్జయిత్వామునిశ్రేష్ఠ సావిత్రీవ్రతముత్తమమ్॥ పూర్వవిద్ధైవ సావిత్రీ వ్రతేపంచదశీతిథిః। నాడ్యోష్టాదశభూతస్య యదిచేత్స్యుఃపరేహని ॥ తథాచ చింతామణౌ॥ ద్వితీయాత్రిముహూర్తైన నవమీయామమాత్రికః। దశమీఘటికాశ్రేన దూషయంత్యుత్తరాంతిథిమ్॥ నాగోద్వాదశనాడీభి స్సూర్యశ్చైవతుసప్తభిః। భూతోష్టాదశనాడీభి ర్దూషయంత్యుత్తరాంతిథిం ॥ ఆభిశ్చఘటికాభిశ్చేద్యుక్తాస్తాస్తిథయస్స్వమాపక్షయోరుభయోశ్చైవ దూషయంత్యుత్తరాంతిథిమ్ ॥ ఉక్తాస్సర్వఘటికాయత్ర వర్జ్యంతేతిథయశ్చయాః । తాఏవతిథయఃకార్యాస్సాకల్యసదావద్ర్వతాదిషు॥ ప్రదోషవ్యాపినీగ్రాహ్యా తిథిర్నక్తవ్రతేషుచ । ఏకాదశీంవినాసర్వా శుక్లేకృష్ణేసదాస్మృతా॥ ముహూర్తోనదివానక్తమిత్యాహుర్మనీషిణః। నక్షత్రదర్శనాన్నక్తమహంమన్యేగణాధిప॥ ప్రదోషవ్యాపినీనస్యాద్దివానక్తం విధీయతే । తథాసత్యేమధోనక్తం సదైవార్కదినేదివా॥ ఆత్మనోద్విగుణచ్ఛాయా మతిక్రామతిభాస్కరః । తత్రభుక్తంన నక్తమాహుర్న నక్తంనిశిభోజనమ్॥ ఏవంజ్ఞాత్వాతతోవిద్వాన్ సాయాహ్నేతుభుజిక్రియాం । కుర్యాన్నక్తవ్రతీనక్తఫలంభవతినిశ్చితమ్॥ నక్షత్రదర్శనాన్నక్తం గృహస్థస్యబుధైస్స్మృతం । యతేర్దినాష్టమేభాగేతస్యరాత్రౌనిషేధనాత్॥ తథాచస్మృత్యంతరే । నక్తంనిశాయాంకుర్వీత గృహస్థోవిధి

అథైకోత్తరశతకులాని

శ్లో॥ పితామాతామహశ్చైవ జామాతాభగినీత్రియం। శ్వశురేణచసంబంధస్సప్తగోత్రాః ప్రకీర్తితాః॥ పిత్రాదీనాంచ సప్తానామేకైకస్యచతుర్దశ। మిత్రస్వామిగురూణాంచ కులమేకోత్తరంశతమ్ నిర్ణయసింధౌతు ॥ పితామాతాచభార్యాచ భగినీదుహితాతథా । పితృమాతృష్వసాచైవ సప్తగోత్రాణినైవిదుః ॥ తేషాంగోత్రాణామేకోత్తరశతంపురుషాః ॥ తేచ॥ తత్రావింశతిరూర్ధ్వపాః ద్వాదశైకాదశాపిచ । దశాష్టావితిగోత్రాణాం కులమేకోత్తరంశతమ్ ॥ తత్రాపిచతుర్వింశతిః ॥ తేచ ద్వాదశపూర్వాః ద్వాదశపరాః॥ ఏవమగ్రేపి ఇత్యుక్తమ్ ॥

తా॥ తండ్రి: మాతామహుఁడు: అల్లుడు; ఆత్మభగిని, పితృభగిని,మాతృభగిని, శ్వశురుఁడు ఇవి సప్తగోత్రములు. ఒక్కొక్కరికిని పదునాలుగుచొప్పున ౯౮ తొంబదియెనిమిది. మిత్రుఁడు, స్వామి, గురువు ముప్వురుమొత్తము ౧౦౧ నూటవకటి కులములు, నిర్ణయసింధువునందు యిట్లున్నది. తండ్రి, తల్లి; భార్య, ఆత్మభగిని, కూతురు: పితృభగిని, మాతృభగిని; ఇవి సప్తగోత్రములు.ఇందులో తండ్రికులములో ౨౪; తల్లికులములో ౨౦; భార్యాకులములో ౧౬,ఆత్మభగినికులములో ౧౨ దుహితృకులములో ౧౧. పితృభగినీకులములో ౧౦మాతృభగినీకులములో ౮ మొత్తము ౧౦౧

అథ కాలనిర్ణయః

శ్లో॥ అక్షిపక్ష్మపరిక్షేపో నిమేషః పరికీర్తితః । ద్వానిమేషౌతుత్రుటిర్నామ ద్వేత్రుటీ తులవస్స్మృతః॥ ద్వౌలవౌ క్షణఇత్యుక్తః కాష్ఠాప్రోక్తాక్షణాదశ । త్రింశత్కాష్ఠాఃకలాప్రోక్తా కలాస్త్రింశన్ముహూర్తకః॥ అహ్నఃపంచదశప్రోక్తా ముహూర్తాః పూర్వసూరిభిః । రాత్రావపితథాప్రోక్తా అహోరాత్రమితిస్మృతమ్ ॥ ద్వేధా త్రేధా చతుర్ధావా పంచధా దివసస్స్మృతః। తత్ర మధ్యాహ్నతఃపూర్వః పూర్వాహ్ణస్తుస్స్మృతో బుధైః॥ మధ్యాహ్నాత్తుపరశ్చైవ పరాహ్ణఃపరికీర్తితః । దివామానత్రిభాగేన భాస్కరోదయతఃక్రమాత్ ॥ పూర్వాహ్ణశ్చైవ మధ్యాహ్నో హ్యపరాహ్ణ స్త్రధైవచేతి ॥ పూర్వాహ్ణశ్చైవమధ్యాహ్నో హ్యపరాహ్ణస్స్మృతో బుధైః। సాయాహ్నశ్చేతి

ప్రపోక్తః చతుర్థాదినసస్యతు । ముహూర్తత్రితయంప్రాత స్తాతా నేవతుసంగవః ॥ మధ్యాహ్నస్త్రిముహూర్తస్స్యా దపరాహ్ణస్తతాదృశః । సాయాహ్నస్త్రిముహూర్తస్స్యా దిత్యేవంకథితో బుధైః ॥ ఆసాయంవర్తతేయాచ సాతిథిస్సర్వకర్మసు । ఉదితోయత్రిమూర్తండః సాఖండానాతివర్తినీ॥ అఖండాసాతిథిర్గ్రాహ్యా స్నానదానవ్రితాదిషు । కర్మణోయస్యయః కాల స్తత్కాలవ్యాపినీతిథిః॥ తయాకర్మాణికుర్వీత హ్రాసవృద్ధిన కారణం.జన్మాంతాద్యంగియానాబ్ధిస్నానదంతమృజాసుచ॥విధిస్తా త్కాలికీగ్రాహ్యా పారణేలేఖనేతథా। వ్రతోపవాసనియమేఘటికైకాయాదాభవేత్ ॥ సాతిథిస్సకలాజ్ఞేయా పిత్రర్థేచాపరాహ్ణికీ ఖర్వోదర్ప స్తథాహింసస్త్రివిధంతిథిలక్షణమ్ ॥ ఖర్వదర్పౌపరౌపూజ్యౌహింసస్స్యాత్పూర్వకాలికః॥ఖర్వోనామతిథేస్సామ్యం దర్పోవృద్ధిః ప్రకీర్తితః॥ హింసస్స్యాత్ క్షయఇత్యుక్తః మునిభిస్తిథినిర్ణయే॥తిథేఃపరస్యా ఘటికాస్తుయాస్యు ర్న్యూనాస్తథైవా భ్యధికాశ్చతాసాం।అర్థంవియోజ్యంచతథాప్రయోజ్యం హ్రాసేచవృద్ధౌప్రథమేదినేతు॥వృద్ధౌపార్వ్యఃక్షయేబ్రాహ్మ్యః సమేసౌర స్తథైవచ॥కస్మిన్ ధర్మేతుకశ్శ్రేయాన్ విష్ణుధర్మేచయోధికః ॥

తా॥ నేత్రముయొక్క రెప్పలుకలిసినంతకాలము నిమేషము- రెండునిమేషములు త్రుటి, రెండుత్రుటులు లవము, రెండులవములు క్షణము, పదిక్షణములు యొకకాష్ఠ,ముప్పదికాష్ఠములు కల,ముప్పదికాలలు ముహూర్తము,పదిహేనుముహూర్తముల పగలు, పదిహేనుముహూర్తములు రాత్రియిూరెండుకలిసి అహోరాత్రము అందు దివాభాగమునకు, రెండుభాగములు, మూఁడుభాగములు; నాలుగుభాగములు అయిదుభాగములు అనినాలుగువిధములు. రెండుభాగములు పూర్వాహ్ణము, అపరాహ్ణము మూఁడుభాగములు, పూర్వాహ్ణము;మధ్యాహ్నము, అపరాహ్ణమునాలుగు భాగములు పూర్వాహ్ణము, మధ్యాహ్నము, అపరాహ్ణము సాయాహ్నము;పంచభాగములు ప్రాతఃకాలము సంగవకాలము, మధ్యాహ్నకాలము: అపరాహ్ణకాలము సాయంకాలము అయిదుకాలములకు మూడేసిచొప్పున పదిహేనుముహూర్తములు సూర్యోదయముమొదలు అస్తమయమువఱకు సంపూర్ణముగానుండు: తిథి పూర్ణతిథియనఁబడును. సమస్తకర్మలందు శుభము. సూర్యోదయమునకుమాత్రముపుండి తరువాత సహ ప్తమైనతిథి ఖండతిథియనఁబడును వ్రతాదులకు అయోగ్యము. కర్మకుయేతిథికావలయునో యేకాలమందు యేకర్మచేయవలయునో అకాలమునకు ఆతిథి

తా॥ నవమిని యెల్లప్పుడును అష్టమీసహితను గ్రహింపవలెను కొన్నివ్రతము లందుమాత్రము దశమీయుతనుగూడా తెలిసికొనవలయును

అథ దశమీ

శ్లో॥ దశమీతుప్రకర్తవ్యా నవమీసహితాసదా ।ఉదయవ్యాపినీచేత్స్యా త్పరతస్సాత్వరేహని ॥

తా॥ ఎల్లవ్రతములందును దశమిని నవమీయుతను గ్రహింపవలయును- పరదినమందుదయవ్యాప్తియున్నయెడల పరదినమును తెలిసికొనగలరు-

అథైకాదశీ

శ్లో॥ దశమీవేధరహితా కర్తవ్యైకాదశీసదా।గృహస్థైర్యతిభిశ్చైవ పక్షయోరుభయోరపి ॥

తా॥ గృహస్థులును, యతులును దశమీవేధరహితయగు యేకాదశిని యుపవాసమందు తెలిసికొనగలరు.

అథ ద్వాదశీ

శ్లో॥ పూర్వవిద్ధాప్రకర్తవ్యా ద్వాదశీసర్వదాబుధైః । పరవిద్ధాపివాకార్యా యథాయోగోభవేత్తదా ॥

తా॥ ద్వాదశిని పూర్వవిద్ధను తెలిసికొనగలరు. ఒకానొకప్పుడు పరవిద్ధను గూడా తెలిసికొనగలరు-

అథ త్రయోదశీ

శ్లో॥ త్రయోదశీప్రకర్తవ్యా ద్వాదశీసహితాబుధైః। భూతవిద్ధానకర్తవ్యా శుక్లాకృష్ణాపరాన్వితా ॥

తా॥ త్రయోదశిని ద్వాదశీయుక్తను గ్రహింపవలయును- చతుర్దశీయుక్తను గ్రహింపగూడదు- ఇది శుక్లపక్షవిషయము- కృష్ణపక్షమందు పరయుక్తను తెలిసికొనగలరు-

అథ చతుర్దశీ

శ్లో॥ పూర్ణిమాసంయుతాకార్యా పూర్వస్మిపక్షచతుర్దశీ।పూర్వవిద్ధానకర్తవ్యా పరవిద్ధాప్రశస్యతే॥కశ్చిద్విశేషో భవిష్యోత్తరే॥ మధోశ్శ్రావణమాసస్య శుక్లాపిహిచతుర్దశీ। పూర్వవిద్ధైవకర్తవ్యా

ర్వా పంచమీశుభదా నృణామ్॥ తత్రైవపూజయేత్సర్పా నేకభక్తాదికంచరేత్ ॥

తా॥ నాగపంచమీవ్రతమందు పరయుతయగు పంచమిని గ్రహించవలయును; పరదినమందు పన్నెండు ఘటికలుండవలయును. ఇతరవ్రతములందు పూర్వవిద్ధను గ్రహించవలయును. శ్రావణ శుక్ల పంచమిని మూడు ముహూర్తము లున్న దానిని గ్రహించవలెను. అంతకుతక్కువయ్యేనేని పూర్వవిద్ధనే గహించవలెను- అట్టి పంచమియందే సర్పములను బూజించవలెను- అనగానాగపంచమీవ్రతమును జేయవలెను-

అథ షష్ఠీ

శ్లో॥ నహిషష్ఠీనాగవిద్ధా కర్తవ్యాతు కదాచన । పరవిద్ధా ప్రకర్తవ్యా షష్ఠీసర్వవ్రతేషుచ ॥

తా॥ షష్ఠిని యెప్పుడును పూర్వవిద్ధను గ్రహించగూడదు- పరవిద్ధను గ్రహించవలయును- సర్వవ్రతములందును పరవిద్ధనే గ్రహించవలయును.

అథ సప్తమీ

శ్లో॥ సప్తమీపూర్వవిద్ధైవ సకలేషువ్రతేషుచ+అలాభేపూర్వవిద్ధాయాః పరవిద్ధాపిగృహ్యతామ్ ॥

తా॥ సమస్తవ్రతములందును సప్తమిని పూర్వవిద్ధనేగ్రహించవలయును-పూర్వవిద్ధలేనపుడు పరవిద్ధను గ్రహించవలెను-

అథాష్టమీ

శ్లో॥ శుక్లపక్షేష్టమీగ్రాహ్యా నవమీసహితాసదా। పూర్వవిద్ధానకర్తవ్యా శివశక్తివ్రతేష్వపి ॥ కృష్ణాష్టమీతథాచైవ కర్తవ్యాసప్తమీయుతా॥ నవమీసంయుతాయాచ కర్తవ్యానకదాచన॥

తా॥ శుక్లపక్షమందు శివశక్తివ్రతములు మొదలగు సమస్తవ్రతములందును నవమీయుతయగు అష్టమిని గ్రహించవలయును, కృష్ణాష్టమీ వ్రతమందు మాత్రము సప్తమీయుతయగు అష్టమిని గ్రహించవలయునుకాని నవమీయుతను గ్రహించరాదు-

అథ నవమీ

శ్లో॥ అష్టమీసహితాగ్రాహ్యా నవమీసర్వదాశుభా। దశమీసంయుతాచాపి కర్తవ్యా సాచకుత్రచిత్ ॥

యుంతగా ఆతిథియందాకర్మచేయవలయును. గానితిథి వృద్ధిక్షయములతో పనిలేదు జననమునకు. మరణమునకు, అభ్యంగమునకు,ప్రయాణమునకు, సముద్రస్నానమునకు: దంతశోధనకు: పారణకు;లేఖనమునకున్నూ తత్కాలవ్యాపినియగు తిథిగావలయును. వ్రతములందు నుపవాసములందు నియమములందు వక్కఘటికయున్నను ఆదినమంతయు పుణ్యము. పితృకర్మకుమాత్రము సూర్యోదయతిథియు క్రమముగాదు అపరాహ్ణవ్యాపినియగుతిథి యుపయుక్తము. అనగా ఉదయానకు వున్ననూ లేకున్ననూ అపరాహ్ణవ్యాపినిగావలయును, తిథి, ఖర్వము, దర్పము, హ్రాసము అని మూడువిధములు. అందు ఖర్వము దర్పము పరములు పూజ్యములు. హింస్రము పూర్వము పూజ్యము. ఖర్వమనగా తిథిసామ్యము, దర్పమనగా తిథివృద్ధి;హింస్రమనగా తిథిక్షయము, తిథ్యేకపరస్యాః అనుశ్లోకమునకు తాత్పర్యము,పరతిథియొక్క సూర్యోదయోత్తర వర్తమానఘటికాదులు పూర్వతిథియొక్క సూర్యోదయోత్తరవర్తమాన ఘటికలకంటె తక్కువగానున్నపుడు పరతిథిఘటికలనుసగముచేసిఅసగమును పూర్వతిథిఘటికలలో తీసివేయవలెను. పరతిథిఘటికలు పూర్వతిథిఘటికలకంటెఅధికముగానున్నపుడు పరతిథిఘటికలను సగముచేసి ఆసగమును పూర్వతిథిఘటికలతో చేర్చవలయును. ఉదాహరణము- పూర్వతిథిఘటికలు ౨౦, పరతిథిఘటికలు ౧౬ సగము ౮; ౨౦ లోలాతీయగా ౧౨ నిల్చును. పూర్వతిథిఘటికలు ౧౬ పరతిథి ఘటికలు ౨౦: సగము ౧౦-౧౬-౧౦-౨౬ అందు వృద్ధియందు అర్యుడున్నూ క్షయమందు బ్రహ్మయు, సమమందు సౌరమున్నూ గ్రహించవలయును- ఏకర్మమందేది ప్రశస్తమో దానిని గ్రహించవలయును-

తత్రతావత్ప్రతిపదాదయ స్తిథయో నిర్ణీయంతే

తత్రస్మృతిః॥ యుగ్మాగ్నియుగభూతానాం షణ్మునోర్వసురంధ్రయోః। రుద్రేణద్వాదశీయుక్తా చతుర్దశ్యాచ పూర్ణిమా ॥ ప్రతిపద్యప్యమావాస్యా తిథ్యోర్యుగ్మంమహాఫలం। వ్యస్తమేతన్మహాదోషం ప్రవదంతిమనీషిణః ॥

తా॥ తిథులలో కొన్నికూడిన మహాఫలదములు వాటిని చెప్పుచున్నాడు: ద్వితీయాతృతీయములు: చతుర్థీపంచమీలు: షష్ఠీసప్తమీలు: అష్టమీనవమీలు:ఏకాదశీద్వాదశులు: చతుర్దశీపూర్ణిమలు; అమావాస్యాప్రతిపత్తులు ఇవి కూడినయెడల మహాఫలము: కూడనియెడల మహాదోషము కూడికఅనగా ప్రాతఃకాలమందు ఆఱుఘటికలుండుట; సాయంకాలమందు అస్తమయానకుముందు ఆఱుఘటికలుండుట: అయాకర్మల కాయాతిథుల వేధను విచారించి చూచుకొనవలయును.

ప్రతిపదాదితిథీనా మధిదేవతాః

కాలాదర్శే ॥శ్లో॥ అగ్నించాథవిధింగౌరీం గణేశంఫణినంగుహం । సూర్యంశంభుంతథాదుర్గాం యమమిాశంహరింస్మరమ్ ॥ శివంచంద్రమసంచైవ క్రమాత్ప్రతిపదాదిషు। శుక్లేకృష్ణే పివాపక్షే పిధినా పరిపూజయేత్ ।

తా॥ పాడ్యమికి అగ్ని, ద్వితీయకు బ్రహ్మ, తదియకు గౌరి, చవితికి గణేశుఁడు, పంచమికిసర్పము, షష్ఠికి కుమారస్వామి, సప్తమికి సూర్యుఁడు, అష్టమికి శివుఁడు, నవమికి దుర్గ, దశమికి యముఁడు, ఏకాదశికి శివుఁడు, ద్వాదశికి హరి; త్రయోదశికి మన్మథుఁడు: చతుర్దశికి శివుఁడు, పూర్ణిమకు చంద్రుఁడును అధిదేవతలు శుక్లకృష్ణపక్షములందు యీప్రకారము చూచుకొనవలయును.

తత్ర తావత్సంవత్సర ప్రతిపన్నిర్ణీయతే

శ్లో॥ యాచైత్రశుక్లప్రతిప ద్వత్సరాదౌమనీషిభిః । పూర్వవిద్ధానకర్తవ్యా కర్తవ్యాపరసంయుతా ॥వసిష్ఠః॥ నందాంసంవత్సరాదౌతు దర్శవిద్ధాం నకారయేత్ । పరవిద్ధాప్రకర్తవ్యా ద్విముహూర్తాథవేద్యది॥ ముహూర్తమాత్రాకర్తవ్యా ప్రతిపద్ద్వితీయాన్వితా। యాశుక్లాచైత్రమాసస్య వత్సరాదితిథిస్స్మృతా ॥ ముహూర్తద్వితయంచైవ ముహూర్తంయదివాసరే।వర్తతేచ సరేయస్మిన్ ప్రాతస్సోబ్దపతిర్భవేత్॥అన్యచ్చ॥ప్రతిపదఖిలుచైత్ర్యాం శుక్లపక్షే వేతాం కథమపియదివారౌ ద్వౌతదాకఃపతిస్స్యాత్॥ప్రథమఇహముసీంద్రైఃకీర్తితోగర్గముఖ్యైః గణపతిసతిడింభ రాజ్యభాగ్జ్యేష్ఠఏవ॥ అస్యార్థః ॥ చైత్రమాసస్యశుక్లాయాం ప్రతిపదిరవేరుదయాత్పూర్వం ప్రవృత్తాయాం పరేద్యుర్ఘ్యుదయానంతరం వర్తమానాయాంచ ఏవం వాసరద్వయేపి విద్యమానాయాం సత్యాం తదారాజాక ఇతి సందేహే పూర్వదినపతిరేవ రాజా"తథాచగర్గః॥ప్రతిపచ్చైత్రమాసస్య శుక్లాసాత్రిష్టినాడికా । తత్పరేద్యుర్ఘ్యుదయేసాస్యాద్రాజా పూర్వదినస్యతు॥ ఇతిప్రతిపన్నిర్ణయః ॥

తా॥ సంవత్సరాదిపండుగకు ప్రతిపత్తు పూర్వవిద్ధ యుక్తముగాదు. పరవిద్ధ మంచిది. విద్ధయనగా కూడినది పరదినమందు రెండుముహూర్తములున్ననూ పరవిద్ధనే గ్రహించవలెను. ఒకముహూర్తమున్నను పరతిథినే గ్రహించవలయును.

అనికొందరు అట్టిపరదినమందు యేవారమో ఆవారాధిపతియే సంవత్సరమునకు రాజగును. కాని యిందొకదోషమున్నది. ప్రతిపత్తు ౬౦ పుండి మరునాడున్ను కొంచెముండెనేని ౬౦ ఘటికలున్న వారాధిపతియే[ప్రథమదినాధిపతియే]రాజగును

అథ ద్వితీయా

శ్లో॥ శుక్లాద్వితీయావక్ష్యామి కరవీరవ్రతేహితా। సాద్వితీయాతథాధాత్రీద్వితీయాప్రతిపద్యుతా॥పూర్వేద్యురసతీప్రాతఃపరేద్యుస్త్రిముహూర్తగా । సాద్వితీయా పరోపోష్యా పూర్వవిద్ధా తతోన్యథా ॥

తా॥ శుక్లద్వితీయ కరవీరవ్రతమందు గ్రహించతగినది ఆద్వితీయయె ధాత్రీద్వితీయ. అది ప్రతిపదుక్తగానుండవలెను. పూర్వదినమందు ప్రాతఃకాలమందు లేక పరదినమందు మూఁడుముహూర్తములున్నయెడల పరదినమునేగ్రహించవలెను, అట్లుగానియెడల పూర్వవిద్ధనే గ్రహించవలయును,

అథ తృతీయా

శ్లో॥ రంభాఖ్యాం వర్జయిత్వాతు తృతీయాం ద్విజసత్తమాః । అన్యేషుసర్వకార్యేషు గణయుక్తాప్రశస్యతే ॥

తా॥ రంభావ్రతమునువిడిచి మిగిలిన వ్రతములందు చతుర్థీయుక్త తృతీయను గ్రహించవలయును.

అథ చతుర్థీ

శ్లో॥ గణనాథవ్రతేగ్రాహ్యా తృతీయాసహితాసదా। చతుర్థీత్వస్యదేవస్య వ్రతేగ్రాహ్యాపరాన్వితా॥సిద్ధివినాయకవ్రతేతృతీయాయుతాగృహ్యతే। సంకష్టచతుర్థీవ్రతే పరవిద్ధాచతుర్థీగృహ్యతే

తా॥ గణేశవ్రతమందు చతుర్థి పూర్వవిద్ధగావలయును ఇతరవ్రతములందు పరవిద్ధ గ్రహించవలయును. గణేశవ్రతములలో సంకష్టహరగణపతివ్రతమందు పరవిద్ధను గ్రహించవలయును

అథ పంచమీ

స్కాందే ॥శ్లో॥ పంచమీసర్వదాగ్రాహ్యా పరద్వాదశనాడికా। సానాగపంచమీప్రోక్తా వ్రతేష్వన్యేషుచాపరా ॥ కర్తవ్యాశ్రావణేశుక్లా త్రిముహూర్తాతుపంచమీ। తన్న్యూనాయదిచేత్పూర్వా

త్సూతకం తత్ర క్రియా కార్యా కథం బుధైః ॥ సూతకం వర్తమానే చేత్ తోత్పన్నం యదా భవేత్ । దేవీపూజా ప్రకర్తవ్యా మంత్రైర్ యజ్ఞ విధానతః ॥ సూతకే పూజనం ప్రోక్తం దానం చైవ విశేషతః । దేవీము ద్దిశ్య కర్తవ్యం తత్ర దోషో న విద్యతే ॥ ప్రారంభా త్ప్రాక్ సమారబ్ధం యది చేత్సూతకం భవేత్ । చండికాపూజనం తత్ర కథం స్యాదితి సంశయః అన్యైః కారయేత్తత్ర దేవ్యాః పూజాదికం చ యత్ । నత్యజేత్పూజనం దేవ్యాః కారయేదగ్నిహోత్రవత్ ॥

తా॥ నవరాత్రవ్రతము ఆరంభించి చేయుచుండగా అశౌచమువచ్చినయెడల యేమిచేయవలయుననువిషయము చెప్పఁబడుచున్నది. దేవీపూజప్రారంభమైనంతలో అశౌచము సంభవించినయెడల యజ్ఞమందువలె మంత్రములతో నేపూజను చేయవలెను దోషములేదు. అనఁగా కర్తకు అశౌచముగల్గినపుడు తానుకాక అసగోత్రునిచేత (అశౌచములేనివానిచేత) అగ్నిహోత్రమువలె చేయించవలయును.

అథ నవరాత్రవిధిరుచ్యతే

దుర్గార్చనే॥ శ్లో॥ ప్రాతరభ్యజ్య నందాయాం కృత్వా పుణ్యాహవాచనం। ఋత్విజో వేదసంపన్నా న్వృత్వా దేవీం ప్రపూజయేత్ ॥ ఋత్విగ్భ్యస్తు తతో దద్యా దిత్యుక్త్వా సాక్షతం జలం। మయాకర్మణ్యుపక్రాంతే ఋత్విక్త్వం భవ మేక్రతౌ ॥ స్తోత్రం దేవ్యాస్తథా సూక్తం దుర్గాఖ్యం మంత్రమేవ చ । సూక్తం చాథశిరో యో మంత్రం మృత్యుంజయమథాపి వా ॥ ఆదిత్యాదిగ్రహాణాం చ గణేశ క్షేత్రపాలయోః । జపేన్మంత్రాన్ స్వధాశక్తి కారయేదథ వాద్విజైః ॥ కార్యః కారయితవ్యో వా జపో మంత్రాదికః స్వయం । స్వేనైవ బ్రాహ్మణైర్వాపి ప్రత్యేకం కోటిరుచ్యతే ॥ త్రికాలే పూజయేద్దేవీం జపస్తోత్రపరాయణః ॥ కుమారీశ్చ తథా విప్రాన్ పూజయేత్ప్రతివాసరమ్ ॥ ఏకైకాం పూజయేత్కన్యా మేకవృద్ధ్యా తథైవ చ । ద్విగుణం త్రిగుణం వాపి ప్రత్యహం నవకం తథా ॥ ఏకవర్షా తు యా కన్యా పూజార్థం తాం పరిత్యజేత్ । గంధపుష్పఫలాదీనాం ప్రీతి స్తస్యా న విద్యతే ॥ ద్వివర్షకన్యామారభ్య దశవర్షావధిక్రమాత్ । పూజయేత్సర్వకార్యేషు యథావిధ్యుక్తమార్గతః ॥ ఆవాహనాసనైః పాద్యైః వస్త్రగంధాక్షతాదిభిః । ధూపదీపఫలైశ్చైవ

త్రయోదశియందు చంద్రోదయమునకు చతుర్దశియున్నయెడల అది నరకచతుర్దశి యనఁబడును ఆనరకచతుర్దశియందు సకాములు. నిష్కాములు, యతీశ్వరులు అందరున్నూ తైలముతో అభ్యంగస్నానమునుజేయవలయును. దర్శయందును, సంక్రాంతియందును, భానువారమందును, వ్యతీపాతమహాపాతలందును, దినత్రయమందును నరకచతుర్దశియందు అభ్యంగము దోషముకాదు పైగాపాపములను నశింపఁజేయును ఉత్తరేణిని ఆలోడనచేసి యమతర్పణముజేయవలెను. దేవతలనుబూజించినరకునకు దీపము నివ్వవలయును, ఆశ్వయుజబహుళచతుర్దశియందును, దర్శయందు, కార్తీక శుక్లప్రతిపత్తు స్వాతీనక్షత్రములందును ఈమూఁడుదినములు దీపావళిమహోత్సవము ఆదీపావళియందు నూనెయందు లక్ష్మియు జలమందు గంగయుయుండును. అలక్ష్మీపరిహారముకొరకు అభ్యంగస్నానముముఖ్యము ఆశ్వయుజామావాస్యయందు మధ్యాహ్నము పితరులకు శ్రాద్ధమునుబెట్టి ప్రదోషకాలమందు దీపదానమునుజేసి లేక శ్రాద్ధానంతరము దీపదానముజేసి ప్రదోషకాలమందుకొరివికట్టెలుచూపవలెను. [ధుంధుమకట్టెలు] మరునాడు ప్రాతఃకాలమందు నీరాజనమివ్వవలెను. అపుడు గోపూజచేయవలెను. గోపూజకు ప్రతిపత్తును ద్వితీయావిద్ధనువిడువవలెను. నీరాజనోత్సవమునకు అభ్యంగమునకు దర్శవిద్ధను విడువవలెను. గోపూజకు దర్శవిద్ధను గ్రహించవలయును. ద్వితీయావిద్ధ అభ్యంగాది మహోత్సవమునకు గ్రహించవలయును. పాడ్యమినాడుదయాన అభ్యంగమునుజేసికొని నీరాజనమునుయిచ్చి సాయంకాలమందు ముత్తైదువులచేత మంగళమాలికలనుజేయించవలెను. దర్శ ప్రాతఃకాలమందు ముహూర్తమున్నను ఆదినమందు మంగళమాలికను యివ్వగూడదు. యిచ్చినయెడల సంతానము ధనము అంతయు నశించును. ప్రతిపత్తుస్వల్పమైనయెడల ద్వితీయమందు సాయంకాలము మంగళమాలికనుయివ్వవలయును, ముహూర్తమాత్రమున్నను కార్తీకశుక్లప్రతిపత్తు ఉత్సవాదులనునాడుజేయవలెను. పరదినమందు స్వల్పమైనను ప్రతిపత్తులేనియెడల పూర్వవిద్ధనేగ్రహించవలెను స్వాతీనక్షత్రమే దినమందుండునో ఆదినమందు స్వాతీప్రయుక్తాభ్యంగస్నానము చేయవలయును. స్వాతిలో మొదట అభ్యంగస్నానము శుభము. మధ్యను మధ్యమఫలము. చివర భాగమందు అశుభము. స్వాతీనక్షత్రమందభ్యంగముచేయనివారికి తిరిగి సంవత్సరమందు స్వాతివచ్చువరకు శుభము జరుగదు చతుర్దశిమొదలు మూడుదినములు దీపావళి యనఁబడును. ఆట్టికాలమందు బ్రాహ్మణులకు దానమిచ్చినయెడల అక్షయమగును. ఎవ్వఁడు దీపావళియందు సంతోషముతోనుండునో వానికి సంవత్సరము సంతోషముండును. ఎవ్వఁడు దీపావళియందు దైన్యముతో (దుఃఖముతో లేకవిచారముతో) నుండునో వానికి సంవత్సరము దైన్యముండునని భారతమందున్నది-

అథ స్కందషష్ఠీ

స్కాందే ॥శ్లో॥ ఉపోష్య పంచమీం శుక్లాం మార్గశీర్షే నరాధిప। పూజయంతీహ యే షష్ఠ్యాం శివలోకం ప్రజంతి తే ॥ స్కందోపవాసే స్వీకార్యా పంచమీ పరసంయుతా। చతుర్థీసంయుతాయాం చ నకర్తవ్యా కదాచన మార్గశీర్షసితే పక్షే కర్తవ్యా స్కందపూజనే। త్రిముహూర్తా చ యా షష్ఠీ పరా సైవాన్యథా పురా॥ స్కందషష్ఠీ తు కర్తవ్యా పంచమ్యా సహితా బుధైః । ఉపవాసే సదా ప్రోక్తా పరా స్కందస్య పూజనే। సప్తమ్యా సహితాయాం చ షష్ఠ్యాం స్కందం ప్రపూజయేత్॥ పారణం తత్ర కర్తవ్యం బ్రాహ్మణైః స్వహబంధుభిః॥ తథా చ స్కాందే॥ మార్గశీర్షే తు యా శుక్లా షష్ఠ్యర్కశతతారకా । చంపాఖ్యా స్కందషష్ఠీ స్యాదుత్తరా పాపనాశినీ ॥ ఆషాఢశ్శుక్లషష్ఠ్యాం కేచిత్ స్కందం పూజయంతి ॥

తా॥ మార్గశీర్షశుక్లషష్ఠి స్కందషష్ఠి యనఁబడును. పంచమినాడుపవసించి షష్ఠినాడు పూజించువారు శివలోకమొందుదురు. స్కందోపవాసమందు పరయుక్త పంచమిని గ్రహించవలయునుగాని చతుర్థీయుక్తపంచమిని గ్రహించగూడదు. షష్ఠిని మూఁడుముహూర్తములున్నయెడల పరదినమును (శేషషష్ఠిని) గ్రహించవలయును. అంతకు తక్కువగానున్నయెడల పూర్వదినమునే గ్రహించవలయును. ఉపవాసమునకు శేషపంచమితోగూడిన షష్ఠియును; స్కందపూజకు శేషషష్ఠియుగ్రాహ్యములు. అనఁగా సప్తమీతిథితోగూడినషష్ఠియందు స్కందపూజచేయవలయును స్కందుడనఁగా కుమారస్వామి. [సుబ్రహ్మణ్యుఁడు) శేషషష్ఠినాడు బ్రాహ్మణులతోగూడి భుజించవలయును. మార్గశీర్షమాసము శుక్లపక్షము శేషషష్ఠి[అనఁగా పంచమీవిద్ధగాని షష్ఠి) భానువారము శతభిషనక్షత్రము యివి గూడినయెడలచంపాషష్ఠి యనునొక అలభ్యయోగము కొన్నిదేశములందాషాఢశుక్ల షష్ఠియందు కుమారస్వామిని బూజింతురు.

అథ రథసప్తమీ

శ్లో॥ మాఘమాసే సితే పక్షే సప్తమీ స్యాద్రథస్య తు । తత్ర స్నానం చ దానం చ తత్సర్వం చాక్షయం భవేత్॥ సప్తమీ మాఘమాసస్య శుక్లాయా చాష్టమీయుతా। ముహూర్తమాత్రా కర్తవ్యా స్నానదానవ్రతాదిషు ॥ మాఘస్య శుక్లపక్షే తు సప్తమీ యా తిథిర్భవేత్

చన। జయంతీనామ సా ప్రోక్తా సర్వపాపహరా తిథిః ॥స్మృతిచంద్రికాయామ్॥ సూర్యగ్రహణతుల్యా తు శుక్లా మాఘస్య సప్తమీ అరుణోదయవేళాయాం తత్ర స్నానం మహాఫలమ్॥ తథా చ స్కాందే ॥ రవివారేణ యుక్తాయాం సప్తమ్యామరుణోదయే। పుణ్యతోయేఽసితే మాఘే భాస్కరం యస్తు పూజయేత్ ॥ సరోగా న భయం తస్య నాపమృత్యుర్నచాపదః సర్వాన్ కామానవాప్నోతి సూర్యలోకం స గచ్ఛతి॥

తా॥ మాఘమాసమందు శుక్లసప్తమి రథసప్తమి ఆదినమందుచేసిన స్నానదానాదులు అక్షయములగును. ఈసప్తమిని పరవిద్ధనుగ్రహించవలయును. అనఁగా అష్టమితోగూడిన సప్తమిని గ్రహించవలయును. పరదినమందు ముహూర్తమున్ననూ గ్రహించవలయును. ఈసప్తమికి జయంతియనియు నామముగలదు ఇదిసూర్యగ్రహణసమానమగును. అరుణోదయకాలమందు స్నానముచేసినయెడల మహాఫలము. సప్తమినాడు రవివారము సంభవించినయెడల మహాయోగము. ఈసప్తమినాడు సూర్యునిబూజించినయెడల రోగములుండవు, భయముండదు. అపమృత్యువుండదు. సమస్తకోరికలనుపొందును సూర్యలోకమునొందును.

అథ శివరాత్రిః

పురాణే॥శ్లో॥ కృష్ణపక్షే తు వేద్యా తు మాఘమాసే చతుర్దశీ । శివరాత్రిరితి ప్రోక్తా మహాపాతకనాశనీ॥ యద్యర్ధరాత్రపర్యంతం భవేచ్ఛినచతుర్దశీ। సూర్యోదయం సమారభ్య సైవోపోష్యా సదా బుధైః ॥ అర్ధరాత్రే యదా న స్యాన్మాఘే నిశి చతుర్దశీ। త్రయోదశ్యాం యుతా కార్యా నరైశ్శివపరాయణైః॥ తథా చ స్కాందే॥ భవేద్యత్ర త్రయోదశ్యాం భూతవ్యాప్తిర్మహానిశి ॥ శివరాత్రివ్రతం తత్ర కుర్యాజ్జాగరణం నిశి। దినద్వయేఽప్యర్ధరాత్రే వర్తతే చేచ్చతుర్దశీ । పరైవ సా ప్రకర్తవ్యా న చ పూర్వా కదాచన ॥ దినద్వయే యదా న స్యాన్నిశీథ్యాం ప్రాప్తే చతుర్దశీ । తదా పూర్వాం పరిత్యజ్య కర్తవ్యా సా నరైః పరా ॥

తా॥ మాఘమాసమందు బహుళపక్షమందు చతుర్దశి శివరాత్రియనఁబడును- ఇది మహాపాతకములను నశింపఁజేయును. చతుర్దశిసూర్యోదయము మొదలు అర్ధరాత్రమువరకువున్నయెడల ఆదినమందుపవాసముచేయవలెను చతుర్దశి అర్ధరాత్రమువరకులేనియెడల త్రయోదశితోగూడిన చతుర్దశియందుపవాసముచేయవలెను త్రయోదశియందు అర్ధరాత్రమందు చతుర్దశీవ్యాప్తియున్నయెడల ఆరాత్రి శివరాత్రి

తోఽపివివర్ధతే । స్మార్తైరుపోష్యా పూర్వైవ ద్వాదశీపరతోఽపిచేత్ ॥ తథాచగాలవః॥ సంపూర్ణైకాదశీయత్ర ప్రభాతేపునరేవసా। ద్వాదశీపరతోఽపిస్యా త్పూర్వాముపవసేద్గృహీ ॥ఆదిత్యోదయమారభ్య భవేద్యాషష్టినాడికా ఏకాదశీసదోపోష్యా సైవస్మార్తైర్ద్విజోత్తమైః ॥ దశమీవేధరహితా ప్రభాతేపునరేవసా । స్మార్తైఃకార్యా సదాపూర్వా ద్వాదశీపరతోఽపిచేత్ ॥ తథాచగాలవః॥ సంపూర్ణైకాదశీయత్ర ప్రభాతేపునరేవసా । ద్వాదశీపరతోఽపిస్యా త్పూర్వాముపవసేద్గృహీ॥ గోభిలః॥ ఏకాదశీవ్రతం శ్రేష్ఠం షష్టినాడ్యాత్మకంచయత్ । స్మార్తైః స్తక్షవకర్తవ్యం వృద్ధాచేత్యాహగోభిలః। ఏకాదస్యాః ద్వాదశ్యా అపివృద్ధౌసత్యామపిషష్టినాడ్యాత్మక మేకాదశీవ్రతమేవ స్మార్తైఃకర్తవ్యమిత్యర్థః॥తథా చజాబాలిః॥ ఏకాదశీ షష్టినాడీపరేహ్నిపునరేవసా।స్మార్తైఃకార్యాసదాపూర్వా ద్వాదశీ పరతోఽపిచేత్ ॥ స్కాందే ॥ సంపూర్ణైకాదశీవృద్ధి ముపేయాద్ద్వాదశీపునః। దృశ్యతేపిహిపూర్వైవస్మార్తైఃకార్యాసచోత్తరా॥గాలవః॥ సంపూర్ణైకాదశీకించ ద్వాదశీచపరేహ్న్యపి । స్మార్తైఃపూర్వా సపత్నీకైఃకార్యాయతిభిరుత్తరా॥ తథాచవ్యాఘ్రః॥ ఏకాదశీద్వాదశీచ వర్ధతేయుగ్మయంయది। అవిద్ధైకాదశీకార్యా గృహస్థైర్యతిభిఃపరేతి॥ సిద్ధాంతః॥ అవిద్ధైకాదశీంకుర్యా ద్యోభవేత్పుత్రవాన్గృహీ। ద్వాదశ్యాంపారయేత్ హిత్వా హరివాసరసంజ్ఞకామ్॥అథవిద్ధైకాదశీ కర్తవ్యేతి కాలనిర్ణయే॥దశమీశేషసంయుక్తా హ్యుపోష్యైకాదశీ తదా।యదానస్యాత్త్రయోదశ్యాంకలావాద్వాదశీయది॥నచేదేకాదశీపూర్ణాద్వాదశీపరతస్థితా । ఉపోష్యాదశమీవిద్ధా యదీచ్ఛేత్పరమంపదమ్॥ గాలవః॥ఏకాదశ్యుదయేకించి త్పరేహ్ని ద్వాదశీనచేత్। త్యాజ్యాశుద్ధాపిచస్మార్తైః కర్తవ్యాదశమీయుతా ॥ యదాహాచార్యః॥ఏకాదశీయదాచాపి ద్వాదశీలుప్యతేతదా।దశమ్యాసంయుతా కార్యా స్మార్తైకాదశీతదా॥ త్రయోదశ్యాంనలభ్యేతద్వాదశీయది కించన। ఉపోష్యైకాదశీతత్ర దశమీమిశ్రితాపివా॥ ద్వాదశీకలయాప్యపి యదినస్యాత్పరేహని।దశమీమిశ్రితాకార్యామహాపాతకనా

కంచయత్॥ కాత్స్నకంతుపరిత్యజ్య ఝషంసంక్రమతేరవిః॥ప్రదోషే వార్ధరాత్రేవా స్నానందానంపరేహని॥ప్రదోష ఇతిసంధ్యాకాలవ్యతిరిక్తకాల ఇత్యర్థః॥ తథాచ సంధ్యాకాల స్వరూపమాహవ్యాఘ్రః। అర్ధాస్తమితఆదిత్యే సాయంకాలస్సఉచ్యతే ॥ సంధ్యాంకుర్యాత్తతశ్చోర్ధ్వ హోమంచాస్తమితేరవౌ ॥ సూర్యాస్తమయసంధ్యాయాం యదిసౌమ్యాయనంభవేత్ । తదహఃపుణ్యకాలస్యాత్పరతశ్చేత్పరేహని॥ సూర్యోదయేతుసంధ్యాయాం యదియామ్యాయనంభవేత్ । తథోదయాదహఃపుణ్యంపూర్వాహఃపూర్వతోయది॥ప్రాతస్సంధ్యాకాలా త్పూర్వ ఇత్యర్థః॥

తా॥ కర్కాటకసంక్రాంతి ప్రభాతకాలమందుగాని; నిశికాలమందుగాని సంభవించినయెడల పూర్వదినమందు మధ్యాహ్నమునకు తరువాత కర్మలుచేయవలయును. రాత్రియందు మకరసంక్రాంతిగలిగినయెడల పరదినమందు మధ్యాహ్నమునకు పూర్వము కర్మలు చేయవలెను, ధనుస్సునుండి మకరమందు సూర్యుఁడుప్రవేశించుట ప్రదోషమందుగాని అర్ధరాత్రిమందుగాని సంభవించినయెడల పరదినమందు స్నానాదికమును జేయవలయును. ప్రదోషమనఁగా సంధ్యాకాలముగాక తరువాతకాలము అథాస్తమయకాలము సంధ్యాకాలము అట్టికాలమందు సంధ్యావందనముచేసి అస్తమయానంతరము హోమముచేయవలయును. సాయంసంధ్యాకాలమందు ఉత్తరాయణముగలిగినయెడల ఆదినమంతయు పుణ్యకాలము సంధ్యాకాలానంతరముగలిగినయెడల ౪౦ ఘటికలు వేసికొని పరదినమందు పుణ్యకాలమునుగ్రహించవలెను, ప్రాతస్సంధ్యాకాలమందు దక్షిణాయనముగలిగినయెడల పరదినము పగలు పుణ్యకాలము. సంధ్యాకాలమునకు పూర్వకాలమందుగలిగినయెడల పూర్వదినమందు ౩౦ ఘటికలువేసికొని అట్టికాలములోపల స్నానదానాదికమునుచేయవలయును-(ఇట్లు సంక్రాంతి పుణ్యకాలమునుగురించి తాత్పర్యమును విశదముగా చేర్పఁబడెనుగనుక దీనినిచూచియు యితరగ్రంథములనుచూచియు చక్కఁగా నిశ్చయించుకొనదగును.)

అథ మలమాసనిర్ణయః

స్మృత్యంతరే శ్లో॥ యస్మిన్మాసేన సంక్రాంతి స్సంక్రాంతి ద్వయమేవవా।మలమాసస్సవిజ్ఞేయో మాసస్యాత్తుత్రయోదశః॥ జ్యోతిశ్శాస్త్రే॥ అసంక్రాంతిమాసోధిమాసస్ఫుటస్యాద్ద్విసంక్రాంతిమాసఃక్షయాఖ్యఃకదాచిత్। క్షయఃకార్తికాదిత్రయేనాన్యథాస్యా

త్త్రదావపర్ణమధ్యేధిమాసద్వయంచ । హేమాద్రౌ॥ దేవకార్యాణి సర్వాణి ప్రతిష్ఠాదీనియానిచ। మలమాసేనకార్యాణి వ్రతచూడాది కానిచ ॥ ఆధానాదీనికర్మాణి ప్రాగ్జన్మాంతానియానిచ। మలమాసేపి కార్యాణి గర్గస్యవచనంతదా ॥ పరాశరః ॥ గర్భేవార్ధుషికేభృత్యే ప్రేతకర్మణిమాసికే। సపిండీకరణేనిత్యేనాధిమాసంవివర్జయేత్ ॥నారాయణః॥ ఆద్యాదిషోడశశ్రాద్ధం సపిండీకరణంతథా। మలమాసేపితత్కుర్యాదన్యమాసమృతస్యతు ॥శాకలః॥ అధికేమరణంచాద్య ముభయంప్రాప్యతేయది । తత్రకుర్యాదాద్యమేకం శుద్ధేసర్వం (తథా) వ్రతాదికమ్॥ఆచార్యః॥అవృత్తిర్యాన్యమాస్యానాం ద్వాదశాహే సపిండనం।తథానావర్తయేదాద్యం మతేత్వావృత్తిరిష్యతే ॥ ప్రేతముద్దిశ్యయచ్ఛ్రాద్ధం షోడశంస్యాన్మలిమ్లుచే । మాసద్వయేపితత్కుర్యాచ్ఛుద్ధేకేచిత్సపిండనమ్ ॥ మరణంమలమాసేస్యాద్దాద్యాదికమనుక్రమాత్। శుద్ధమాసేథవేద్యత్ర తత్రైవస్యాత్సపిండనమ్ ॥ అథాబ్దికమ్ ॥ మలిమ్లుచేమాసిమృతస్యపుంసః త్రయోదశేపి ప్రథమాబ్దికంస్యాత్। మధ్యేధిమాసేపిమృతస్యతద్వ దంత్యేథికేద్వాదశమాసఏవ॥ఆబ్దికంప్రథమ యచ్చ మలమాసమృతస్యచ।కుర్యాత్త్రయోదశేమాసి వ్యాఘ్రస్యవచనంయథా॥ పుంసశ్చైవాధికేమాసిమృతస్యప్రథమాబ్దికం। మధ్యేథికేపితద్వత్స్యాత్ కుర్యాన్మాసి త్రయోదశే॥మృతమాసోథవేదాద్యే వర్షేచేదధికోయది। కుర్యాన్మలిమ్లుచేమాసే ద్వాదశేప్రథమాబ్దికమ్॥ మలిమ్లుచేకుర్యాదితి । ద్వితీయాద్యాబ్దికమితిభావః॥ ద్వాదశేమాసీతిద్వాదశేమాసే పూర్ణేసతీత్యర్థః॥ సంవర్తః ॥ ఆబ్దికంప్రథమంయత్స్యాత్తత్కుర్వీతమలిమ్లుచే। శుద్ధమాసేనతత్కుర్యాదిత్యేవంమునురబ్రవీత్ ॥ అసంక్రాంతేపి కర్తవ్యమాబ్దికంప్రథమంద్విజైః । ప్రత్యబ్దంశుద్ధమాసేతుకర్తవ్యమితికేచన॥మలమాసమృతానాంతు మృతాహంతత్రనేత్తరే।అన్యేషాముత్తరేకుర్యాత్ప్రథమంత్వధికేచరేత్ । శుద్ధమాసమృతానాన్తు మలినేప్రథమాబ్దికమ్॥మలమాసమృతానాన్తు మతేస్యాదాబ్దికాంతరమ్॥ వర్షేవర్షేతుయచ్ఛ్రాద్ధం మాతాపిత్రోర్మృతేహని॥ మలమాసేనకర్తవ్యం వ్యాఘ్రస్యవచనంయథా। వర్షేవర్షేతుయ

ప్రశస్తము రాత్రియందుసంభవించినయెడల స్నానదానాదులకు పనికిరాదు అర్ధోదయకాలమందు జలమంతయు గంగాతుల్యము బ్రాహ్మణులందరు పవిత్రులు బ్రహ్మతుల్యులు స్వల్పదానమైనను మేరుదానతుల్యము శ్రాద్ధము గయాశ్రాద్ధతుల్యము అపుడు ౬౪ పలములయెత్తుతో పాత్రనుచేయించవలయును ౪౦ పలములతోనైనా ౨౪ పలములతోనైనా చేయించవచ్చును ఆపాత్రయందు పరమాన్నము నుంచి అష్టదళపద్మమును లిఖించవలయును ఆపద్మమందు కర్ణికయందు కర్షముగాని అర్ధముగాని అర్ధార్ధముగాని బంగారముంచవలయును తండులరాశినివుంచి అందు అష్టదళపద్మమునువ్రాసి బ్రహ్మవిష్ణుశివాత్మకమైన ఆపాత్రను అందుంచవలెను తెల్లని మాల్యములతో త్రిమూర్తులకు పూజచేసి వస్త్రాదులతో అలంకరించి వేదము చదువుకున్నబ్రాహ్మణునకు ఆద్రవ్యమునుయివ్వవలయును దానమంత్రము సువర్ణపాయసామంత్రం "కృత్వామత్రస్యదానకం" అర్థము సువర్ణముతోను పరమాన్నముతోనుగూడిన యీపాత్రను నీకుయిచ్చుచున్నాను ఇదినాఆపత్తును నశింపజేయును చతుస్సముద్రపర్యంత భూదానమున కేఫలముగల్గునో ఆదానమునకు అట్టి ఫలము గల్గును

ఏకాదశీనిర్ణయః

భవిష్యోత్తరే॥శ్లో॥ ఆదిత్యోదయవేధస్తు స్మార్తానాంకథితో బుధైః। అరుణోదయవేధస్తు వైష్ణవానాంస్మృతఃపరైః॥ సూర్యోదయంసమారభ్య యావత్సూర్యస్యదర్శనాత్ ॥ఏకాదశీతు వేద్యాత్తు సాసంపూర్ణాస్మృతాబుధైః॥ సంపూర్ణైకాదశీయత్ర ప్రభాతేపునరేవసా । సర్వైరేవోత్తరాకార్యా పరతోద్వాదశీయది ॥ ఏకాదశీ ద్వాదశీచే త్యుభయావర్ధతేయది। తదాపూర్వదినంత్యాజ్యం స్మార్తైఃకార్యంపరందినమ్॥ ఇతికేచిత్ ॥భవిష్యోత్తరే॥ సంపూర్ణైకాదశీయత్రప్రభాతేపునరేవసా।లుప్యతేద్వాదశీతస్మిన్నుపవాసఃకథం భవేత్॥ ఉపోష్యేద్వేతిథీతత్ర స్మార్తైరపిముముక్షుభిః। పారణంతు త్రయోదశ్యాం కేచిదాహుర్మనీషిణః॥ వ్యాఘ్రః॥ ప్రథమేహానిసంపూర్ణా వ్యాప్త్యహోరాత్రసంయుతా । ద్వాదశ్యాంచతథాతాత దృశ్యతేపునరేవసా॥త్రయోదశ్యాంకియన్మాత్రాద్వాదశీనభవేద్యది। పూర్వాకార్యాగృహస్థైస్తు యతిభిశ్చోత్తరాసదా॥ ఇతికేచిత్ ॥ అత్రాపివిశేషమాహ॥వ్యాఘ్రపాదం॥ సంపూర్ణైకాదశీయాచ పర

౨౦ న్ని లేక ౪౦ న్ని, విషువములందు ౧౦-౧౦న్ని, విష్ణుపదములందు ౧౬-౧౬న్నూ, షడశీతులందు ౧౫ ఘటికలున్నూ పుణ్యకాలములు. అందు సంక్రాంతికి సమీపకాలము అత్యంతపుణ్యకాలము. అనగా మేషమందు ముందు ౧౦వెనుక ౧౦ పుణ్యకాలములు. అందును సంక్రాంతికి సమీపకాలముపుణ్యతరము. అత్యంతసమీప కాలము పుణ్యతమము దక్షిణోత్తరాయణములందుమాత్రము చెప్పఁబడిన కాలమంతయు పుణ్యమేను. అనఁగా కర్కాటకమందు ౩౦; మకరమందు ౪౦న్ని ఘటికలు అన్నియు పుణ్యతములని భావము. పగలు సంక్రాంతికిపగలంతయుపుణ్యము రాత్రిసంక్రాంతియందు దినముతో సగముకాలముపుణ్యము. రాత్రిరెండుయామము లకుముందు సంక్రాంతిగలిగినయెడల పూర్వదినమందు రెండుయామములుతరువాత అస్తమానమువరకు రెండుయామములు పుణ్యకాలము. రెండుయామములకు తరువాత సంక్రాంతిగలిగినయెడల పరదినమందు రెండుయామములవరకు పుణ్యకాలము సరాసరి అర్ధరాత్రియందు సంక్రాంతిగలిగినయెడల రెండుదినములు పుణ్యకాలము. అస్తమానకాలమందు మకరసంక్రాంతి ప్రవేశించినయెడలను, ప్రదోషకాలమందు సంభవించినయెడల, అర్ధరాత్రియందు సంభవించినయెడలను పరదినమందు పుణ్యకాలము. అర్ధరాత్రిమధ్యగాని తరువాతగాని కర్కాటకసంక్రాంతి గలిగినయెడల పూర్వదినము పుణ్యకాలము. ప్రభాతకాలమందుగాని నిశీథకాలమందుగాని కర్కాటక సంక్రాంతిగలిగినయెడల పూర్వదినమందుపుణ్యకాలము. అస్తమయమునకుపూర్వము మకరసంక్రాంతిగలిగినయెడల రాత్రియందు స్నానదాన శ్రాద్ధాదులను చేయవచ్చును దోషములేదు గ్రహణమందును, సంక్రాంతియందును, వివాహమందును; వ్రుతియందును: నాందియందును; కామ్యవ్రతములందును, రాత్రియందు మనుస్నానదానాదికమును చేయవలయును సంక్రాంతులందు రాత్రి స్నానాదులు చేయుట యొకానొక దేశాచారముగాని సర్వదేశాచారముగాదు, నైమిత్తికములుమాత్రము రాత్రిచేయవలయును. సంక్రాంతులు నిత్యములు ప్రత్యాబ్దికములు, మాసికములు, ఉపవాసములు సంక్రాంతులు నిత్యములు గ్రహణములు: వివాహములు మొదలగునవి నైమిత్తికములు పుత్రజన్మయు నైమిత్తికముగనుక నైమిత్తికములు రాత్రియందు చేయవచ్చును. నిత్యములు రాత్రియందు చేయఁగూడదు.

సంక్రాంతిదినే కర్మకాలనిర్ణయః

శ్లో॥ యదిస్యాత్తత్కర్మసంక్రాంతిః ప్రభాతేవా ధవానిశి। పూర్వఏవదినేకుర్యాత్స్నానదానాదిసర్వశః॥ రాత్రౌమకరసంక్రాంతిర్యదిస్యాద్దివసే హానిః। కుర్యాద్దానతర్పణాదస్యాక్ స్నానదానాది

శసి॥ ఏకాదశీనలభ్యేత సకలాద్వాదశీభవేత్। ఉపోష్యాద్దశమీవిద్ధా ఋషిరుద్దాలకోబ్రవీత్ ॥ గాలవః॥ సంపూర్ణాద్వాదశీవృద్ధిము పేయాత్తే-వలాయది। ఉపోష్యైకాదశీవిద్ధా స్మార్తైరేవనచాపరైః॥ పద్మపురాణే ॥ చతుర్ధాకృతఘాతేశ తిథేర్భాగాస్త్రయోంతిమా । తద్వానితథేర్భాగ ఆద్యోయంహరివాసరః॥సర్వేషాంభోజ్యవస్తూనాం భోజ్యంత్రియముచ్యతే। పరస్త్రీపరవిత్తంచ హరివాసరభోజనమ్ ॥ ద్వాదశ్యాఃప్రథమఃపాదో హరివాసరసంజ్ఞితః । తదంతేపారణాంకుర్యాదన్యథాదోషభాగ్భవేత్ ॥

తా॥ ఏకాదశికి సూర్యోదయకాలమునకు దశమీవేధ స్మార్తులకు పనికిరాదు. అరుణోదయకాలమునకు దశమీవేధ వైష్ణవులకు పనికిరాదు. సూర్యోదయము మొదలు మరునాఁడు సూర్యోదయమువఱకు యేకాదశియున్నయెడల సంపూర్ణమనఁబడును. ఇట్లు ఒకదినమందు సంపూర్ణముగా ౬౦ ఘటికలుండి మరునాడుదయమున తిరిగి యేకాదశి స్వల్పముగానున్నయెడల ఆమరునాడు ద్వాదశియున్నయెడల సర్వులును స్వల్పైకాదశియందే యుపవాసమునుచేయవలయును; ఉదాహరణం-భానువారె ఏకాదశీ ౬-౦౦; సోమవారె పునః ఏకాదశీ ౨-౦, మంగళవారెద్వాదశీ ౪-౦ అత్ర సర్వేషాం సోమవాసరె ఉపవాసః, ఏకాదశియు ద్వాదశియు రెండును వృద్ధినొందిన యెడల స్మార్తులు పరదినమందుపవాసముచేయవలయునని కొందరుచెప్పిరి-ఏకాదశి సంపూర్ణముగానుండి మరునాడుతిరిగిస్వల్పముగానుండి ఆనాఁడే ద్వాదశిసమాప్తినొందినయెడల స్మార్తులలోను మోక్షమునుగోరువారలు రెండుదినములుయుపవాసమును జేసి త్రయోదశియందు పారణచేయవలయునని కొందరు చెప్పిరి ఉదాహరణం. భానువాసరె ఏకాదశీ ౬౦, సోమవాసరె పునః ఏకాదశీ ౨, తస్మిన్నేవ ద్వాదశీ ౩ మంగళవాసరె త్రయోదశీ ౫౮ అత్ర భాను సోమవాసరయోరుపవాసః-గృహస్థులు పూర్వదినమందును (భానువారమందును) యతీశ్వరులు పరదినమందును(సోమవారమందును] ఉపవాసముచేయవలయునని కొందరు చెప్పుచున్నారు. ఏకాదశిసంపూర్ణముగానుండి తిరిగి మరునాడు స్వల్పముగానుండి ఆమరునాడు ద్వాదశియున్ననూ స్మార్తులు పూర్వదినమందేయుపవాసముచేయవలయునని వ్యాఘ్రపాదుండుచెప్పెను గృహస్థులుమాత్రము పూర్వదినమందుపవాసముచేయవలయునని గాలవుఁడు చెప్పెను సూర్యోదయము మొదలు సంపూర్ణముగా ఆరుఘటికలుయేకాదశియున్నయెడల స్మార్తులుపవాసముచేయవలయునని గాలవుండుచెప్పెను ఏకాదశీవ్రతము అరువదిఘటికలు ముఖ్యము అందువలన మూఁడవదినమందు ద్వాదశియున్ననూ అరువదిఘటికలనాదే

స్మార్తులుపవాసముచేయవలయును. ఏకాదశీద్వాదశులు రెండున వృద్ధినొందినయెడల గృహస్థులు అనిద్దైకాదశియందుపవాసముచేయవలయును. పుత్రవంతుడైన గృహస్థు అనిద్దైకాదశియందుపవాసముచేయవలయును. అపుడు ద్వాదశియందుహరివాసరమను పేరుగల కాలమును విడిచి పారణచేయవలయును ద్వాదశియందు ప్రథమపాదము హరివాసరసంజ్ఞగలది. త్రయోదశియందు స్వల్పమైననుద్వాదశిలేనియెడలదశమితో గూడిన యేకాదశియందు ఉపవాసముచేయవలయును. ఏకాదశియుదయమందు స్వల్పముగానుండి పరదినమందు ద్వాదశియుండనియెడల శుద్ధనైనావిడిచిదశమితో గూడిన యేకాదశియందుపవాసముచేయవలయును. ద్వాదశి సంపూర్ణముగానుండి మరునాడు తిరిగి ద్వాదశియున్నయెడల దశమీవిద్ధైకాదశియందు స్మార్తులుమాత్రమేయుపవాసం చేయవలయునుగాని యితరులుచేయంగూడదు.ఏకాదశిలోచివరమూడుభాగములున్నూ ద్వాదశియందు ప్రథమభాగమున్నూకలిసి హరివాసరమను నామముగలవి ద్వాదశియందు ప్రథమపాదము హరివాసరము.ఆకాలమును అతిక్రమించి పారణజేయవలయును. అట్లుగాదేని దోషముగల్గును ఈప్రపంచమందు భోజ్యవస్తువులు [అనుభవించతగినవస్తువులు) అనేకములున్నవి. గాని అందు మూడు వస్తువులుప్రత్యక్షముగా భుజించతగినవికావు. ౧ పరభార్య, ౨ పరధనము; ౩ ఏకాదశియందుభోజనము అనగా నిషిద్ధములు అన్నిటిలోను పరదారభోగము, పరధనాపహరణము. హరివాసరమందుభోజనము యీమూడును మక్కిలి నిషిద్ధములని భావము. (ఈ ఘట్టములో చాలాశ్లోకములు యేకార్థములుగనుక అన్నిటికి వ్రాయక విశేషమున్న వాటికిమాత్రమే తాత్పర్యము వ్రాయబడెను).

అథ వైష్ణవైకాదశీనిర్ణయః

నారదీయే ॥శ్లో॥ ఉదయాత్ప్రాగ్యదా సార్ధచతస్రోఘటికాస్తు యాః। ఏకాదశీతాసుయదా దశమ్యాసంగతాభవేత్ ॥అరుణోదయవిద్ధాసా సత్యాంనోపవసేదితి। అరుణోదయవేళాయాం దశమీయదిదృశ్యతే। సావిద్ధైకాదశీతత్ర పాపమూలముపోషణం।అరుణోదయవేళాయాం దశమీసహీదృశ్యతే ॥ సైవకుద్దాతదాజ్ఞయా తత్రైవోపవసేదితి॥ పద్మపురాణే॥నవమీసపల మేకంతుదశమీపరతోయది।ఉపోష్యాద్వాదశీశుద్ధా త్రయోదశ్యాంతుపారణా॥ అవిద్ధైకాదశీయత్ర సంపూర్ణా ద్వాదశీభవేత్ ।త్రయోదశ్యాంకయుక్తాత్రా ద్వాదశీయది

హానిపూర్వతః॥ రవేర స్తమయాత్పూర్వం మకరం యాతిభాస్కరః। స్నానదానాదికంకుర్యా దాత్రావపినదుష్యతి ॥ తథాచ యాజ్ఞవల్క్యః॥ రాహుదర్శనసంక్రాంతి వివాహాత్యయవృద్ధిషు। స్నానదానాదికంకుర్యాన్నిశికామ్యవ్రతేషుచ ॥ సంక్రాంతావితి సర్వసాధారణత్వేనోక్తత్వా త్తోస్మిక శ్చిద్దేశాచార స్తత్రైకేనశిష్టైరాచర్యతే । నతుసర్వత్రశిష్టాచారః॥తథాచ స్మృత్యంతరే॥స్నానదానాదికంచైవ రాత్రౌకుర్వంతి కేచన। కేచిద్రాత్రౌనకుర్వంతి స్నానదానాదికంచ యత్ ॥ తథాచ సుమంతుః॥ రాత్రౌస్నానంనకుర్వీత దానంచైవవిశేషతః। నైమిత్తికంచకుర్వీత స్నానందానంచరాత్రిషు॥ ప్రత్యబ్దేతథవామాసే భవితవ్యానియానిచ। ఉపవాసవ్రతాదీని నిత్యాన్యన్యానిభూరిశః॥ ప్రతిమాసేపిసంక్రాంతి ర్భవత్యేవ తస్మాత్సంక్రాంతౌ నైమిత్తికత్వం నాస్త్యేవసంక్రాంతింవినా గ్రహణోద్వాహాదీనినైమిత్తికానీతి॥ మాండవ్యః॥ గ్రహణోద్వాహసంక్రాంతి మరణం పుత్రజన్మచ నైమిత్తికమతిప్రాహూ రాత్రావపినదుష్యతి ॥

తా॥ సూర్యునియొక్క రాశినుండి రాశిప్రవేశకాలము సంక్రాంతికాలము. అట్టికాలమును తెలిసికొనుట మానవులకు అశక్యముగాన ఆకాలమునకు పూర్వము పరము యిరువదిఘటికలుకాలము సంక్రాంతికాలముభావించి పుణ్యకాలముగానుగా తెలిసికొనవలయును. వెనుకఘటికలు ౧౦ ముందు ౧౬ న్నూ పుణ్యకాలముఅట్టికాలమందు స్నానము దానము శ్రాద్ధమును ఆచరించవలయును. ఫలవిశేషమునుచెప్పుచున్నది ఆదిత్యపురాణము దర్శయందుచేసినదానమునకు నూరురెట్లుఫలము. గ్రహణమందు అనంతము; షడశీతులందు సహస్రము, విష్ణుపదులందుసహస్రము; విషువత్పుణ్యకాలములందు పదివేలురెట్లుపుణ్యము దక్షిణాయనమందుకోటిరెట్లుపుణ్యము ఉత్తరాయణమందు నూరుకోట్లురెట్లుపుణ్యము కర్కాటకసంక్రాంతికాలము దక్షిణాయనము, మకరసంక్రాంతికాలము ఉత్తరాయణపుణ్యకాలము మేషసంక్రాంతి; తులాసంక్రాంతియు విషువత్పుణ్యకాలములు వృషభము: సింహము, వృశ్చికము కుంభము; విష్ణుపదులు, మిథునము: కన్య: ధనుస్సు: మీనము యివి షడశీతులు అందులో దక్షిణాయనమందు సంక్రాంతికిముందుకాలము పుణ్యకాలము, ఉత్తరాయణమందు సంక్రాంతికితరువాతకాలముపుణ్యకాలము విషువత్పుణ్యకాలములందుముందు వెనుకను పుణ్యకాలములు విష్ణుపదీకాలములందు ముందువెనుకయు పుణ్యకాలములు షడశీతులందు తరువాత పుణ్యకాలములు కర్కాటకమందు ౩౦ న్ని మకరమందు

అథ సంక్రాంతినిర్ణయః

శ్లో॥ సంక్రాంతిసమయస్సూక్ష్మో దుర్జ్ఞేయః॥ పిశితేక్షణైః॥ తస్య యోగాదధశ్చోర్ధ్వం త్రింశన్నాడ్యః పవిత్రితాః ॥ అర్వాక్ షోడశనాడ్యస్తు పురతశ్చైవ షోడశ । పుణ్యకాలోర్కసంక్రాంతౌ స్నానదానాదికర్మసు॥ ఆదిత్యపురాణే॥ శతమింద్వక్షయేదాన ముపరాగేత్వనంతకం । షడశీత్యాంసహస్రంతు విష్ణుపద్యాంతథైవచ॥ విషువేచాయుతంప్రోక్తంకోటిదందక్షిణాయనే॥ శతకోటిగుణంపుణ్యంజాయతేతూత్తరాయణే॥ మృగకర్కటసంక్రాంతీ ద్వేతూదగ్దక్షిణాయనే । అథచైవ తులామేషౌ విషువాతౌప్రకీర్తితౌ ॥ వృశ్చికసింహోవృషఃకుంభోవిష్ణుపద్యఃప్రకీర్తితాః॥ మీనఃకన్యాధనుర్యుగ్మం స్మృతాస్తాష్షడశీతయః ॥ అతీతానాగతేపుణ్యే ద్వేతూదగ్దక్షిణాయనే। త్రింశత్కర్కటకేనాడ్యో మకరేవింశతిఃపరాః॥ మాధవీయే॥ త్రింశత్కర్కటసంక్రాంతౌ పూర్వతఃపుణ్యనాడికాః। మకరేతూత్తరాఃపుణ్యాశ్చత్వారింశచ్చనాడికాః॥ విషువయోస్తుపుణ్యాస్స్యుర్నాడ్యస్తూభయతోదశ॥ పుణ్యాయాంవిష్ణుపద్యాంతు ప్రాక్పశ్చాదపిషోడశ॥ షడశీత్యావ్యతీతాయాం నాడ్యః పంచదశస్మృతాః। యామ్యాస్సన్నిహితానాడ్య స్తాస్తాఃపుణ్యతమాస్స్మృతాః॥ సంక్రాంతీనాంచసర్వాసాం నాడ్యస్సన్నిహితాశ్చయాః॥ తాస్తాఃపుణ్యతమాఃప్రోక్తా ముక్త్వామకరకర్కటౌ॥ మకరేతూత్తరాస్సర్వా నాడ్యఃపుణ్యతమాస్స్మృతాః। కర్కేపుణ్యతమాస్సర్వా నాడ్యఃపూర్వాస్సుముహూర్తిభిః ॥ అహ్నిసంక్రమణేపుణ్యమహఃకృత్స్నంప్రకీర్తితం। రాత్రౌసంక్రమణేపుణ్యం దినార్ధంస్నానదానయోః॥ అర్ధరాత్రాదధస్తస్మిన్మధ్యాహ్నస్యోపరిక్రియా। ఊర్ధ్వంసంక్రమణేచోర్ధ్వముదయాత్ప్రహరద్వయం॥ పూర్ణేచేదర్ధరాత్రేతు యదాసంక్రమతేరవిః తదాదినద్వయంపుణ్యంముక్త్వామకరకర్కటౌ॥ యదాస్తమయవేళాయాం మకరంయాతిభాస్కరః। ప్రదోషేవార్ధరాత్రేవా స్నానందానంపరేహని॥ అర్ధరాత్రేతదూర్ధ్వంవా సంక్రాంతౌదక్షిణాయనే । పూర్వమేవదినంగ్రాహ్యం యావన్నోదయతేరవిః ॥ మిథునాత్కర్కిసంక్రాంతిర్యదిస్యాదంశుమాలినః । ప్రభాతేవానిశీథేవా కుర్యాద

వాభవేత్ ॥ ఉపవాసద్వయంకార్యం విష్ణుభక్తైర్విశేషతః। విష్ణుపూజారతైఃకార్యం ద్వాదశ్యామేవపారణమ్। తథాచపద్మపురాణే॥ దశమీవేధహీనాచేత్పరతోద్వాదశీయది । ఉపవాసద్వయంకార్యం విష్ణుభక్తిపరాయణైః॥ అథచైకాదశీపూర్ణా ద్వాదశీస్యాత్పరేపిచేత్ ; ఉపవాసద్వయంకుర్యుః వైష్ణవా ఇతిగాలవః ॥ అస్యార్థః ॥ దశమీవేధరహితా ఏకాదశీ ద్వాదశీసంపూర్ణాపరేహ్న్యపి కియన్మాత్రాద్వాదశీయదిస్యాత్ ; తదా ఉపవాసద్వయం వైష్ణవాః కుర్యురిత్యర్థః ॥ ఏకాదశీముపోష్యాథ ద్వాదశీంసముపోషయేత్। నతత్రవిధిలోపస్స్యాదుభయోర్దైవతంహరిః॥ యదాభవేదతీవాల్పా ద్వాదశీపారణేదినే ఉషఃకాలేద్వయంకార్యం ప్రాతర్మాధ్యాహ్నికర్మచ॥ అల్పాయామథవిప్రేంద్ర ద్వాదశ్యామరుణోదయే॥ స్నానార్చనక్రియాఃకార్యా దానహోమాదికాశ్చయాః॥ ఏతస్మాత్కారణాద్విప్రః ప్రత్యూషేస్నానమాచరేత్ ॥ పితృతర్పణసంయుక్తంద్వాదశీస్యాత్కలాయది। యదాస్వల్పా ద్వాదశీస్యాదపకర్షోభవేత్తదా॥ ప్రాతర్మాధ్యాహ్నికస్యాపి తత్రస్యాదపకర్షణమ్ ॥ పంచపంచఉషఃకాలః సప్తపంచారుణోదయః ॥ అష్టపంచభవేత్ప్రాతః శేషస్సూర్యోదయోభవేత్ ॥ అథోపవాసాశక్తవిషయే॥ ఉపవాసేత్వశక్తానాం అశీతేరూర్ధ్వజీవినామ్॥ ఏకభక్తాదికంకార్యమాహబోధాయనోమునిః॥ ఏకభక్తేననక్తేన క్షీణవృద్ధాతురశ్చహి । నాతిక్రమేయుర్ద్వాదశ్యా ముపవాసవ్రతంచన॥ అసామర్థ్యేశరీరస్య వ్రతేచసముపస్థితే। కారయేద్ధర్మపత్న్యావా పుత్రైర్వావినయాన్వితైః॥ భార్యాపత్యుర్వ్రతంకుర్యాద్భార్యాయాశ్చపతిర్వ్రతం। అసామర్థ్యేశరీరస్య వ్రతభంగోనజాయతే॥ విషమేసంకటేప్రాప్తే ద్వాదశ్యాం మంత్రపూర్వకం। అద్భిస్తుపారణంకుర్యాత్పునర్భుంజనముష్యతి॥ పత్నీపుత్రోథవాభ్రాతా కుర్యాచ్ఛిష్యోపివావ్రతం। ఏషామభావఏవాన్యంబ్రాహ్మణంవినియోజయేత్ ॥ అథాష్టౌమహాద్వాదశ్యః॥ తత్రతిథిప్రయుక్తాశ్చతస్రః నక్షత్రప్రయుక్తాశ్చతస్రఇతి॥ పురాణే॥ చతస్రస్తిథియుక్తాశ్చ ద్వాదశ్యఃపరికీర్తితాః। ఋక్షయుక్తాశ్చతస్రస్సుర్మహత్యస్తాః ప్రకీర్తితాః ॥ ఉన్మీలినీవంజులాచ త్రిస్పృశాపక్షవర్ధనీ॥ ప్రోక్తామహాద్వాదశీతి మునిభిఃపాపనాశినీ ॥ పునర్వసుయుతా

యా చ శ్రవణేన సమన్వితా। ఏషా స్యాన్వితా చ మహతీ ద్వాదశీ రోహిణీయుతా ॥ తథా చ చంద్రికాయామ్ ॥ శుద్ధం వృద్ధిమపైతి చేద్ధరిదినం భద్రా న సా న్మీలినీ । భద్రైవ వ్యధికా భవేద్ధరిదినం వంజుల్యభీష్టా సతామ్ ॥ నందాదిత్య జయాన్వితాతి మహతీ స్యాత్ త్రిస్పృశా ద్వాదశీ । పూర్ణం సర్వ చ వర్తతే పరదినే స్యాత్ పక్షవర్ధన్యపి ॥ ఆదిత్యే న జయా చ సంయుతే న విజయా పుష్యేణ పాపాపహా రోహిణ్యా చ జయంతికా చ చతస్రృష్వృక్షదినా ద్వేర్భవేత్ ॥ పూర్ణం వోనవమాథాధికం చ హరి భాధిక్యే తు భాంతర్భుజః। బుధ్యాథిక్య సమత్వయోస్తు దినతః ప్రాగ్భేతు పశ్చాద్వ్రతమ్ హిత్వా వైష్ణవమస్తసత్వమిత శేషవ్రతేషు భద్రాతిథే। స్వర్త్రాస్తాన షిఖండ నేత్ర్వాహ్వభ వేదహిన్న వ్రతం పారణమ్॥ అన్యస్మిన్నధికం తిథేర్వ్యధిచభం మధ్యేతిథే స్తద్భవేత్ ।భాంతే స్యాత్తిథి వృద్ధితో హి కథితోష్టద్వాదశీనిర్ణయః॥ అత్రాయం నిర్గళితోర్థః దశమీవేధరహితైకాదశీ పరదినే కించిన్మాత్రా దృశ్యతే సా ద్వాదశీ ఉన్మీలినీ మహాద్వాదశీ॥ ద్వాదశీమాత్ర వృద్ధౌ వంజులా॥ ఏకాదశీ ద్వాదశీ త్రయోదశీ యోగే త్రిస్పృశా॥ షష్టిఘటికాభూత్వా పూర్ణిమామావాస్యా వా పరదినేకించిన్మాత్రా వర్ధతే సా పక్షవర్ధనీ॥ ౪॥ పునర్వసుయోగే జయా॥ శ్రవణయోగే విజయా॥ పుష్యయోగే పాపనాశినీ॥ రోహిణీయోగే జయంతికా ॥ ౮॥ ఏతాసు నక్షత్రయుక్తాస్తు చతస్రృషు ద్వాదశీషు సూర్యోదయమారభ్య నక్షత్రేణ భవితవ్యం న ప్రాక్॥ ప్రాస వృద్ధిపర్యాలోచనయా నక్షత్రస్య సత్వ సామ్యాధిక్యేషు సత్స్వపి రోహిణీ శ్రవణే చేత్ షష్టిఘటికే భూత్వా పరదినవర్తేత తదా నక్షత్ర మధ్య ఏవ పారణం॥ యదా నక్షత్ర వృద్ధా సూర్యోదయాత్ప్రవృత్తాని నక్షత్రాణి సామ్యమాధిక్యం వా భజంతే తదా సూర్యోదయాదుపర్యేవ నక్షత్రేణ భవితవ్యమితి న నియమః॥ శ్రవణాతిరిక్తేషు నక్షత్రేషు ద్వాదశ్యా ఆస్తమయ పర్యంతతా భవితవ్యైవ॥ శ్రవణే తు అస్తాత్ప్రాగపి ద్వాదశీ సమాప్తౌ తదహ రేవోపవాసః॥ పారణాదినే నక్షత్రతిథ్యోరనువృత్తౌ యది తిథేరధికం నక్షత్రం తర్హి తిథిమధ్య ఏవ పారణం ద్వాదశీలంఘనస్య శతశో నిషిద్ధత్వాత్॥ తిథ్యాధిక్యే తు నక్షత్రాంత ఏవ పారణం న ప్రాగిత్యేవోష్టమహాద్వాదశీనిర్ణయః॥ ఏతాశ్చాష్టమహాద్వా

భానౌ చైవ కరే స్థితే। పాతే కుజే చ రోహిణ్యాం సా షష్ఠీ కపిలా స్మృతా ॥ దినైవ యోగశ్చేత్స్యాత్ యముఖః కాలేపి వా యదా। స్నానదానాదికం చైవ సర్వం తత్రాక్షయం భవేత్ ॥

తా॥ భాద్రపదబహుళ షష్టి కుజవార రోహిణీనక్షత్ర వ్యతీపాతలతో గూడిన యెడల కపిలషష్టి అన్యత్ర భాద్రపదబహుళయందు సూర్యుఁడు హస్తయందుండగా షష్టినాడు కుజరోహిణీపాతములుగూడినయెడల కపిలషష్ఠి అని చెప్పఁబడియున్నది ప్రాతఃకాలమందుగాని దినాభాగమందుగాని సంభవించినయెడల ప్రశస్తము,ఇందు స్నానదానాదికము అక్షయము

అథ బుధాష్టమీ

శ్లో॥ యదా యదా సితాష్టమ్యాం బుధవారో భవేదిహ । భవేత్తత్రాక్షయం సర్వం స్నానదానజపాదికమ్॥ సంధ్యాకాలే తథా రాత్రౌ ప్రసుప్తే తు జనార్దనే। బుధాష్టమీ న కర్తవ్యా హంతి పుణ్యం పురాకృతం॥ వ్రతప్రారంభ విషయమిదం ॥

తా॥ శుక్లాష్టమినాడు బుధవారము గూడినయెడల స్నానదానాదులకు ప్రశస్తము సంధ్యాకాలమందు రాత్రియందును చాతుర్మాస్యలందును బుధాష్టమీవ్రతము నారంభించగూడదు:

అథ గజచ్ఛాయా

శ్లో॥ ప్రేతపక్షే త్రయోదశ్యాం మఘాస్వింధుః కరే రవిః ॥ గజచ్ఛాయేతి సా ప్రోక్తా దత్తం తత్రాక్షయం భవేత్ ॥ తిథ్యుక్తం పియద్వ్రతం చైవ తిథ్యామేవ విధీయతే । నక్షత్ర విహితం యచ్చ కర్తవ్యం కేవలోడుని ॥ భవిష్యోత్తరే ॥ నైవ దోషః కుయోగస్య వ్రతం స్యాత్ప్రతివార్షికం । తిథిప్రయుక్తం నక్షత్ర విహితం వాపి కుత్రచిత్ ॥

తా॥ భాద్రపదబహుళపక్షమందు సూర్యుఁడు హస్తయందుండఁగా త్రయోదశినాడు మఖానక్షత్రముగలిగినయెడల అది గజఛాయ అనఁబడును. అందు స్నానదానశ్రాద్ధాదులు అక్షయములు తిథిప్రయుక్తవ్రతము తిథియందే చేయవలయును.నక్షత్రప్రయుక్తవ్రతమును నక్షత్రమునందే చేయవలయును ప్రతిసంవత్సరమందు తప్పక యీవ్రతములనుచేయువారికి కుయోగదోషముగలుగదు నూతనారంభములకు మాత్రము కుయోగదోషమున్నది.

అథ పుణ్యతిథయః

శ్లో॥ అమావాస్యాతుసోమేన సప్తమీ భానునాయుతా। చతుర్థీభౌమవారేణ బుధవారేణచాష్టమీ॥ చతస్రస్తిథయస్త్వేతాః సూర్యగ్రహణసన్నిభాః। స్నానందానంతథాశ్రాద్ధం సర్వంతత్రాక్షయంభవేత్॥ తిథివారసమాయోగోయదాకాలేభవేదిహ। ప్రభాతేవాథమధ్యాహ్నే పుణ్యకాలస్సనాన్యథా॥

తా॥ సోమవారముతోగూడిన అమావాస్యయు; ఆదివారముతోగూడిన సప్తమియు, మంగళవారముతోగూడిన చవితియు: బుధవారముతోగూడిన అష్టమియు ఈనాలుగున్నూ మహాపర్వములు, సూర్యగ్రహణతుల్యములు: వీటియందుచేసిన స్నానదానశ్రాద్ధాదులు అక్షయములగును. ఈయోగము ఉదయానగాని మధ్యాహ్నమునగాని అయితేనే మంచిది. మధ్యాహ్నముదాటినతరువాతతిరిగి యుదయమువరకు అయినయెడల ప్రయోజనములేదు.

అథ పద్మకయోగమ్

శ్లో॥ యదావిష్టిః (షష్టి) వ్యతీపాతో భానువారో భవేదపి। పద్మకంనామతత్ప్రోక్తంఅయనాచ్చచతుర్గుణమ్॥ అన్యచ్చ॥ షష్ఠ్యాశ్చసప్తమీయోగే వారశ్చేదంశుమాలినః। యోగోయంపద్మకోనామసహస్రార్కగ్రహైస్సమః॥

తా॥ షష్టివ్యతీపాత భానువారములు గూడినయెడల పద్మకయోగము షష్టి సప్తమి సూర్యవారములుగూడిన పద్మకయోగమని కొందరిమతము ఇందుమొదటిది అయనమునకు నాలుగురెట్లు ఫలమునిచ్చును. రెండవది వెయ్యిసూర్యగ్రహముల తుల్యము

అథ చంపాషష్టి

శ్లో॥ విశాఖాభానువారేణ వైధృత్యాచసమన్వితా॥ నభస్యశుక్లషష్ఠీయా సాచంపేతినిగద్యతే

తా॥ భాద్రపదశుక్ల షష్టినాడు విశాఖానక్షత్రము భానువారము: వైధృతి, యోగము గూడనయెడల చంపాషష్టి

అథ కపిలాషష్టి

శ్లో॥ నభస్యకృష్ణపక్షేయా రోహిణీపాతభానుభిః। యుక్తాషష్ఠీపురాణజ్ఞైః కపిలాపరికీర్తితా॥ అన్యత్ర॥ భాద్రేమాస్యసితేపక్షే

దశో్యవైష్ణవానాంనిత్యః॥ వైష్ణవాశ్చ॥ సదీక్షావిధినాన్యాసం సన్త్రంతద్వాదశాక్షరం। అష్టాక్షరమథోన్యంవా యేమంత్రంసముపాసతే। జ్ఞేయాస్తేవైష్ణవాలోకే విష్ణ్వర్చనరతాస్సదా॥ తేషామేవోపవాసస్స్యాత్ మహాద్వాదశికాస్వపి॥ వైష్ణవాఏవకుర్వంతిమహాష్టద్వాదశీవ్రతం। పతంతినరకేఘోరే తయానదాభూతసంప్లవమ్॥ వైష్ణవవ్యతిరిక్తానా ముపవాసఃకృతాకృతః॥ అష్టమహాద్వాదశీనామేష ధర్మస్సనాతనః॥ ఇతి నరసింహపరిచర్యా॥ అష్టౌతాన్యవ్రతఘ్నాని ఆపోమూలంఘృతంపయః। హవిర్బ్రాహ్మణకామాయగురోర్వచనమౌషధమ్। నియమో నారదీయేస్మర్యతే అక్షారలవణాస్సర్వేహవిష్యాన్న నిషేవిణః। అవనీతల్పశయనాః ప్రియాసంగవివర్జితాః। కాంస్యంమాంసంమసూరాంశ్చ చణకంకోరదూషకాన్। శాకంమధుపరాన్నంచ త్యజేదుపవసన్ స్త్రియమ్॥ వినోదకేనయద్ధాన్యం పక్వంసాజ్ఞాతవేదసి॥ తత్సర్వంఫలవద్గ్రాహ్య మితివేదవిదోవిదుః॥ గాలవః॥ ఏకాదశ్యాంతుశుక్లాయాం నకించిదపిభక్షయేత్। కృష్ణాయాంభక్షయేత్కించిదశ్నీయాదితికేచన॥ తథాచసఏవ॥ గ్రహణేచైవసంక్రాంతావపిచైకాదశీదినే। తథాచైకాదశీశ్రాద్ధే పుత్రీనోపవసేద్గృహీ॥

తా॥ వైష్ణవులకు అరుణోదయవిద్ధకూడదు. సూర్యోదయమునకు పూర్వము నాలుగుఘటికలున్నరకాలము దశమియందేకాదశి వ్యాపించియున్నయెడల వైష్ణవులు ఆయేకాదశిని విడువవలయును అట్టి విద్ధైకాదశియందుపవాసముచేసినయెడల పాపం గలుగును. అరుణోదయకాలమందు దశమీవేధరహితమైనయేకాదశి శుద్ధైకాదశి యనఁబడును. అట్టియేకాదశియందుపవాసముచేయవలెను. ఉదయమందుస్వల్పకాలము నవమియుండి దశమియు ఆదినమందేయుండినయెడలద్వాదశియందుపవాసము చేసి త్రయోదశియందు పారణచేయవలయును. ఏకాదశి శుద్ధయై ద్వాదశి అరువది ఘటికలుండి మరునాడు స్వల్పముగానున్నయెడల రెండుదినములందుపవాసము(అనఁగా[శుద్ధైకాదశియందును అరువదిఘటికలుగల ద్వాదశియందు ఉపవాసము]చేయవలయును, ద్వాదశియందే వైష్ణవుఁడు పారణచేయవలయును. ద్వాదశి యుదయమందు స్వల్పముగానున్నయెడల ప్రాతర్మధ్యాహ్నముల కృత్యమునంతను ద్వాదశిలోఁగ ప్రాతఃకాలమందేచేయవలయును, ఉషఃకాలమందె స్నానముచేసిఅహ్నికమును అంతను చేయవలయును పితృతర్పణముజేయవలయును. అనఁగా మాధ్యాహ్నికభోజ

నమును యెపుడు ప్రాతఃకాలమందు చేయవలసివచ్చునో అపుడు మాధ్యాహ్నిక సంధ్యావందనమునుగూడా ప్రాతఃకాలమందే చేయవలయును. ఉషఃకాలము ౫౫ కి వచ్చును, అరుణోదయము ౫౭ ఘటికలకువచ్చును. ప్రాతఃకాలము ౫౮ కి వచ్చును. తరువాత సూర్యోదయముతో సమానము యెనభై సంవత్సరములకుపైన జీవించియుండి యుపవాసమునకు శక్తిలేనివారికియేకభుక్తము మొదలగుభోజనమును చేయవచ్చును. ఏకభక్తమునుగాని నక్తభోజనముగాని చేయవలెను-౮౦సం॥లోగా వయస్సువారికి యేకారణముచేతనైనా శక్తిలేనియెడల భార్యచేతగాని కుమారులచేతగాని యుపవాసమునుజేయించవలయును. శక్తిలేనిసమయమందు భార్యావ్రతమును భర్తయు భర్తృవ్రతమునుభార్యయు చేయవలయును. ద్వాదశిలోగా పారణచేయుటకు అంబరీషునకువలె సంకటముగలిగినయెడల జలముతోపారణచేసి తిరిగి భుజించవలయును. దోషములేదు. తనవారెవ్వరు లేనపుడు మరియొకబ్రాహ్మణునితో వ్రతమునుజేయించవచ్చును. యెనిమిది మహాద్వాదశులున్నవి. అందులో తిథిసంబంధమువలన నాలుగున్ను నక్షత్రసంబంధమువలన నాలుగున్ను గల్గును. తిథిప్రయుక్తములు ఉన్మీలిని. వంజుల, త్రిస్పృశ, పక్షవర్ధని అనినాలుగు. నక్షత్రప్రయుక్తములు. పునర్వసుతోగూడిన ద్వాదశియు, శ్రవణముతోగూడినద్వాదశియు, పుష్యమితోగూడిన ద్వాదశియు, రోహిణితోగూడినద్వాదశియు నాలుగు తిథిప్రయుక్తములు. ౧ యేకాదశి శుద్ధఅగును వృద్ధినొందగాద్వాదశి వృద్ధిలేని యెడల అదిఉన్మీలిని ఉదాహరణము. దశమి ౫౫, ఏకాదశి ౬౦, తిరిగి యేకాదశి,౨ ద్వాదశిళ ద్వాదశియే వృద్ధినొందగా యేకాదశి వృద్ధిలేవియెడల అది వంజుల. ఉదాహరణము. దశమి ౫౫, ఏకాదశి ౫౩, ద్వాదశి ౬౦,పునఃద్వాదశి౨ దినత్రయమును స్పృశించిన ద్వాదశి త్రిస్పృశ యనఁబడును ఉదయమందు యేకాదశి స్వల్పము, తరువాత ద్వాదశి, చివరభాగమందు త్రయోదశి ఇది త్రిస్పృశ ౧౧-౧౨-౧౩తిథులు కలియుట త్రిస్పృశ యనఁబడును. ఉదాహరణము. ఏకాదశి ౨, ద్వాదశి ౫౬, ఆనాడు త్రయోదశి ౨ పర్వము వృద్ధినొందినయెడల పక్షవర్ధని యనఁబడును.దీనికి యుదాహరణము ఆనవసరము. పునర్వసుతోగూడినద్వాదశి జయ, శ్రవణముతో గూడినద్వాదశి విజయ. పుష్యమితో గూడినద్వాదశి పాపాపహ. రోహిణితోగూడిన ద్వాదశిజయంతిక. ఇందులో నక్షత్రప్రయుక్తములగు నాలుగునందును సూర్యోదయము మొదలు నక్షత్రముండవలయును. ముందు వుండనవసరములేదు, తక్కువ యెక్కువలుచూడగా నక్షత్రమున కూనత్వము: సామ్యము;ఆధిక్యము వున్నను రోహిణీశ్రవణానక్షత్రములు ఆరుపదిఘటికలుండి పరదినమందును వున్నయెడల అవుడు నక్షత్రమధ్యనే పారణచేయవలయును. యెప్పుడు నక్షత్రవృద్ధియందు

సూర్యోదయానంతరము నక్షత్రములుండి సామ్యమునుగాని ఆధిక్యమునుగానిపొందునో అప్పుడు సూర్యోదయానంతరమే నక్షత్రములుండవలయునను నియమములేదు శ్రవణేతరనక్షత్రములందు ద్వాదశినాడు అస్తమయపర్యంతమాండుట కాగలదు. శ్రవణమందు అస్తమయమునకు ముందును ద్వాదశీసమాప్తియందు అపగలేయుపవాసము పారణాదినమందు నక్షత్రతిథులకు అనువృత్తిగలిగినయెడల తిథికంటె నక్షత్రము అదికమగునేని అపుడు తిథిమధ్యనే పారణచేయవలయును. ప్రాయశః ద్వాదశీలంఘనము నిషిద్ధము. తిథియొక్క ఆధిక్యమందు నక్షత్రాంతమందేపారణ చేయవలయును. ముందుగాదు. రోహిణీశ్రవణులు ౬౦ వుండి మరునాడు కొంచెమున్నయెడల ఆనక్షత్రములందే పారణచేయవలయును. శ్రవణము గాక మిగిలిన మూఁడునక్షత్రములందు ద్వాదశి అస్తమయమువరకు వుండవలయును. శ్రవణమందైతే ఆ అస్తమయమునకుముందు ద్వాదశి సమాప్తిఅగునేని ఆనాడుపవాసము. పారణాదినమందు తిథినక్షత్రములలో నక్షత్రమధికమైనతిథిలో పారణము.తిథి ఆధిక్యమైన నక్షత్రాంతమందు పారణ. ఇట్లూహించవలయును. ఈయెనిమిది ద్వాదశులు వైష్ణవులకు నిత్యములు వైష్ణవులనఁగా దీక్షావిధిగా సన్న్యాసమునుసలుపుచు ద్వాదశాక్షర మంత్రజపపరాయణులై అథవాఅష్టాక్షరమంత్రపరాయణులై విష్ణువును బూజించువారు; అట్టివారే మహాద్వాదశీదినములందుపవాసము చేయవలయును. వైష్ణవులు మహాద్వాదశీవ్రతమునుచేయనివారు భయకరమగు నరకములందు పడుదురు. వైష్ణవులుగానివారికి మహాద్వాదశీవ్రతము అనఁగా ద్వాదశ్యుపవాసముచేసిననూచేయకున్ననూ విధినిషేధములులేవు. జలము. మూలము, నేయి, పాలు: హవిస్సు; బ్రాహ్మణునికోరిక [నిమంత్రణము] గురువాక్యము; ఔషధము. ఇవి యెనిమిదివ్రతభంగములుకావు. వ్రతములందు ఉప్పుకారములేకుండా భుజించవలయును. హవిష్యాన్నమునుభుజించవలయును. మంచములనువిడిచి భూమియందు శయనించవలయును. భార్యాసంగమును మానవలయును. కంచుపాత్రను, మాంసమును, చిరుశనగలను; కోరదూషకధాన్యమును: శాకమును, తేనెను, పరాన్నమును, త్రిని వీటిని విడువవలయును. కోరదూషమనఁగా అన్య జలములేకుండా అగ్నియందు పక్వమైన ధాన్యమును ఫలముతోబాటు గ్రహించవలయును. శుక్లైకాదశియందుయేద్రవ్యమును భుజించగూడదు. కృష్ణైకాదశియందు పైనవ్రాసిన జలాదులతో దేనినో వకదానిని భక్షించవలయును అని కొందరుచెప్పుచున్నారు. గ్రహణకాలమందును: సంక్రాంతియందును, కృష్ణైకాదశియందును, ఏకాదశీశ్రాద్ధమందును పుత్రవంతుఁడైన గృహస్థు యుపవాసమును చేయగూడదు:

తా॥ గ్రహణమందు రెండవదినమందు, రజస్వలఅయినపుడు ఆయిదవ దినమందును; మరణమందు పదమూడవదినమందు, జాతమందు పదకొండవదినమందును శ్రాద్ధమునుబెట్టవలయును. ఇందుకు వివరము. గ్రస్తాస్తమయ సూర్యగ్రహణమందు ద్వితీయదినమందు శ్రాద్ధమునుబెట్టవలయును- స్త్రీకర్తృక శ్రాద్ధమందు రజస్వలఅయితే అయిదవదినమందు శ్రాద్ధమును బెట్టవలయును. మాతా పితరులు చనిపోయినపుడు కారుణ్యశ్రాద్ధమును పదమూడవదినమందు పెట్టవలెను- సపిండీకరణకర్త స్వకర్తృకప్రత్యాబ్దికమును పదమూడవదినమందు పెట్టవలయునని యొకపక్షము. జ్ఞాతులు అందరు పదకొండవదినమందే ప్రత్యాబ్దికాదులు పెట్టవలయును. సంధ్యాకాలమందుగాని రాత్రియందుగాని శ్రాద్ధమును బెట్టగూడదు. గ్రహణమందుమాత్రము సంధ్యాకాలమందును రాత్రియందును శ్రాద్ధమును బెట్టవలయును- సూర్యగ్రహణము గలిగి అస్తమయమునకుముందే ముక్తినొందినయెడల స్వల్పదివాభాగమందు శ్రాద్ధమునకు వీలుకాదుగాన రాత్రియందు శ్రాద్ధమును బెట్టవలయును గ్రస్తోదయచంద్రగ్రహణమందును రాత్రి ముక్త్యనంతరప్రత్యాబ్దికశ్రాద్ధమును బెట్టవలెను శ్రాద్ధము నిత్యము పగలే పెట్టవలయును. గ్రహణమందుమాత్రము రాత్రి పెట్టవలయును- పిండదానముతో కూడా పెట్టవలయును.

అథ నిత్యకర్మాధికారః

స్మృతిభాస్కరే॥ శ్లో॥ కథంస్యుర్నిత్యకర్మాణి గ్రస్తాస్తమితయోర్ద్వయోః। స్నానసంధ్యాదికంకుర్యాద్యథాకాలేపి నైత్యికమ్॥ గ్రస్తాస్తయోస్తయోర్ముక్తిర్యావద్దృష్ట్వా న దృశ్యతే। భోజనం ముక్తికస్నానం నకుర్యాన్నైత్యికం వినా॥ యదా త్వాచ్ఛాదితో మేఘైర్ముక్తోపి చ న దృశ్యతే। గ్రస్తాస్తే హి చతుర్యామం హిత్వా స్నానాదికం చరేత్॥ గ్రస్తోదయేప్యయమేవ నిర్ణయః॥ గ్రహణప్రశంసా॥ సర్వం గంగాసమం తోయం సర్వే బ్రహ్మసమా ద్విజాః। సర్వం భూమిసమం దానం గ్రహణే చంద్రసూర్యయోః॥

తా॥ చంద్రసూర్యులు గ్రస్తాస్తమయమును బొందినపుడు స్నానసంధ్యాది నిత్యకర్మలు ఎపుడు చేయవలయును అనువిషయము చెప్పబడును- గ్రస్తాస్తమయమందు కాలమునకు స్నానము సంధ్యావందనము జేయవలయును- ముక్తిస్నానమును భోజనమును మాత్రము ముక్తిని చూచువరకు చేయగూడదు- అనగా నిత్యమైన సంధ్యావందనాదికము గాక యితరకర్మను చేయగూడదు- అనగా మేఘాచ్ఛాదన కలిగినపుడు ముక్తిని చూడక ముక్తిస్నానము చేయగూడదు గ్రస్తాస్తమయమందైతేనో శాస్త్రమువలన ముక్తి తెలిసికొని స్నానదానాదికము చేయవలయును. సూర్యగ్రస్తాస

అథ గ్రహణనిర్ణయః

సిద్ధాంతే ॥శ్లో॥ అమాప్రతిపదోస్సంధౌ సూర్యస్య గ్రహణం భవేత్। ప్రతిపత్పౌర్ణమాస్యోశ్చ సంధౌ స్యాద్గ్రహణం విధోః॥ దివా చంద్రగ్రహో రాత్రౌ సూర్యపర్వ న పుణ్యదం। సంధిస్థం పుణ్యదం జ్ఞేయం యావద్దర్శనగోచరమ్। మేఘచ్ఛన్నే గ్రహే స్నానం ప్రతీకారో న విద్యతే" ఇతి యత్కీర్తితం లోకే నస్పృష్టం తదుపేక్షితమ్॥ స్నాత్వా దానాదికం కుర్యాత్ ప్రవదంతి మహర్షయః॥ యథా వృష్ట్యాదిభిశ్ఛన్నే స్నానాద్యం క్రియతే గ్రహే॥ మేఘైరాచ్ఛాదితే తద్వత్ స్నానాదౌ నైవ బాధకం। స్పర్శే ముక్తినిమిత్తం హి స్నానం చ గణితాగతే। కాలేకుర్యాత సూర్యేందోర్మేఘాచ్ఛాదితయోరపి। సర్వేషామేవ వర్ణానాం సూతకం రాహుదర్శనే॥ తావదేవ తతశ్శుద్ధిర్యావన్ముక్తిర్న విద్యతే। న సూతకాద్దోషః స్నానదానజపాదిషు॥ గ్రహే స్నాయాదుదకా ప్రీత్యాదుద్ధృతవారిణా। అన్నం పక్వమిహ త్యాజ్యం స్నానం సవసనం గ్రహే॥ వారితక్రారనాళాది తిలైర్దర్భైర్న దుష్యతి। ఆరనాళం పయస్తక్రం దధిస్నేహాజ్యపాలితమ్॥ మణికస్థోదకం చైవ న దుష్యేద్రాహుదర్శనే। యావత్సముక్తం రవేర్బింబం విధోర్వా శినదృశ్యతే॥ తావత్స్నానక్రియతే స్నానం మౌక్షికమనుర బ్రవీత్। గ్రస్తోదితే గ్రహం గ్రస్తం దృష్ట్వా స్నానమ్ సమాచరేత్। గ్రస్తాస్తే మౌక్షికం స్నానం ముక్తం దృష్ట్వా రవిం విధుమ్॥ వ్యాఘ్రః॥ మేఘైరాచ్ఛాదితసూర్యశ్చంద్రశ్చాపి న దృశ్యతే। జ్ఞాత్వా ప్రాతః తథా సాయం స్నాత్వా భోజనమాచరేత్॥ స్పర్శే స్నానం తథా శ్రాద్ధం కృత్వా సంతర్పయేత్పితౄన్। జపహోమాదికం కుర్యాద్దానం కుర్యాత్తతో ద్విజః సూర్యగ్రహే తు నాశ్నీయాత్పూర్వం యామచతుష్టయం। చంద్రగ్రహే తు యామాంస్త్రీన్ బాలవృద్ధాతురాన్వినా॥ రాహుణా కేతునా వాస్తం గ్రస్తో యాతి దివాకరః। సంగవాత్పూర్వమశ్నీయాద్గ్రహే నోపవసేద్గృహీ॥ గ్రస్తస్యస్య దివా భానుః స్తం యాతి గ్రహేణ తు సర్వేప్యేనోపవాసం తు కుర్యురేవం వదంతి హి॥ గ్రహణే సూతకాదావపి స్నానాదికం కార్యమ్॥ తత్ర స్మృతిః॥ స్నాత్వా కర్మకరిత్యాగో రాహోశ్చన్యత్రసూతకే। శౌచే కర్మణి తత్కాలం స్నాతశ్శుద్ధిమవాప్నుయాత్॥ అశౌచం జాయతే స్నానాం

గ్రహణేచంద్రసూర్యయోః॥ స్నాత్వా దానాదికంకుర్యుః ప్రవదంతి మనీషిణః॥ అథ గ్రహణే యతివిధవయోరుపవాసమాహ। అర్ధరాత్రాదర్వాగేవ చంద్రస్య గ్రహణం యది। అపుత్రా విధవాకుర్యాదుపవాసంయతిస్తథా ।

తా॥ అమావాస్య. పాడ్యమి రెండుతిథుల సంధియందు సూర్యగ్రహణము గలుగును: పూర్ణిమ: పాడ్యమిరెండుతిథులసంధియందుచంద్రగ్రహణముగల్గును పగలు చంద్రగ్రహణమును,రాత్రిసూర్యగ్రహణమును పుణ్యము నియ్యవు,దర్శనగోచరము అయినయెడల పుణ్యము, అయితె మేఘచ్ఛన్నమైనపుడును వృక్షాదులచేత గప్పఁబడినపుడును దర్శనగోచరముగాదుగదా అపుడు స్నానాదులావశ్యకములా లేదా అను సందేహమందు దర్శనగోచరమైనపుడు స్నానాదులావశ్యకములనుమాట నిజమైనను దర్శనాదర్శనములు రాత్రి సూర్యగ్రహణవిషయమును దివా చంద్రగ్రహణ విషయమున్నూగాని మేఘాచ్ఛాదితగ్రహణవిషయముగాదు. కాఁబట్టి మేఘాచ్ఛాదితమైనపుడు శాస్త్రమువలన తెలిసికొని స్నానాదులుచేయవలెను గ్రహణములందు సర్వవర్ణులకు సూతకముగలుగునుగనుక స్నానముచేయవలెను. గ్రహణారంభము మొదలు ముక్తిపర్యంతము సూతకము ముక్తిస్నానముతో శుద్ధిజాతమృతాశౌచములందును గ్రహణస్నానముచేయవలయును- దానముచేయవలయును, జపాదికము చేయవలెను రజస్వలాస్త్రీయును తటాకాదినుండి కలశముతో జలమును తెచ్చియింటియందుస్నానంచేయవలయును. స్నానమును అందరు సచేలముగాజేయవలయును,వండినఅన్నమును పరిహరించవలయును. జలము.చల్ల,పెరుగు,పాలు మొదలగుభక్ష్యవస్తువు లందు తిలలు దర్భలువుంచినయెడలదోషములేదు. గంజి.కుడితి పాలు-తక్రం స్నేహపక్వములు, కలశోదకము వీటికి దోషములేదు, సూర్యచంద్రులయొక్క- శుద్ధబింబములను దర్శించక ముక్తిస్నానముజేయగూడదు. అనఁగా ముక్తికాలము సమాప్తివరకు ముక్తిస్నానము జేయగూడదు- గ్రస్తోదయమందు గ్రస్తసూర్యాచంద్రమసులనుచూచి గ్రస్తస్నానముజేయవలయును. గ్రస్తాస్తమయమందును శాస్త్రంవల్ల ముక్తినితెలిసికొని ముక్తిస్నానము చేయవలెను-మేఘాచ్ఛాదనవల్ల ముక్తితెలియనియెడల శాస్త్రమువల్ల ముక్తికాలమును తెలిసికొని స్నానముచేసి భుజించవలెను స్పర్శకాగానే స్నానముచేసి శ్రాద్ధమునుబెట్టి పితృతర్పణజేసి జపహోమదానాదులను జేయవలయును సూర్యగ్రహణమందు ముందు నాలుగుయామములున్న చంద్రగ్రహణమందు ముందు మూఁడుయామములున్న భుజించగూడదు-బాలులు వృద్ధులు రోగులు మాత్రము యొక్క-యామమును విడిచి భుజించవలయును. రాహు

కేతువులలో యెవ్వరివలననైనను సూర్యుఁడు గ్రస్తుఁడై అస్తమించినయెడల సంగవకాలమునకు పూర్వము భుజించవలయును. గృహస్థు యుపవాసము చేయుగూడదు, (ఈశ్లోకము సర్వగ్రంథ విరుద్ధముగానున్నది.) సూర్యుఁడు గ్రస్తుఁడై అస్తమించినయెడల అందరు యుపవాసము చేయవలయును- ఆశౌచమందు శ్రౌతస్మార్త కర్మలు చేయగూడదుగాని గ్రహణసూతకమందు శ్రౌతస్మార్తకర్మలు చేయవచ్చును. గ్రహణమందు స్పర్శకాగానే అశౌచముగల్గును. స్నానముతో శుద్ధిచేసికుని జపాదులుచేయవలెను. అర్ధరాత్రమునకుపూర్వము చంద్రగ్రహణముగలిగియెడల పతి పుత్రులులేనిస్త్రీయు, యతియు ఉపవాసముచేయవలెను.

అథ గ్రహణదినే శ్రాద్ధమ్

శ్లో॥ గ్రహణేతుద్వితీయేహ్ని రజోదోషేతుపంచమే। త్రయోదశాహే మరణేజాతే త్వేకాదశేహని ॥ అస్యార్థః ॥ సూర్యగ్రహే గ్రస్తాస్తే ద్వితీయదినే శ్రాద్ధం కార్యమ్॥ పుత్రహీనా రజస్వలా చేద్భర్తుశ్శ్రాద్ధం పంచమేహనికుర్యాత్ ॥ పిత్రోర్మృతయోః కారణాచ్ఛ్రాద్ధం త్రయోదశాహేకుర్యాత్ ॥ అథవా యస్సపిండీకరణకర్తా సత్రయోదశాహే ప్రత్యాబ్దికంకుర్యాత్ ॥ అన్యే ఏకాదశాహ ఏవ॥ జాతసూతకేతు సర్వైరప్యేకాదశే ఏవ శ్రాద్ధంకార్యమ్ ॥ తథాచ వ్యాఘ్రః। యదిస్యాదాబ్దికంప్రాప్తే సూతకే మృతకేపివా। సూతకాంతరంకార్యం శ్రాద్ధమేకాదశేహని॥ గ్రస్తాస్తేయదివా సూర్యే శ్రాద్ధంకుర్యాత్పరేహని। తస్మిన్నేవదినేకుర్యాత్ గ్రస్తాస్తోనభవేద్యది॥ మనుః సంధ్యారాత్రోర్నకర్తవ్యం శ్రాద్ధంఖలువిచక్షణైః। ద్వయోరపిచకర్తవ్యం యదిస్యాద్రాహుదర్శనమ్॥ శ్రాద్ధమితి ప్రత్యాబ్దికం తథాచస్మృతిః ॥ అస్తంగ్రస్తోరవిర్యాతి ప్రత్యబ్దంస్యాత్పరేహని । నయాతియదిచేదస్తం తస్మిన్నేవదినేభవేత్ ॥ గ్రస్తోరవిర్యదాముక్తః ప్రాగేవాస్తమయాద్భవేత్। ప్రత్యాబ్దికందినేతస్మిన్ రాత్రావపినదుష్యతి॥ గ్రస్తోదయోభవేదిందోర్దివా శ్రాద్ధం నకారయేత్। రాత్రావపి తదాకుర్యాత్ప్రత్యబ్దంమనురబ్రవీత్ ॥ శ్రాద్ధకాలేషుసర్వేషు శ్రాద్ధంకుర్యాద్దినేహి। క్వచిద్రాత్రౌప్రకుర్వీత గ్రహణేపుత్రజన్మని॥ సంవర్తః। రాత్రావపిప్రకర్తవ్యం గ్రహణే పుత్రజన్మని। ప్రత్యాబ్దికం ప్రమాదాద్వా శ్రాద్ధంకుర్యాద్విధానతః॥

యముద్దిశ్య సోష్టభాగంఫలంలభేత్॥ పితరంసర్వతీర్థేషు సముద్దిశ్యేచ మాతరం। యస్నానంతిపరమూంసిద్ధింపితృభ్యాంసహగచ్ఛతి ॥ తీర్థంప్రాప్యతతోవిప్రః స్నవాసాజలమావిశేత్ । అజ్ఞానలబ్ధ్వాప్యాద్విజేభ్యశ్చదత్వాశక్త్యాచదక్షిణామ్॥ వాపయేత్ శ్మశ్రుకేశాంశ్చనఖాన్యపినికృంతయేత్। ప్రాయశ్చిత్తంయదాశక్త్యా కుర్యాత్పాపానుత్తయే। స్నాత్వాశ్మశ్రూణికేశాంశ్చ రోమాణ్యపిచవాపయేత్।క్రమేణపాణిపాదానాంనఖానిచనికృంతయేత్। శ్మశ్రుకేశాంశ్చలోమానినఖాన్యపి నికృంతయేత్ । కుక్షిలోమశిఖావర్జమేవంస్యాన్ముండనేక్రియా॥ శిరోగతానిపాపాని యాంతిముండనతోయతః।అకారయిత్వా వపనం ప్రాయశ్చిత్తంననిర్దిశేత్॥ రాజావా రాజపుత్రోవా బ్రాహ్మణోయదివాభవేత్ । కేశసంరక్షణార్థాయ ద్విగుణంవ్రతమాచరేత్ ॥ తతస్నానంప్రకుర్వీతమృత్తికాగోమయాదిభిః।శుస్నానాదితతఃకుర్యాన్నిజకాయవిశోధనమ్॥ప్రాయశ్చిత్తంసమాసాద్య దద్యాద్గోమిథునంతథా।కుర్యాచ్ఛ్రాద్ధంహిరణ్యేన హ్యుపవాసోథవేదథ॥ పాలిజాతే॥ స్నాత్వానదీషుసర్వాసుపితౄన్దేవాంశ్చతర్పయేత్ । తత్రయథానిత్తం కుర్యాచ్ఛ్రాద్ధాదికంతథా ॥ నపరీక్షేద్ద్విజంతీర్థే త్వన్నార్థినంభోజయేత్ సక్తుభిఃపిండదానంచ చరుణాపాయసేనవా॥ కర్తవ్యమృషిభిర్దృష్టం పిణ్యాకేనగుడేనవా । శ్రాద్ధంతత్రతుకర్తవ్యం నైవవిఘ్నంసమాచరేత్॥అకాలేప్యథవాకాలే తీర్థశ్రాద్ధంతథానరైః । ప్రాప్తైరేవసదాకార్యం కర్తవ్యంపితృతర్పణమ్॥అర్ఘ్యమావాహనంచైవ ద్విజాంగుష్ఠనివేశనం।తృప్తిప్రశ్నంచవికిరం తీర్థేపంచవివర్జయేత్ ॥ పితృవర్గంతథామాతృ వర్గంమాతామహస్యచ । సత్నీకదేవర్గగ వర్గస్యనామానుచ్చారయేత్।తన్మాత్॥ సంకల్పేవిధిరేషస్యాత్తథాచేవానువాదనే తీర్థమహాలయేచైవ హ్యర్చనంస్యాత్పృథక్పృథక్॥ దేవానాపూజనమభ్యర్చ్య పితృవర్గమథార్చయేత్।మాతృవర్గంతథామాతామహాదేశ్చయథాక్రమమ్ ॥ పితృవర్గంమాతృవర్గం వర్గం మాతామహస్యచ।అర్చయిత్వాథకారుణ్యాన్ వర్చయేదతికేచన॥అన్యపక్షః॥ శౌనకః॥ దేవానభ్యర్చ్యపితౄదేన్వర్గంవర్గంసమర్చయేత్ । కాలేచైరాధనైకస్మిన్సర్వానభ్యర్చయేత్పితౄన్।ఏకోద్దిష్టవిధానేన వర్గచైకైకమర్చయేత్।తీర్థేమహాలయేచైవ హిత్వాద్వాదశదైవ

గృహనిర్మాణమును: విద్యారంభమును, మహాదానములును, తీర్థస్నానమును,మహాజపాదులును, మహాభిషేకములును. మంత్రోపదేశమును, నూతనదేవదర్శనమును గురుశుక్రులమౌఢ్యమందు చివరకాలము బ్రతుకదలచినవారు చేయగూడదు

అథ సింహగురు ఫలమ్

బ్రహ్మపురాణే ॥శ్లో॥ సింహరాశిగతోయస్మిన్దినేసురగురుర్భవేత్ । తస్మింస్తుగౌతమీస్నానంకోటిజన్మాఘనాశనమ్॥ పుష్కరాద్యానితీర్థాని త్రైలోక్యస్థానియానిచ।వసంతివర్షమేకంహి గౌతమ్యాంసింహగేగురౌ ॥ అశ్వమేధఫలంచైవ లక్షగోదానజంఫలం । ప్రాప్నోతిస్నానమాత్రేణ గౌతమ్యాంసింహగేగురౌ॥కృత్వాభ్యుదయికంశ్రాద్ధం సమర్చ్యేష్టదేవతాః । స్నానార్థముపగచ్ఛేత గౌతమీంసింహగేగురౌ ॥

తా॥ ఏదినమందు బృహస్పతి సింహరాశిలో ప్రవేశించునో ఆదినమందు గోదావరీస్నానమువలన కోటిజన్మలందు చేయఁబడిన పాతకములు నశించును.గురు సింహమందుండఁగా సంవత్సరకాలము పుష్కరకాలముమొదలగు సార్ధత్రికోటితీర్థములు గోదావరియందుండును- సింహగురువునందు గోదావరీస్నానమువల్ల అశ్వమేధయాగఫలమున్ను లక్షగోదానఫలమున్ను గల్గును సింహగురువునందు ప్రయాణకాలమందు నాందీశ్రాద్ధమును బెట్టి యిష్టదేవతలను బూజించి స్నానముకొరకు గోదావరీనదికి వెళ్ళవలెను.

అథ వర్జ్యాని

కాలనిర్ణయే ॥ శ్లో ॥ శాంతికంపౌష్టికంయాత్రా ప్రతిష్ఠోద్వాహపూర్వకం।నకుర్యాత్సర్వమాంగల్యం సింహంయాతే బృహస్పతౌ ॥ శాంతికంసింహస్థాత్పూర్వమేవ ప్రాప్తవినానకర్తవ్యమ్ । గౌతమీంవినా అన్యయాత్రా నకర్తవ్యాతథా ॥ ఇష్టంపూర్తంచ చౌలాది సంస్కారానాస్తుకర్మచ।అన్యానిశుభకర్మాణినకుర్యాత్సింహగేగురౌ॥చౌలకర్మోపనయనం వివాహంవాస్తుకర్మచ।నకుర్యాత్సింహయాతేతు గురౌదేవపురోహితే ॥ గౌతమీజాహ్నవీమధ్యే నచోద్వాహోభవేత్తదా। అన్యత్రైవేష్టదోజ్ఞేయోజీవస్సింహస్థితోయదా॥ వసిష్ఠకల్పే ॥ గోదావర్యుత్తరేతీరే భాగీరథ్యాశ్చదక్షిణే॥ వివాహాదినకుర్వీత సింహస్థేపిబృహస్పతౌ॥ అథకర్తవ్యాన్యాహ ॥గర్భాధానాదికాస్సర్వాః ప్రాణాంతాశ్చయాః।క్రియాఃకర్తవ్యాస్సర్వదేశేషు

సింహస్థేచబృహస్పతౌ॥ వరలాభాతికాలాభ్యాం దుర్భిక్షా ద్దేశవిప్లవాత్
గౌతమ్యాః దక్షిణేతీరే వివాహాన్స్నభదోమతః॥ జ్యోతిస్సారే॥ సింహారౌ
పిమమాసంస్థే గురౌయత్నేన వర్జయేత్॥ అన్యత్ర॥ సింహభాగేతు వివా
హాదివిధీయతే॥ సింహరాశిగతేజీవే గౌతమ్యాశ్చైవ దక్షిణే। వ్రతం
చౌలం వివాహాది కుర్యాదితిమహర్షయః॥ ప్రత్యబ్దక్రియమాణం హి
కులధర్మాదికం చయత్॥ సర్వదేశేషుకర్తవ్య మిత్యాహుస్సింహగే
గురౌ॥ అథ ప్రసంగాత్ క్షౌరం కథ్యతే॥ గర్భిణ్యామపిభార్యాయాం
వివాహేచాధవాక్ర తే। నపితాపివపేత్కేశా గౌతమ్యాం సింహగే
గురౌ॥ భాగీరథ్యాం వ్రతస్థశ్చ గౌతమ్యాం సింహగేగురౌ। కారయే
త్సపితా క్షౌరం వ్యాసప్రస్యవచనం యథా॥ ధర్మసత్కార్యం చగర్భిణ్యాం
మౌంగల్యే చాపివాక్ర తే। వపనం ప్రాహురాచార్యా గౌతమ్యాం
సింహగే గురౌ॥ యావత్స్న ప్రసవః పత్న్యా ఆరభ్య గర్భసంభవం।
క్షౌరమిష్టం భవేత్తత్ర గౌతమ్యాం సింహగే గురౌ॥

తా॥ ఈ సింహగురువునందు చేయఁగూడని కార్యములను చెప్పఁబడును,శాం
తికము, పౌష్టికము, యాత్ర, ప్రతిష్ఠ: వివాహము- సకలశుభకర్మలు: ఇష్టకర్త
పూర్తకర్మ: చౌలాదిసంస్కారము- వాస్తుకర్మ. శుభకర్మలు; ఉపనయనము వీటిని
చేయగూడదు: సింహగురువునందును గంగాగోదావరులమధ్యమ వివాహము చేయ
గూడదు ఇతరదేశములందు చేయవచ్చును. ఇందుకు అపవాదము గర్భాధానము
మొదలు అన్నప్రాశనవరకుగల శిశుకర్మ సర్వదేశములందును చేయవచ్చును.
శ్రేష్ఠుఁడైన వరుఁడు లభించినపుడు, కన్యకుకాలాతిక్రమణదోషముగలుగునపుడును
దుర్భిక్షమందును: దేశోపద్రవమందును: గోదావరికి దక్షిణదేశమందునువివాహము
చేయవచ్చును, గురువు సింహమందున్ననూ అందు మఖానక్షత్రముంతువరకు శుభ
మునుచేయగూడదు. ఇతర పుబ్బ: ఉ-ఫ (?)పాదము కాలమునందు చేయవచ్చును.
సింహగురువునందు గోదావరికిదక్షిణమున సకలశుభకర్మలు చేయవచ్చునని మహా
మునులు చెప్పుచున్నారు సింహగురువునందును ప్రతిసంవత్సరము చేయఁదగినకుల
ధర్మాదికార్యములు అన్నిదేశములందునుచేయవచ్చును ప్రసంగమువలన క్షౌరమును
గురించి చెప్పఁబడును. తనభార్య గర్భిణిగామండిననూ: వివాహముతరువాతను:
తండ్రి జీవించియున్ననూ: సింహగురువునందు క్షౌరమును గౌతమీతీరమందుయాత్రి
కుఁడు చేయించుకొనవలెను. గర్భాధానముమొదలు ప్రసవించులోపల యెవ్వడైనను
గోదావరీపుష్కరమునకు వచ్చినవాడు క్షౌరమును నిర్విచారముగాచేయించుకొనవలెను

మయమందు స్నానసంధ్యలుమాత్రము రాత్రిచేసిమరునాడుదయాన ముక్తస్నానము
చేసి శుద్ధుఁడు గావలయును; చంద్రగ్రస్తాస్తమయమందు దివాభాగమందు స్నానసం
ధ్యలుజేసి రాత్రి ముక్తస్నానముజేసి శుద్ధినొందవలయును. (ఈగ్రహణముల విష
యమందు యీగ్రంథము సంపూర్ణముగాచాలదుగనుక నిర్ణయసింధు, ధర్మసింధు:
కాలనిర్ణయ చంద్రికాది గ్రంథములనుచూచి నిశ్చయించుకొనవలయును) సూర్య
చంద్రుల గ్రహణములందుజలమంతయుగంగాసమము,బ్రాహ్మణులందఱుబ్రహ్మ
సమానులు, దానమంతయు భూదానతుల్యము-

అథ తీర్థవిధిః

స్మృతిః॥ శ్లో॥ గోభిర్యుక్తేనయానేనతీర్థయాత్రాం కరోతియః।
సయాతినరకం ఘోరం యావద్రోమసంఖ్యకమ్॥ ముండనంచోప
వాసశ్చ సర్వతీర్థేష్వయంవిధిః। వర్జయిత్వా కురుక్షేత్రం విశాలాం
విరజాం గయామ్॥ గంగాయాం భాస్కరక్షేత్రే మాతాపిత్రోర్గురోర్మృతే
హాని। ఆధానేయజ్ఞకాలేచ క్షౌరం షట్సువిధీయతే॥ గోదావరీకృష్ణ
వేణ్యో రుత్తరేయోజనత్రయం। తీరమిత్యాహురాచార్యాః దక్షిణే
త్వాజనద్వయమ్॥ సేతుబంధశ్చగోకర్ణో నివృత్తిశ్శ్రీగిరి స్తథా। విరూ
పాక్షస్తథాకాశీక్షేత్రం భాస్కరసంజ్ఞకమ్॥ గంగాశబ్దేన కృష్ణాగోదా
వర్యాతి మహానదీనామపిగ్రహణమ్॥ సింహకర్కటయోర్మధ్యే సర్వా
నద్యో రజస్వలాః। తాసుస్నానం నకుర్వీత వర్జయిత్వా సముద్రగాః।
తీర్థేవివాహేయాత్రాయాం సంగ్రామే దేవతాలయే। గ్రామదాహే
ప్రవాసేచ స్పృష్టాస్పృష్టిర్న దోషభాక్॥ చిత్తమంతర్గతం దుష్టం న
తీర్థ ఫలమశ్నుతే॥ శతశోథజలైర్ధౌతం మద్యభాండమివాశుచి॥ దాన
మిజ్యాతపశ్శౌచం తీర్థసేవాశ్రుతంతథా। సర్వాణ్యేతానితీర్థాని యది
భావోహినిర్మలః॥ తస్మాద్భావేషుతీర్థేషు మానసేషుచనిత్యశః:
ఉభయేష్వపియస్స్నాతి సయాతి పరమాంగతిమ్॥ ప్రతిగ్రహాదపా
వృత్తస్సంతుష్టో యేనకేనచిత్। అహంకారవిముక్తశ్చ సయాతిపర
మాంగతిమ్॥ అశ్రద్ధధానః పాపాత్మా నాస్తికోచ్ఛిన్నసంశయః। హేతు
నిష్ఠశ్చ పంచైతే నైవస్యుస్తీర్థభాగినః॥ తీర్థంప్రాప్యప్రసంగేన స్నానం
తీర్థేనమాచరేత్। స్నానజంఫలమాప్నోతి తీర్థయాత్రాకృతంనతు॥
షోడశాంశేనలభతే యఃపరార్థేనగచ్ఛతి॥ అర్ధంతీర్థఫలం తస్య ప్రసంగే
నాపిగచ్ఛతః॥ కుశప్రతికృతిం కృత్వా తీర్థవారిణిమజ్జయేత్। మజ్జయేచ్చ

